అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

గురువారం 21-9-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 232 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు వెల : 6.50

సోషలిస్టు, సెక్యులర్ పదాల తొలగింపు



- కొత్త పార్లమెంట్‌లో ఎంపీలకు ఇచ్చే రాజ్యాంగ ప్రతుల్లో గాయబ్
- ప్రతిపక్షాల ఆగ్రహం

వివరాలు 13లో..

ప్రజాస్వామ్యమా.. మోడీస్వామ్యమా..!

- సోషలిజాన్ని అదానిజంగా మార్చారు
- సోదరభావం గురించి మాట్లాడితే పాకిస్తాన్‌కు వెళ్లండంటున్నారు
- పాశ్చాత్య దేశాల నాయకుల చేతుల్లో సార్వభౌమాధికారం
- బుల్డోజర్ న్యాయం నడుస్తోంది
- ఉపా, రాజద్రోహంలోనే కనిపిస్తున్న స్వేచ్ఛ
- పార్లమెంట్‌కు ప్రధాని మోడీ హాజరు 0.001 శాతమే : రాజ్యసభలో సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రాజ్యాంగ పీఠికలోని ప్రజాస్వామ్యం ఇప్పుడు 'మోడీస్వామ్యం', 'నమోస్వామ్యం'గా మారిందని సీపీఐ(ఎం) రాజ్యసభ సభ్యుడు జాన్ బ్రిట్టాస్ ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యమంటే లెజిస్లేటివ్ కు ఎగ్జిక్యూటివ్ జవాబుదారీతనంగా ఉండాలని, ప్రజలకు లెజిస్లేటివ్ జవాబుదారీతనంగా ఉండాలని అన్నారు. సార్వభౌమాధికారం ప్రస్తుతం పాశ్చాత్య దేశాల నాయకుల (ట్రంప్ టూ బైడెన్) పట్టులో ఉందని, సోషలిజం అదానీజంగా మారిందని విమర్శించారు. రాజ్యసభలో 75 ఏండ్ల పార్లమెంట్ చరిత్రపై జరిగిన ప్రత్యేక చర్చలో సీపీఐ(ఎం) తరపున ఎంపీ జాన్ బ్రిట్టాస్ మాట్లాడారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం చాలా ముఖ్యమైనదని అన్నారు. లెజిస్లేటివ్ కు ఎగ్జిక్యూటివ్ జవాబుదారీతనంగా ఉండాలని, కానీ అదిప్పుడు కనబడటం లేదన్నారు. కొత్త పార్లమెంట్‌భవనాన్ని కూడా నిర్మించారని, కొత్తదా, పాతదా సమస్య కాదని, ప్రధాని పార్లమెంటులో ఎంత సమయం గడుపుతారు? అన్నది ప్రధానాంశమని అన్నారు. పార్లమెంట్‌కు ప్రధాని మోడీ 0.001 శాతం మాత్రమే హాజరయ్యారని, ఇంత తక్కువ హాజరు ఉన్న ప్రధాని ఎవ్వరూ లేరని పేర్కొన్నారు. లౌకికవాదం బీజేపీ పదజాలంలో లేదని, బీజేపీ కేంద్ర కార్యాలయంలో చేపలు, మాంసాన్ని మెనూ నుంచి తొలగించినట్టే, లౌకికవాదాన్ని కూడా అలానే చేస్తున్నారని దుయ్యబట్టారు.

బీజేపీకి అర్నాబ్ గోస్వామి రిపబ్లిక్ కనబడుతుందే గానీ, రాజ్యాంగంలో రిపబ్లిక్ కనబడదని ఎద్దేవా చేశారు. రాజ్యాంగ ప్రవేశిక పౌరులకు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రాతృత్వానికి హామీ ఇస్తుందని అన్నారు. బుల్డోజర్ న్యాయం ఇప్పుడు మనపై ఉందని పేర్కొన్నారు. ఆర్థిక న్యాయాన్ని పరిగణనలోకి తీసుకుంటే అత్యంత ...13లో



మహిళా బిల్లుకు ఆమోదం

లోక్‌సభలో ఎనిమిది గంటలపాటు చర్చ..

- బిల్లును స్వాగతిస్తున్నాం.. తక్షణమే అమలు చేయాలి: ప్రతిపక్షాల డిమాండ్
- ఓటింగ్‌లో అనుకూలంగా 454 ఓట్లు.. వ్యతిరేకంగా ఇద్దరు
- కొత్త పార్లమెంట్‌లో ఆమోదం పొందిన తొలి బిల్లు
- నేడు రాజ్యసభ ముందుకు...

న్యూఢిల్లీ: చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన మహిళా రిజర్వేషన్ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందింది. నారీ శక్తి వందన్ అధినియమ్ పేరుతో ఈ బిల్లును కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ సెప్టెంబర్ 19న ప్రవేశపెట్టగా.. బుధవారం దీనిపై చర్చ జరిగింది. దాదాపు ఎనిమిది గంటలపాటు చర్చ అనంతరం.. న్యాయశాఖ మంత్రి తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం ఓటింగ్ నిర్వహించారు. 454 మంది ఎంపీలు అనుకూలంగా.. ఇద్దరు వ్యతిరేకంగా ఓటేశారు. దీంతో చారిత్రాత్మక బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపినట్లయింది.

మాన్యువల్ పద్ధతిలో ఓటింగ్..

మహిళా రిజర్వేషన్ బిల్లుపై మాన్యువల్ పద్ధతిలో ఓటింగ్ నిర్వహించారు. ఎరుపు, ఆకుపచ్చ స్లిప్పులను సభ్యులందరికీ అందజేశారు. అనంతరం ఓటింగ్ జరిగే ప్రక్రియపై లోకసభ సెక్రటరీ జనరల్ వారికి వివరించారు. బిల్లుకు మద్దతు తెలిపినట్లయితే 'ఎస్' అని ఆకుపచ్చ స్లిప్పుపై రాయాలి. వ్యతిరేకిస్తే ఎరుపు స్లిప్పుపై 'నో' అని రాయాలని చెప్పారు. అనంతరం ఓటింగ్ నిర్వహించారు. రాజ్యాంగ సవరణ కూడా ఉండటంతో మాన్యువల్ పద్ధతిలో ఓటింగ్ చేపట్టారు. ఓటింగ్‌కు కొద్దిసేపటి ముందు ప్రధాని మోడీ సభలోకి వచ్చారు.

బీజేపీది దిగజారుడుతనం

- మహిళా బిల్లు చరిత్రను మరిచిపోయింది
- బిల్లును స్వాగతిస్తున్నాం.. వెంటనే అమలు చేయాలి
- 34 ఏండ్ల కిందటే కేరళలో మొట్టమొదటగా మహిళా రిజర్వేషన్లు : సీపీఐ(ఎం) లోక్‌సభ ఎంపీ ఎఎం ఆరీఫ్



పార్లమెంట్‌లో పెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని సీపీఐ(ఎం) లోక్‌సభ ఎంపీ ఎఎం ఆరీఫ్ పేర్కొన్నారు. బుధవారం మహిళా ...6లో

ఈ రోజే అమలు చేయొచ్చు

- కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ



మహిళా బిల్లును అమలు చేయడానికి మీకు కొత్త జనాభా లెక్కలు, డీలిమిటేషన్ అవసరమనే ఆలోచన వింతగా ఉందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. ఈ బిల్లును ఈరోజే అమలు చేయవచ్చని అన్నారు. గిరిజన వర్గానికి చెందిన మహిళ, రాష్ట్రపతి కొత్త పార్లమెంటు భవనానికి బదిలీ చేసేటప్పుడు కనిపించకపోవడం సరైనది కాదని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో రాష్ట్రపతిని చూడాలనుకుంటున్నానని అన్నారు. ఈ బిల్లులో ఓబీసీ రిజర్వేషన్‌ను చేర్చాలని కోరారు. వివిధ సమస్యల నుంచి ప్రజలను ...6లో

ఆగాల్సిందే..!

ముందు జనగణన... ఆ తర్వాత పునర్విభజన

- అవి పూర్తయితేనే చట్టసభల్లో మహిళలకు ప్రాతినిధ్యం



న్యూఢిల్లీ : ఎట్టకేలకు మహిళా రిజర్వేషన్ బిల్లు లోక్‌సభ ముందుకు వచ్చింది. చట్టసభలలో మహిళలకు 33% సీట్లు కేటాయించేందుకు ఉద్దేశించిన ఈ బిల్లును అన్ని పక్షాలూ సమర్థిస్తున్న నేపథ్యంలో దీనికి ఆమోదం లభించడం కష్టమేమీ కాదు. అయితే చట్టసభలలో మహిళా రిజర్వేషన్లు అమలులోకి రావాలంటే ముందుగా జనగణన తప్పనిసరి. రెండు సంవత్సరాల క్రితం అంటే 2021లో జరగాల్సిన జనాభా లెక్కల సేకరణ కార్యక్రమం వాయిదా పడుతూ వస్తోంది. జనగణన జరిగి, దాని ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజ ప్రక్రియ పూర్తయితేనే మహిళా రిజర్వేషన్లు అమలులోకి వస్తాయి. షెడ్యూల్ ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన 2026లో జరగాల్సి ఉంది. కాబట్టి దానికి ముందే జనగణన కార్యక్రమాన్ని పూర్తి చేయాలి. ఇక్కడ మరో విషయాన్ని కూడా గమనించాల్సి ఉంది. మహిళా రిజర్వేషన్ బిల్లుకు పార్లమెంట్ ఉభయసభలు ఆమోదం తెలిపినప్పటికీ రాష్ట్రాల శాసనసభలు కూడా వేర్వేరుగా తీర్మానాలు చేయాల్సి ఉంటుంది. ఈ కసరత్తు పూర్తి కావాలంటే 2029 లోక్‌సభ ఎన్నికల వరకూ వేచి చూడక ...6లో

ఇంకెంత కాలం

- మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలి
- లేదంటే వారికి తీవ్ర అన్యాయం
- బిల్లులో ఓబీసీలను చేర్చాలి : సోనియా గాంధీ



వివరాలు 6లో

రాజకీయం చేస్తోన్న బీజేపీ

- డీఎంకే ఎంపీ కనిమొళి



మహిళ బిల్లును బీజేపీ రాజకీయంగా వాడుకుంటోందని డీఎంకే ఎంపీ కనిమొళి విమర్శించారు. దేశంలోనే తొలిసారిగా 1921లో తమిళనాడులో మహిళను ప్రజాప్రతినిధిగా ఎన్నుకున్నామని గుర్తు చేశారు. వందేండ్ల తరువాత ఇప్పటికీ మహిళలకు రిజర్వేషన్లు అమలు కాలేదని, యూపీఏ ప్రభుత్వ హయంలో రాజ్యసభలో మహిళా బిల్లు ఆమోదించినట్టు తెలిపారు.

ప్రభుత్వ ఉద్దేశమే బాగాలేదు

- అకాలీదళ్ ఎంపీ హర్ సిమ్రత్ కౌర్ బాదల్



మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే సమయంపై శిరోమణి అకాలీదళ్ ఎంపీ హర్‌సిమ్రత్ కౌర్ బాదల్ మోడీ ప్రభుత్వం పై మండిపడ్డారు. ఆమె మాట్లాడుతూ "2021లో జనాభా గణన జరగాల్సి ఉంది. ఇప్పుడు 2023 ముగియనుంది. అది ఇంకా పూర్తి ...6లో



డబుల్ గుబుల్..!

ఇల్లు వచ్చిందో.. లేదో..?

- మున్సిపల్ ఆఫీస్ టు కలెక్టరేట్
- కలెక్టరేట్ టు మున్సిపల్ ఆఫీస్
- చెప్పులు అరిగేలా తిరుగుతున్న లబ్ధిదారులు
- సరైన సమాచారం ఇవ్వని అర్అండ్‌బీ, మున్సిపల్ అధికారులు
- నేడు రెండో విడత ఇండ్ల పంపిణీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉప్పల్ బీరప్పగడ్డకు చెందిన ఓ వ్యక్తి డబుల్ బెడ్‌రూం ఇల్లు కోసం దరఖాస్తు చేసుకున్నాడు. మొదటి విడతలో ఇల్లు రాలేదు. రెండో విడతలోనైనా వస్తుందేమో అనే ఆశతో మున్సిపల్ ఆఫీసుకు వెళ్లాడు. 'మాకు తెలియదు.. కలెక్టరేట్‌కు వెళ్లాలని' మున్సిపల్ అధికారులు సూచించారు. ఆ వ్యక్తి కలెక్టరేట్‌కు వచ్చి అడగ్గా.. ఏమాకు సంబంధం లేదు.. మున్సిపల్ కార్యాలయంలో అడగండి అంటూ సంబంధిత అధికారులు చెప్పారు. దీంతో సదరు వ్యక్తి మళ్లీ ఉప్పల్ మున్సిపల్ ఆఫీసుకు వెళ్లాడు. వారు మళ్లీ కలెక్టరేట్‌కు పురమాయించారు. 'మాకు తెలియదు.. మున్సిపల్ ఆఫీసులోనే కనుక్కోండి' అని కలెక్టరేట్‌లో చెప్పడంతో ఆ అభాగ్యుని కండ్లు బైర్లుకమ్మాయి. ఇంతకి లబ్ధిదారులకే ఇండ్లు కేటాయిస్తున్నారా..? లేక బోగస్ వ్యక్తులకు ఇస్తున్నారా..? అని సంబంధిత అధికారులను ప్రశ్నించాడు. ఆ విషయం ...6లో

నవంబర్ 20 నుంచి ఆన్‌లైన్‌లో

డీఎస్సీ రాతపరీక్షలు

- 20,21 తేదీల్లో స్కూల్ అసిస్టెంట్
- 25 నుంచి 30 వరకు ఎస్జీటీ పరీక్షలు
- షెడ్యూల్ ఖరారు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించిన నవంబర్ 20 నుంచి 30 వరకు ఆన్‌లైన్‌లో రాతపరీక్షలు జరగనున్నాయి. 5,089 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి జిల్లాస్థాయి నియామక కమిటీ (డీఎస్సీ) నోటిఫికేషన్‌ను పాఠశాల విద్యాశాఖ ఈనెల ఎనిమిదో ...13లో

నేడు చంద్రబాబు కస్టడీపై తీర్పు

- ఏపీ ఏసీబీ కోర్టులో ముగిసిన వాదనలు..



వివరాలు 13లో...



హోరెత్తిన కలెక్టరేట్లు

కోపోద్రిక్తులైన అంగన్‌వాడీలు

- రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు.. రాస్తారోకోలు..
- తోపులాటలు.. దౌర్జన్యాలు
- పోలీసుల ప్రవర్తనపై ఆగ్రహం
- ఆదిలాబాద్‌లో ఉద్రిక్తత, రంగారెడ్డిలో అరెస్టులు
- గాయపడిన తెలంగాణ అంగన్‌వాడీ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి
- సమస్యలు పరిష్కరించకుంటే బీఆర్ఎస్‌కు పతనమే : సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు పాలడుగు భాస్కర్, చుక్క రాములు



వివరాలు 3లో..



కాంగ్రెస్‌లో చేరాలనే వైఎస్ షర్మిల ప్రయత్నాలు ఫలించడం లేదు. ఆమె చేరికను ఏఐసీసీ అధిష్టానం తాత్కాలికంగా పెండింగ్‌లో పెట్టింది. ఈ విషయంలో టీపీసీసీ, ఏఐసీసీ మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆమె కాంగ్రెస్‌లో చేరితే తమకు అభ్యంతరం లేదంటూనే...తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కాకుండా ఏపీపీసీసీలో చేరాలని, ఆమె సేవలు అక్కడే ఉపయోగించుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ నేతలు సూచించినట్టు తెలిసింది. షర్మిల చేరికపై ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినప్పటికీ...స్థానిక పరిస్థితుల దృష్ట్యా రాష్ట్ర నాయకులు వద్దంటున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

షర్మిల దారెటు!

రమ్మంటున్న ఏఐసీసీ... వద్దంటున్న టీపీసీసీ

- ఆంధ్రా పెత్తనమంటూ విమర్శలొస్తాయేమోనని అనుమానం
- బీఆర్ఎస్‌కు మరోసారి సెంటిమెంట్ రెచ్చగొట్టే అవకాశమిచ్చినట్టువుతుందని అంచనా

గుడిగ రఘు

కాంగ్రెస్‌లో వైఎస్ఆర్‌టీపీని విలీనం చేయాలని నిర్ణయించుకున్న షర్మిల...నేరుగా కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో భేటీ అయిన విషయం తెలిసిందే. వారి మధ్య చర్చలు సఫలమైన తర్వాత ఢిల్లీలో సోనియా, రాహుల్‌గాంధీని కలిసిన విషయం తెలిసిందే. వైఎస్ఆర్ ఆశయాలను కాంగ్రెస్‌పార్టీ మాత్రమే ...13లో





రేపు హైదరాబాద్‌లో చేనేత కార్మికుల జాతీయ కన్వెన్షన్

పలు రాష్ట్రాల నుంచి 200 మంది ప్రతినిధులు హాజరు

- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే సంక్షోభంలో చేనేత రంగం
- మగ్గమున్న ప్రతి కార్మికునికి రూ.10 లక్షల చేనేత బంధు ఇవ్వాలి : తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు

వివరాలు 13లో



వాస్తు పేరుతో బోగస్ ప్రచారం

- వ్యాపారం కోసమే :సీనియర్ ఆర్కిటెక్ట్ ఆర్‌వీ. ఆచారి
- మీడియా సైతం దోహదం చేసిందని వ్యాఖ్య

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్



వాస్తు పేరుతో బోగస్ ప్రచారం సాగుతున్న దనీ, తద్వారా వ్యాపార ప్రయోజనాలు నేరవేర్చు కుంటున్నారని బెంగళూరుకు చెందిన సీనియర్ ఆర్కిటెక్ట్ ఆర్‌వీ ఆచారి ఆందోళన వ్యక్తం చేశారు. రచనలు, సలహాలు, సూచనలతో పేరుతో ప్రజలను మోసం చేస్తున్న పరిస్థితులు సైతం ఉన్నాయని చెప్పారు. భూమి ఎప్పుడూ గుండ్రంగా తిరుగుతూనే ఉంటుందనీ, దానికి ఉత్తర, దక్షిణ ధృవాలు ఎక్కడ ఉంటాయనీ, దానికి లేని హద్దులు ఇండ్లకు ఎలా వస్తాయని ప్రశ్నించారు. బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో 'వాస్తు శాస్త్రం' పుస్తక పరిచయం కార్యక్రమం నిర్వహించారు. దీనికి సీనియర్ ఇంజినీర్ కె.ఎల్ కాంతారావు అధ్యక్షత వహించగా, ఎస్‌వికె మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్.వినయకుమార్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆర్‌వీ ఆచారి వాస్తు శాస్త్రం గురించి చెబుతూ డబ్బులు సంపాదించడం కోసమే వాస్తు శాస్త్రాన్ని స్వార్థం కోసం వినియోగించుకుంటున్నారని వివరించారు. మొదట్లో వాస్తును ఆర్కిటెక్ట్‌లు వ్యతిరేకించారనీ, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వాస్తును వారు సైతం వ్యాపారం కోసం వాడుకున్నారని చెప్పారు. దీనికి మీడియా సైతం దోహదం చేసిందని గుర్తు చేశారు. ప్రజలు ప్రచారాన్ని నమ్మి తప్పుడుగులు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంట్లో ఏదైనా నష్టం, కష్టం కలిగితే దానికి వాస్తు కారణమనే మూఢ భావనతో ప్రజలు ఉండటం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వర్ణాశ్రమ ధర్మానికి సైతం వాస్తును ముడిపెట్టారని చెప్పారు. బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు ఒక్కొక్కరు ఒక్కోలా ఇండ్లు కట్టుకోవాలని చెబుతుండటం పూర్తిగా వాస్తుశాస్త్ర వ్యతిరేకమని వివరించారు. ఇందులోనూ మనుషుల మధ్య తేడాలు చూపించడం వాస్తు శాస్త్రానికి విరుద్ధమని వ్యాఖ్యానించారు. వాస్తులోనూ మహిళల పట్ల వివక్ష కొనసాగిందని అన్నారు. ఇంటిని ఒకే కలపతో నిర్మించకపోతే ఆ ఇంటి మహిళలు వ్యభిచారులుగా మారతారనే దుష్ప్రచారం సమాజంలోఉందనీ, ఇది ఎంతమాత్రం సరికాదని చెప్పారు. వాస్తు అనేది నైపుణ్యానికి సంబంధించిన అంశమని తెలియజేశారు. ఐదు వేల ఏండ్ల క్రితమే దేశంలో గొప్పగొప్ప కట్టడాలు,అద్భుత నిర్మాణాలు జరిగాయనీ, తంజావూరు దేవాలయం అందులో భాగమేనని అన్నారు. రాయికి రాయిని సపోర్టు చేసిన ఆ ఆలయ నిర్మాణం అద్భుతమని వివరించారు. అధ్యక్షత వహించిన కేఎల్ కాంతారావు మాట్లాడుతూ వాస్తు అనేది మూఢనమ్మకమని తెలిపారు. ఇది గత 30 నుంచి 40 ఏండ్లుగా భయంకరంగా ప్రచారంలోకి వచ్చిందని అభిప్రాయపడ్డారు. ముందు చాదస్తం అనేవారనీ, ఆతర్వాత వాస్తు పేర పిచ్చిగా మారిందని అన్నారు. భూమి ఎత్తుపల్లాలుగా ఉంటే శత్రువులు ఎక్కువగా ఉంటారనే ప్రచారాన్ని ఖండించారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌తో ఇండ్లు మొత్తం ఎత్తుపల్లాలతో నిండి ఉంటాయని చెప్పారు. అక్కడ అందరూ గొప్పగా బతుకుతున్నారని చెప్పారు. చీమలు, పాములు, గుడ్లు, ఉన్న నేలలు ఉంటే మరణం సంభవిస్తుందని అని వాస్తు శాస్త్రంలో ఉందనీ, అయితే అవి లేకుండా నేలలు ఉంటాయా ? అని ప్రశ్నించారు.

ఎన్నికల కోసమే మహిళా బిల్లు :పీఓడబ్ల్యూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

2024 ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకొచ్చారని ప్రగతి శీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) రాష్ట్ర అధ్యక్షులు జి ఝాన్సీ బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ప్రధాని మోడీ నేతత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 128వ రాజ్యాంగ సవరణ బిల్లు, నారీ శక్తి వందన చట్టం (మహిళా రిజర్వేషన్ బిల్లు) బీజేపీ వచ్చే ఎన్నికల్లో లబ్ధిపొందేందుకేనని తెలిపారు.

ప్రభుత్వ అనుకూల మీడియా దీన్ని 'బహుమతి'గా ప్రచారం చేయటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. నిజానికి ఎన్నో ఏండ్లుగా తిరస్కరిస్తున్న మహిళల హక్కు అని పేర్కొన్నారు. బిల్లును జనాభా లెక్కలు, డీలిమిటేషన్‌తో ముడిపెట్టటమేంటని ప్రశ్నించారు. ఓబీసీ, ఎస్సీ, ఎస్టీలకు సబ్ కోటాతో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించేలా సవరణ చేయాలని డిమాండ్ చేశారు. లోక్‌సభ, విధానసభలకే పరిమితం కాకుండా రాజ్యసభ, విధాన పరిషత్‌లకు కూడా వర్తింపజేయాలని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లోనే మహిళలు రాజకీయ నిర్ణయాలు తీసుకునే అవకాశాన్ని వినియోగించుకునేలా సవరణ బిల్లును అమలు చేసే ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

అప్పీల్‌కు వెళ్లాలి : టీఎస్‌పీటీఏ

నవతెలంగాణబ్యూరో- హైదరాబాద్

ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎం పదోన్నతుల విషయంలో హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అప్పీల్‌కు వెళ్లాలని టీఎస్‌పీటీఏ అధ్యక్షులు సయ్యద్ షౌకత్‌అలీ, ప్రధాన కార్యదర్శి పిట్ల రాజయ్య డిమాండ్ చేశారు. ఆ పోస్టులకు నియామకాలను చేపట్టడం లేదని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ నిబంధనలు ఎస్జీటీ నియామకాలకే వర్తిస్తాయని స్పష్టం చేశారు. డీఎడ్, టీటీసీ అర్హత కలిగిన వారు పీఎస్‌హెచ్‌ఎం పోస్టులకు అనర్హులని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆర్డినెన్స్ జారీ చేసి బీఎడ్ అర్హల ఉన్న ఉపాధ్యాయుల హక్కులను కాపాడాలని కోరారు.



నల్లగొండలో...



రంగారెడ్డిలో...



ఆదిలాబాద్‌లో...

హోరెత్తిన కలెక్టరేట్లు

కోపోద్రిక్తులైన అంగన్‌వాడీలు

గాయపడిన తెలంగాణ అంగన్‌వాడీ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి

వేతన పెంపు, ఉద్యోగ క్రమబద్ధీకరణ, పనిభారం తగ్గింపు.. వంటి డిమాండ్లతో అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె బుధవారం పదవ రోజుకు చేరుకున్నది. అయినా రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేకపోవడంతో ఆగ్రహించిన అంగన్‌వాడీలు.. తెలంగాణ అంగన్‌వాడీ, హెల్పర్స్ యూనియన్ జాయింట్ రాష్ట్ర కమిటీల (సీఐటీయూ, ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో పిలుపునిచ్చిన రాష్ట్రవ్యాప్త కలెక్టరేట్ల ముట్టడి ఉద్రిక్తంగా మారింది. పలు జిల్లాల్లో భారీగా అంగన్‌వాడీలు ధర్నాల్లో పాల్గొని.. ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలతో హోరెత్తించారు. కలెక్టర్ బయటకి వచ్చి తమ సమస్యలు తెలుసుకునే వరకు ఇక్కడి నుంచి కదిలేదిలేదని భీష్మించుకు కూర్చున్నారు. కలెక్టరేట్లలోకి వెళ్లేందుకు ప్రయత్నించిన అంగన్‌వాడీలు, నాయకులను పోలీసులు అడ్డుకోవడంతో పలుచోట్ల ఉద్రిక్తత పరిస్థితులు చోటుచేసుకున్నాయి. నాయకులను ముందుగా అరెస్ట్ చేసేందుకు పోలీసులు యత్నించడంతో అంగన్‌వాడీలు అడ్డుకొని పోలీసులకు ముచ్చెమటలు పట్టించారు. ఈ క్రమంలో అంగన్‌వాడీలపై పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. పలు జిల్లాల్లో మగ పోలీసులు మహిళలపై చేయి చేసుకున్నారు. వారిని ఈడ్చుకెళ్లి వ్యాన్‌లలో పడేశారు. దాంతో వందలాంది అంగన్‌వాడీలు గాయాలపాలయ్యారు. కొందరు సొమ్మసిల్లిపోయారు. పోలీసుల లాఠీచార్జిలో రంగారెడ్డి జిల్లా ముట్టడిలో పాల్గొన్న అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జయలక్ష్మి తీవ్రంగా గాయలయ్యాయి. కొట్టి, ఈడ్చుకెళ్ళి పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. లక్ష్మి అనే అంగన్‌వాడీ కార్యకర్త పోలీసుల లాఠీచార్జిలో స్పృహ కోల్పోతే ఆమెను తీసుకెళ్ళి అడవిలో వదిలేశారు. ఆదిలాబాద్‌లో పోలీసులు దౌర్జన్యం చేసి అంగన్‌వాడీలను గాయపరిచారు. మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, వరంగల్, వనపర్తి, హైదరాబాద్ సెంట్రల్, మేడ్చల్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట, భువనగిరి, వికారాబాద్ తదితర జిల్లాల్లో పోలీసుల తోపులాటలు, దౌర్జన్యం చేయడం, ఈడ్చుకెళ్ళడం, లాఠీలతో కొట్టడం లాంటి చర్యల వల్ల వందలమంది అంగన్‌వాడీలు గాయపడ్డారు. అనేకమంది గాయాలపాలైనా, లాఠీచార్జ్ చేసినా 3, 4 గంటల పాటు కలెక్టరేట్‌ను దిగ్బంధం చేశారు. పోలీసుల దౌర్జన్య కాండ, ప్రభుత్వ దమన నీతిని సీఐటీయూ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. అరెస్టులు, లాఠీచార్జీలు తమ ఉద్యమాన్ని ఆపలేవని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోతే.. ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు.

నవతెలంగాణ- విలేకరులు

సమస్యలు పరిష్కరించకుంటే బీఆర్ఎస్‌కు పతనం తప్పదు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు పాలడుగు భాస్కర్, చుక్క రాములు

రంగారెడ్డిలో సీఐటీయూ నేత గొంతుపై పోలీసు బూట్లు

రంగారెడ్డి కలెక్టరేట్ ముట్టడిలో జిల్లా నలుమూలల నుంచి 3,000 మందికిపైగా అంగన్‌వాడీలు, హెల్పర్స్ పాల్గొనగా.. వారిలో సగం మందికిపైగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పాల్గొన్న అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడారు. మట్టిఖర్చులతో సరిపెడితామంటే ఊరుకోబోమని, రాష్ట్ర ప్రభుత్వాన్నికి మట్టికరిపిస్తామని హెచ్చరించారు. కాగా, ధర్నా అనంతరం అంగన్‌వాడీలు కలెక్టర్ కార్యాలయంలోకి చొచ్చుకుపోయేందుకు ప్రయత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇద్దరు అంగన్‌వాడీలు సొమ్మసిల్లిపోయారు. దాంతో పోలీసులకు, అంగన్‌వాడీలు, నాయకుల మధ్య వాగ్వివాదం జరిగింది. జిల్లా సీఐటీయూ నాయకులు కిషన్ గొంతుపై బూట్లతో తొక్కారు. రవికుమార్‌కు పక్కటెముకలు విరిగాయి. జిల్లా అధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి ఎం. చంద్రమోహన్, ఆఫీస్ బేరర్స్ డి. జగదీష్, ఇ. నర్సింహా, శేఖర్, కురుమయ్య తదితర నాయకులపై దౌర్జన్యం చేశారు. అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వీరికి బలమైన దెబ్బలు తగిలాయి. అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజ్యలక్ష్మి, కవితలకు గాయాలయ్యాయి.

ఆదిలాబాద్‌లో తోపులాట

ఆదిలాబాద్ జిల్లాలో అంగన్‌వాడీలు చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తతకు దారితీసింది. కలెక్టరేట్ ఎదుట నిరసన చేపడుతున్న అంగన్‌వాడీలు నేరుగా కలెక్టర్‌కు సమస్యలను విన్నవించేందుకు లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా.. అక్కడే ఉన్న పోలీసులు అడ్డుకోవడంతో ఒక్కసారిగా పరిస్థితి వేడెక్కింది. ఈ క్రమంలో ఓ మహిళా ఎస్ఐ.. అంగన్‌వాడీలను అడ్డుకునేందుకు ప్రయత్నించగా.. కోపోద్రిక్తులైన వారు.. ఎస్ఐతో వాగ్వివాదానికి దిగారు. దాంతో అంగన్‌వాడీలను అరెస్ట్ చేసేందుకు యత్నించగా.. పోలీసులు, నాయకులు, కార్యకర్తల మధ్య జరిగిన తోపులాటలో ఓ అంగన్‌వాడీ కార్యకర్త స్పృహతప్పి పడిపోయారు. అంబులెన్స్‌లో ఆమెను ఆస్పత్రికి తరలించారు. పలువురు గాయపడ్డారు. నాయకుల అరెస్టుతో ఆగ్రహం చెందిన అంగన్‌వాడీలు సుమారు మూడు గంటల పాటు కలెక్టరేట్ వద్ద రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీ యూ) రాష్ట్ర అధ్యక్షులు కె.సునీత మాట్లాడుతూ.. అధికారులు, పోలీసులు అంగన్‌వాడీలను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని, మగ పోలీసులు మహిళ ఉద్యోగులని చూడకుండా దురుసుగా ప్రవర్తించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నిజామాబాద్, కామారెడ్డి కలెక్టరేట్‌ల ఎదుట అంగన్‌వాడీలు పెద్ద ఎత్తున చేపట్టిన ఆందోళనలతో కలెక్టరేట్లు దద్దరిల్లాయి. ఈ క్రమంలో పోలీసులు అంగన్‌వాడీలను అడ్డుకొని ఈడ్చుకెళ్లడంతో పలువురికి గాయాలయ్యాయి. ములుగు జిల్లా కేంద్రంలో డీఎల్ఆర్ ఫంక్షన్ హల్ నుంచి కలెక్టరేట్ వరకు అంగన్‌వాడీలు భారీ ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ముట్టడించారు. అనంతరం అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌కు వినతిపత్రం అందించారు. జయశంకర్-భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీల నిరసన అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ ధర్నాలో అడిషనల్ కలెక్టర్ శ్రీవాత్సవకు వినతిపత్రాన్ని ఇచ్చారు. హన్మకొండ జిల్లాలో ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీకి వినతిపత్రం అందజేశారు.

ఖమ్మం జిల్లాలో వందలాంది మంది అంగన్‌వాడీ కార్యకర్తలు ఒక్కసారిగా కలెక్టరేట్ వద్దకు చేరుకోవడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. కార్యాలయానికి వెళ్లేందుకు ప్రయత్నించిన వారిని పోలీసులు అడ్డుకోవడంతో గేటు ఎదుట బైటాయించి నినాదాలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఐసీడీఎస్ పీడీకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఇంటిని ముట్టడించి ఆయనకు వినతిపత్రాన్ని అందజేశారు.

నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ముందు వేలాదిమంది అంగన్‌వాడీలు ఉద్యోగులు కలెక్టరేట్ ముట్టడించారు. దీంతో కార్యాలయం స్తంభించిపోయింది. కలెక్టరేట్ ప్రధాన గేటుకు తాళాలు వేసి అంగన్‌వాడీ ఉద్యోగులు నాలుగు గంటల పాటు బైటాయించడంతో కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు కార్యాలయానికి రాకుండా వెనుతిరిగారు. ఈ సందర్భంగా వారికి మద్దతు తెలుపుతూ పాల్గొన్న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేసి కనీస వేతనాలు ఇతర సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీలు గంటకుపైగా రాస్తారోకో నిర్వహించారు. సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

సంగారెడ్డిలో భారీ ర్యాలీ

సంగారెడ్డిలోని పీఎస్ఆర్ గార్డెన్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ ఎదుట మండుటెండలో రెండు గంటల పాటు బైటాయించి.. పెద్ద ఎత్తున నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు పాల్గొని మాట్లాడారు. గత పదిరోజులుగా సమ్మె చేస్తుంటే.. సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం.. అందుకు భిన్నంగా సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. మెదక్ కలెక్టరేట్ ముట్టడికి యత్నించిన అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లను పోలీసులు అడుగడుగునా అడ్డగిస్తూ, ఆంక్షలు విధించి అత్యుత్సాహం ప్రదర్శించారు. అంగన్‌వాడీల యూనిఫామ్‌ని చూసి పోలీసులు అడ్డుకోవడాన్ని గమనించిన వారు.. అప్పటికప్పుడు కొత్త చీరలు కొనుగోలు చేసి ధరించి ధర్నాలో పాల్గొన్నారు. పది రోజులుగా శాంతియుతంగా సమ్మె చేస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు చిత్త శుద్ధి, సోయి లేకుండా పోయిందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. మల్లికార్జున్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

హైదరాబాద్‌లో రాస్తారోకో.. ట్రాఫిక్ జామ్

హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడిలో పోలీసులు సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులను ఈడ్చుకుంటూ తీసుకువెళ్లి పోలీస్ వ్యాన్‌లో పడేసి అరెస్టు చేశారు. ఈ పరిణామంతో కోపోద్రిక్తులైన అంగన్‌వాడీ ఉద్యోగులు కలెక్టర్ ఆఫీస్ ఎదుట రాస్తారోకో నిర్వహించారు. కిలోమీటర్ మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ తోపులాటలో అంగన్‌వాడీల చేతులకు దెబ్బలు తగిలి రక్తాలు కారాయి. ఈ సందర్భంగా 105 మంది అంగన్‌వాడీ ఉద్యోగులను అరెస్టు చేసి చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ధర్నాలో పాల్గొన్న సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ ఉద్యోగులతో పెట్టుకుంటే గతంలో చంద్రబాబు నాయుడుకి పట్టిన గతే కేసీఆర్‌కు, ఆయన ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. జేఏసీతో జరిగిన చర్చల సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ ఇచ్చిన హామీలు సైతం తుంగలో తొక్కి ముఖ్యమంత్రి కేసీఆర్ అంగన్‌వాడీ టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.లక్ష, ఆయాలకు రూ.50వేలు ఇస్తామని, చనిపోయిన తర్వాత మట్టి ఖర్చుల కింద టీచర్లకు రూ.20 వేలు, ఆయాలకు రూ.10వేలు ప్రకటించడం దారుణమన్నారు. అంగన్‌వాడీల సమ్మెకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలన్నారు. సమస్యలను ఈనెల 30లోపు పరిష్కరించకుంటే రాష్ట్ర ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తారమని హెచ్చరించారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌కు వెళ్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, సీఐటీయూ నాయకులను పోలీసులు కలెక్టరేట్‌కు సమీపంలోని దొంగల మైసమ్మ సర్కిల్ మెయిన్ రోడ్డుపై అడ్డుకుని అరెస్టు చేశారు. కొంతమందిని శామిర్‌పేట, మరికొంత మందిని అల్వాల్ పోలీస్ స్టేషన్లకు తరలించారు.



కొత్తగూడెంలో...

పాలమూరు-రంగారెడ్డిపై ట్రిబ్యునల్‌లో ఏపీ కేసు కొట్టివేత

తెలంగాణకు 90 టీఎంసీలు వాడుకునే అవకాశం • మంత్రులు, నిపుణుల హర్షం

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

పాలమూరు-రంగారెడ్డి సాగునీటి ఎత్తిపోతల ప్రాజెక్టుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్‌ను కృష్ణాట్రిబ్యునల్ కొట్టివేసింది. దీంతో తెలంగాణకు మార్గం సుగమమైంది. పాలమూరు ఎత్తి పోతల ద్వారా కృష్ణా జలాల్లో 90 టీఎంసీల వరకు నీటిని వాడుకునే అవకాశం తెలంగాణకు దక్కినట్టయింది. బుధ వారం కృష్ణా జలాల వివాదాల ట్రిబ్యునల్-2 చైర్మెన్ జస్టిస్ బ్రిజేశ్‌కుమార్ అధ్యక్షతన సభ్యులు జస్టిస్ రాంమోహన్‌రెడ్డి, జస్టిస్ ఎస్. తలపత్ర తుది తీర్పునిచ్చారు. ఈ కేసులో తెలంగాణ తరపున సీనియర్ అడ్వకేట్ సీఎస్ వైద్యనాథన్, అడ్వకేట్ ఆన్ రికార్డు నిఖిల్ స్వామి, న్యాయవాది హరీశ్ వైద్యనాథన్ ఇతర న్యాయవాదులు వాదనలు వినిపించారు. అలాగే ఏపీ తరపున సీనియర్ న్యాయవాది ఉమాపతి, శ్రీనివాస్ ఇతరులు తమ వాదనలను ట్రిబ్యునల్ దృష్టికి తీసుకెళ్లారు. కాగా 2015లో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన విషయం విదితమే.ఈ ప్రాజెక్టుకు 90 టీఎంసీల నీటిని కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో 46ను జారీ చేసిన సంగతి తెలిసిందే. దీనిపై అభ్యంతరం చెబుతూ ఏపీ ట్రిబ్యునల్‌లో ఇంటర్‌లాక్యుటరీ పిటిషన్ (మధ్యంతర దరఖాస్తు)ను దాఖలు చేసింది. సుదీర్ఘ విచారణ అనంతరం ఈ అంశం తమ పరిధిలో లేదనీ, సరైన ఫోరంలో తేల్చుకోవాలని చెబుతూ కేసును కొట్టివేసింది. ఇందు కోసం తగిన వేదికలను ఆశ్రయించాలని ఏపీ ప్రభుత్వానికి ట్రిబ్యునల్ సూచించడం గమనార్హం. దీంతో కేంద్ర జల సంఘం(సీడబ్ల్యూసీ) సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)ను పరిశీలించేందుకు ఇప్పటి వరకు ఉన్న కేసు అడ్డంకి తొలగిపోయినట్టయింది. దీంతో డీపీఆర్ పరిశీలన వేగంగా జరిగే అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర సాగునీటి శాఖ ఉన్నతాధికారులు అంటున్నారు. ఈ ప్రాజెక్టుకు ఇప్పటికే అటవీ, పర్యావరణ, మోటా, కేంద్ర భూగర్భజల శాఖ, కేంద్ర విద్యుత్ ప్రాధికార సంస్థ, కేంద్ర మెటీరియల్ రీసెర్చ్ స్టేషన్ సంస్థలు అనుమతులను ఇచ్చాయి. అంతేగాక రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఈనెల 16న నార్లపూర్‌లో పాలమూరు-రంగారెడ్డి తొలి పంపును ప్రారంభించిన విషయమూ విదితమే. దీంతో ప్రాజెక్టు పనులు మరింత వేగిరం చేయడానికి వీలవుతుందని సాగునీటి శాఖ అధికారులు సైతం అంటున్నారు.



ఇది పాలమూరు విజయం

కృష్ణా ట్రిబ్యునల్ తీర్పు పాలమూరు విజయం. ఏపీ దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్‌పై కృష్ణా ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును మంత్రి స్వాగతిస్తున్నాం. ఎత్తిపోతల ప్రాజెక్టుకు 90 టీఎంసీల వరకు కృష్ణాజలాలు తీసుకునే అవకాశం ఈ తీర్పుతో వచ్చింది. కేసు అడ్డంకి తొలగిపోయింది. కృష్ణానదీలో తెలంగాణ నీటివాటాను వెంటనే తేల్చాలని డిమాండ్ చేస్తున్నాం.

- మంత్రి నిరంజన్‌రెడ్డి

రాష్ట్రాల నీటి వాటాలను తేల్చాలి

బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ తీర్పును స్వాగతిస్తున్నాం. అదే సందర్భంలో తీర్పు చాలా ఆలస్యంగా ఇవ్వడం దురదృష్టకరం. కృష్ణాజలాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తోపాటు మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల వాటాను తేల్చాలి. తద్వారా తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతినకుండా చూడాలి. తెలంగాణ, ఏపీలో కూడా 50:50 నిష్పత్తి ప్రాతిపదికన కేటాయింపులు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చేయాలి. సాగునీటి శాఖ అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలి. ప్రధాన కేసుకు సంబంధించి వ్యవహారాన్ని న్యాయసమ్మతంగా పరిష్కరించాలి.

- సాగునీటిరంగ నిపుణులు సారంపల్లి మల్లారెడ్డి

సీఎం కేసీఆర్ గెలుపు

ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికత వల్లే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పనులు వేగంగా సాగుతున్నాయి. ట్రిబ్యునల్‌లో కేసు కొట్టివేతకు సీఎం కేసీఆర్ పట్టుదలే కారణం. దీంతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రయోజనాలు నెరవేరతాయి. ఇప్పుడు కృష్ణాజలాలతో ఆయా ప్రాంతాలు సస్యశ్యామలమవుతాయి. అడ్డంకులు తొలగిన నేపథ్యంలో పనులు వేగవంతం కావడానికి అవకాశం ఏర్పడింది.

- మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్

సీడబ్ల్యూసీ వెంటనే డీపీఆర్‌ను క్లియర్ చేయాలి సీఎం ఓఎస్డీ శ్రీధర్‌రావు దేశ్‌పాండే

పాలమూరు-రంగారెడ్డి విషయంలో కృష్ణా ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు హర్షణీయం. 2021లో కేంద్ర ప్రభుత్వం కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీల పరిధిని నిర్ణయిస్తూ జారీ చేసిన ఆదేశాల మేరకు పాలమూరుకు కృష్ణా నుంచి కేటాయింపులు చేశాం. అది కూడా మన కేటాయిం పుల్లో నుంచే. ఇతర రాష్ట్రాలవి కాదు. ఈ పద్ధతిని గతంలో కర్నాటక సైతం అనుసరిం చింది. అప్పర్‌భద్రాకు కేటాయిం పులు చేసుకుంది. అలాగే తెలంగాణకు సంబంధించి కూడా చేశాం. కేసు అడ్డంకి తొలగిన నేపథ్యంలో ఈనపథ్యంలో సీడబ్ల్యూసీ డీపీఆర్‌ను వెంటనే పరిశీలించి సాకులు చెప్పకుండా అనుమతులు ఇవ్వాలి. ప్రాజెక్టులు పనులు సవ్యంగా సాగడానికి సహకరించాలి.

104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- రిజ్వీకి టీయుఎంహెచ్ఈయూ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (టీయుఎంహెచ్ఇయూ-సీఐటీయూ అనుబంధం) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు భూపాల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రాజు ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర సచివాలయంలో వైద్యారోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీకి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 1,350 మంది 104 ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించాలనీ, పీఆర్సీ ప్రకారం మినిమం బేసిక్, డిఏ, హెచ్ఆర్ఏలు అమలు చేయాలని డిమాండ్ కోరారు. థర్డ్ పార్టీ కాంట్రాక్టు ఏజెన్సీలను రద్దు చేసి జీతాన్ని నేరుగా ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే పిఎఫ్, ఈఎస్ఐ సెలవులు, సొంత జిల్లాలకు బదిలీలు తదితర సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. 2012 నుంచి ప్రభుత్వ ఆధీనంలో పని చేస్తున్న వీరందరినీ ఇటీవల 2021 డిసెంబర్ నుంచి ఎఫ్‌డిహెచ్ఎస్ సేవలు ప్రభుత్వం బంద్ చేయడంతో ఇందులోని ఉద్యోగులను రీడిప్లాయ్‌మెంట్ కింద వివిధ సేవలకు వినియోగిస్తున్నారని తెలిపారు. వీరికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఐదు నెలలుగా వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. బడ్జెట్ రిలీజ్ చేయాలని కోరగా జీవో నెంబర్ 550 విడుదల చేస్తూ సుమారు 12.50 కోట్ల రూపాయలు విడుదల చేసినట్టు నాయకులు తెలిపారు. సెకండ్ క్వార్టర్ బడ్జెట్ నేటికి అందకపోవడానికి ప్రధాన కారణం ఆర్థికశాఖలో ఇచ్చిన టోకెన్‌ను ఆ శాఖ కార్యదర్శి ఆమోదించి రిలీజ్ చేయకపోవడమేనని తెలిపారు. దీంతో జీతాలు ఆగిపోయే పరిస్థితి నెలకొందని వివరించారు. తక్షణమే ప్రిన్సిపల్ సెక్రెటరీ , కమిషనర్ ఆఫీస్‌లోని అధికారులు జోక్యం చేసుకొని ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ ద్వారా జీతాలు విడుదల చేసే విధంగా చూడాలనివారు కోరారు. 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కారం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. వినతిపత్రం సమర్పించిన వారిలో 104 ఉద్యోగుల సంఘం నాయకులు పి.సుభాష్ చంద్ర, వి శేఖర్,ఎస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జీవో 142 రద్దు చేయాలి

- నేడు సమ్మె నోటీస్ అందజేత
- అక్టోబర్ 5 తర్వాత నిరవధిక సమ్మె
- వైద్యారోగ్యశాఖ డాక్టర్స్, పారామెడికల్ ఉద్యోగుల యూనియన్స్, అసోసియేషన్స్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జీవో 142 రద్దు చేయాలని వైద్యారోగ్యశాఖలోని డాక్టర్లు, పారామెడికల్ ఉద్యోగుల యూనియన్స్ అసోసియేషన్స్‌ల రాష్ట్ర సదస్సు ఏకగ్రీవంగా తీర్మానించింది. బుధవారం హైదరాబాద్ కోఠి డైరెక్టర్ ఆఫ్ హెల్త్ ప్రాంగణంలోని టిఆర్ఎస్కెవి రాష్ట్ర కార్యాలయంలో కె.సాయి రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర సదస్సు జరిగింది. అనంతరం జీవో 142 రద్దు పోరాట కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో డాక్టర్ల యూనియన్ నుంచి డాక్టర్ బి.రమేష్, డాక్టర్ పి ప్రవీణ్, డాక్టర్ లాలు ప్రసాద్, డాక్టర్ నరహరి,టిఆర్ఎస్కెవి నుంచి సుదర్శన్, రాజశేఖర్, రాబర్ట్‌బ్రూస్, సీఐటీయూ నుంచి యాదానాయక్, బలరాం, ఐఎన్టీయూసీ నుంచి శ్యాంసుందర్, వెంకటేశ్వర రెడ్డి తదితరులు మాట్లాడారు. ఈ నెల 21న రాష్ట్ర అధికారులకు సమ్మె నోటీస్ ఇవ్వాలనీ, 25న 33 జిల్లా కలెక్టర్ల కార్యాలయాల ముందు ధర్నాలు చేసి కలెక్టర్లకు, డీఎంహెచ్ఓలకు వినతిపత్రాలివ్వాలని తీర్మానించారు. అక్టోబర్ 3న ఛలో హైదరాబాద్, డీహెచ్ కార్యాలయం ముందు మహాధర్నా, అనంతరం జీవో రద్దు కాకపోతే అక్టోబర్ 5 తర్వాత నిరవధిక సమ్మెలోకి వెళ్లాలని నిర్ణయించారు. సమావేశంలో గెజిటెడ్ అధికారుల నుంచి కలిముద్దీన్ అహ్మద్, శ్రీనివాసులు, సీహెచ్ఓల అసోసియేషన్ నుంచి బి.నెహ్రూచంద్, చంద్ర ప్రకాష్, హెల్త్ ఎక్స్‌టెన్షన్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ నుంచి కొప్పు ప్రసాద్, ఈ.కిరణ్ రెడ్డి, హెచ్ఈఓల యూనియన్ నుంచి వెంకటరామ్ రెడ్డి, ఏఎన్ఎం, హెచ్‌విపిహెచ్ఎన్ అసోసియేషన్ నుంచి రామేశ్వరి, ఎస్సీ.ఎస్టీ అసోసియేషన్ నుంచి రామలక్ష్మి, సుజాత రాథోడ్, ఫార్మసిస్టుల అసోసియేషన్ నుంచి బత్తిని సుదర్శన్ గౌడ్, డీపీఎంఓ లా యూనియన్ నుంచి సకలారెడ్డి, దేవ్ సింగ్, మినిస్టీరియల్ ఉద్యోగుల నుంచి కిషన్ మాట్లాడారు. వీరితో పాటు వేణుగోపాల్ గౌడ్,అనసూర్య మాధవరెడ్డి, పసియుద్దీన్,హరి శంకర్, భాస్కర్, సోమయ్య, రాజయ్య, యాదమ్మ, నాందేవ్, ప్రకాష్,సాంబయ్య, గోపీచంద్, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివెరిసేలా నవరాత్రి ఉత్సవాలు

బీఆర్ఎస్ నేత డిపి రెడ్డి



హైదరాబాద్: గణాలకు అధిపతి అయిన ప్రథమ దేవుడు విఘ్నేశ్వరుడని అంబర్‌పేట్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు దుర్గాప్రసాద్ రెడ్డి తెలిపారు. వినాయక చవితి సందర్భంగా నిర్వహించే నవరాత్రులను ప్రజలు సుఖశాంతులతో నిర్విఘ్నంగా నిర్వహించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. బుధవారం అంబర్‌పేట్‌కు చెందిన మహంకాళి యంగ్ మెన్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాల్లో దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం గణనాథుడి మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడారు. శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివెరిసేలా వినాయక చవితి నవరాత్రులను ప్రజలు ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలని కోరారు. గణనాథుడి ఆశీస్సులతో సర్వ విఘ్నాలు వైదొలగి తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. నవరాత్రులతో పాటుగా నిమజ్జనం సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపడుతోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిధర్ గౌడ్, రాజేష్, దీపక్, నర్సింగ్ రావు, శంకర్ గౌడ్, సన్ని, శశి, కృష్ణ, రోహిత్‌రాజ్, నరేష్, విఘ్నేష్, సునిత్ తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

ఓటు.. సరుకు...

ఓటు... ప్రజల చేతిలో ఒక వజ్రాయుధం లాంటిదంటారు సామాజికవేత్తలు. ఐదేండ్లపాటు పాలకుల విధానాలను, చర్యలను, పోకడలను ఓపిగ్గా భరించి... ఆ తర్వాత తమ చేతిలోని పాశుపతాస్త్రం లాంటి ఓటుతో ఒకే ఒక్క వేటేస్తారు ప్రజలు. అంతటి కీలకమైన ఓటు నానాటికీ తన ప్రభను, ప్రభావాన్ని కోల్పోవటం బాధాకరం. మనీ, మద్యం,

> ఇప్పుడు అదే కోవలో గులాబీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ ఓటుపై చేసిన కామెంట్లపై హాట్ హాట్‌గా చర్చ నడుస్తోంది. 'డబ్బులిస్తే తీస్కోండి.. ఓటు మాత్రం కారుకే వేయండి...' అంటూ ఆయన వ్యాఖ్యానించటంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి వ్యాఖ్యలను సాదాసీదాగా తీసుకోలేం. ఒక ముఖ్యమైన రాజకీయ పార్టీ ప్రతినిధులుగా, అందునా ఆయా పార్టీల విధానపరమైన నిర్ణయాలకు బాధ్యులుగా మనం వారిని చూస్తున్న క్రమంలో అత్యంత జాగ్రత్తగా వారు మసలుకోవాల్సి ఉంటుంది.

మందబలంతో దాన్ని కొనుక్కుంటూ జల్సా చేస్తున్నాయి ధనస్వామ్య పార్టీలు. ఓటుతోపాటు ఆ ఓట్లతో గెలిచిన ప్రజా ప్రతినిధులను సైతం కొనుగోలు చేయటం పాలక పార్టీలకు రివాజుగా మారింది. అలా అమ్ముడుపోవటం ఎమ్మెల్యేలు, ఎంపీలకు కూడా అలవాటుగా మారటం ప్రజాస్వామ్యానికి పట్టిన దుర్గతి. అయితే తమది జాతీయ పార్టీ అంటూ జబ్బలు చరుచుకుంటున్న అధికార బీఆర్‌ఎస్ అగ్రనేతలు తాజాగా ఓటుపై మాటలు తూలటం కడు విడ్డూరం. అప్పుడెప్పుడో తెలుగుదేశాధినేత ఎన్టీఆర్ 'డబ్బులెవరిచ్చినా తీసుకోండి.. ఓటు మాత్రం సైకిల్‌కే వెయ్యండి...' అంటూ వ్యాఖ్యానించటం పలు విమర్శలకు తావిచ్చిందని ఆనాటి సీనియర్ పాత్రికేయులు ఇప్పటికీ గుర్తు చేస్తుంటారు. ఇప్పుడు అదే కోవలో గులాబీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ ఓటుపై చేసిన కామెంట్లపై హాట్ హాట్‌గా చర్చ నడుస్తోంది. 'డబ్బులిస్తే తీస్కోండి.. ఓటు మాత్రం కారుకే వేయండి...' అంటూ ఆయన వ్యాఖ్యానించటంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి వ్యాఖ్యలను సాదాసీదాగా తీసుకోలేం. ఒక ముఖ్యమైన రాజకీయ పార్టీ ప్రతినిధులుగా, అందునా ఆయా పార్టీల విధానపరమైన నిర్ణయాలకు బాధ్యులుగా మనం వారిని చూస్తున్న క్రమంలో అత్యంత జాగ్రత్తగా వారు మసలుకోవాల్సి ఉంటుంది. ప్రజాస్వామ్యంలో కీలకమైన ఓటును, ఓటర్లను చులకనగా చూడటం ఆ స్థాయి వ్యక్తులకు భావ్యం కాదు.



నూతన ఆర్థిక విధానాల అమలు ఫలితంగా సమాజంలోని ప్రతీదీ సరుకైంది. ప్రచార, ప్రసార మాధ్యమాల్లో పొద్దున లేస్తే ఆఫర్లు, డిస్కౌంట్లు చుట్టే వినియోగదారుడి మెదడును తిప్పుతూ అతడిని మార్కెట్ మాయాజాలంలో పడేస్తున్నారు. పెట్టుబడిదారులు తమ లాభాల కోసం వేసే పాచికల్లో మనిషి బంధీ అయిపోతున్నాడు. ఆ క్రమంలో వినిమయతత్వం బాగా పెరిగిపోతోంది. సరిగ్గా ఈ బలహీనతనే ఆసరాగా చేసుకున్న బూర్జువా పార్టీలు... ఓటును కూడా సరుకుగా మార్చేశాయి. దశాబ్దాల క్రితమే ఓటుకు నోటుతో రేటు కట్టేశాయి. దాంతో ఎన్నికలు, రాజకీయాలు డబ్బు మయంతో గబ్బుకొడుతున్నాయి. ఈ పరిస్థితిని తమకు అనుకూలంగా మలచుకున్న వ్యాపారులు, వాణిజ్య వేత్తలు, పరిశ్రమాధిపతులు ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయాల్లో చక్రం తిప్పుతున్నారు. 'డబ్బుంటే సుబ్బిగాడినే సుబ్బరాజు గారంటారు...' అన్నట్టు ఇప్పుడు వందల కోట్లుంటేనే ఎమ్మెల్యే, వేల కోట్లుంటేనే ఎంపీ అవుతామనే భావన సర్వత్రా నెలకొంది. నెలకొనటమేగాదు ఇదే వాస్తవం కూడా.

ఈ క్రమంలో ప్రజా సేవ పక్కకుపోయి... ధనార్జనే రాజకీయ నాయకుల ధ్యేయంగా మారింది. ఫలితంగా అవినీతి, ఆశ్రిత పక్షపాతం రాజ్యమేలుతున్నాయి. భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ ఇదే దుస్థితి.. ఒక్క వామపక్షాల ఏలుబడిలో ఉన్న కేరళలో తప్ప. గతంలో లెఫ్ట్ సర్కార్లు పాలించిన బెంగాల్, త్రిపురలోనూ 'ధన రాజకీయాలకు తావుండేది కాదు. ఎప్పుడైతే ఆయా రాష్ట్రాల్లో కమ్యూనిస్టు పార్టీల ప్రభావం తగ్గిందో అక్కడ కూడా 'మనీ పాలిటిక్స్' మనుగడలోకి రావటం అత్యంత బాధాకరం. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక ఈ దుస్థితి మరింత వ్యవస్థీకృతమైంది. 2014 నుంచి ఇప్పటిదాకా అనేక రాష్ట్రాల్లోని ఎమ్మెల్యేలను కొనుగోలు చేసిన కాషాయ పార్టీ... అక్కడ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చి... దొడ్డిదారిన, దొంగ పద్ధతుల్లో, అనైతిక వ్యవహాలతో గద్దెనెక్కి ఏలుతోంది. ఇది చాలా ప్రమాదకరం.

ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ఓట్లు, ఎన్నికలు అనే వాటికే అర్థం, పరమార్థం ఉండవు, ఉండబోవు. అందుకే దీన్ని మార్చటానికి ప్రతీ ఒక్కరూ కంకణబద్ధులు కావాలి. యువత, మేధావులు, సామాజిక వేత్తలు ఇందుకోసం నడుం కట్టాలి. అప్పుడే ప్రజల కోసం పని చేస్తూ, ప్రజల నుంచి ఉద్భవించిన పుచ్చలపల్లి సుందరయ్య, రావి నారాయణరెడ్డి, మల్లు స్వరాజ్యం, భీమిరెడ్డి నర్సింహారెడ్డి, బొమ్మగాని ధర్మభిక్షం, ఉప్పల మల్సూర్, రజబ్ అలీ, సున్నం రాజయ్య లాంటి మహోన్నత ప్రజాప్రతినిధులను ఈ సమాజానికి అందించగలం. అప్పుడే చట్టసభలు వర్ధిల్లుతాయి. ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. అదే డబ్బు రాజకీయాలకు విరుగుడు మంత్రం.

పేద దేశాలకు అనుగుణంగా నిబంధనలు మారుద్దాం: జి-77



ఎం. కోటేశ్వరరావు
8331013288

ప్రతి ఏడాది సెప్టెంబరు పదహారవ తేదీని "పేద దేశాల శాస్త్ర, సాంకేతిక, నవీకరణ దినం"గా పాటించాలని 2023 సెప్టెంబరు 15-16 తేదీలలో క్యూబా రాజధాని హవానాలో జరిగిన జి-77+చైనా సభ పిలుపునిచ్చింది. నూతన శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధి, సామర్థ్యాలు, పరిస్థితులకు సంబంధించి ప్రస్తుతం అభివృద్ధి చెందిన, వర్ధమాన దేశాల మధ్య తీవ్ర అసమానతలు ఉండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని సభ ఆమోదించిన తీర్మానంలో పేర్కొంది. దానికి నిదర్శనంగా కరోనా వాక్సిన్‌లను ఉదహరించింది. వర్తమాన సంవత్సరంలో కూటమి అధ్యక్షస్థానంలో ఉన్న క్యూబా అధ్యక్షుడు మియల్ డియాజ్ కానెల్ మాట్లాడుతూ కేవలం పది దేశాలు 90శాతం పేటెంట్లు, డిజిటల్ పరిజ్ఞాన ఎగుమతుల్లో 70శాతం కలిగి ఉన్నాయని చెప్పారు. సమాన అంతర్జాతీయ ఆర్థిక, సామాజిక వ్యవస్థ ఏర్పడాలంటే అభివృద్ధి చెందిన దేశాల సాంకేతిక పెత్తనం కొనసాగితే కుదరదని అన్నాడు. అందువలన పేద, వర్ధమాన దేశాల మధ్య ఈ రంగంలో మరింత సహకారం అవసరమని, అందుకే ఆట నిబంధనలను మార్చేందుకు పేద దేశాలు ముందుకు రావాలని చెప్పాడు. ధనిక దేశాలు తమ ప్రయోజనాలకు అనుగుణంగా ప్రపంచాన్ని తీసుకుపోతున్నాయి, పేద దేశాలు ఆట నిబంధనలను మార్చాల్సిన తరుణం వచ్చిందన్నాడు. ప్రపంచంలో ప్రస్తుత బహుముఖ

> ఇటీవలి కాలంలో చైనాను ఎంతగా దెబ్బతీయాలని చూస్తే అంతగా అమెరికా, దాని మిత్రదేశాలు విఫలం, చైనా ముందుకు పోవటం చూస్తున్నదే. అన్నింటినీ మించి పూర్తి సభ్యురాలు కాకున్నా చైనాకు కూటమిలో పెద్దపీట వేయటం, అమెరికా వ్యతిరేక విమర్శలకు వేదికగా ఉన్న చోట భారత్ ప్రేక్షకురాలిగా ఉండటం అమెరికా, ఇతర పశ్చిమ దేశాలకు సుతరామూ ఇష్టం ఉండదు. బహుశా విదేశాంగ మంత్రి గైర్హాజరుకు బయటకు వెల్లడించలేని అసలు కారణం ఇదే కావచ్చు.

సంక్షోభంలో పేద దేశాలు బాధితులని, అసమాన వాణిజ్యం ప్రపంచ ఉష్ణోగ్రతలు పెరగటానికి కారణమని అన్నాడు. హవానా సభ ఆమోదించిన తీర్మానంలోని ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి... అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థను సమూలంగా సంస్కరించాలి. ప్రపంచ విధానాల రూపకల్పన, నిర్ణయాల సంస్థలలో మరింత సమన్వయంతో పాటు వర్ధమాన దేశాలకు ప్రాతినిధ్యం పెరగాలి. శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం, నవకల్పనలు ఈ దేశాలకు అందుబాటులోకి వచ్చే విధంగా విధానాల రూపకల్పన జరగాలి. డిజిటల్ గుత్తాధిపత్యం, అనుచిత పద్ధతులకు జి-77 వ్యతిరేకం. డిజిటల్ అసమానతలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలి. వర్ధమాన దేశాల మీద ఆంక్షలు, ఆర్థికపరమైన బలవంతాలను ఈ కూటమి వ్యతిరేకిస్తుంది. ఇవి అంతర్జాతీయ సూత్రాలను ఉల్లంఘించటమే గాక సామాజిక, ఆర్థిక వృద్ధిని అడ్డుకుంటున్నాయి.

జాత్యహంకారానికి వ్యతిరేకంగా, నిరాయుధీకరణ, నూతన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ లక్ష్యాలతో 1964 జూన్ 15న అంక్టాడ్‌లో ఐరాస ప్రధాన కేంద్రంగా 77 దేశాల కూటమి ఏర్పడింది. దాని నుంచి రెండు ప్రారంభ దేశాలు తప్పుకోగా తరువాత కాలంలో మరో 60దేశాలు చేరాయి. చైనాను తమ సభ్యురాలిగా ఆ కూటమి పరిగణిస్తున్నది. అయితే చైనా మాత్రం తాను సభ్యురాలిని కాదని, కూటమికి అన్ని విధాలుగా సహకరిస్తానని ప్రకటించింది. అన్ని సమావేశాల నిర్ణయాలు, అమలులో భాగస్వామిగా ఉంది. అందువలన సాంకేతికంగా ఇప్పుడు 134 దేశాలే ఉన్నప్పటికీ చైనాను కలుపుకొని పోయేందుకు గాను అది జరిపే సమావేశాలు, చేసే ప్రకటనల్లో జి-77+చైనాగా వ్యవహరిస్తున్నారు. జనాభాలోనూ, ఐరాస దేశాల్లో ఎక్కువ సంఖ్యలోనూ ఈ కూటమిలో ఉన్నాయి. ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రెస్ అందరికోసం పని చేసే ప్రపంచం కోసం పోరాడాలని పిలుపునిచ్చాడు. ఇటీవలి దశాబ్దాలలో పేద దేశాలు కోట్లాది మందిని దారిద్ర్యం నుంచి వెలుపలికి తెచ్చినప్పటికీ ఇప్పుడవి పెరుగుతున్న దారిద్ర్యం, ఆకాశానికి అంటుతున్న ధరలు, ఆకలి, పెరుగుతున్న రుణభారం, వాతావరణ నాశనం వంటి అనేక సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయని చెప్పాడు. ప్రపంచ వ్యవస్థలు, చట్రాలు పేద దేశాలను దెబ్బతీశాయి, ముగింపు ఏమిటో స్పష్టమే, దేశాలను అభివృద్ధి చేయటంలో ప్రపంచం విఫలమవుతున్నదని స్పష్టం చేశాడు. ఈ మాటలు ధనిక దేశాలను అభిశంసించటం తప్ప మరొకటి కాదు. పర్యావరణ న్యాయం జరగాలంటే ఆర్థిక న్యాయం జరగాలి, వాగ్దానం చేసినట్లుగా ధనిక దేశాలు అందుకోసం వంద బిలియన్ డాలర్లను విడుదల చేయాలి, 2025 నాటికి రెట్టింపు నిధులు ఇవ్వాలి, 2027నాటికి ప్రకృతి వైపరీత్యాల గురించి ప్రతి ఒక్క పౌరుడినీ ముందుగానే హెచ్చరించి రక్షణ కల్పించాలన్నాడు. నిరంతర అభివృద్ధి(ఎస్‌డీజీ) లక్ష్యాల సాధనకు ఏటా 500బిలియన్ డాలర్లు సమకూర్చాలి, అభివృద్ధి చెందుతున్న దేశాలలో తద్వారా అభివృద్ధి, వాతావరణ పరిరక్షణ కార్యాచరణకు పూనుకోవాలన్నాడు.

తన మిలిటరీ బలాన్ని చూపి అదిరించి బెదిరించి ప్రపంచాన్ని తన గుప్పెట్లో పెట్టుకొనేందుకు అమెరికా, దాని కూటమిలోని దేశాలు చూస్తున్నాయి. తమకు నచ్చని, తమ బాటలో నడవని దేశాల మీద ఉగ్రవాదం మీద పోరు, మరొక సాకుతో దాడులు, అక్రమణలకు, ఆంక్షల విధింపు వంటి దుర్మార్గాలకు పాల్పడుతున్నాయి. ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంకు వంటి ధనికదేశాల పెత్తనంలోని సంస్థలతో పాటు ధనిక దేశాలు ఇచ్చే రుణాలకు అనేక షరతులు విధిస్తాయి, వడ్డీ రేటు కూడా ఎక్కువే. అదే చైనా ఇచ్చే రుణాలు తక్కువ వడ్డీతో పాటు సాధారణం తప్ప ఐఎంఫ్ మాదిరి షరతులేమీ ఉండవు. ఉదాహరణకు శ్రీలంక, పాకిస్థాన్ వంటి దేశాలకు ఐఎంఎఫ్ ఇచ్చిన రుణాలకు ప్రయివేటీకరణ, పన్నుల పెంపు, అన్నింటినీ ప్రయివేటు రంగానికి అప్పగించాలన్న షరతులతో దేశ ఆర్థిక విధానాల్లో చేయాల్సిన మార్పుల వంటివి ఉన్నాయి. చైనా రుణాలకు సాధారణ హామీ తప్ప మరొక షరతులేదు. ఈ కారణంగానే అనేక పేద, వర్ధమాన దేశాలు చైనా రుణాల కోసం చూస్తున్నాయి. ప్రస్తుతం 160 దేశాలు రుణాలు తీసుకున్నాయి. వాటిలో 150 దేశాల్లో చైనా బీఆర్‌ఐలో పెట్టుబడులు కూడా పొందుతున్నాయి. గడచిన రెండు దశాబ్దాల్లో ప్రపంచ బలాబలాల్లో స్పష్టమైన మార్పు జరుగుతోంది. పేద దేశాల మధ్య వాసి, రాసి పరంగా సహకారం పెరుగుతోంది. నాలుగు దశాబ్దాల క్రితం వర్ధమాన దేశాలు ప్రపంచ జీడీపీలో 24శాతం సమకూర్చితే ఇప్పుడు నలభై శాతానికి పెరిగింది.

ఏ కూటమి సమావేశాలు కూడా రాజకీయాలకు అతీతంగా ఉండవు అన్నది గమనించాలి. బహుముఖ సంక్షోభంలో పేద దేశాలు బాధితులు గనుక ధనిక దేశాలకు వ్యతిరేకంగా సంఘటితం కావాలన్నది ఈ సమావేశాల్లో ముందుకు వచ్చిన అంశం. పేద దేశాలు ఈ పరిస్థితిని ఇంకేమాత్రం భరించే స్థితిలో లేనందున ధైర్యవంతమైన చర్యలకు పూనుకోవాలని వెనెజులా అధ్యక్షుడు నికోలస్ మదురో పిలుపునిచ్చారు. క్యూబా మీద ఆరు దశాబ్దాలుగా అమలు జరుపుతున్న ఆంక్షలు నేరపూరితమైనవని వర్ణించాడు. అమెరికా అనుచిత ఆంక్షలకు బలవుతున్న దేశాల్లో వెనెజులా కూడా ఒకటి అన్నది తెలిసిందే. నికరాగువా అధ్యక్షుడు డేనియల్ ఓర్టేగా మాట్లాడుతూ గత రెండు శతాబ్దాలుగా శత్రువు ఒకటే మనందరికీ తెలుసు, అదే అమెరికా అన్నాడు. పర్యావరణానికి హాని కలిగించే బొగ్గు, చమురు కర్బన ఉద్గారాలతో నిమిత్తం లేని ఆర్థిక వ్యవస్థ



కావాలని కొలంబియా అధ్యక్షుడు గుస్తావ్ పెట్రో కోరాడు. వర్తమాన వాతావరణ మార్పుల కారణంగా 300కోట్ల మంది నెలవులు తప్పుతారని, సారవంతమైన భూములు ఎండిపోతాయని, ఆహార సంక్షోభం ఏర్పడుతుందని, ప్రజాస్వామ్యంలేని పరిస్థితి తలెత్తుతుందని హెచ్చరించాడు. రష్యా-ఉక్రెయిన్ పోరు మీద ఒక వైఖరి అనుసరిస్తున్నదేశాలు ఇజ్రాయెల్-పాలస్తీనా మీద భిన్నవైఖరిని అనుసరిస్తున్నాయని పశ్చిమ దేశాల మీద ధ్వజమెత్తాడు.

హవానా సమావేశాల్లో 30మంది వరకు దేశాధినేతలు పాల్గొన్నారు. ఇటీవల జరిగిన ఢిల్లీ జి-20 సమావేశాల్లో ఆఫ్రికా యూనియన్ను సభ్యురాలిగా చేర్చటంలో ప్రముఖ పాత్ర పోషించి పేద దేశాల ఛాంపియన్‌గా నిలిచినట్లు, వాటి వాణిగా ఉన్నట్లు చెప్పుకున్న ప్రధాని నరేంద్రమోడీ మొత్తం పేద, వర్ధమాన దేశాలతో కూడిన జి-77 సమావేశాలకు ఒక దేశాధినేతగా హాజరు కావాల్సి ఉంది. కనీసం విదేశాంగ మంత్రి జై శంకర్‌నైనా పంపాల్సి ఉండగా మొక్కుబడిగా ఒక అధికారిని పంపటం ఈ కూటమి దేశాల్లో మన గురించి ఎలాంటి అభిప్రాయాలకు తావిస్తుందో వేరే చెప్పనవసరం లేదు. ఈ నెల పద్దెనిమిది నుంచి 22వరకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాల కారణంగా మంత్రి హాజరు కావటం లేదని ప్రకటించారు. హవానా సమావేశాలు 15, 16 తేదీల్లో ముగిశాయి. పద్దెనిమిదవ తేదీన పార్లమెంటులో జరిగిందేమీ లేదు.

> ఏ కూటమి సమావేశాలు కూడా రాజకీయాలకు అతీతంగా ఉండవు అన్నది గమనించాలి. బహుముఖ సంక్షోభంలో పేద దేశాలు బాధితులు గనుక ధనిక దేశాలకు వ్యతిరేకంగా సంఘటితం కావాలన్నది ఈ సమావేశాల్లో ముందుకు వచ్చిన అంశం. పేద దేశాలు ఈ పరిస్థితిని ఇంకేమాత్రం భరించే స్థితిలో లేనందున ధైర్యవంతమైన చర్యలకు పూనుకోవాలని వెనెజులా అధ్యక్షుడు నికోలస్ మదురో పిలుపునిచ్చారు. క్యూబా మీద ఆరు దశాబ్దాలుగా అమలు జరుపుతున్న ఆంక్షలు నేరపూరితమైనవని వర్ణించాడు. అమెరికా అనుచిత ఆంక్షలకు బలవుతున్నదేశాల్లో వెనెజులా కూడా ఒకటి అన్నది తెలిసిందే.

పార్లమెంటులో ప్రతిపక్షాలతో సంప్రదింపులు, ఇతర అవసరాల కోసం పార్లమెంటరీ శాఖ మంత్రి ఉన్నారు. విదేశాంగ మంత్రి చేసేదేమీ లేదు. పార్లమెంటు సమావేశాలకు హాజరుకావటానికి తగినంత సమయం ఉన్నప్పటికీ వెళ్లకపోవటానికి కారణం ఏమిటి ?

దశాబ్దాల తరబడి అమెరికా, దాని మిత్ర దేశాల అన్ని రకాల దిగ్బంధనానికి గురి అవుతున్న క్యూబా జి-77కు ఆతిథ్యం ఇస్తున్నది. ఇది సహజంగానే అమెరికాకు ఇష్టం ఉండదు. లాటిన్ అమెరికా, కరీబియన్ ప్రాంతంలోని అనేక దేశాలను అమెరికాకు వ్యతిరేకంగా కూడగట్టటంలో క్యూబా కీలకపాత్ర పోషిస్తున్నది. ఆ ప్రాంత దేశాలతో చైనా సంబంధాలు, పలుకుబడి కూడా పెరుగుతున్నది. ఆగస్టు 21న సెంట్రల్ అమెరికన్ పార్లమెంటు సమావేశం ఆమోదించిన తీర్మానంలో చైనాను శాశ్వత పరిశీలక దేశంగా ఆమోదిస్తూ అంతకు ముందు ఆ స్థానంలో ఉన్న చైనా తిరుగుబాటు రాష్ట్రమైన తైవాన్‌కు ఇచ్చిన హోదాను రద్దు చేసింది. చైనా-లాటిన్ అమెరికా దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం ఏటా 18శాతం పెరుగుతూ 2022 నాటికి 485.8 బిలియన్ డాలర్లకు చేరింది. చైనా పెట్టుబడులు కూడా పెద్ద ఎత్తున పెరిగాయి. ఆ కూటమిలోని దేశాలు అమెరికా, ఇతర ధనిక దేశాల పెత్తనాన్ని వ్యతిరేకిస్తున్నాయి. రష్యా -ఉక్రెయిన్ వివాదంలో అమెరికాకు వంతపాడేందుకు నిరాకరించాయి. మరోవైపున చైనా సహకారాన్ని దెబ్బతీసేందుకు పేద దేశాల మధ్య విభజనకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. పేద దేశాల ఛాంపియన్ భారత్ అని చెబుతున్నది. చైనాను వర్ధమాన దేశంగా గుర్తించకూడదంటూ ఏకంగా అమెరికా పార్లమెంటులో ఒక తీర్మానాన్నే చేశారు. చైనా ప్రపంచంలో రెండవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నప్పటికీ జనాభా ఎక్కువగా ఉన్న కారణంగా తలసరి జీడీపీ, ఆదాయం కూడా వర్ధమాన దేశాల స్థాయిలోనే ఉంది. వర్ధమానదేశంగా గుర్తిస్తే కొన్ని రాయితీలు ఇవ్వాల్సి ఉంటుంది, వాటిని ఎగవేసేందుకే తిరస్కరణ అన్నది స్పష్టం. ఇటీవలి కాలంలో చైనాను ఎంతగా దెబ్బతీయాలని చూస్తే అంతగా అమెరికా, దాని మిత్రదేశాలు విఫలం, చైనా ముందుకు పోవటం చూస్తున్నదే. అన్నింటినీ మించి పూర్తి సభ్యురాలు కాకున్నా చైనాకు కూటమిలో పెద్దపీట వేయటం, అమెరికా వ్యతిరేక విమర్శలకు వేదికగా ఉన్న చోట భారత్ ప్రేక్షకురాలిగా ఉండటం అమెరికా, ఇతర పశ్చిమ దేశాలకు సుతరామూ ఇష్టం ఉండదు. బహుశా విదేశాంగ మంత్రి గైర్హాజరుకు బయటకు వెల్లడించలేని అసలు కారణం ఇదే కావచ్చు. ◆



'శాంతి' ఆలోచనలే సమాజానికి రక్ష



కె.వి.ఎల్
733067737

ప్రతి సంవత్సరం జరుపుకున్నట్టే ఈ ఏడాది కూడా సెప్టెంబర్ 21న 'ఇంటర్నేషనల్ డే ఆఫ్ పీస్' కార్యక్రమాన్ని ప్రపంచమంతా నిర్వహిస్తుంది. 'ప్రపంచశాంతిని నిర్మించాలంటే కేవలం కోర్కెలు ఉన్నంత మాత్రాన సరిపోవని, ప్రపంచ ప్రజలంతా క్రియాశీలమైన పాత్ర పోషించి, అందుకు అవసరమైన కార్యక్రమాలను రూపొందించుకోవాలని 2023 సంవత్సరం "యాక్షన్స్ ఫర్ పీస్" అనే థీమ్‌తో "ఇంటర్నేషనల్ డే ఆఫ్ పీస్" కార్యక్రమాన్ని ప్రపంచమంతటా నిర్వహించాలని' ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ పిలుపునిచ్చింది. సమాజ పరిణామక్రమంలో భాగంగా ఆదిమ సమాజం నుండి అభివృద్ధి చెందిన నేటి సమాజం వరకు మానవుల ఆలోచనలో, జీవన విధానంలో అనేక మార్పులు సంభవించాయి. "అభివృద్ధిలోనూ చాలా మార్పులు వస్తున్నాయి. ఈ కాలంతోపాటు శ్రమిస్తున్న మానవుని ఆలోచనలో, మేధావుల ఆలోచనలో వచ్చిన మార్పుల ఫలితంగానే జరిగాయి. ఈ క్రమంలో అనేక యుద్ధాల అనుభవాల నుండి ఎంతోమంది మేధావులకు కొత్త ఆలోచనలు పుట్టుకొచ్చాయి. యుద్ధం వల్ల జరుగుతున్న ప్రమాదం, కష్టనష్టాలు, పాలకుల బాధ్యతలపై చర్చలొచ్చాయి.

ఐన్‌స్టీన్ చెప్పినట్లుగా 'మన ఆలోచనల్ని బట్టి మనం సృష్టించుకునే సమాజం ఉంటుందని' ప్రపంచం నమ్మింది. ఫలితంగా యుద్ధాలను, శాంతిని, గురించి ఆలోచించి ఈ రెండింటిలో ఏది మానవ సమాజాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తుంది? ఏది విధ్వంసాన్ని, నష్టాలను కలగజేస్తుంది అని ఆలోచించటం వల్ల ప్రపంచం శాంతియుతమైన సమాజం కావాలని ఆలోచనకు బలాన్ని, నిర్మాణాన్ని, కార్యరూపాన్ని ఇవ్వాలనుకుంటూ అటువైపుగా పయనిస్తుంది. వీటికి భిన్నంగా సామ్రాజ్యవాద శక్తులు మాత్రం యుద్ధ ఆలోచనలో మునిగి తేలుతూ దేశాల మధ్య తగాదాలు పెట్టి ఆయుధ వ్యాపారం చేసి లబ్ది పొందాలనుకుంటున్నాయి.

17వ శతాబ్దం ప్రారంభంలో ఫ్రాన్స్ నాయకులలో ఒకరైన "డుక్ డి సిల్లీ", అటు తర్వాత శాంతి ఉద్యమాల మద్దతు దారులు "బెంజిమిన్ ఫ్లాంకిన్" యుద్ధం శాంతి గురించి విశ్లేషించాడు. రాజ్యంలో ఎక్కువ సైన్యం ఉంటే మరొక రాజ్యంపై దాడి చేస్తారు. ఎక్కువ జనాభా ఉంటే సైన్యంలోకి ఎక్కువమంది వస్తారు. మితిమీరిన సైన్యంతో రాజ్యాల మీద దాడులు జరుగుతుంటే చాలా మంది చంపబడుతారనీ, కాబట్టి జనాభాను, సైన్యాన్ని తగ్గించాలన్నారు. ఆరోజుల్లోనే ఆయనలో సైన్యం మీద ఖర్చు ఎక్కువ పెట్టవద్దన్న ఆలోచన మొదలైంది. యుద్ధాలను నియంత్రించాలని, ప్రజలను కాపాడుకోవాలని, వారిని అభివృద్ధి పథంవైపు నడిపించాలని, శాంతిని స్థాపించాలని పేర్కొన్నాడు. అంతేకాదు "అధికారిక సైనిక స్థావరాలు ఏ విధమైన ప్రభుత్వంలోనూ స్వేచ్ఛకూ, సేచ్ఛా యుతమైన జీవితాలకు సమంజసమైనవి కావు, పైగా 'రిపబ్లికన్ల'కు విరుద్ధమైనవిగా పరిగణించ బడతాయని" ఆయన ప్రపంచహితం, ప్రపంచ శాంతిని స్థాపన కోరి చెప్పిన మాటలు ఇప్పటికీ అన్ని దేశాల పాలకులకు అనుసరణీయమైనవి. కానీ ప్రపంచంలో ఏమి జరుగుతుంది? ఈ ప్రపంచం ఏమి కోరుకుంటుంది? వివిధ దేశాలలో అధికారంలోకి వచ్చిన "పాలకులు" ఏమి చేస్తున్నారు? అనేది నేడు ఆలోచించాలి. పాలకుల మీద ప్రపంచ శాంతి ఆలోచనల గురించి చర్చించే ఒత్తిడి తీసుకురావాలి.

1846 సంవత్సరంలో శాంతిని కోరుతూ "ఎలీహబర్రిట్" యూనివర్సల్ బ్రదర్స్‌హుడ్ 'లీగు'ను స్థాపించాడు. దానికి బలం చేకూర్చటానికి, ఆనాడే 20 వేల మంది బ్రిటిష్ సభ్యత్వాన్ని, 20వేల మందిని అమెరికన్ సభ్యత్వంలో చేర్పించి దాన్ని ప్రకటించాడు. శాంతి గొంతుకను వినిపించాడు. శాంతికోసం ఎనలేని కృషి చేశాడు. ప్రపంచంలో 'యుద్ధం' జరిగిన ప్రతిసారి, దానికి భిన్నంగా 'శాంతి' ఆలోచన సమాజంలో పుడుతుంది. అలా ఎవరికి వారు ఆలోచించటం మొదలు పెట్టారు. అందుకు మేధావులు, కవులు, రచయితలు, సైంటిస్టు, కళాకారులు, డాక్టర్లు, లాయర్లు, సినిమా రంగానికి చెందిన యాక్టర్లు, దర్శకులు, మహిళలు, శాంతి ఉద్యమకారులు, శ్రేయోభిలాషులు అనేక సందర్భాలలో జరిపిన సమావేశాలు, సమాలోచనల ఫలితంగా శాంతి ఉద్యమ ఆలోచనలు బలపడ్డాయి. 'ప్రపంచ శాంతి' ఆలోచనకు బలం చేకూరింది. ఆ వాతావరణంలోనే వివిధ దేశాలలో శాంతి సంఘాలు ఏర్పడ్డాయి. 1917లో అక్టోబర్ విప్లవం విజయవంతమైంది. ఈ కాలంలోనే (యుద్ధకాలంలో) ఏరులైపారుతున్న రక్తపునేల మీద లక్షలాది రష్యన్ మహిళలంతా పిడికిళ్లు బిగించి 'మాకు యుద్ధం వద్దు, శాంతి కావాలి, ఆహారం కావాలి' అంటూ వీధుల్లోకి వచ్చి యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా చేసిన శాంతి ప్రదర్శన ప్రపంచానికి ఆదర్శనీయమైనదిగా నిలిచింది. సోషలిస్టు మహోద్యమ నాయకుడు కామ్రేడ్ లెనిన్ 1917 అక్టోబర్ 26న శాంతి డిక్రీని ప్రవేశపెట్టాడు. దేశాల మధ్యన శాంతి ప్రాధాన్యతను, తక్షణ అవసరాన్ని, ఆదర్శవంతమైన సూత్రాలను ప్రపంచ దేశాల ప్రజల మీదుంచి, శాంతిస్థాపనకు ఆయన ఆదర్శంగా నిలిచాడు.

ఓవైపు ప్రపంచశాంతి ప్రాధాన్యత రోజురోజుకూ పెరుగుతోంది. మరొకవైపు సామ్రాజ్యవాదం, యుద్ధోన్మాదం, అహింస, అసహనం, టెర్రరిజం జాత్యాహంకారం, మతోన్మాదం, పేట్రేగిపోతోంది. వివిధ దేశాలమధ్య యుద్ధాలు సాగుతున్నాయి. ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ నిబంధనలను, సూత్రాలను పట్టించుకోకుండా సైనికబడ్జెట్‌ను విపరీతంగా పెంచుతున్నారు. సామ్రాజ్యవాద, యుద్ధోన్మాద దేశాలు, ఇతర దేశాల సార్వభౌమాధికారాన్ని గౌరవించకుండా, వాటిపై దాడులు చేస్తున్నాయి. అంతేకాకుండా ఆయా దేశాల్లోని సహజ వనరుల మీద పెత్తనాన్ని, ఆధిపత్యాన్ని చెలాయిస్తూ, దోపిడీ రహదారులకు మార్గాన్ని సుగమం చేస్తున్నాయి. భూమ్మీద శాంతి సుస్థిరత, అభివృద్ధికి అగాధం కల్పిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో శాంతి భద్రతల కోసం, శాంతియుతమైన పరిష్కార ప్రతిపాదన పద్ధతుల ద్వారా శాశ్వత పరిష్కారానికి తీవ్రమైన కృషి చేయటం లక్ష్యంగా సాగుతుంది. ఇది ఏదో ఒక సంవత్సరం, లేదా కొన్ని సంవత్సరాలు మాత్రమే పనిచేసి మౌనంగా కూర్చుంటే కుదరదు. అలాగే ఎవరో ఒకరు మాత్రమే, ఒక సంస్థ మాత్రమే పనిచేస్తే లక్ష్యం నేరవేరదు. శాంతిసాధన ఉద్యమం నిరంతర ప్రక్రియ. ఇది సజీవశాంతి. ఉద్యమ నదిలా నిరంతరం సాగుతుండాలి. అందరూ దీని గురించి ఆలోచించాలి. అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 21న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ జరిగే కవిసమ్మేళనాన్ని జయప్రదం చేయాలి.

ఇదీ ధర్మం



కె. శాంతారావు
9959745723

చూసావటే... అప్రాచ్యపు వెధవలు. ఎంతకు తెగించారో, ఏది బడితే అది వాగుతున్నారు. సనాతన ధర్మం అంటే ఒకడు డెంగ్యూ అంటాడు, మరొకడు కుష్టురోగం అంటాడు. అందుకే మా నాయకుడు ఈ గర్వపోతుల ముసుగులను ఒక్కదెబ్బతో చీల్చిపారేసాడు. సనాతన ధర్మాన్ని పాతరేసేందుకు పెద్ద కుట్రే జరుగుతున్నట్టు కుండబద్దలు కొట్టాడు. ఇప్పుడిక ఇండియా పేరెత్తారంటే చమ్డాతీస్తారు తెలిసిందా?

- ఎవరిదీ
- ఎవరిది అంటావేంటి, ముందుగా నీది. మాట్లాడితే 'హేమేరా ఇండియా, ఓ మేరా ఇండియా' అంటూ ఎప్పుడూ ఇండియాను వెనకేసుకొస్తావుగా.
- అయ్యోరామ. అది పాటండి. దేశభక్తి గీతాలు చాలామటుకు ఇండియా పేరుతోనే ఉంటాయి. ఇంగ్లీషులో అయితే మన దేశాన్ని ఇండియా అనే అంటారు. ప్రతిపక్షం వారు 'ఇండియా' పేరుతో కూటమి పెట్టుకున్నారని మీరు అంతగా అంత ఇదైపోతే ఎలా..?
- నోర్మూయ్. మాటల మాటున గారడీ చేద్దామని అనుకున్నారా? ఇండియా పేరును రాజకీయాలకు వాడుకుంటారా? అదీ చూస్తాం. అందుకే ఇండియా పేరును భారత్‌గా మేం మార్చేయదలచుకున్నాం.
- మార్చుకోండి. ఇండియా అన్నా భారత్ అన్న ఒక్కటేగా, ప్రతి ఒక్కరికీ ఇది తెలుసు. మీరే వేర్వేరు అనుకుంటున్నారు. మన పిల్లలు రోజూ బడిలో ప్రతిజ్ఞ కూడా చేస్తారు. 'భారతదేశము నా మాతృభూమి. భారతీయులు అందరూ నా సహోదరులనీ...'
- అదే అదే ఆ బ్రిటిష్‌వాడు వచ్చి మనల్ని సర్వనాశనం చేసాడు. ఆ బ్రిటిష్ ఇండియానే మన బుర్రలను ఇప్పుడు ఖరాబు చేసింది. అరెరె... మన బడుల్లో వేద మంత్రాలుండవు. సరస్వతీ పూజలు లేవు. అంతా అల్లకల్లోలం గందరగోళం చేసి పారేసారు.
- గందరగోళ పడుతున్నది మీరు. ఇప్పుడేమయింది. అంతగా విరుచుకు పడుతున్నారు.
- ఏమయిందా..? ఆ పాశ్చాత్య చదువులకు లోబడే కదా! మన వేదాలను అటకెక్కించారు. ఇప్పుడు ప్రతి వెధవా సనాతన ధర్మాన్ని హేళన చేసేవాడే.
- హేళన చేయకూడదంటే మీరు సనాతన ధర్మానికి ఓ స్పష్టమైన నిర్వచనం ఇవ్వాలి. నలుగురు గుడ్డివాళ్ళు కలసి ఏనుగును వర్ణించినట్టు వర్ణిస్తే ఎలా..? ప్రవచనకారులు ఏదిబడితే అది మాట్లాడుతున్నారు.
- వేదాలు అపౌరషేయాలు. మానవ మాత్రులు రాసినవి కావు. భగవంతునిచే సృష్టించబడినవి. అలాగే సనాతన ధర్మం కూడా. ఈ విశ్వంలా ఆది మధ్యాంత రహితమైనది పంచభూతాల్లా శాశ్వతమైనది.
- ఏ ఒక్కరూ రాయకుండానే వేదాలు అలా ఆకాశంలో ఊడిపడ్డాయా? అది మీరు నమ్ముతున్నారా?
- ఏం నీవు నమ్మవా?
- నేను నమ్మను గాక నమ్మను. ఎవరో ఒకరు రాస్తేనే అవి పుట్టాయి. వాల్మీకి రాస్తేనే రామాయణం పుట్టింది. వ్యాసుడు రాస్తేనే మహాభారతం పుట్టింది. అలాగే మనువురాస్తేనే మనుస్మృతి పుట్టింది. భగవద్గీతలో కృష్ణుడు 'చాతుర్వర్ణం మయాసృష్టి' అని అన్నాడు. వ్యాసుడో, మనువో రాస్తేనే గదా ఆ సనాతన ధర్మం పుట్టింది. వర్ణవ్యవస్థను ఆ సనాతన ధర్మం సమర్థిస్తున్నది.
- నీవూ ఇండియా కూటమిలా వితండవాదం చేస్తున్నావు. అందుకే 'నస్త్రీ స్వాతంత్ర్య మర్హతిః' అని ధర్మం చెపుతున్నది.
- స్త్రీలకు స్వాతంత్ర్యం అక్కర్లేదని సనాతన ధర్మం చెపుతున్నప్పుడు ఆఫ్ఘనిస్తాన్ తాలిబాన్లు మాదిరి మీరూ స్త్రీలను చదువుకోనివ్వకూడదుగా. మరెందుకు మీ నాయకుడు 'బేటీపడావో - బేటీ బచావో' అని ఊరేగుతున్నారు.
- తాలిబన్‌లతో మమల్ని పోలుస్తావా?



నిన్నూ... నిన్నూ...

- ఏం కొడతారా? అంతకన్నా మీరేం చేయగలరు? మూర్ఖులెప్పుడూ అసహనంతో ఆధిపత్యాన్ని చూపుతూనే ఉంటారు. కానీ ఇది తిరుగుబాటు యుగం. తిరుగుబాటు రూపాలూ మేం మార్చుకోగలం. అందులో గాంధి మహాత్ముడు ప్రసాదించిన సత్యాగ్రహం ఒకటి.
- మరి గాంధీ కూడా సనాతన ధర్మం బలపరిచాడు కదా!
- లేదు. అలా అని మీ నాయకుడు చెప్పుకుంటున్నాడు. కావాలని ప్రజలను గందరగోళపరుస్తున్నాడు. 'రఘుపతి రాఘవ రాజారాం. పతీతపావన సీతారాం. ఈశ్వర్ అల్లా తేరేనామ్. సబకో సమ్మతి దే భగవాన్' ప్రజలందరికీ ఒక్కడే దేవుడున్నాడు. హిందూ-ముస్లిం భాయ్ భాయ్ అని నడిచాడు. బ్రిటిషోడ్ని తరమడానికి ప్రజలందర్నీ ఒక్క తాటిపై నిలిపాడు.
- గాంధీని పొగుడుతావేంటి?
- ఏం ఎందుకు పొగడకూడదు. నిన్నగాక మొన్న మీ నాయకుడు జి-20 సమావేశాల్లో దేశాధినేతలందర్నీ రాజ్‌ఘాట్‌కు తీసుకెళ్ళి గాంధీ సమాధి వద్ద ఆ మహనీయునికి నివాళులు అర్పించారుగా మరి!
- అదీ... అదీ. ఓ రాజకీయ ఎత్తుగడ. అగ్రదేశాల సరసన నిలబడాలంటే అలాంటివి ఎన్నో చేయాలి. అవన్నీ నీ కర్థం కావులే.
- ఏం అర్థం కావు. సనాతన ధర్మం తొలగించాలన్న వారి తలనరికి తెస్తే పదికోట్లు రూపాయలు ఇస్తామని బెదిరించడం అర్థం కాదా? అలాంటి హింసాయుత ప్రేలాపనలను, చర్యలను ఖండించని మీ నాయకుని మౌనం అర్థం కాదా? ఏం అర్థం కావు.
- ఏమిటలా రెచ్చిపోతున్నావు.
- రెచ్చగొడుతున్నది మీరు. పిల్లే కదా! ఏం చేస్తుంది అని నాలుగు గోడల మధ్య బంధించి కొట్టిచూడు. ఆ పిల్లే పులి అవుతుంది. కళ్ళు పీకేస్తుంది తెలుసా..?
- అయితే తప్పంతా మా నాయకునిదే అంటావా?
- అధర్మాన్ని ధర్మంగా ప్రచారం చేస్తున్న మీలాంటి వారిది కూడా...
- అధర్మమా?
- అవును అధర్మమే. స్త్రీలకు స్వేచ్ఛా సమానత్వం ఇవ్వనిది అధర్మం కాదా? శూద్రులు, పంచములు, దళితులు, ఆదివాసులు అంటూ అస్పృశ్యతను పాటించడం అధర్మం కాదా? మతం పేరుతో మారణహోమం, దేవుని పేరుతో ఊచకోతలు కోయడం అధర్మం కాదా? ఈ అధర్మాలే కదా మీరంటున్న సనాతన ధర్మం కాదని చెప్పండి. మీరు చెపుతారా? మీ నాయకుడు చెపుతాడా?
- మరి నీవు చెపుతున్న ధర్మం ఏమిటో...
- పాతది ఏదీ గొప్ప కాదు. కొత్తది ఏదీ తప్పుకాదు. ధర్మం కూడా మారుతూ ఉంటుంది కాలనుగుణంగా. సనాతన ధర్మం స్థానంలో సంస్కరణోద్యమాలు, ఆధునాతన భావాలు ఎన్నో పుట్టుకొచ్చాయి. వాటికి దేవుడు కేంద్రం కాదు. మనిషే కేంద్రం. మానవాభ్యుదయమే ఈ ఆధునిక యుగధర్మం.
- ఏమిటో ఈ యుగధర్మం?
- అలా అడిగారు. బావుంది. వందేండ్ల క్రితమే మన తెలుగువాడే మహాకవి గురజాడ మనిషి మనుగడకు మార్గం చూపాడు. నవీన మానవుడు ఈ విధంగా నడుచుకోవాలని తేటతెల్లం చేసాడు. అలతి అలతి పదాలతో అందరికీ అర్థమయ్యేలా ముత్యాల సరాల్లో దేశభక్తి గీతం రచించాడు.

దేశమును ప్రేమించుమన్నా / మంచి అన్నది పెంచుమన్నా / వట్టి మాటలు కట్టిపెట్టోయ్ / గట్టిమేల్ తలపెట్టవోయ్ / ఈ సురోమని మనుషులంటే దేశమేగతి బాగుపడునోయ్ / జల్దుకొని కళలెల్ల నేర్చుకు దేశి సరుకులు నింపవోయ్ / సొంత లాభం కొంత మానుకు పొరుగువానికి తోడుపడవోయ్ / దేశమంటే మట్టికాదోయ్. దేశమంటే మనుజులోయ్ ఇలా ఎన్నో విధాలుగా ఎన్నెన్నో పద్ధతుల్లో ఉద్బోధించాడు. వీటి అర్థం పరమార్థం తెలుసుకుని ఆచరిస్తే తమ వ్యక్తిగత జీవితాలేగాదు, దేశ నిర్మాణంలో సైతం వారు నిస్సందేహంగా భాగస్వాములవుతారు. ఇదీ ధర్మం అంటే... తెలిసిందా!

(నేడు గురజాడ 161వ జయంతి)

ముస్లిం ధోబి ఘాట్లకు, లాండ్రీ షాపులకు ఉచిత్ విద్యుత్‌ను ఖండిస్తున్నాం : బండి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ముస్లిం ధోబీ ఘాట్లకు, లాండ్రీషాపులకు 250 యూనిట్ల ఉచిత పథకాన్ని వర్తింప చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ఖండిస్తున్నామని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిర్ణయంతో ధోబీ వృత్తిపై ఆధారపడి బతుకుతున్న రజకులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఓవైసీని సంతోష పెట్టడానికి రజకుల పొట్టగొడతారా? అని ప్రశ్నించారు. వృత్తులపై ఆధారపడ్డ బీసీలు, ఎస్సీలను కేసీఆర్ మోసం చేస్తున్నారని ఆరోపించారు.

'బాబుతో నేను' పోస్టర్ ఆవిష్కరణ



- సిగ్నేచర్ క్యాంపెయిన్

నవతెలంగాణ-హైదరాబాద్

తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ తెలుగుదేశం శ్రేణులు సిగ్నేచర్ క్యాంపెయిన్ చేపట్టాయి. అలాగే 'బాబుతో నేను' పోస్టర్‌ను సైతం ఆవిష్కరించాయి. బుధవారం ఎన్టీఆర్ భవన్ వద్ద తెలంగాణ తెలుగుదేశం ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ ప్రసూన, తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు భవనం షకిలారెడ్డి నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం. పోస్టర్‌ను ఎన్టీఆర్ భవన్ మెయిన్‌గేట్ ఎదుట ప్రదర్శించారు. తెలుగుదేశం కార్యకర్తలేగాక, రోడ్డు వెంట వెళ్లేవారు సైతం చంద్రబాబుకు మద్దతుగా ఈ బ్యానర్‌పై సంతకాలు చేశారు. చంద్రబాబు జైలు నుంచి విడుదలయ్యే వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని ప్రకటించారు. ఏపీ ముఖ్యమంత్రి జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజ్మీరా రాజునాయక్, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి సాంబశివరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలంపల్లి అశోక్, రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి లీలా పద్మావతి ,ఐటీ ఉద్యోగులు, ఎన్టీఆర్ భవన్ సిబ్బంది, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

నాడు వైట్ రేషన్‌కార్డు... నేడు వందల కోట్లు ఎలా వచ్చే?



- అన్నీ భూ కబ్జాలు,ఆక్రమణలే
- ఆలేరు ఎమ్మెల్యే భర్త మహేందర్‌రెడ్డిపై అయోధ్యరెడ్డి తీవ్ర విమర్శలు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

నాడు వైట్ రేషన్‌కార్డు...నేడు వందల కోట్లు ఎలా వచ్చాయని టీపీసీసీ అధికార ప్రతినిధి బొర్రెడ్డి అయోధ్యరెడ్డి ఆలేరు ఎమ్మెల్యే సునీతా మహేందర్‌రెడ్డిని ప్రశ్నించారు. ఆలేరు నియోజకవర్గంలో భూకబ్జాలు, ఆక్రమణలు చేస్తున్నారని ఆరోపించారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. టీఎస్ఐఐసీ కోసం తుర్కపల్లిలో భూ సేకరణ చేస్తున్నారని చెప్పారు. సర్వే నెంబర్ 72లో 155 ఎకరాల భూమి ఉంటే, 108 ఎకరాల భూమికి నోటిఫికేషన్ ఇచ్చారని తెలిపారు. .ఇందులో 93 ఎకరాలు మాత్రమే టీఎస్ఐఐసీకి తీసుకుందని చెప్పారు. మిగిలిన 15 ఎకరాల భూమి ఆలేరు ఎమ్మెల్యే సునితా మహేందర్‌రెడ్డి కబ్జా చేశారని ఆరోపించారు. మిగిలిన 15 ఎకరాల భూమిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. 43 మంది రైతుల దగ్గర తీసుకున్న భూమికి ప్రభుత్వం ఇచ్చిన చెక్‌లు బౌన్స్ అయ్యాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో బీఆర్ఎస్‌లో వణుకు మొదలైందన్నారు. ఆ భయంతోనే మంత్రి హరీశ్‌రావు ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని విమర్శించారు.

అంతర్రాష్ట్ర డ్రగ్స్ మూఠా అరెస్ట్

- 1030 గ్రాముల చెరాస్, 2కిలోల గంజాయి స్వాధీనం

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నగరంలో డ్రగ్స్ సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాకు చెందిన ఇద్దరితోపాటు మరో నిందితున్ని నార్కోటెక్ బ్యూరో అరెస్టు బుధవారం చేసింది. నార్కోటెక్ బ్యూరో ఎస్పీ జి.చక్రవర్తి తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన హైదర్ ఎక్బాల్ సిద్ది మక్వా, ముస్తాక్ షా డ్రగ్స్ సరఫరా చేస్తున్నారు. హైదరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో గుట్టుచప్పుడు కాకుండా డ్రగ్స్ సరఫరా చేస్తున్నారు. ఇద్దరూ డ్రగ్స్ తీసుకుని పహాడీషరీఫ్‌కు వచ్చినట్టు సమాచారం అందుకున్న నార్కోటెక్ బ్యూరో అప్రమత్తమైంది. పహాడీషరీఫ్ పోలీసులతో కలిసి ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. నిందితులిచ్చిన సమాచారంతో డ్రగ్స్ ఉపయోగిస్తున్న పహాడీషరీఫ్‌కు చెందిన సయ్యద్ జావీద్‌ను అరెస్టు చేశారు. నిందితులు విద్యార్థులకు, యువతకు, ఇతరులకు డ్రగ్స్, గంజాయి సరఫరా చేస్తున్నారు. వారి నుంచి ఏడు లక్షల విలువగల 1030 గ్రాముల చెరాస్, 2కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

ఏరోస్పేస్ రంగానికి గేర్ బాక్స్‌లు

- స్కంద ఏరోస్పేస్ తయారీ
- హైదరాబాద్‌లో యూనిట్ ప్రారంభం



హైదరాబాద్ : నగర కేంద్రంగా పని చేస్తోన్న రఘువంశీ మెషీన్ టూల్స్, అమెరికన్ సంస్థ రేవ్ గేర్స్ ఎల్ఎల్సీ సంయుక్త భాగస్వామ్యంతో ఏర్పాటైన స్కంద ఏరోస్పేస్ టెక్నాలజీ ప్రయివేటు లిమిటెడ్ (ఎస్ఏటిపిఎల్) తన అత్యాధునిక గేర్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఏరోస్పేస్-స్టాండర్డ్ గేర్లను తయారు చేసే ఈ కేంద్రాన్ని రాష్ట్ర ఐటి శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, తెలంగాణ ప్రభుత్వ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ డైరెక్టర్ ప్రవీణ్ పిఎ లాంచనంగా ప్రారంభించారు. "స్కంద ప్రారంభోత్సవం భారత ఏరోస్పేస్, రక్షణ రంగ సామర్థ్యాలను బలోపేతం చేయడానికి, కీలకమైన రంగాలలో దేశం స్వావలంబనకు దోహదపడే దిశగా ఒక ముఖ్యమైన అడుగు. ఏరోస్పేస్ సామర్థ్యాలను ముందుకు తీసుకెళ్లడంలో భారతదేశపు స్థిరమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. రక్షణ, విమానయాన రంగాల్లో దేశం పురోగతి సాధిస్తున్న తరుణంలో, స్కంద నుంచి వస్తున్న ఈ సరికొత్త, అధునాతన ప్లాంటు భారతదేశంలో, ప్రపంచ వేదికపై ఏరోస్పేస్ తయారీ భవిష్యత్తును రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందనే వాగ్దానాన్ని కలిగి ఉంది" అని రఘువంశీ మేనేజింగ్ డైరెక్టర్ వంశీ వికాస్ పేర్కొన్నారు.

13 నుంచి ఇంటీరియర్ ఎక్స్‌పో

- నగరంలో డిజైన్ డెమోక్రసీ ఏర్పాటు3

హైదరాబాద్ : ఇంటీరియర్, లైఫ్‌స్టైల్‌కు సంబంధించి ప్రీమియర్ డిజైన్ ఫెస్టివల్, డిజైన్ డెమోక్రసీ 2023ను అక్టోబర్ 13 నుంచి 15 తేదిల్లో ఏర్పాటు చేస్తున్నట్లు డిజైన్ డెమోక్రసీ వ్యవస్థాపకురాలు పల్లికా శ్రీవాస్తవ్, శైలజా పట్వారీ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. నగరంలోని ఎన్ కన్వెన్షన్‌లో జరుగనుందన్నారు. ఇందులో 70 మంది ఎగ్జిబిటర్లు తమ ఫర్నీచర్, ఇంటీరియర్ డిజైన్ ఉత్పత్తులను ప్రదర్శించనున్నారని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఆర్డర్‌పై కొనుగోలు కూడా చేసుకునే సౌలభ్యం ఉంటుందన్నారు.

వారం రోజుల్లో సమస్యలు పరిష్కరించాలి

లేకపోతే నిరవధిక సమ్మె : తెలంగాణ టీచింగ్ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తమ సమస్యలను వారం రోజుల్లో పరిష్కరించాలనీ, లేకపోతే నిరవధిక సమ్మెకు వెళతామని తెలంగాణ టీచింగ్ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (టీటీజీడీఏ) హెచ్చరిం చింది. బుధవారం టీటీజీడీఏ ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సంద ర్భంగా రాష్ట్రంలోని 26 ప్రభుత్వ వైద్య కళాశాలల నుంచి వందలాది మంది కోఠిలోని డీఎంఈ కార్యాలయానికి తరలివచ్చారు. తమ న్యాయ మైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు, బోధనా వైద్యులు బ్యానర్, ప్ల కార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. దాదాపు రెండు గంటల పాటు సాగిన నిరసన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ తీరును ఎండగడుతూ నాయకులు ప్రసంగించారు. అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ అన్వర్, డాక్టర్ జలగం తిరుపతిరావు, ఉపాధ్యక్షులు డాక్టర్ కిరణ్ మాదాల, కోశాధికారి కిరణ్ ప్రకాష్ తదితరులు ప్రసంగించారు. సేవ చేస్తున్న తమకు చెల్లించాల్సిన సొమ్ముకు కూడా ప్రభుత్వం వెనుకడుగు వేస్తున్నదని వారు విమర్శించారు. రాష్ట్ర వైద్యరంగానికి పేరు రావడం తామం దిస్తున్న సేవల వల్లేనని గుర్తుంచు కోవాలని కోరారు. ఇప్పటికే పలుమార్లు ఉన్నతాధికారులు, మంత్రితో చర్చించినా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక చర్చించేది లేదని స్పష్టం చేశారు. ధనిక రాష్ట్రంలో 56 నెలల పీఆర్సీ బకాయిలను ఏడు నెలలుగా పెండింగ్‌లో ఉండగా, ముఖ్యమంత్రి సంతకం కోసం ఎనిమిది నెలలుగా పెండింగ్‌లో ఉంచారని చెప్పారు. ఐదేండ్లుగా పెండింగ్ ఉన్న సాధారణ బదిలీలను చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకులు, రాష్ట్ర వైద్యవిద్య సంచాలకుల పరిధి నుంచి రాష్ట్ర వైద్యవిద్య సంచాలకుల పరిధి లోకి వచ్చే బోధనా వైద్యుల పే ఫిక్సేషన్ సమ స్యను పరిష్కరించాలని కోరారు. నూతన అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రయివేటు ప్రాక్టీస్ ను బ్యాన్‌కు సంబంధించి జీవో 56 తిరిగి పరిశీలిం చాలని కోరారు. ఉస్మానియా ఆస్పత్రికి నూతన భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు.

రెగ్యులర్ ఎంఈవోలకు బదిలీలు చేపట్టాలి

- విద్యాశాఖ కార్యదర్శికి టీఎస్‌జీహెచ్‌ఎంఏ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 2005 నుంచి రెగ్యులర్ ఎంఈవోలుగా పనిచేస్తున్న 17 మంది 18 ఏండ్లుగా బదిలీల్లేకపోవడంతో వారు తీవ్ర ఆవేదనలో ఉన్నారని టీఎస్‌జీహెచ్‌ఎంఏ తెలిపింది. వారికి వెంటనే బదిలీలు చేపట్టాలని కోరింది.

ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణను బుధవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి రాజభాను చంద్రప్రకాశ్, ప్రధాన కార్యదర్శి ఆర్ రాజగంగారెడ్డి కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో ఎంఈవోల కొరత ఉందని తెలిపారు. ఇన్‌చార్జీలుగా ఉన్న వారు ఒకటి కంటే ఎక్కువ మండలాలకు అదనపు బాధ్యతలను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. దీంతో పరిపాలనాపరమైన ఆవశ్యకత నియమం 10ఏ ప్రకారం ఎఫ్ఏసీ ఎంఈవోగా నియమించొచ్చని సూచించారు.

పాఠశాలల నిర్వహణ, మన ఊరు-మనబడితో సహా అన్ని ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి, మెరుగైన పర్యవేక్షణ, తనిఖీలు చేపట్టేందుకు అవకాశముంటుందని కోరారు.



రాజ్యాంగానికి విఘాతం

ప్రాథమిక హక్కులకు భంగం

- ఐలూ ఆధ్వర్యంలో జాతీయ సెమినార్ పోస్టర్ ఆవిష్కరణ
- విలేకర్ల సమావేశంలో ఆ సంఘం నేత పార్థసారథి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాజకీయ, ఆర్థిక సామాజిక, స్వాతంత్రం ఉండేలా రాజ్యాంగాన్ని అమలు చేయాల్సిన పాలకులు దానికి విఘాతం కలిగిస్తున్నారని అఖిల భారత న్యాయవాదుల సంఘం (ఐలూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె పార్థసారథి అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఐలూ సహాయ కార్యదర్శి రామచంద్రారెడ్డి, వెంకటేశ్, ప్రవీణ్, ఫాతీమా, సుదర్శన్‌తో కలిసి విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. 'రాజ్యాంగం భారతీయులమైన మేము..' అనే అంశంపై అక్టోబరు 1న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జాతీయ సెమినార్ నిర్వహించనున్నట్టు పార్థసారథి తెలిపారు. దానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెమినార్‌లో రాజ్యాంగ మౌలిక సూత్రాలు, పునఃపరిశీలన అనే అంశంపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ప్రసంగిస్తారని తెలిపారు. 'రాజ్యాంగంలో సమాఖ్యతత్వం, వర్తమాన పరిణామాలు' అనే అంశంపై రాజ్యసభ సభ్యులు జాన్ బ్రిటాస్, మాజీ హైకోర్టు న్యాయమూర్తి టి రజిని మాట్లాడతారని చెప్పారు. '75 ఏండ్లుగా న్యాయస్థానాల విశ్లేషణ' అనే అంశంపై ఒడిషా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎల్ మురళీధర్ కీలకోపన్యాసం చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ న్యాయ కళాశాలల్లో రాజ్యాంగం వివిధ కోణాలపై వ్యాస రచన పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన పాలకులే..దానికి తూట్లు పొడుస్తున్నారన్నారు. ప్రాథమిక హక్కులు హరించే విధంగా ఆర్థిక అసమానతలు పెంచి రాజ్యాంగానికి విఘాతం కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ నిర్మాణం, లక్ష్యాలు ఎదురవుతున్న సవాళ్లను మన కర్తవ్యంగా భావించి వాటిని ఎదుర్కోవలసిన సమయం ఆసన్నమైందని చెప్పారు. దేశంలో భిన్నత్వాన్ని పరిరక్షించడానికి అందరూ ఏకం కావాల్సిన పరిస్థితి నెలకున్నదన్నారు. రాజ్యాంగంలోని పీఠికలో రాజ్యాంగ, లక్ష్యాలు, ఆశయాలు పొందుపరిచి భారత దేశ సర్వసత్తాక ప్రజాతంత్ర లౌకిక రాజ్యాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.

మహిళా రిజర్వేషన్లు తక్షణం అమలు చేయాలి

- ఓబీసీ మహిళలకు రిజర్వేషన్ కల్పించాలి: కల్వకుంట్ల కవిత డిమాండ్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లను తక్షణం అమలు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. దీనిపై కాలయాపన తగదన్నారు. రిజర్వేషన్ల అమలులో జాప్యం చేస్తే దీన్ని రాజకీయ ఎత్తుగడగానే భావించాల్సి వస్తుందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రం ఏర్పడిన 12వ రోజే మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదం కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేసిందని గుర్తుచేశారు. దాదాపు పదేండ్ల తర్వాత కేంద్ర ఈ బిల్లును తీసుకొచ్చిందని అన్నారు. మహిళా రిజర్వేషన్లలో సామాజిక న్యాయం ఉండాలనీ, ఓబీసీ మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళా బిల్లు కోసం విశేషంగా కృషి చేశారని చెప్తూ బుధవారం రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మితో పాటు పలువురు నాయకులు, కళాశాలల విద్యార్థినులు ఎమ్మెల్సీ కవితను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె పైవిధంగా స్పందించారు. దేశంలోని మహిళలందరికీ శుభాకాంక్షలు చెప్తున్నానని అన్నారు.

ఫిర్యాదులొస్తే...పనిష్మెంట్ తప్పదు

- బిల్డర్లకు 'రెరా' చైర్మెన్ డాక్టర్ ఎన్ సత్యనారాయణ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) అనుమతి లేకుండా వ్యాపార ప్రకటనలు, మార్కెటింగ్ చేస్తూ, నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని ఆ సంస్థ చైర్మెన్ డాక్టర్ ఎన్ సత్యనారాయణ బిల్డర్లను హెచ్చరించారు. ఈ మేరకు పలు సంస్థలకు జరిమానాలు విధిస్తూ, జవాబుదారీతనం పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. వినియోగదారుల నుంచి ఫిర్యాదులు వస్తే పరిశీలన చేసి బిల్డర్లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర మున్సిపల్ పరిపాలనాశాఖ కమిషనర్, డైరెక్టర్ పమేలా సత్పతి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, మేనేజర్లు, ప్లానింగ్ అధికారులు, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు, రీజినల్ మున్సిపల్ అధికారులతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రెరా చైర్మెన్ డాక్టర్ ఎన్ సత్యనారాయణ 'రెరా' చట్టం, దానిలోని నిబంధనలు, బిల్డర్ల బాధ్యత, మున్సిపాల్టీల నిర్వహణ, పారదర్శకత, కొనుగోలుదారుల హక్కులు సహా పలు అంశాలను వారికి వివరించారు. రెరా అనుమతి లేని రియల్ ఎస్టేట్ సంస్థల కార్యకలాపాల నియంత్రణ బాధ్యతను అదనపు కలెక్టర్లు పరిశీలించాలని సూచించారు.

నూతన పీఆర్సీని ఏర్పాటు చేయాలి

- మధ్యంతర భృతిని ప్రకటించాలి
- పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో సదస్సులు : టీఎన్జీవో అధ్యక్ష, కార్యదర్శులు రాజేందర్, జగదీశ్వర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నూతన వేతన సవరణ కమిషన్ (పీఆర్సీ) కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ డిమాండ్ చేశారు. మధ్యంతర భృతి (ఐఆర్)ని ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం హైదరాబాద్‌లో టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఉద్యోగుల పెండింగ్ సమస్యలను సుదీర్ఘంగా చర్చించి ఏకగ్రీవంగా తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా రాజేందర్, జగదీశ్వర్ మాట్లాడుతూ 2023, జులై ఒకటి నుంచి వర్తింపచేసేలా పీఆర్సీని ఏర్పాటు చేయాలని కోరారు. అందుకనుగుణంగా ఐఆర్‌ను మంజూరు చేయాలని సూచించారు. 2004, సెప్టెంబర్ ఒకటి నుంచి నియామకమైన ఉద్యోగులకు అమలు చేస్తున్న సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్న ఉద్యోగుల చందాతో కూడిన ఆరోగ్య పథకాన్ని (ఈహెచ్ఎస్) ఇంకా ఆలస్యం చేయకుండా అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను, నాలుగో తరగతి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. పదోన్నతులు, ప్రతినెలా జీతభత్యాలను నెల మొదటి రోజున విడుదల చేయాలని చెప్పారు. రాష్ట్రంలో ఉద్యోగులు, పెన్షనర్ల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలన్నారు. ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో సదస్సులు నిర్వహిస్తామని చెప్పారు.

టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గం తీర్మానాలు :

- రాష్ట్రంలో 2023, జులై 1 నుంచి అమలయ్యేలా నూతన పీఆర్సీని ఏర్పాటు చేస్తూ ఆలస్యం కాకుండా వెంటనే మధ్యంతర భృతి (ఐఆర్)ని మంజూరు చేయాలి.
- 2004 సెప్టెంబర్ 1 నుంచి నియమితులైన ఉద్యోగులకు సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించడానికి చర్యలు తీసుకోవాలి.
- ఉద్యోగుల ఆరోగ్య బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయడం కోసం నెలకు రూ.500/- చందాతో ఈహెచ్ఎస్ సౌకర్యాన్ని కల్పించేలా వెంటనే ఉత్తర్వులను విడుదల చేయాలి.
- గచ్చిబౌలిలోని ఇండ్ల స్థలాలను భాగ్యనగర్ టీఎన్జీవో సొసైటీకి కేటాయించడానికి అడ్డుగా ఉన్న ప్రభుత్వ మెమోను రద్దు చేసి వెంటనే బీటీఎన్జీవోలకు కేటాయించాలి.
- రాష్ట్రంలో ఉద్యోగ, పెన్షనర్ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి.
- ఉద్యోగుల, పెన్షనర్ల జీత, భత్యాలను ప్రతినెలా మొదటి తేదీన చెల్లించాలి.
- నూతన జిల్లాలకు పాత జిల్లాల ప్రాతిపదికన క్యాడర్ స్ట్రెంథ్‌ను మంజూరు చేయాలి.
- ప్రభుత్వ ఉద్యోగులకు రెండేండ్లకు పదోన్నతులు కల్పించాలంటూ గతంలో ఇచ్చిన ఉత్తర్వులనను సరించి అన్ని శాఖల్లో పదోన్నతుల ప్రక్రియను చేపట్టాలి.
- ఉద్యోగుల సాధారణ బదిలీలు చేపట్టాలి. పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలి.
- ఆంధ్రలో పని చేస్తున్న తెలంగాణ ఉద్యోగులను వెనక్కి తేవాలి. • 317 జీవో అమలు వల్ల నష్టపోయిన ఉద్యోగులకు న్యాయం చేయాలి.

దిగుమతి రేట్ల పెంపునకు ఆమోదం

- బెవరేజేస్ హమాలీల చర్చలు సఫలం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

టీఎస్‌బీసీయల్‌ఐఎంఎఫ్ఎల్ డిపోస్ హమాలీ వర్కర్స్ యూనియన్స్ జాయింట్ యాక్షన్ కమిటీ(సీఐటీయూ, ఏఐటీయూసీ, బీఎంఎస్, టీఆర్ఎస్‌కేవీ)తో టీఎస్‌బీసీఎల్ అధికారుల సమక్షంలో లిక్కర్ అండ్ బీర్ సప్లయర్స్ అసోసియేషన్ ప్రతినిధులు జరిపిన చర్చలు సఫలం అయ్యాయి. సుదీర్ఘ చర్చల అనంతరం హమాలీ దిగుమతి రేట్ల పెంపునకు అంగీకారం జరిగింది. ఈ చర్చల్లో బేవరేజెస్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్లు సంతోశ్‌రెడ్డి, అబ్రహం, డీసీలు, లిక్కర్ అండ్ బీర్ సప్లయర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కామేశ్వర్‌రావు, సత్యమూర్తి, డి.దేవస్వామి, రవికుమార్ పాల్గొన్నారు. జేఏసీ నుంచి హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (సీఐటీయూ అనుబంధం) వంగూరు రాములు, బేవరేజస్ హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాలడుగు సుధాకర్, మర్రి ఎల్లయ్య, తిరుపతిరెడ్డి, పాండు, ఆయా డిపోల ప్రతినిధులు, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్, బేవరేజస్ హమాలీ రాష్ట్ర కార్యదర్శి శేఖర్, బీఎంఎస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నగేశ్, అన్ని డిపోల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

నూతన రేట్లు ఇలా

- లిక్కర్, బీర్ దిగుమతి రేట్లను రూ.5.80 నుంచి రూ.6.50పైసలకు పెంపు
- ఐడిటి బీర్, లిక్కర్ కాటన్స్‌కు రూ.6.80 పైసల నుంచి రూ.7.50 పైసలకు పెంపు
- ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి అయ్యే మద్యానికి రూ.6.80 పైసల నుంచి రూ.7.50 పైసలకు పెంపు
- లేబులింగ్ చార్జీలు రూ.7 నుంచి రూ.7.50నకు పెంపు
- పట్టా చార్జీలు రూ.450 నుంచి రూ.500కి పెంపు
- బీర్ బ్రేకేజ్ కార్టన్, రీప్లేస్‌మెంట్ కార్టన్‌కు రూ.4 నుంచి రూ.5కి పెంపు
- లిక్కర్, బీర్ డ్రైనొట్‌కు రూ.12 యథాతథం
- 1600 కాటన్ల పైబడిన బండ్ల పట్టా చార్జీలు రూ.1000కి పెంపు

నీలోఫర్‌లో కిడ్నాపైన బాలుడు క్షేమం

- నిజామాబాద్‌లో గుర్తింపు
- పోలీసుల అదుపులో భార్యాభర్తలు



నవతెలంగాణ-మెహిదీపట్నం

హైదరాబాద్‌లోని నీలోఫర్ ఆస్పత్రిలో అపహరణకు గురైన ఆరు నెలల బాలుడు నిజామాబాద్‌లో క్షేమంగా ఉన్నట్టు టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలిపారు. బాలుడిని ఎత్తుకెళ్లిన దంపతులను అదుపులోకి తీసుకున్నట్టు చెప్పారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గండిపేట క్రాస్‌లోని ఓ ఫామ్‌హౌజ్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న సల్మాన్‌ఖాన్-ఫరీదా బేగం దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడికి అస్వస్తతగా ఉండటంతో సెప్టెంబర్ 14వ తేదీన మధ్యాహ్నం నీలోఫర్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. బాబును ఆస్పత్రిలో అడ్మిట్ చేశారు. రాత్రి సమయంలో మొదటి అంతస్తులో పెద్ద కుమారుడికి చికిత్స కొనసాగుతుండటంతో అక్కడే చిన్న కొడుకు(ఆరు నెలలు) ఫైజల్‌ఖాన్‌ను పట్టుకుని తల్లి ఫరీదా బేగం కూర్చుంది. అదే సమయంలో ఫరీదా బేగం దగ్గరకు వచ్చిన ఓ మహిళ.. ఆమెతో సన్నిహితంగా మెలిగింది. ఇంతలో భోజనం తెచ్చుకునేందుకు ఫరీదా బేగం చిన్న కొడుకును అక్కడే వదిలేసి వార్డు నుంచి బయటకు వెళ్లింది. తిరిగొచ్చే సరికే బాలుడు కనిపించలేదు. ఆమె చుట్టుపక్కల వారిని అడిగినా.. పరిసరాల్లో వెతికినా ఫలితం లేకపోయింది. దాంతో నాంపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసును సవాల్‌గా తీసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేశారు. కిడ్నాప్ చేసిన మహిళ నిజామాబాద్‌లో ఉన్నట్టు గుర్తించారు. నిజామాబాద్ పోలీసులకు సమాచారమివ్వగా మహిళను, ఆమె భర్తను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద బాలుడు క్షేమంగా ఉన్నాడు. పిల్లలు లేకపోవడంతో పెంచుకున్నందుకే బాలున్ని అపహరించినట్టు నిందితులు పోలీసుల ఎదుట ఒప్పుకున్నారు. పోలీసులు బాలున్ని వారి నుంచి తీసుకుని తల్లిదండ్రులకు అప్పగించారు.

నేడు మరోసారి భేటీ

- అర్థాంతరంగా ముగిసిన కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ

న్యూఢిల్లీ : అసెంబ్లీ స్థానాల కేటాయింపుపై నిర్ణయం తీసుకునే తెలంగాణ కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ సమావేశం నేడు (గురువారం) మరోసారి భేటీ కానుంది. బుధవారం నాడిక్కడ వార్ రూమ్‌లో తెలంగాణ కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ సమావేశం జరిగింది. అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థుల ఎంపికపై స్క్రీనింగ్ కమిటీ సభ్యులు చర్చించారు. స్క్రీనింగ్ కమిటీ చైర్మెన్ మురళీధరన్ పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఓటింగ్‌లో ఉండటంతో గురువారం మరోసారి సమావేశం కావాలని కమిటీ నిర్ణయించింది. ఈ సందర్భంగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ అభ్యర్థుల ఎంపికపై చాలా వరకు చర్చ జరిగిందన్నారు. పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు చర్చ సందర్భంగా సభ్యులుగా ఉన్న ఎంపీలు వెళ్లాల్సి వచ్చిందని అన్నారు.

ఉత్తర తెలంగాణ నుంచి సీనియర్ నేతలు రాష్ట్రమంతా బస్సు యాత్ర చేయనున్నట్టు చెప్పారు. అదే సమయంలో హైదరాబాదులో పార్టీ తరపున వివిధ రకాల కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. తేదీలన్నీ త్వరలో నిర్ణయిస్తామన్నారు. పార్టీ సీనియర్ నేతలు మధు యాష్కి, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు కూడా స్క్రీనింగ్ కమిటీలో ఉన్నారన్నారు. టికెట్లు రాని వారికి, ఆ తరవాత ఏదో విధంగా వారికి న్యాయం చేసే విధంగా చూస్తామన్నారు. పార్టీలో చేరిన వారంతా ఎలాంటి షరతులు లేకుండానే చేరారని అన్నారు. గెలుపే ప్రధానమైన అంశమని, దానిలో కూడా అన్ని సామాజిక సమీకరణాలను క్రోడీకరించి అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. దూరమైన వర్గాలను కాంగ్రెస్ పార్టీకి దగ్గర చేయడమే ప్రథమ ప్రాధాన్యమని, కాంగ్రెస్ పార్టీని అనాదిగా నమ్ముకుంటూ వస్తున్న వారిలో గెలిచేవారినెవరిని పార్టీ వదులుకోవడానికి సిద్ధంగా లేదని చెప్పారు. పోటీ చేస్తామన్న వారందరికీ టిక్కెట్లు ఇవ్వలేమని, అలా అని నిరుత్సాహపడే వారికి సముచిత న్యాయం చేస్తామని పేర్కొన్నారు. పార్టీ ఎవరినీ వదులుకోదని, అందర్నీ గుండెల్లో పెట్టుకొని కాపాడుతుందని అన్నారు. వామపక్షాలతో జాతీయస్థాయి నేతలు చర్చలు జరుపుతారని, వారితో వచ్చే అవగాహన మేరకే పార్టీ అధినాయకత్వం ఇచ్చే ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళ్తామని పార్టీ ఎన్నిక ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ అన్నారు.

ఇక సీఎమ్ఓ వాట్సాప్ చానల్

నేడు ప్రారంభం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చే అన్ని ప్రకటనలు, సందేశాలను నేరుగా ప్రజలకు చేరేలా సీఎమ్ఓ వాట్సాప్ చానల్‌ను గురువారం ప్రారంభిస్తున్నట్టు సమాచార, పౌరసంబంధాల శాఖ కార్యాలయం తెలిపింది. ప్రభుత్వ కార్యక్రమాలు, అధికారిక సమాచారాన్ని ఎప్పటికప్పుడు నేరుగా ప్రజలకు చేరవేసేందుకు అధునాతన సాంకేతిక మాధ్యమాలు, వేదికలను ఉపయోగించుకుంటున్నట్టు తెలిపారు. ఈ చానల్‌ను ముఖ్యమంత్రి ప్రజా సంబంధాల అధికారి కార్యాలయం (సీఎం పీఆర్వో) సమన్వయంతో ఐటీ శాఖకు చెందిన డిజిటల్ మీడియా విభాగం నిర్వహిస్తుందని వివరించారు.

మహిళా బిల్లుపై ఆయా పార్టీల అభిప్రాయాలు...

బీజేపీ అధికారంలో ఉన్న 16 రాష్ట్రాల్లో

ఒక్క మహిళ సీఎం లేరు:టీఎంసీ ఎంపీ కకోలి ఘోష్ దోస్తిదార్

టీఎంసీ ఎంపీ కకోలి ఘోష్ దోస్తిదార్ మాట్లాడుతూ "16 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉన్నప్పటికీ, ఒక్క రాష్ట్రంలో కూడా మహిళా సీఎం లేరు. మహిళా సీఎం ఉన్న ఏకైక రాష్ట్రం బెంగాల్" అని అన్నారు. కేంద్రంలో బీజేపీ తొమ్మిదేండ్లుగా అధికారంలో ఉందని, రెండోసారి అధికారంలోకి వచ్చిన చివరి సంవత్సరంలో మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకురావాలని ఆలోచిస్తున్నట్టు చెప్పారు.

"వారికి ఇంత సమయం పట్టిందేమిటి? 2014లో ఈ బిల్లు ఎందుకు తీసుకురాలేదు? ఎన్నికల ముందు ఎందుకు? ప్రజలకు ఏమి చెప్పాలని ప్రయత్నిస్తున్నారు?" అని ఆమె ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఒక బూటకమని టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా మండిపడ్డారు. "మహిళా రిజర్వేషన్ల చట్టబద్ధంగా నిర్దేశించిన వాయిదాపై చర్చ తీసుకోవలసిన అవసరం లేదు. ఈ బిల్లు అమలులోకి వస్తే ప్రభుత్వం 33 శాతం మంది మహిళలను పంపాల్సిన అవసరం ఉంది. ఈరోజే ఈ బిల్లును అమలులోకి తీసుకురావాలి" అని అన్నారు.



ఓబీసీ, మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ సబ్ కోటా పెట్టాలి: సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ డింపుల్ యాదవ్

మహిళా రిజర్వేషన్ బిల్లు కింద ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు సబ్ కోటాను ప్రవేశపెట్టాలని సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ డింపుల్ యాదవ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. "విప్లవం లేకుండా, పరిణామం సాధ్యం కాదు, మన దేశంలో పరిణామం జరగాలంటే, ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల మహిళలకు రిజర్వేషన్లు పొందడం చాలా ముఖ్యం" అని ఆమె అన్నారు.

సంతోషంగా ఉంది : బీఆర్ఎస్ ఎంపీ మాలోతు కవిత

ప్రతిష్టాత్మకంగా మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడం తనకు సంతోషంగా ఉందని బీఆర్ఎస్ ఎంపీ మాలోతు కవిత అన్నారు. ఈ బిల్లులో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. దేశం వ్యాప్తంగా హర్షం వ్యక్తం అవుతున్నప్పటికీ, అమలు తీరులో తీసుకున్న నిర్ణయం పట్ల మహిళా లోకం కొంత అసంతృప్తితో ఉందని పేర్కొన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని అమలు చేయాలని కోరారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు 'జుమ్లా' :

జేడీయూ ఎంపీ రాజీవ్ రంజన్ సింగ్

మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టడం కేంద్ర ప్రభుత్వం "జుమ్లా" అని జేడీయూ ఎంపీ రాజీవ్ రంజన్ సింగ్ అన్నారు. "మహిళా సాధికారతపై మాకు నమ్మకం ఉన్నందున మా పార్టీ జేడీయూ మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇస్తుంది. . అయితే, ఈ బిల్లు భారత కూటమి ఏర్పాటుపై తీవ్ర భయాందోళనకు గురిచేస్తోంది. ఈ బిల్లు 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు ఇదొక జుమ్లా" అని విమర్శించారు.

ఏకాభిప్రాయంతో ఆమోదించాలి :

కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్

కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ మాట్లాడుతూ పార్లమెంట్‌తో పాటు అసెంబ్లీలోనూ మహిళలకు రిజర్వేషన్లు వర్తిస్తాయని అన్నారు. మహిళా రిజర్వేషన్ చట్టంతో మహిళా సాధికారత సాధ్యమవుతుందని, మహిళల గౌరవం పెరగడంతో పాటు వారికి సమాన అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. 15 ఏండ్ల పాటు ఈ రిజర్వేషన్ అమల్లో ఉంటాయని తెలిపారు. మన్మోహన్ సింగ్ హయంలో బిల్లు తెచ్చి రాజ్యసభలో ఆమోదం పొందిందని, ఏకాభిప్రాయంతో బిల్లును ఆమోదించాలని అన్నారు.



అమిత్ షా జోక్యం

మహిళా రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే మాట్లాడుతుండగా ఆయన ప్రసంగానికి కాంగ్రెస్ పక్షనేత అధీర్ రంజన్ చౌదరి అంతరాయం కలిగించారు. దీంతో హెూం మంత్రి అమిత్ షా జోక్యం చేసుకుని "మహిళ ల తరపున పురుషులు మాట్లాడకూడదా?" అని ప్రశ్నించారు. తొలుత ప్రసంగించే అవకాశం రాకపోవడంతో ఆయన అసూయ పడుతున్నట్టు కనిపిస్తోందంటూ ఛలోక్తులు విసిరారు.

'నారీ శక్తి వందన్ అధినియం'పై కాంగ్రెస్ నేత సోనియాగాంధీ మాట్లాడిన అనంతరం బీజేపీ ఎంపీ నిశి కాంత్ దూబే ప్రసంగించేందుకు నిలబడ్డారు. ఆ వెంటనే మహిళా రిజర్వేషన్ బిల్లుపై మాట్లాడేందుకు ప్రభుత్వం ఒక మహిళా ఎంపీని నామినేట్ చేయాలని అధీర్ రంజన్, ఇతర ప్రతిపక్ష ఎంపీలు డిమాండ్ చేశారు. దీంతో సభలో కొద్దిసేపు గందరగోళం తలెత్తింది. దీంతో అమిత్‌షా జోక్యం చేసుకున్నారు.

కేంద్ర, మహిళా శిశు అభివృద్ధి శాఖ మంత్రి స్మృతి ఇరానీ మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లుపై ప్రధాని తమతో చర్చించినా ప్రతిపక్షాలు అంగీకరించాయని అన్నారు. "ఈ రోజు, దీనిని జుమ్లా అని పిలిచేవారు. దాని కోసం అనేక లేఖలు రాసినందున ఇది జరిగిందని చెప్పారు.



బిల్లును వ్యతిరేకించిన అసదుద్దీన్ ఓవైసీ

మహిళా రిజర్వేషన్ బిల్లును తమ పార్టీ వ్యతిరేకిస్తుందని ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. ఆ బిల్లులో కొన్ని ప్రధాన లోపాలున్నాయని అన్నారు. ఈ బిల్లులో ముస్లిం, ఓబీసీ వర్గాల మహిళల కోటాను చేర్చలేదని విమర్శించారు. ఈ బిల్లు యాంటీ బీసీ, యాంటీ ముస్లిం అని విమర్శించారు.

బీసీ లు న్యాయమైన వాటాను ఈ బిల్లు నిరాకరిస్తుందని, కేవలం ధనవంతులే చట్టసభల్లో ఉండేలా ఈ బిల్లు పెట్టారని దుయ్యబట్టారు. మహిళా రిజర్వే షన్ బిల్లులో బీసీ, ముస్లిం మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని కోరారు.

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

బీజేపీది దిగజారుడుతనం



(మొదటిపేజీ తరువాయి)

రిజర్వేషన్ బిల్లుపై లోక్‌సభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. చట్టాలు చేయడంలోనూ, విధానాల రూప కల్పనలో మహిళల పాత్ర కీలకమని అన్నారు. దేశంలో చాలా సుదీర్ఘంగా బిల్లుపై చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. కానీ ఏదో బీజేపీయే మొత్తం చేసినట్టు కవరింగ్ చేస్తుందని దుయ్యబట్టారు. ఈ బిల్లు కోసం మహిళా సంఘాలు, బృందా కరత్, అనీరాజా, శ్రీమతి టీచర్ వంటి మహిళా నేతలు సుప్రీం కోర్టుకు వెళ్లారని వివరించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడానికి కృషిచేసిన వారందరికి ఈ క్రెడిట్ దక్కుతుందని అన్నారు. రాజ్యాంగం సమానన్యాయం, సమాన హెూదా హామీ ఇస్తుందని, ఈ బిల్లు కోసం పని చేసిన మహిళా నాయకులందరికీ సెల్యూట్ చేస్తున్నానని అన్నారు. 2014 ఎన్నికల మ్యానిఫెస్టోలో బీజేపీ మహిళా రిజర్వేషన్ బిల్లు గురించి పెట్టిందని, కానీ ఆ ఐదేండ్లు ఎందుకు పెట్టలేదని విమర్శించారు. అప్పుడే బిల్లు ఆమోదం పొంది ఉంటే, ఇప్పటికే 33 శాతం మహిళలు సభలో కూర్చోనేవారని అన్నారు. "రెండో సారి అధికారంలోకి వచ్చిన వెంటనే ఈబిల్లును ఆమోదించొచ్చు. కానీ ఆమోదించలేదు. అనేక బిల్లులు చర్చ లేకుండానే, స్టాండింగ్ కమిటీ పరిశీలన లేకుండా ఆమోదించింది. నాలుగున్నరేండ్ల తరువాత అకస్మాత్తుగా బిల్లును తెచ్చారు. మీరు (బీజేపీ) మహిళలను మోసం చేస్తున్నారు. ఎన్నికలు దగ్గరలో ఉన్నాయి. అందుకే ఇప్పుడు ఈ బిల్లుతో హడావుడి చేస్తున్నారు. ఈ బిల్లు ఆమోదం పొందిన వెంటనే, మహిళ రిజర్వేషన్లు అమలు కావు. కానీ సుప్రీం కోర్టులో ప్రజా ప్రయోజనాల వాజ్యానికి కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పడానికి ఒక సాధనం దొరుకుతుంది. ఆగస్టులో సుప్రీం కోర్టు విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని మందలించింది. ఎందుకు రిప్లై దాఖలు చేయటం లేదని ప్రశ్నించింది. మహిళా రిజర్వేషన్ అమలు చేస్తారా? లేదా? తెలపాలని సుప్రీం కోర్టు కోరింది. సుప్రీం కోర్టు ప్రశ్నలకు ఈ బిల్లు ఒక వనరు" అని పేర్కొన్నారు. 2010లో రాజ్యసభ ఈ బిల్లును ఆమోదించిందని, కానీ కేంద్ర న్యాయ శాఖ మంత్రి మాట్లాడేటప్పుడు ఈ చరిత్ర ఏమీ లేదని అన్నారు. కేవలం నారీశక్తి, సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అంటూ నినాదాలే ఇచ్చారని ఎద్దేవా చేశారు. బీజేపీ దిగజారుడు ప్రచారం చేస్తుందని, జీ 20 లోగోలో బీజేపీ గుర్తు కమలం పెట్టారని, చంద్రయాన్-3 బీజేపీ విజయమన్నట్టు ప్రచారం చేశారని, పార్లమెంట్ సిబ్బంది యూనిఫాంపైన బీజేపీ గుర్తు ముద్రించారని ధ్వజమెత్తారు. కేరళలో స్థానిక సంస్థల్లో 32 ఏండ్ల క్రితమే మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని తెలిపారు. దేశంలోనే కేరళలో మొదటి సారిగా మహిళ రిజర్వేషన్లు అమలు చేశామని తెలిపారు. జనాభా లెక్కలు, నియోజకవర్గాల పునర్విభజనతో సంబంధం లేకుండా వెంటనే మహిళ రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఇంకెంత కాలం

(మొదటిపేజీ తరువాయి)

మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలని, లేదంటే వారికి తీవ్ర అన్యాయం జరిగినట్లేనని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత సోనియా గాంధీ పేర్కొన్నారు. చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లు (నారీశక్తి వందన్ అధినియమ్)పై బుధవారం లోక్‌సభలో జరిగిన చర్చను సోనియా గాంధీ ప్రారంభించారు. ఈ క్రమంలో మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతిస్తున్నట్టు ఆమె తెలిపారు. అయితే మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమల్లోకి తీసుకురావాలని లేదంటే వారికి అన్యాయం జరుగుతుందని సోనియా గాంధీ అన్నారు. బిల్లుపై చర్చ సందర్భంగా తీవ్ర భావోద్వేగానికి గురైన ఆమె స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు ప్రాధాన్యత కల్పించాలని ఈ బిల్లును మొదటగా తన భర్త, దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ తీసుకొచ్చారని గుర్తు చేశారు. కానీ 7 ఓట్ల తేడాతో రాజ్యసభలో వీగిపోయిందని చెప్పారు. ఆ తరువాత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పివి నరసింహారావు హయాంలో రాజ్యసభలో ఆమోదం పొందాక స్థానిక సంస్థల్లో 15 లక్షల మంది మహిళలకు లాభం చేకూరిందని వివరించారు. అయినప్పటికీ రాజీవ్ గాంధీ కల పాక్షికంగా మాత్రమే పూర్తయిందని, కానీ ఆ కల ఇప్పుడు పూర్తవుతుందని పేర్కొన్నారు. "మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయడంలో జాప్యం చేస్తే భారతీయ మహిళలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. అన్ని అడ్డంకులను తొలగించి మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయండి. ఇది నా జీవితంలో కూడా ఒక ఉద్వేగభరితమైన క్షణం. ఈ బిల్లు ఆమోదం పొందాలని మేం ఆకాంక్షిస్తున్నాం. మహిళలు రాజకీయ బాధ్యతలు చేపట్టాలని గత 13 ఏండ్లుగా ఎదురుచూస్తున్నారు. ఇంకా ఎంతకాలం వేచిచూడాలి? ఈ బిల్లును తక్షణమే అమల్లోకి తీసుకురావాలి. ఈ కోటాలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలి. మహిళా రిజర్వేషన్ చట్టం అమలుకు వెంటనే కులగణన చేపట్టాలి" అని సోనియా గాంధీ పేర్కొన్నారు. వంటింటి నుంచి ప్రపంచ వేదికల వరకు మహిళల పాత్ర ఎంతో ఉందని, మహిళలు వారి స్వార్థం గురించి ఏనాడు ఆలోచించలేదని, స్త్రీల త్యాగాలు ఎనలేనివని అన్నారు. ఆధునిక భారత నిర్మాణంలో పురుషులతో కలిసి స్త్రీలు పోరాడారని, సరోజినీ నాయుడు, సుచేత .కృపలానీ, అరుణాసఫ్ అలీ, విజయలక్ష్మీ పండిట్ వంటి వారెందరో దేశం కోసం పోరాడారన్నారు.

ఆగాల్సిందే..!

(మొదటిపేజీ తరువాయి)

తప్పదు. అప్పుడే చట్టసభలలో మెరుగైన ప్రాతినిధ్యం కోసం మహిళలు కన్న కలలు నిజమవుతాయి. 2011లో చివరిసారిగా జనగణన జరిగింది. ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జనాభా లెక్కలను సేకరించాల్సి ఉంది. కానీ కోవిడ్ కారణంగా 2021లో ఆ పని జరగలేదు. కోవిడ్ ప్రభావం తగ్గి, జనజీవనం సాధారణ స్థాయికి చేరినప్పటికీ కేంద్ర ప్రభుత్వం జనగణన ఊసే ఎత్తడం లేదు. భారత రిజిస్ట్రార్ జనరల్ (ఆర్‌జీఐ) ఇటీవల జారీ చేసిన రెండు నోటిఫికేషన్లలోనూ జనగణన ఆలస్యం కావడానికి కారణాలు వివరించ లేదు. జూన్ 30న అదనపు ఆర్‌జీఐ ఓ ఆదేశాన్ని జారీ చేశారు. వచ్చే సంవత్సరం ఏప్రిల్-మేలో లోక్‌సభ ఎన్నికలు జరగాల్సి ఉండగా ఆ లోగా నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశమే లేదని అందులో తేల్చి చెప్పారు.

దాటవేత సమాధానాలు

జిల్లాలు, తాలూకాలు, ఉప-జిల్లాలు, రెవెన్యూ గ్రామాలు, మున్సిపాలిటీలు, పోలీస్ స్టేషన్లు, పట్టణాలకు సంబంధించిన పాలనాపరమైన సరిహద్దులను నిర్ణయించే ప్రక్రియ 2020 నుండి ఎనిమిది సార్లు వాయిదా పడింది. ఈ ప్రక్రియ గడువును ప్రతి 3-6 నెలలకు ఒకసారి పొడిగిస్తూనే ఉన్నారు. సాధారణంగా జనగణనకు ముందు ఈ ప్రక్రియను నిలిపివేస్తారు. పాలనాపరమైన సరిహద్దులు నిర్ణయించాలంటే ఎన్యూమరేటర్లుగా నియమితులయ్యే ప్రభుత్వోద్యోగులకు కనీసం మూడు నెలల సమయం అవసరమవుతుంది. జనగణన ఆలస్యానికి కారణమేమిటని మంత్రులు, అధికారులను ప్రశ్నిస్తే సమాధానాలు దాటవేస్తున్నారు. కేంద్ర హోం శాఖ అధికారిని అడిగితే 'మేము అన్నివిధాలా సన్నద్ధంగా ఉన్నాము. అంతా సిద్ధం. కానీ రాజకీయ నిర్ణయం జరగాల్సి ఉంది' అని బదులిచ్చారు. జనగణన కసరత్తుపై ఒక సీనియర్ కేంద్ర మంత్రిని కదిలిస్తే 'నిర్ణయం తీసుకున్నప్పుడు ప్రకటిస్తాం. నోటిపై చేస్తాం. దేనినీ రహస్యంగా ఉంచం' అని చెప్పుకొచ్చారు.

రాష్ట్రాల ప్రాతినిధ్యంపై అనుమానాలు

లోక్‌సభలో స్థానాల సంఖ్యను పెంచాలని ప్రభుత్వం యోచిస్తోంది. అయితే జనగణన పూర్తయిన తర్వాతే నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుంది. ఈ ప్రక్రియలో రాష్ట్రాలకు సమాన ప్రాతినిధ్యం దక్కదేమోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలను పునర్విభజించడం, కేంద్ర నిధులలో రాష్ట్రాల వాటాను నిర్ణయించడం వల్ల తమకు నష్టం వాటిల్లుతుందని దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందుతున్నాయి. ఉత్తరాది రాష్ట్రాలతో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ కార్య క్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహిస్తున్నాయి. దీంతో దక్షిణాదిన శిశు జననాలు తగ్గిపోతు న్నాయి. ఫలితంగా జనాభాలో పెరుగుదల కన్పించడం లేదు. ఈ నేపథ్యంలో నియోజకవర్గాల పునర్వి భజన ప్రక్రియలో తమకు అన్యాయం జరుగుతుం దని దక్షిణాది రాష్ట్రాలు అనుమానిస్తున్నాయి.

కాలం చెల్లిన సమాచారంతో...

వివిధ ప్రభుత్వ పథకాల అమలు కోసం ప్రస్తుతం ఉపయోగిస్తున్న సమాచారానికి ఎప్పుడో కాలం చెల్లిపోయిందని మాజీ డిప్యూటీ ఆర్‌జీఐ కె.నారాయణన్ ఉన్ని చెప్పారు. 'ఆహార భద్రతా చట్టం కింద లబ్దిదారులను ఎంపిక చేసేందుకు కాలం చెల్లిన 2011 జనగణన సమాచారాన్నే ఉపయోగిస్తున్నారు. దీంతో దేశంలో పది కోట్ల మందికి ఆహార భద్రత లభించడం లేదు. అప్పటి జనగణన లెక్కల ఆధారంగానే ఎన్ఎస్ఎస్, ఎన్ఎఫ్‌హెచ్ఎస్ వంటి సర్వేలు నిర్వహించడం వల్ల విశ్వసనీయ అంచనాలు రావడం లేదు. ఇప్పటికీ కొన్ని గ్రామాలలో మహిళల అక్షరాస్యత చాలా తక్కువగా ఉంది. జనగణన జరిపితే ఇలాంటి గ్రామాలను గుర్తించి, మెరుగైన ఫలితాలు సాధించ డానికి కార్యక్రమాలను రూపొందించు కోవడం సాధ్యపడుతుంది' అని ఆయన వివరించారు.

మీడియాకు నో ఎంట్రీ?

బీజేపీ స్టేట్ ఆఫీసులోకి అనుమతించొద్దని అధిష్టానం హుకుం

- లీకులతో పార్టీకి నష్టమని తేల్చేసిన ప్రకాశ్ జవదేకర్
- బొగ్గులకుంటలోని ఓ ప్రయివేటు బిల్డింగ్‌లోకి మీడియా పాయింట్ మార్పు !

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో ఎన్నికలు అయిపోయే వరకూ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలోకి మీడియాను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించొద్దని జాతీయ నాయకత్వం రాష్ట్ర శాఖకు ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో ఇక నుంచి మీడియాకు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నో ఎంట్రీ బోర్డు దర్శనివ్వబోతున్నదనే ప్రచారం జరుగుతున్నది. క్షేత్రస్థాయిలో పట్టులేకున్నా చేరికలపై గంపెడాశలు పెట్టుకుని డాంభికాలకు పోయి ఎన్నికల ముందు చతికిలపడ్డ బీజేపీ రోజుకో విచిత్ర నిర్ణయం తీసుకుంటూ పోతున్నది. మొహం బాగలేక ఎన్నటికి ఎవడో అద్దం పగలగొట్టినట్టుగానే బీజేపీ పరిస్థితి తయారైందనే విమర్శలూ వస్తున్నాయి. ప్రతి రాష్ట్ర కార్యాలయంలోనూ ప్రత్యేకంగా మీడియా పాయింట్, మీడియా ప్రతినిధుల కోసం ఒక రూమ్ ఉంటాయి. ఎన్నికల వేళ మీడియా పాయింట్లలో నేతల హడావిడి మరీ ఎక్కువగా ఉంటుంది. పార్టీ నిర్ణయాలను ఎప్పటికప్పుడు మీడియాకు వివరిస్తారు. కానీ, బీజేపీ మాత్రం ఊరందరిదీ ఒక దారైతే ఉలిపి కట్టది మరో దారి అన్నట్టుగా ముందుకెళ్తున్నది. మీడియాతో నాయకులు చనువుగా ఉంటున్నారనే సాకుతో రాష్ట్ర కార్యాలయంలో ఏకంగా మీడియా పాయింట్‌నే ఎత్తేస్తున్నది. పార్టీకి సంబంధించిన కీలక విషయాలు నాయకుల నుంచి లీకులతో పార్టీకి తీవ్ర నష్టం జరుగుతున్నదనే కారణంతో ఆ పార్టీ రాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జి ప్రకాశ్‌జవదేకర్, తెలంగాణ ఇన్‌చార్జి సునీల్ బన్సల్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. అందులో భాగంగానే మీడియా పాయింట్‌ను కింగ్‌కోఠిలోని బొగ్గుల కుంటలోని ఓ ప్రయివేటు బిల్డింగ్‌లోకి తరలించే ఏర్పాట్లను కూడా బీజేపీ రాష్ట్ర నాయకత్వం మొదలు పెట్టింది. మీడియా నుంచి దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తుండటంతో ఎన్నికలు జరిగే ప్రతి రాష్ట్రంలోనూ ఇలాగే బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి మీడియా పాయింట్‌ను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని బీజేపీ రాష్ట్ర నాయకులు సమర్థించుకునే పనిలో పడ్డారు. మీడియా పాయింట్ తర్వాత పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాకు ఎంట్రీ అస్సలే ఉండదని ఆ పార్టీ నాయకులే చెబుతున్నారు. ఎన్నికల వేళ బీజేపీలో ఇంకా మునుముందు ఎన్ని విచిత్రాలు చూడాలో?

హక్కులకై ఐక్యంగా పోరాడుదాం

ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ నాలుగో మహాసభలో వక్తల పిలుపు

చెన్నై : తమిళనాడు రాష్ట్రంలోని నమ్మకల్ జిల్లా కేంద్రంలో ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ నాలుగో మహాసభలు రెండో రోజు జయ ప్రదంగా జరిగింది. మహాసభకు అధ్యక్ష వర్గంగా మిడియం బాబురావు(తెలంగాణ), దులి చంద్ (రాజస్థాన్), నరేష్ జమాతియా(త్రిపుర), క్రిపా ఎక్కా(జార్ఖండ్), పి.షణ్ముఖం (తమిళనాడు), విజయ ధరన్ ఖనీ (కేరళా) వ్యవరించారు.కార్యదర్శి నివేదిక పై 15 రాష్ట్రాల నుంచి 38 మంది రాష్ట్రాల్లో జరిగిన గిరిజన ఉద్యమాలు పోరాటాలు సంఘ నిర్మాణం వంటి అంశాలపై బుధవారం చర్చల్లో పాల్గొన్నారు. తెలంగాణ నుంచి భూక్యా వీరభద్రం, గుగులోత్ భీమా సాహెబ్, కొర్ర శంకర్, పూసం సచిన్, లంకా రాఘవులు ప్రతినిధుల తరపున మాట్లాడారు.

మహాసభలో ఆదివాసీ హక్కుల ఉల్లనతోపాటు ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయాలపై దాడి, గిరిజన విద్యను కాషాయీకరణ చేయడానికి వ్యతిరేకంగా, మణిపూర్ మారణహోమానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని తీర్మానాలను ఆమోదించారు.

అటవీ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్న బీజేపీ ప్రభుత్వం : బి వెంకట్

మహాసభకు సౌహార్ద సందేశం ఇవ్వడానికి వచ్చిన అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గిరిజన హక్కులను కాలరాస్తూ గిరిజన ప్రాంతాల్లోని విలువైన ఖనిజ, అటవీ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్నదని విమర్శించారు. అభివృద్ధి పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్షలాదిమంది గిరిజనులను భూ నిర్వాసితులుగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములు లక్షలాది ఎకరాలుగా ఉన్న వాటిని గిరిజనులు పేదలకు పంపిణీ చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. ప్రభుత్వ భూములను పేదలు, గిరిజనులు ఆక్రమించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం దేశవ్యాప్తంగా పిలుపునిస్తున్నదని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గిరిజనులు ఉపాధి పొందుతున్న ఉపాధి హామీని పూర్తిగా నిర్వీర్యం చేసే కుట్రలు



చేస్తున్నదని అన్నారు. బడ్జెట్లో భారీగా నిధులు తగ్గించి కొట్లాదిమంది పేదల ఉపాధి పనులకు దూరం చేసిందని ఆరోపించారు. స్వాతంత్ర వచ్చినప్పటి నుండి గత 75 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా కోట్లాదిమంది పేదలకు ఉపయోగ పడుతున్న ఆహార భద్రతా పథకానికి కేంద్ర బడ్జెట్‌లో భారీగా నిధులను కోత విధించడం విచారకరమని అన్నారు. ప్రజలను విభజించే బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా గిరిజనులు, పేదలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

ఈ రోజే అమలు చేయొచ్చు

(మొదటిపేజీ తరువాయి)

మరల్చడానికి బీజేపీ ఇష్టపడుతుందని, వాటిలో ఒకటి కుల గణన అని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తాను మద్దతుగా నిలుస్తానని, అయితే, ఓబీసీ రిజర్వేషన్ లేకుండా బిల్లు అసంపూర్తి అవుతుందని అన్నారు. "దేశంలో అత్యంత ముఖ్యమైన వర్గం ఏది? ఈ దేశం ఎలా పరిపాలించబడుతుందో నిర్ణయించే వ్యక్తులు. కేంద్ర ప్రభుత్వ ప్రధాన నిర్వహణకు 90 మంది కార్యదర్శులు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వారిలో ఎంత మంది ఓబీసీకి చెందిన వారున్నారంటే... కేవలం ముగ్గురు మాత్రమే ఉన్నారు" అని రాహుల్ గాంధీ అన్నారు.

ప్రభుత్వ ఉద్దేశమే బాగాలేదు

(మొదటిపేజీ తరువాయి)

కాలేదు. అది ఎప్పుడు జరుగుతుందో మాకు తెలియదు. జనాభా గణన తర్వాత, డీలిమిటేషన్ జరుగుతుంది. ఆపై ఈ రిజర్వేషన్ బిల్లు అమలు అవుతుంది. మీరు అమలు చేయనప్పుడు ఈ బిల్లును ఎందుకు తీసుకొచ్చారు?... ఈ పురుషాధిక్య పార్లమెంట్ మహిళలకు ద్రోహం చేసింది. ఈ రోజు కూడా ద్రోహమే" అని అన్నారు. "543 మంది ఎంపీలున్న సభలో, వేలాది మంది పురుషులతో పోరాడిన మాలో 78 మంది (మహిళా ఎంపీలు) చివరికి ఈ సభకు చేరుకున్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు తెస్తున్నారని తెలియగానే ఆశలు చిగురించాయి. 24 గంటల్లో అమల్లోకి తీసుకురావాలి. జనాభా లెక్కలు, డీలిమిటేషన్ జరిగిన తర్వాత బిల్లు వస్తుందని వివరాలు బయటకు వచ్చాయి. బిల్లు తీసుకురావడానికి మీకు 9.5 సంవత్సరాలు ఎందుకు పట్టింది? ఈ సభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఎప్పుడు లభిస్తాయనే దానిపై ఈరోజు తుది తేదీ లేదు..." అని ఆమె అన్నారు.

కొందరికే హెచ్‌ఎం పదోన్నతులు

- నేడు, రేపు స్కూల్ అసిస్టెంట్లు వెబ్‌ఆప్షన్ల నమోదు
- మల్టీ జోన్-1 పరిధిలో అన్ని యాజమాన్యాలకూ వర్తింపు
- మల్టీజోన్-2లో ప్రభుత్వ మేనేజ్‌మెంట్‌లోనే ప్రమోషన్లు
- లోకల్ బాడీలో పదోన్నతులు నిలిపివేత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గెజిటెడ్ హెడ్మాస్టర్ (జీహెచ్‌ఎం) గ్రేడ్-2 పదోన్నతులకు సంబంధించి అర్హులైన స్కూల్ అసిస్టెంట్లు గురు, శుక్రవారాల్లో వెబ్‌ఆప్షన్లు నమోదు చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు శ్రీదేవసేన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మల్టీ జోన్-1 పరిధిలో ప్రభుత్వ లోకల్ బాడీలోని పాఠశాలలకు వెబ్‌ఆప్షన్లను ఇవ్వాలని కోరారు. మల్టీ జోన్-2 పరిధిలో ప్రభుత్వ మేనేజ్‌మెంట్‌లోని పాఠశాలలకే స్కూల్ అసిస్టెంట్లు ఆప్షన్లు నమోదు చేయాలని సూచించారు. హైకోర్టు ఆదేశాలతో మల్టీ జోన్-2 పరిధిలో లోకల్ బాడీలోని పాఠశాలల్లో జీహెచ్‌ఎం గ్రేడ్-2 పోస్టులకు పదోన్నతుల ప్రక్రియ నిలిచిపోయిన సంగతి తెలిసిందే. దీంతో రాష్ట్రవ్యాప్తంగా కొందరికీ పదోన్నతులు లభిస్తాయి. అందుకే గురు, శుక్రవారాల్లో అర్హులైన స్కూల్ అసిస్టెంట్లు జీహెచ్‌ఎం గ్రేడ్-2 పోస్టు పదోన్నతుల కోసం వెబ్‌ఆప్షన్లు నమోదు చేయాలని సూచించారు. ఈనెల 23న ఆప్షన్ల సవరణకు అవకాశమిస్తామని తెలిపారు. సీనియార్టీ జాబితా ఆధారంగా ఆప్షన్లను ప్రాధాన్యతా క్రమంలో నమోదు చేయాలని సూచించారు. అయితే జీహెచ్‌ఎం గ్రేడ్-2 పదోన్నతులకు సంబంధించి స్కూల్ అసిస్టెంట్లకు నాట్ విల్లింగ్ ఆప్షన్‌ను పొందు పరిచామని వివరించారు. ఎవరైనా పదోన్నతులు అవసరం లేదని భావిస్తే నాట్ విల్లింగ్ ఆప్షన్‌ను ఎంచుకోవాలని కోరారు. కొన్ని ఆప్షన్లు ఇచ్చిన తర్వాత కూడా నాట్ విల్లింగ్ ఆప్షన్‌ను ఎంచుకునే అవకాశముందని సూచించారు.

టెట్ ప్రాథమిక కీ విడుదల

- 23 వరకు అభ్యంతరాల స్వీకరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ప్రాథమిక కీని పాఠశాల విద్యాశాఖ బుధవారం విడుదల చేసింది. ఈ మేరకు ఎస్సీఈఆర్టీ డైరెక్టర్, టెట్ కన్వీనర్ ఎం రాధారెడ్డి ఒక ప్రకటన విడు దల చేశారు. టెట్ పేపర్-1, పేపర్-2 ప్రశ్నాపత్రాలకు సం బంధించిన ప్రాథమిక కీని వెబ్ సైట్‌లో అందుబాటులో ఉం చామని తెలిపారు.

వాటిపై అభ్యంతరాలను ఈనెల 23వ తేదీ సాయంత్రం ఐదు గంట ల వరకు https://tstet. cgg. gov.in వెబ్‌సైట్ ద్వారా స్వీక రిస్తామని పేర్కొన్నారు. ఇతర పద్ధతుల్లో వాటిని స్వీకరించబో మని స్పష్టం చేశారు. ఈనెల 15న నిర్వహించిన టెట్ పేప ర్-1కు 2,69,557 మంది దరఖాస్తు చేస్తే వారిలో 2,26, 744 (84.12 శాతం) మంది హాజరయ్యారు. పేపర్-2కు 2,08,498 మంది దరఖాస్తు చేయగా, వారిలో 1,89,963 (91.11 శాతం) మంది అభ్యర్థులు పరీక్ష రాశారు.

డబుల్ గుబుల్..!

(మొదటిపేజీ తరువాయి)

మున్సిపల్ ఆఫీసులో అడగండి అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో ఆ లబ్దిదారుడు నిరుత్సాహానికి గురయ్యాడు. కాసేపు కలెక్టరేట్‌లోని ఆర్అండ్‌బీ అధికారులతో వాగ్వాదానికి దిగి చేసేదేమీ లేక ఇంటికి వెళ్లిపోయాడు. ఇది ఒక్క బీరప్పగడ్డకు చెందిన లబ్దిదారుడి ఆవేదనే కాదు.. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో దరఖాస్తు చేసుకున్న వారిలో కొంతమంది లబ్దిదారుల పరిస్థితి.

మేడ్చల్-మల్కాజిగిరిలో మల్కాజిగిరి, ఉప్పల్, మేడ్చల్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి నియోజకవర్గాలు ఉన్నాయి. దమ్మాయిగూడ, దుండిగల్, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, కోంపల్లి, మేడ్చల్, నాగారం మున్సిపాల్టీలు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా డబుల్ బెడ్ రూమ్స్ కోసం 14వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. ఈ డబుల్ బెడ్‌రూం స్కీంను జిల్లా ఆర్అండ్‌బీ డిపార్టుమెంట్‌కు కేటాయించారు. వీరు మున్సిపల్ కార్యాలయాలతో సమన్వయం చేసుకుంటూ ప్రక్రియ కొనసాగిస్తున్నారు. ర్యాండమైజేషన్ ద్వారా మొదటి విడతలో నియోజకవర్గానికి 500 చొప్పున 5 నియోజవకర్గాలకుగాను 2,500 ఇండ్లను కేటాయించి పంపిణీ చేశారు. గురువారం రెండో విడతలో భాగంగా నియోజకవర్గానికి 500 చొప్పున మరో 2,500 ఇండ్లను పంపిణీ చేయనున్నారు. అయితే, ఈ విషయంపై లబ్దిదారులకు సరైన అవగాహన లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. విడత విడతకు నియోజకవర్గంలో 500 మందికి ఇండ్లను కేటాయిస్తుండటంతో తమకు వస్తుందో.. రాదో..? అని వందలాది మంది ఆందోళన చెందుతున్నారు. అవగాహన కల్పించాల్సిన ఆర్అండ్‌బీ, మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంతో లబ్దిదారులు కలెక్టరేట్‌కు క్యూ కడుతున్నారు.

మున్సిపల్ ఆఫీసు టు కలెక్టరేట్..

దరఖాస్తుదారులు మున్సిపల్ ఆఫీసు టు కలెక్టరేట్.. కలెక్టరేట్ టు మున్సిపల్ ఆఫీసుకు చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. అయినా వారికి సరైన సమాధానం దొరకడం లేదు. ఇటు ఆర్అండ్‌బీ అధికారులు చెప్పక.. అటు మున్సిపల్ అధికారులు పట్టించుకోక లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారు. తమను ఎవరూ పట్టించుకోవడం లేదని, స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రికి ఈ విషయం చెప్పినా స్పందించడం లేదనిఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ర్యాండమైజేషన్ అని చెబుతున్నా.. అసలైన లబ్దిదారులకే ఇండ్లు కేటాయిస్తున్నారా..? లేదా..? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిజంగా లబ్దిదారులకే కేటాయిస్తే లక్కీ డ్రా అనంతరం లిస్ట్ ప్రకటించొచ్చు కదా అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఇండ్ల ఎంపికలో అనుమానాలు ఉన్నాయని, రాజకీయ నాయకులకు చెందిన వారికే కేటాయిస్తున్నారనే అనుమానాలు కూడా ఉన్నాయి.

సమన్వయ లోపం..

అధికారుల సమన్వయ లోపం లబ్దిదారులకు శాపంగా మారుతోంది. జిల్లాలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల విషయంలో కలెక్టరేట్‌లోని జిల్లా ఆర్అండ్‌బీ, మున్సిపల్ అధికారులకు సమన్వయం లోపం ఉన్నట్టు స్పష్టమవుతోంది.

నేడు రెండో విడత పంపిణీ

గ్రేటర్ హైదరాబాద్‌లోని లబ్దిదారులకు గురువారం రెండో విడత డబుల్ బెడ్‌రూం ఇండ్లను పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో నియోజకవర్గానికి 500 చొప్పున 2,500 ఇండ్లను పంపిణీ చేయనున్నారు. ఇప్పటికే మొదటి విడతలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 2,500 మంది లబ్దిదారులకు ఇండ్లను పంపిణీ చేశారు.

'మంత్రి సబితమ్మతోనే నియోజకవర్గం అభివృద్ధి'



నవతెలంగాణ- చైతన్యపురి

విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డితోనే మహేశ్వరం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని ఆర్కేపురం డివిజన్ టీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ జాహీద్ అన్నారు. ఆర్కేపురం డివిజన్‌లోని మార్గదర్శి కాలనీ రోడ్ నెంబర్ 4 లో చేపట్టిన ప్యాచ్ వర్క్ పనులను బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. డివిజన్‌లో ఏ చిన్న సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే..మంత్రి సబితా ఇంద్రారెడ్డి చొరవతో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ - తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్ గ్రామం 14వ వార్డులో ఉన్న దుర్గా నగర్ కాలనీ మెయిన్ రోడ్డు నుండి దుర్గా హెూమ్స్ కమాన్ వరకు దాదాపు రూ.13 లక్షల నిధులతో బీటీ రోడ్డు పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బొక్క రవీందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బొక్క గోపాల్ రెడ్డి, మాజీ వార్డు మెంబర్లు బొక్క నరసింహారెడ్డి, సుంకోజు నరసింహా చారి, అభయాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ పుల్సం బుచ్చయ్య గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్

పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీలోని వివిధ వార్డులో రూ.12.64 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ కోహెడ రోడ్డులో చాకలి వాగు, చిన్నవాగు రూ.5.45 కోట్ల నిధులతో హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం, పెద్ద అంబర్ పేట నుండి పసుమాములు వరకు రూ. 4.5 కోట్ల నిధులతో బీటీ రోడ్డు నిర్మాణం, తట్టిఅన్నారంలోని పలు కాలనీలో రూ.1.3 కోట్లతో సీసీరోడ్లు, కుంట్లూరులో రూ.1.3 కోట్ల నిధులతో సీసీ రోడ్లు, వరద నీటి కాలువల పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి చైర్ పర్సన్ స్వప్న, వైస్ చైర్ పర్సన్ చామసంపూర్ణ, వివిధ వార్డుల కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తపేట డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ - ఎల్బీనగర్

కొత్తపేట డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. మార్నింగ్ వాక్ లో భాగంగా బుధవారం ఉదయం కొత్తపేట డివిజన్ పరిధిలోని సత్య నగర్ కాలనీలో స్థానికులతో కలిసి ఎమ్మెల్యే పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు పలు సమస్యలను సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. రోడ్డు నెంబర్ 5,10,11,13,14 లలో ఇంటర్నల్ రోడ్లు, అలాగే నూతన డ్రైన్స్, నల్ల పోచమ్మ దేవాలయం దగ్గర నూతన రోడ్డు, అదనపు మంచినీటి పైప్ లైన్ వ్యవస్థ, హరిహర క్షేత్రం ఎదురుగా ఉన్న పార్క్ నందు వాకింగ్ ట్రాక్, పార్క్ నందు లైట్స్ వేయాలని కోరారు. ఇంకా గ్రేవీ యార్డ్ నందు చుట్టుపక్కల హెూటల్స్ వారు వ్యర్థ పదార్థాలు వేస్తున్నారని చెప్పారు. ఓపెన్ స్పేస్ ఉన్న స్థలాలను రక్షించాలన్నారు. కాలనీలో ఉన్న కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నందు కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలను పరిష్కరించడమే తన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు లింగాల రాహుల్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు శ్వేతా రెడ్డి, మహేష్ రెడ్డి, ఉదయ్, విజయ, ఇటికల యాదగిరి, నగేష్, పులికంటి వెంకట్, బట్టు అంజయ్య, కాలనీ అధ్యక్షులు మనోహర్ ప్రసాద్ శుక్ల, మల్లికార్జున రెడ్డి, రమణ, నాగు తదితరులు పాల్గొన్నారు.

మధ్యవర్తులపై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ- సంతోష్ నగర్/ ధూల్‌పేట్

డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇప్పిస్తామని మోసం చేస్తున్న మధ్యవర్తులు, దళారులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) పార్టీ జంగంమేట్ డివిజన్ కార్యదర్శి కృష్ణ నాయక్ డిమాండ్ చేశారు. ఈ విషయమై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బండ్లగూడ ఎమ్మార్వో చంద్రకళకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ జంగంమేట్ డివిజన్ కార్యదర్శి కృష్ణ నాయక్ మాట్లాడుతూ...ర్యాండమ్ సిస్టంలో డబుల్ ఇండ్లు వచ్చిన అర్హులను మధ్యవర్తి దళారులు గుర్తించి..మాకు డబ్బులు ఇస్తేనే మీకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వస్తాయని లబ్దిదారులతో అంటున్నారు. అంతేకాదు ఒకవేళ డబ్బులు ఇవ్వకపోతే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను రద్దు చేయిస్తామని అర్హులను మధ్యవర్తి దళారులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి సక్రమంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వచ్చేలాగా చూడాలని బండ్లగూడ ఎమ్మార్వోను కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సీపీఐ(ఎం) పార్టీ నాయకులు శ్రీను, భరత్, జంగయ్య తదితరులు ఉన్నారు.

వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ



నవతెలంగాణ - మీర్ పేట్

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని వికలాంగులకు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి బ్యాటరీ ట్రై సైకిళ్లను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం పని చేస్తోందని అన్నారు. ముఖ్యంగా వికలాంగుల కోసం ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని కొనియాడారు. దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో వికలాంగులకు పెన్షన్లు రూ.4000 ఇస్తుందని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన వికలాంగులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు సురేఖ రమేష్, బాలమణి, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

'సీఎం కేసీఆర్ వలనే మహిళా రిజర్వేషన్ బిల్లు'



నవతెలంగాణ - సంతోష్ నగర్

మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టడానికి కారణం సీఎం కేసీఆర్ అని, ఈ ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అని తా నాయక్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆమె ఎమ్మెల్సీ కవితను కలిసి మిఠాయి తినిపించారు. తర్వాత మం త్రి వినోద్ కుమార్‌కు పూల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా అనితా నాయక్ మాట్లాడుతూ ఈ బిల్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీఎం కేసీఆర్ కేంద్ర సర్కార్‌కు ఉత్తరం రాసిన సంగతిని గుర్తు చేశారు. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కవిత ఆందోళనకు దిగి.. మహిళా రిజర్వేషన్ ఆవశ్యకతను సమాజానికి చాటి చెప్పడంతోనే కేంద్రం దిగివచ్చిందని అన్నారు. అనంతరం మహిళా రిజర్వేషన్ బిల్లుప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యం

- కుట్టు మిషన్లు, ట్రై సైకిళ్లను పంపిణీ చేసిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి, హెూం మంత్రి మహమూద్ అలీ



నవతెలంగాణ - బడంగ్ పేట్

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళుతుందని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రీమియర్ ఫంక్షన్ హాల్లో 313 మంది లబ్దిదారులకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను, 80 మంది వికలాంగులకు బ్యాటరీ వాహనాలు,180 మంది మహిళలకు కుట్టు మిషన్లను బుధవారం హెూం మంత్రి మహమూద్ అలీతో కలిసి మంత్రి సబితా ఇంద్రారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో హెూమ్ శాఖ మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ప్రజలు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని మరోకసారి ఆశీర్వదించాలని కోరారు. 47 లక్షల మందికి పెన్షన్లు, విద్యా రంగంలో కూడా సమూల మార్పులు తెచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. సబితా ఇంద్రారెడ్డి నేతృత్వంలో నేడు విద్యా శాఖలో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, కార్పొరేట్ కు మించి నేడు ప్రభుత్వ బడులు రూపుదిద్దుకుంటున్నాయన్నారు. దేశంలో కేసీఆర్‌ను మించిన నేతలు లేరన్నారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. బీఆర్ఎస్‌కు మిత్రపక్షంగా ఉన్న ఎంఐఎం పార్టీతో కలిసి జల్‌పల్లి సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అన్ని మతాలు, కులాలకు సమాన ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు.

రూ. 100కోట్లతో జల్‌పల్లిలో అభివృద్ధి పనులు..

రూ. 100కోట్లతో జల్‌పల్లి మున్సిపాలిటీలో అనేక సంక్షేమ, అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మరో రూ.25 కోట్లకు సంబంధించిన పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆయా కాలనీల్లో తాగునీరు, డ్రైనేజీ, లైట్లు లాంటి కనీస సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పహాడి షరీఫ్‌లో గల దర్గా ర్యాంప్ రోడ్డు పనులకు రూ.5కోట్ల నిధులు విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. మొత్తం సుమారు రూ.14 కోట్ల నిధులతో దర్గా పైకి రోడ్డు, పార్కింగ్ వసతులు చేపడుతున్నట్లు వివరించారు. సీఎం కేసీఆర్ మార్గదర్శకంలో హెూం మంత్రి మహమూద్ అలీ మహేశ్వరంలో డీసీపీ, ఏసీపీ, ట్రాఫిక్ ఏసీపీ, కార్యాలయాలు ఏర్పాటు చేశారన్నారు. డీసీపీ కార్యాలయ నిర్మాణం కోసం 3 ఎకరాల భూమి కేటాయించినట్లు, భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలన్నారు. 5 ఏళ్లలో 61కోట్ల రూపాయలు మహేశ్వరం నియోజకవర్గానికి అందించినట్టు తెలిపారు. ఈ సమావేశంలో మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ హుస్సేన్, కమిషనర్ వసంత, డీఈఈ వెంకన్న, మున్సిపల్ రిప్రజెంట్ వైస్ చైర్మన్ యూసుఫ్ పటేల్, కౌన్సిలర్లు, అధికారులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఐవీఎఫ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ అందజేత



నవతెలంగాణ - నాగోల్

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, ఐవీఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస గుప్త ఆయన సతీమణి ఉప్పల్ స్వప్నలు బుధవారం ఓ నిరుపేద మహిళకు ఉచితంగా కుట్టు మిషన్‌ను అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ హైదరాబాద్, నాగోల్ క్యాంప్ కార్యాలయంలో ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలో నాగోల్ డివిజన్ బండ్లగూడలోని నిరుపేద కుటుంబానికి చెందిన అశ్విని అనే మహిళకు జీవనోపాధి కల్పించేందుకు కుట్టు మిషన్‌ను పంపిణీ చేసినట్లు తెలిపారు.

తాత్కాలికంగా రోడ్డుకు మరమ్మతులు



నవతెలంగాణ- వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని జక్కిడి నగర్, శ్రీ శ్రీనివాస కాలనీ, సౌభాగ్య నగర్, గాయత్రీ నగర్ బ్యాంక్ కాలనీ, ఏపీ ఆర్ క్రిస్టల్ ఎవెన్యూ, గాయ త్రీ నగర్ ఫేస్ 2 కాలనీలో గుంతల మయమైన రోడ్డుకు కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి బుధవారం మట్టితో తాత్కాలికంగా మరమ్మతులు చేయించారు. వర్షాల వలన రోడ్లన్నీ గతుకులుగా మారి రాకపోకలకు ఇబ్బందికరంగా ఉందని, గణేష్ నిమజ్జన సమయంలో చాలా అవస్థలు పడతామనే విషయాన్ని కాలనీ వాసులు కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన కార్పొరేటర్ వెంటనే సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. ఆ రోడ్డుపై మట్టి పోసి తాత్కాలికంగా కాలనీ వాసులకు ఉపసంహరణ కలిగించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

కొనసాగుతున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమ్మె



నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్

ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు మున్సిపల్ కార్యాలయం ఎదుట చేస్తున్న సమ్మె కొనసాగుతోంది. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఔట్ సోర్సింగ్ కార్మికులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి పెద్ద అంబర్‌పేట మున్సిపల్ నగర అభివృద్ధిలో తమ వంతు బాధ్యత నిర్వహిస్తూ..పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్నామని తెలిపారు. మున్సిపాలిటీ వ్యవస్థకి తలమానికంగా ఉన్న మమ్ములను ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని మండిపడ్డారు. సీఎం కేసీఆర్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులపై దృష్టి కేంద్రీకరించాలని విజ్ఞప్తి చేశారు. లేనియెడల తమకు న్యాయం జరిగే వరకూ సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు.

భారీ మెజార్టీతో సుధీర్ రెడ్డిని గెలిపిస్తాం



- మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి

నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్ నియోజకవర్గంలో తిరిగి ఎమ్మెల్యేగా దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని చైతన్యపూరి డివిజన్ మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిన్నారం విఠల్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో మూడోసారి ముఖ్య మంత్రిగా కేసీఆర్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సుధీర్ రెడ్డిని సీఎం కేసీఆర్ ప్రకటించారని గుర్తుచేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎలాంటి విభేదాలు లేవు అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో అందరం కలిసి పని చేస్తామని అని చెప్పారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సుధీర్ రెడ్డిని స్వాగతిస్తున్నామని తెలిపారు. మాజీ కార్పొరేటర్స్ అందరూ కలసి కట్టుగా పనిచేస్తూ..భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా మళ్లీ సుధీర్ రెడ్డిని గెలిపిస్తాం అని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలే మళ్లీ బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్లు ముద్ర బోయిన శ్రీనివాస్ రావు, సాగర్ రెడ్డి, గజ్జల మధు సూదన్ రెడ్డి, జిట్టా రాజశేఖం రెడ్డి, సంగీత ప్రశాంత్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు తోట మహేష్, నర్సిరెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీవి చిల్లర రాజకీయాలు : అరవింద్ శర్మ



నవతెలంగాణ - చైతన్యపురి

బీజేపీ చిల్లర, ఫ్లెక్సీల రాజకీయాలు మానుకోవాలని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. ఆర్కేపురంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ వాళ్ళు కుల్లు, కుతంత్ర, ఫ్లెక్సీ ల రాజకీయాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. జీహెచ్ఎంసీ అధికారులు ఫ్లెక్సీలు తొలగిస్తే మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఏం సంబంధం అని అన్నారు. అందెల శ్రీరాములు యాదవ్ అవగాహన లేక మాట్లాడుతున్నాడని విమర్శించారు. జీహెచ్ఎంసీ అధికారులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కట్టిన ఫ్లెక్సీలకు కూడా చలాన్లు విధించారని తెలిపారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి..ఫ్లెక్సీలు తొలగించాలనుకుంటే బీజేపీ ఫ్లెక్సీలు ఒక్కటైనా ఉండేవా అని ప్రశ్నించారు. పాదయాత్ర పేరుతో కాలనీలు తిరుగుతూ నాయకులు, ప్రజలకు ఇష్టం లేకున్నా బీజేపీ కండువాలు కప్పి సోషల్ మీడియాలో వారిని బదనం చేసే కార్యక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. ఆర్కేపురం డివిజన్‌లో బీజేపీ పార్టీ ఎనిమిదేళ్ల కాలంలో ప్రజా సమస్యలపై పోరాటం చేసిందా..? కానీ ఫ్లెక్సీల కోసం మాత్రం జీహెచ్ఎంసీ ఎదుట ధర్నా చేసిందని దుయ్యబట్టారు. ఎన్నికల ముందు గుండాలను, రౌడీలను తీసుకువచ్చి దౌర్జన్యం చేస్తూ రాజకీయం చేయడం బీజేపీకి అలవాటుగా మారిందన్నారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డికి వస్తున్న ప్రజా ఆదరణను చూసి బీజేపీ తట్టుకోలేక చిల్లర రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు. ఇప్పటికైనా బీజేపీ తన ప్రవర్తనను మార్చుకోకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, నియోజకవర్గ అధికార ప్రతినిధి మంత్రి రవీందర్ రావు, ఆర్గనైజేషన్ సెక్రటరీ దుబ్బాక శేఖర్, నియోజకవర్గ ఉద్యమకారుల కన్వీనర్ న్యాల కొండ శ్రీనివాస్ రెడ్డి, గొడుగు శ్రీనివాస్, రామాచారి, కొండ్ర శ్రీనివాస్, లింగ స్వామి గౌడ్, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పలు చోట్ల ఘనంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ- బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన బాలాపూర్ గణేష్‌డి ప్రత్యేక పూజలో విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కుమారుడు కౌశిక్ రెడ్డిలు పాల్గొన్నారు.



బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, టీపీసీసీ కార్యదర్శి పారిజాత నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో బాలాపూర్ గ్రామంలో గణపతికి ప్రత్యేక పూజలు చేశారు.

చైతన్యపురి :



మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్ పరిధిలోని వాసవీ కాలనీలో వినాయక యూత్ అసోషియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన విఘ్నేశ్వరుని పూజకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ పూజలో యూత్ సభ్యులు శశి, అనూప్ రాజ్, సాయి వేద వ్యాస్, యశీస్ చంద్ర, అజయ్, వంగాల శ్రీకాంత్ రెడ్డి, శ్రీధర్, శ్రావణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్ మెట్ :



వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండో రోజు మున్సిపాలిటీలోని నవ భారత్ యూత్, కింగ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ కార్యదర్శి దండెం రాం రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఈ పూజలో ఉత్సవాల నిర్వాహకులు గోషా గిరీష్, మహాదేవ్ సింగ్, చక్రపాణి, శేఖర్, విజయ్, బలరాజ్, కరణ్ సింగ్, మల్లారెడ్డి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

వనస్థలిపురం :



గణపతి నవరాత్రులను పురస్కరించుకొని బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ బుధవారం చంద్రపురి కాలనీ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన గణపతిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు డివిఎస్ శాస్త్రి, టి.మధుసూదన్ రెడ్డి, మల్లికార్జున్, వేమా రెడ్డి, హరి ప్రసాద్, వెంకట రెడ్డి, రవికుమార్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ధూల్ పేట్ :



పురాణపుల్ పార్ధి వాడ, వెంకటేశ్వర నగర్‌లో వినాయకుని పూజ చేసి బడికి వెళ్తున్న చిన్నారులు.

హస్తినాపురం :



హస్తినాపురం డివిజన్ పరిధిలో ఉన్న పలు వినాయక మండపాలను బుధవారం కార్పొరేటర్ బానోత్ సుజాతా నాయక్ సందర్శించారు. నందనవనం, భీమానగర్, దేవకమ్మ ఎంక్లేవ్, మండపాల వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజల్లో కార్పొరేటర్ పాల్గొన్నారు.



నాగోల్ డివిజన్‌లో రోడ్లపై చెత్త, మురుగు

- పెరిగిన ఈగలు, దోమల బెడద
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ - నాగోల్

నాగోల్ డివిజన్‌లోని పలు చోట్ల రోడ్లకు ఇరువైపుల చెత్త, మురుగు నీరు నిలిచి దుర్వాసన వెదజల్లుతుందని స్థానికులు, వాహనదారులు వాపోతున్నారు. దీంతో దోమలు, ఈగల బెడద విపరీతంగా పెరిగిపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు మిగిలిపోయిన ఆహార పదార్థాలను, ఇళ్లలోని చెత్తనుచెత్త సేకరణ ఆటోలో వేయకుండా మురుగునీరు నిలిచిన గుంటలలో వేయడంతో అక్కడికి పందులు, కుక్కలు చేరి చెత్తను చెల్లాచెదురుగా చేస్తున్నాయని అంటున్నారు. ముఖ్యంగా జైపూర్ కాలనీలోని స్మశాన వాటిక వద్ద, కృష్ణవేణి పాఠశాల, బస్టాప్ వద్ద, కళ్యాణ లక్ష్మి గార్డెన్ పరిసర ప్రాంతాల్లో రోడ్లపై మురుగునీరు ఎక్కువగా నిలిచి వుందని స్థానికులు తెలిపారు. ఇప్పటికే ఒకవైపు బండ్లగూడ చెరువు, నాగోల్ చెరువుతో పాటు మూసీ నది పరివాహక ప్రాంతం కావడంతో దోమల బెడద ఎక్కువగా ఉంటుందని, దానికి తోడుగా డివిజన్‌లోని పలు కాలనీలలో ఉన్న మురుగు నీటి నిల్వలతో సమస్య ఇంకా తీవ్ర తరం అయిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి డివిజన్‌లో మురుగు నీటి నిల్వలు లేకుండా చూడాలని నాగోలు డివిజన్ ప్రజలు కోరుతున్నారు.

'డబుల్ బెడ్ రూం ఇండ్లు స్థానికులకే ఇవ్వాలి'



నవతెలంగాణ-బోడుప్పల్

ప్రభుత్వం నిర్మించిన డబుల్ ఇండ్లను స్థానికులకే కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. బుధవారం మేడిపల్లి తహశీల్దారు కార్యాలయం వద్ద సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ.. డబుల్ ఇండ్లను స్థానికులకు ఇవ్వకుండా ప్రభుత్వం ప్రజల మధ్య గలాట పెడుతుందన్నారు. జీవో 58,59 ద్వారా ప్రభుత్వం బలవంతంగా క్రమబద్ధీకరణ చేసే కార్యక్రమాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం మేడిపల్లి తహశీల్దారు హసీనాకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి దండు రమేష్, సీపీఐ మండల కార్యదర్శి రచ్చ కిషన్, ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండీ. అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన కార్పొరేటర్ శ్రీదేవి



నవతెలంగాణ-కాప్రా

కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడంతో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మహిళలకు చట్ట సభల్లో 33శాతం రిజర్వేషన్ అమలుకు కృషి చేయడంతో ఎమ్మెల్సీని బంజారాహిల్స్‌లోని వారి ఇంట్లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు. ఆమెతో పాటు బీఆర్ఎస్ మహిళ నాయకులు ఉన్నారు. రాబోయే ఎన్నికల్లో నుంచే బిల్లును అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

అంగన్‌వాడీలతో పెట్టుకుంటే టీడీపీ గతే!

- సమస్యలు పరిష్కరించకుంటే బీఆర్ఎస్‌కు పతనం తప్పదు
- ప్రభుత్వాన్ని హెచ్చరించిన పాలడుగు భాస్కర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

అంగన్‌వాడీ ఉద్యోగులతో పెట్టుకుంటే గతంలో చంద్రబాబు నాయుడుకి పట్టిన గతే కేసీఆర్‌కు పడుతుందని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ హెచ్చరించారు. అంగన్‌వాడీ ఉద్యోగులు సీఐటీయూ, ఏఐటీయూసీ రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా బుధవారం లక్డీకాపూల్‌లోని కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. దీంతో పోలీసులు సీఐటీయూ నాయకులను ఈడ్చుకుంటూ తీసుకువెళ్లి పోలీస్ వ్యాన్‌లో పడేసి అరెస్టు చేశారు. దీంతో కోపోద్రిక్తులైన అంగన్‌వాడీలు కలెక్టర్ ఆఫీస్ ఎదుట రాస్తారోకో



ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులు , ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతున్న పాలడుగు భాస్కర్







నిర్వహించడంతో కిలోమీటర్ మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ ఉద్యోగులకు పోలీసులకు మధ్య జరిగిన తోపులాటలో అంగన్‌వాడీలకు దెబ్బలు తగిలి రక్తాలు కారాయి. అనంతరం 105 మంది అంగన్‌వాడీలను చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. మంత్రి సత్యవతి రాథోడ్ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి సీఎం కేసీఆర్ అంగన్‌వాడీ టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్ లక్ష రూపాయలు, ఆయాలకు రూ.50వేలు ఇస్తామని, చనిపోయిన తర్వాత మట్టి ఖర్చుల కింద టీచర్లకు రూ.20వేలు, ఆయాలకు రూ.10వేలు ప్రకటించడం దారుణమన్నారు. ప్రభుత్వం దిగి రాకపోతే ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తారన్నారు. అధికారులు అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల కోసం పని చేస్తున్న సంఘాలను కాదని.. ప్రభుత్వానికి భజన చేసే సంఘాలతో చర్చలు జరిపి ఏం సాధిస్తారని ప్రశ్నించారు. ఈ సంఘాలు ప్రభుత్వానికి తొకలుగా మారకుండా అంగన్‌వాడీలకు అనుగుణంగా పోరాటం చేయాలన్నారు. కేంద్రంలోని మోడీ సర్కారు ఐసీడీఎస్ బడ్జెట్‌లో 40శాతం కోత పెట్టిందని గుర్తుచేశారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ ఉద్యోగులను అన్యాయం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంగన్‌వాడీల సమస్యలను ఈనెల 30లోపు పరిష్కరించకుంటే రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంగన్‌వాడీ యూనియన్ ఏఐటీయూసీ కార్యదర్శి కరుణ కుమారి, సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎం.వెంకటేష్, సౌత్ సిటీ కార్యదర్శి ఎం. శ్రావణ్ కుమార్‌లు మాట్లాడుతూ.. అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, పని ఒత్తిడి తగ్గించాలని డిమాండ్ చేశారు. ముట్టడి కార్యక్రమానికి సీఐటీయూ సౌత్ సిటీ అధ్యక్షురాలు ఎం.మీనా, సెంట్రల్ సిటీ సహాయ కార్యదర్శి టి. మహేందర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఈశ్వరి, అనురాధ, ఫిర్దోస్, నర్సమ్మ, అన్నపూర్ణ, సంతోషిని, శ్రీలత, స్వప్న, శ్రీదేవి, కమల, వనిత, జీవనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలి : సీపీఐ(ఎం)

అంగన్‌వాడీ ఉద్యోగులు శాంతియుతంగా హైదరాబాద్ కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తుండగా అక్రమంగా పోలీసులు అరెస్టు చేసి.. మహిళలని చూడకుండా పోలీస్‌స్టేషన్‌లో సాయంత్రం 4.30 గంటలకు వరకు పెట్టడం, కనీసం తినడానికి ఏమి ఇవ్వకపోవడం దారుణమని, అంగన్‌వాడీల సమ్మెకు సీపీఐ(ఎం)అన్ని విధాలుగా మద్దతు తెలియచేస్తుందని గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్‌సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ చెప్పారు.

బండారి లక్ష్మారెడ్డికి జీఆర్‌రెడ్డి కాలనీవాసుల మద్దతు

నవతెలంగాణ-కాప్రా

వచ్చే ఎన్నికల్లో బండారి లక్ష్మారెడ్డికి మద్దతు ప్రకటిస్తున్నట్లు ఏఎస్‌రావు నగర్ డివిజన్ జీఆర్‌రెడ్డి నగర్ కాలనీవాసులు తీర్మానం చేశారు. బుధవారం మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ ప్రెసిడెంట్ కాసం మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సైనిక్‌పూరిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బండారి లక్ష్మారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉంటున్న బండారి లక్ష్మారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపిస్తామని చెప్పారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సాంబ శివరెడ్డి, ప్రధాన కార్యదర్శి జగన్ మోహన్‌రెడ్డి, ఎల్లయ్య, భద్రయ్య, శేకర్‌రెడ్డి, రామలింగం, గురునాథ్‌రెడ్డి, చంద్రారెడ్డి, భిక్షపతి రెడ్డి, కిషన్‌సింగ్, వెంకట రాములు, ఆనందచారి, వర్ధిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల అనుచరులకే డబుల్ ఇండ్ల కేటాయింపు: సీపీఐ



నవతెలంగాణ-కాప్రా

డబుల్ బెడ్ ద్రూం ఇండ్లను అధికార పార్టీ అనుచరులకే కేటాయిస్తున్నారని, కంప్యూటర్ ర్యాన్‌డం పేరిట ఇండ్ల కేటాయింపులో అవినీతి జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం అనుమానాలకు దారితీస్తున్నదని సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో మల్లాపూర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..అర్హత కలిగిన వారికి ఇండ్లు ఇవ్వాలన్నారు. పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ పోరాటం చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. కంప్యూటర్ ర్యాన్ డం ద్వారా ఇండ్ల కేటాయింపులు చేస్తున్నామని చెబుతున్నా ఆ కంప్యూటర్ కేవలం అధికార పార్టీ నేతల పేర్లను మాత్రమే ఎలా ప్రకటిస్తుందో అర్థం కావట్లేదు వాపోయారు. అధికారులు కంప్యూటర్‌లో అర్హులైన లబ్దిదారుల పేర్లను పత్రికా ముఖంగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తూ అడ్డగోలు లూటీ చేస్తుందని ధ్వజమెత్తారు. వచ్చే ఎన్నికలు ఈ ప్రభుత్వానికి చివరివి అని అన్నారు. అర్హులైన పేదలకు డబుల్ బెడ్ ద్రూం ఇండ్లు ఇవ్వకుంటే ఉప్పల్ నియోజకవర్గ వ్యాప్తంగా సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సీపీఐ ఉప్పల్ మండల సహాయ కార్యదర్శి కె. ధర్మేంద్ర, మండల కార్యవర్గ సభ్యులు టి.సత్యప్రసాద్, భిక్షపతి, నర్సింగ్‌రావు, కృపాకర్, శోభ, ఏఐవైఎఫ్ నేత గిరిబాబు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కాప్రా

ఓల్డ్ మల్లాపూర్‌లో ఈదమ్మ గుడి వద్ద జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనుల నాణ్యతా ప్రమాణాలను కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. ఆయన వెంట జీహెచ్ఎంసీ డీఈ రూప, ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ భిక్షపతి, రామారావు తదితరులున్నారు.

సైంటిఫిక్ టెంపర్ ఆవశ్యకత అనే అంశంపై సదస్సు



నవతెలంగాణ-కాప్రా

ఏఎస్‌రావు 109వ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్, ఎస్ఎఫ్ఐ సంయుక్తంగా సైంటిఫిక్ టెంపర్ ఆవశ్యకత అనే అంశంపై కమలానగర్ సీఐటీయూ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు టి.రమేష్ హాజరయ్యారు. స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరి రావు, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్‌తో కలిసి మాట్లాడుతూ.. డాక్టర్ ఏఎస్‌రావు శాస్త్ర విజ్ఞానం అభివృద్ధికి ఎంతో పాటు పడ్డారని చెప్పారు. శాస్త్రీయ విద్యాను అమలు చేయాలన్నారు. నూతన విద్యా విధానం పేరుతో ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని విద్యా వ్యవస్థలోకి తెచ్చేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. స్వాతంత్రం కోసం పోరాటం చేసిన మహనీయుల చరిత్రలు పాఠ్యాంశాల నుంచి తొలగించారని గుర్తు చేశారు. దేశ స్వావలంబనకు పాలకులను ఒప్పించి ఈసీఐఎల్ నిర్మాణానికి ఏఎస్‌రావు కృషి చేశారని చెప్పారు. 400 పైగా ఉత్పత్తులు తయారు చేసి శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి ఎంతో పేరు ప్రతిష్టలు తెచ్చారని చెప్పారు. ఏఎస్‌రావు చూపిన మార్గం దేశ పురోగమనానికి ఎంతో దోహదపడిందన్నారు. సమాజంలో మూఢనమ్మకాలను పెంచి పోషిస్తున్నారని దానివల్ల సమాజం తిరోగమనానికి ఆస్కారం ఏర్పడుతుందన్నారు. నేడు చంద్రుని దక్షిణ ధ్రువం మీదకు ప్రయోగాలు చేసే స్థితికి చేరామని అన్నారు. మనం ఐన్‌స్టీన్, మేరీ క్యూరీ, హాకిన్స్ లాంటి శాస్త్రవేత్తలను అర్థం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రహీం, జగన్ కుమార్, పి.బి చారి, శివన్నారాయణ, రాజమల్లు, కోమటి రవి,జయప్రకాష్, శివరామకృష్ణ, ఆర్ఎస్ఆర్ ప్రసాద్, శ్రీనివాసరావు, వెంకటసుబ్బయ్య, హెచ్ వి స్వామి, భాస్కర్ రావు, నరసయ్య మరియు ఎస్ఎఫ్ఐ కాప్రా మండల అధ్యక్ష కార్యదర్శులు టి.అరుణ్,శ్యామ్ రావు, అనిల్, రవి, నిఖిత్, బాలాజీ, శివ, కార్తీక్, రవి, ప్రమీళ, జ్యోతి, పల్లవి విద్యార్థులు పాల్గొన్నారు.

డాక్టర్ ఏఎస్‌రావు విగ్రహానికి లక్ష్మారెడ్డి నివాళి



నవతెలంగాణ-కాప్రా

డాక్టర్ ఏఎస్‌రావు జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఆయన వెంట మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, ఏఎస్‌రావు నగర్ డివిజన్ ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి, వీఎస్ఎస్ రాజు, సూర్య నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్‌రావు 109వ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం

ఏఎస్‌రావు 109వ జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కాప్రా ఏఎస్ రావు నగర్, లయన్స్ క్లబ్ ఆఫ్ కాప్రా ఏఎస్‌రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కమలానగర్ సాయి సుధీర్ కాలేజీలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. లయన్స్ డిస్ట్రిక్ట్ 320-సి జిల్లా గవర్నర్ హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. రక్త దానం వల్ల ఎంతోమంది రోగులకు మేలు జరుగుతుందన్నారు. ఈ క్యాంపులో కాలేజ్ సెక్రెటరీ , కరస్పాండెంట్ ఉషారాణి, ప్రిన్సిపాల్ మీరా, నీలంరెడ్డి, మహేష్, క్లబ్ ప్రెసిడెంట్ విజయకుమార్ కంతేటి, సెక్రటరీ సీహెచ్ వరప్రసాద్, పీడీజీ కె.ఎస్ రెడ్డి, జిల్లా జీఎస్టీ కోఆర్డినేటర్ మండా సురేష్ కుమార్, కె శ్రీనివాస్ రెడ్డి, మనోజ్ కుమార్ యాదవ్, గడియారం గణేష్, డా. ప్రకాష్, నాగన్న, జవ్వాజి రమాదేవి, కుషాయిగూడ ఆలయ పాలకమండలి చైర్మెన్ శ్రీనివాస్ గౌడ్, భాగ్యనగర్ గ్రీన్ సిటీ లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వడ్లోజు జ్యోతిర్మయా చారి పాల్గొన్నారు.

'వికలాంగుల పెన్షన్ రూ.10 వేలకు పెంచాలి'



నవతెలంగాణ-కాప్రా

వికలాంగుల పెన్షన్ రూ.10వేలకు పెంచాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వెంకట్, ఎం. అడివయ్యలు అన్నారు. బుధవారం వికలాంగుల హక్కుల మేడ్చల్ జిల్లా కమిటీ సమావేశాన్ని కమలానగర్‌లోని భాస్కర్‌రావు భవన్‌లో జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో 21 రకాల వైకల్యాల ప్రకారం సుమారు 43.04 లక్షల మంది వికలాంగులు ఉన్నారని తెలిపారు. వారిలో 5.16లక్షల మందికే పెన్షన్లు వస్తున్నాయని పేర్కొన్నారు. 2016 ఆర్‌పీడీ చట్టం సెక్షన్ 79 ప్రకారం వికలాంగుల కమిషన్ ఏర్పాటు చేసి, ఛైర్మెన్, సభ్యులను నియమించాలన్నారు. ప్రస్తుతం ఇస్తున్న రూ.4016 నుండి రూ.10వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 17 రద్దు చేసి నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ కల్పించాలన్నారు. రాజస్థాన్ రాష్ట్రంలో మాదిరిగా స్థానిక సంస్థల్లో రిజర్వేషన్స్ అమలు చేయాలన్నారు. వికలాంగుల కుటుంబానికి 250 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాని పేర్కొన్నారు. ఆర్టీసీ, రైల్వేలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. ఉద్యోగ నియామకల్లో రోస్టర్ 10లోపు తగ్గించాలన్నారు. 25శాతం అన్ని ప్రభుత్వ పథకాల లో అవకాశం కల్పించాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, గృహలక్ష్మి పథకంలో ఐదు శాతం కేటాయించాలని పేర్కొన్నారు. హెల్త్ కార్డ్స్, తల సేమియా, సికిల్‌సెల్, హీమోఫిలియా వ్యాధి కలిగిన వారికి ఉచితంగా రక్తం సరఫరా చేయాలన్నారు. వివాహ ప్రోత్సాహకం 2.50 లక్షలకు నుంచి రూ.5 లక్షల ఇవ్వాలన్నారు. క్రీడల కోసం రూ.500 కోట్లు కేటాయించాలన్నారు. వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం 2016ను పటిష్టంగా అమలు చేయాలన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో మానసిక వికలాంగుల పునరావాస కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. వొకేషనల్ ట్రెనింగ్ సెంటర్ ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జి బాలయ్య, మల్లేష్, షైన్ బేగం, చంద్రమోహన్, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మిపతి, కోటయ్య, జిల్లా నాయకులు నీరజ రెడ్డి, రజిత, అనిల్, నవ్య ఆదర్శ్, సుధబయి, యోగిత రాజ్, భాను తదితరులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు ఇవ్వాలి'



నవతెలంగాణ-శామీర్‌పేట

ప్రభుత్వ పథకాలను అర్హులైన పేదలకు అందజేయాలని మూడుచింతలపల్లి మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు హనుమంత రెడ్డి అన్నారు. బుధవారం మూడు చింతలపల్లి మండలం కేశవరం గ్రామంలో గృహలక్ష్మి పథకం కింద లబ్ధిదారుల ఎంపికలో పక్షపాత వైఖరికి పాల్పడుతున్నారని నిరసనగా గ్రామ పంచాయతీ ఎదుట గ్రామస్తులు ధర్నా చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హనుమంతరెడ్డి మాట్లాడుతూ.. 156 మంది గృహలక్ష్మి పథకం కింద ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకుంటే 36 మందిని మాత్రమే లబ్ధిదారులుగా ఎంపిక చేశారని పేర్కొన్నారు. ఎంపిక చేసిన వారిలో అధికార పార్టీ వారు సగానికి పైగా ఉన్నారని చెప్పారు. పెద్ద పెద్ద బంగాళాలు ఉన్నవారికి రావడం అధికార పార్టీకి చెందిన ఓ ఫ్యాక్టరీలో పనిచేసే బీహార్ వాసికి గృహలక్ష్మి పథకం కింద ఎంపిక చేశారని వాపోయారు. అధికారులు పారదర్శకంగా విచారణ జరిపి నిజమైన పేదలకు న్యాయం చేయాలని ఆయన కోరారు. లేని యెడల పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించా రు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, సీపీఐ మండల కార్యదర్శి తప్పట్ల రాములు గౌడ్, బొమ్మలపల్లి మల్లెశ్ యాదవ్, వార్డు మెంబర్ వెంకటేష్, జవదీశ్వర్, రాగులు వెంకటేష్, శేఖర్ యాదవ్, యూసుఫ్, రామస్వామి, బాలేష్, కిషన్, కొమ్ము వెంకటేష్ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం : సందీప్ గౌడ్



నవతెలంగాణ-మేడ్చల్

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని మేడ్చల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకుడు అత్వేలి సందీప్‌గౌడ్ అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు చెందిన మోహిన్‌కు మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కు రూ.30వేలు మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా లబ్దిదారుడికి అందజేశారు. ఈ సందర్భంగా సందీప్ గౌడ్ మాట్లాడుతూ.. అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్న వారికి సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ మైనారిటీ అధ్యక్షుడు లాయక్ అలీ, నాయకులు ఎర్ర విజయ్, చింటు ఉన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం : ఏఈ ఈరన్న

నవతెలంగాణ-జవహర్‌నగర్

విద్యుత్ తీగలపై చెట్ల కొమ్మలను కత్తిరించడంతో గురువారం బాలాజీనగర్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ ఈరన్న బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ సాయిబాబా ఫీడర్‌ను మార్కెట్ రోడ్డు , సిల్వర్‌గల్లి, సుక్కమ్మకుంట, ఎక్సర్వీస్మెనాకాలనీ, సిటిజన్ కాలనీ, ముత్తుస్వామి కాలనీ, సుస్మితానగర్, ఆనందరనగర్, మోహనరావుకాలనీ, వెంకటేశ్వరకాలనీ, వీరభద్రకాలనీలో ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని తెలిపారు.

తులసి ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో బారికేడ్స్ పంపిణీ



నవతెలంగాణ-కాప్రా

ఈసీఐఎల్ క్రాస్ రోడ్స్‌లోని యునైటెడ్ తులసి ఆస్పత్రి ఆధ్వర్యంలో కుషాయిగూడ పోలీస్ స్టేషన్ రాచకొండ కమిషనరేట్ వారికి బారికేడ్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.రాకేష్ గౌడ్, సీఈవో అజ్మత్, ట్రాఫిక్ సీఐ రవీందర్, ఎస్ఐలు మహేందర్, మల్లయ్య, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన సంబు ప్రభాకర్



నవతెలంగాణ-మేడ్చల్

చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్సీ, కవితను బీఆర్టీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సంబు ప్రభాకర్ బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌టీయూ మయూర కంపెనీ ప్రధాన కార్యదర్శి జె సంతోష్ కుమార్,నాయకులు కె మధుసూదన్ రెడ్డి,కె వీరాంజనేయులు,ప్రసాద్ పాల్గొన్నారు.


'మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తాం'



నవతెలంగాణ-ఉప్పల్

రామంతపూర్ డివిజన్‌లోని కేసీఆర్‌నగర్, సత్యానగర్, రవీంద్ర నగర్, గంగోత్రి నగర్‌లో డ్రయినేజీ, ట్రంక్ లైన్ ఇంటి నెంబర్లు పలు సమస్యలను పరిష్కరిస్తూ మౌలిక వసతులకు పెద్దపీట వేస్తామని ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం బీఆర్ఎస్ నాయకులు గంధ నాగేశ్వర్‌తో కలిసి పలు కాలనీలలో పర్యటించారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల సమస్యలు పరిష్కరిస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని, మరోసారి అవకాశం ఇచ్చి అభివృద్ధి చేసుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో మధుసూదన్‌రెడ్డి, ముస్తాక్, నర్సింగ్‌రావు, శ్రీనివాస్ రెడ్డి,సురం శంకర్,చాంద్ పాషా,జహంగీర్, నరేష్ ,ఆలే రమేష్ ,మహేందర్,ప్రశాంత్,బొసాని పవన్ ,సాగర్ శ్రీనివాస్, మద్దురి శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్ తదితరులు ఉన్నారు.

పోషణ మహోత్సవంలో పాల్గొన్న : కౌన్సిలర్



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మహోత్సవ కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మెన్ చీర్ల రమేష్, కౌన్సిలర్లు సముద్రం సాయి కుమార్, కౌడె మహేష్ కురుమలు మాట్లాడుతూ.. పోషణ మహోత్సవాలు, చిరుధాన్యాల ప్రాముఖ్యత, చిరు ధాన్యాలతో తయారు చేసే వంటకాలు, పోషక విలువలను గురించి వివరించారు. ఆడ పిల్లల వ్యక్తి గత విషయాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సీడీపీవో ఉదయశ్రీ,ఎస్ డీపీవో స్వర్ణలత,అంగన్ వాడీ టీచర్స్ సూపర్ వైజర్ హైమావతి,మహిళా సాధికారత కేంద్రం సభ్యులు ప్రియాంక, వాసవి, అంగన్‌వాడీ టీచర్లు శోభా, ఇందిరా, విజయలక్ష్మీ ఉమారాణి, ధనలక్ష్మీఆశా వర్కర్లు, బాలింతలు, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితకు పాలాభిషేకం

నవతెలంగాణ-మల్కాజిగిరి



ఎమ్మెల్సీ కవితకు శక్తీ మహిళ మండలి ఆధ్వర్యంలో పాలాభిషేకం బుధవారం చేశారు. ఈ సందర్భంగా శక్తీ మహిళా మండలి అధ్యక్షురాలు, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు కె.అనువాద రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్లమెంటులో మహిళా బిల్లును తీసుకవచ్చినందుకు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. ఆమె పోరాట స్ఫూర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాలేశ్వరి, టి. కవిత,పద్మ,వి. కవిత, బుచ్చమ్మ, ఎన్. కవిత, రేఖ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్

నవతెలంగాణ-కూకట్‌పల్లి



ఆల్విన్ కాలని డివిజన్ ఎల్లమ్మబండ పరిధి లోని ,ఖాజా నగర్‌లో పది లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతా ప్రమా ణాలతో యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డు మీద నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో సీసీ రోడ్డు నిర్మించాలని సంబంధిత అధికారులకు కాంట్రాక్టర్‌కు తెలియచేసారు. డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, కైసర్, ఎండి.సుల్తాన్, అబ్దుల్ సలామ్, ఎండి.మహమూద్, గౌస్, ఇస్మాయిల్, ఫిరోజ్, షఫీ, ఏ ఈ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బస్తీ, కాలనీలలో అస్తవ్యస్తంగా నిర్వహణ పనులు



- అధికారుల మధ్య సమన్వయ లోపం

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని పలు బస్తీలో రోడ్డుపై చెత్త, చెదారం, పొంగుతున్న డ్రెయినేజీలు, తాగునీటి లీకేజీలు, మట్టి కుప్పలు దర్శనమిస్తున్నాయి. సమస్యల పరిష్కారం కోసం అధికారులు చేస్తున్న కృషి ఇదేనా? ప్రభుత్వం చేస్తున్న స్వచ్ఛ కార్యక్రమాలు ఇలాగేనా? పేరు గొప్ప.. సమస్యలు కుప్ప.. అన్న చందంగా మారింది. కూకట్‌పల్లి జంట సర్కిళ్ళ దుస్థితి. కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో నిధులు రోడ్డు పాలవుతున్నాయి. చెరబండరాజు నగర్, కళ్యాణి నగర్, వినాయిక్ నగర్, సాయినగర్ తదితర బస్తీలు, కాలనీలులు డ్రయినేజీ మురుగునీరు, తాగునీటి లీకేజీలు, చెత్త చెదారాలతో దుర్వాసన వస్తుందని స్థానికులు వాపోతున్నారు. దానికి కారణం పనుల్లో నాణ్యత లోపించడమేనని స్థానికులు అంటున్నారు. ప్రభుత్వం అభివృద్ధి పనుల్లో అవినీతి సహించేదిలేదని హెచ్చరిస్తున్నప్పటికీ వాటిని కొందరు అధికారులు బేఖాతర్ చేస్తూ, ప్రభుత్వ ఆశయాలకు గండికొడుతున్నారనే ఆరోపణలు భారీగా వినిపిస్తున్నాయి. ఫలితంగా అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించి మూన్నాళ్ళ ముచ్చటగా మారుతున్నాయని పలువురు స్థానికులు మండిపడుతున్నారు. ప్రజాప్రతినిధులు పనులు ప్రారంభోత్స వాలకే పరిమితమవుతున్నారని పలువురు స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

డివిజన్ పరిధి బస్తీలల్లో స్వచ్ఛత లోపం..



స్వచ్ఛతతోనే పర్యావరణాన్ని రక్షించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సిబ్బంది స్వచ్ఛదూతను నియమించింది. స్వచ్ఛత సాధనకు అడుగులు వేస్తున్న తరుణంలో కిందిస్థాయి సిబ్బంది స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాలపై నిర్లక్ష్య ధోరణి కనబరుస్తున్నారని ప్రజల్లో విమర్శలు వినవస్తున్నాయి. కేవలం ప్రధాన కూడళ్ళ వద్ద గోడలకు రంగులు వేసి స్వచ్ఛత నినాదాలు, చెత్త, డంపింగ్ల వద్ద ముగ్గులు వేస్తున్నారే తప్ప పారిశుధ్యం లోపించిన ప్రాంతాలను గుర్తించి స్వచ్ఛత కోసం దృష్టి సాధించకపోవడంతో పరిసరాలు దుర్వాసన వెదజల్లుతున్నాయి. దోమలకు ఆవాసాలకు మారి ప్రజల ఆరోగ్యానికి పెనుముప్పుగా మారుతోందని స్థానికులు ఆందోళనలు చెందుతున్నారు.

మరోవైపు డివిజన్‌లో కాలుష్యపు సెగ..

బాలానగర్, ఫతేనగర్ పారిశ్రామిక డివిజన్లలో కొన్ని బస్తీల్లో ప్రజలు నేటికీ మౌలికవసతులకు కొనసాగిస్తున్నారు. అనేకమంది నాలా పరివాహక ప్రాంతాల నివాసముంటూ ఏ మాత్రం సౌకర్యవంతం కాని పరిసరాల మధ్య అణువుకాని వాతావరణంలో జీవనం సాగిస్తున్నారు. దానికి తోడు కొందరు పరిశ్రమలు నిర్వహకులు, కొందరు స్థానికులతో ముఠాగా ఏర్పడి ట్యాంకర్ల ద్వారా రసాయన-వ్యర్థాలను నాలాల్లో డంపింగ్ చేస్తున్నారు. దాంతో వెలువడే వాసనలకు ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ప్రధానంగా డివిజన్లలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించి పరిశుభ్రత వాతావరణం వంటి మౌలిక వసతులు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

పజాప్రతినిధులు చేస్తున్న అభివృద్ధి ఇదేనా?

బాలానగర్ డివిజన్ పరిధిలోని అభివృద్ధి పనుల్లో అవినీతి జరుగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదని, ప్రభుత్వం అభివృద్ధి పేరుతో అప్పులు చేసి ప్రజలపై భారం మోపుతుందనే విమర్శలు ఉన్నాయి. డివిజన్లలో రోడ్డును తవ్వి భూగర్భ డ్రయినేజీ నిర్మాణ పనుల నిధులు దుర్వినియోగం అవుతున్నాయి. ఏ మాత్రం నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా కాంట్రాక్టర్లు నాసిరకం పనులు చేస్తున్నారు. అధికారులు పర్యవేక్షణా లోపం, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా భూగర్భ డ్రయినేజీ నీటి కాల్వల నిర్మాణంలో నాణ్యతలు పాటించాల్సిన కాంట్రాక్టర్లు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని, థర్డ్ పార్టీ, పీసీ, క్వాలిటీ కంట్రోల్ వారు పరిశీలించిన తర్వాతే బిల్లులు మంజూరు చేయాల్సి ఉంది. అయినప్పటికీ వాటిని పరిశీలించకుండా బిల్లులకు ఆమోదం పొందుతున్నారు. డివిజన్లలో అసంపూర్తిగా మిగిలిన పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు చూడాలి.



మట్టే ప్రసన్నకుమార్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలానగర్ 120 డివిజన్

'ప్రగతి యాత్ర'కు ప్రజా ఆదరణ



- ఎమ్మెల్యే కేపి వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ 131 డివిజన్ పరిధిలో ప్రగతి యాత్రలో భాగంగా 110వ రోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా మహేంద్ర నగర్, కాకతీయ నగర్‌లో మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్‌తో కలిసి పాదయాత్ర చేస్తూ పూర్తి చేసిన అన్నీ సీసీ రోడ్డు, డ్రయినేజీ వంటి అభివృద్ధి పనులు పరిశీలించారు. అన్నీ అభివృద్ధి పనులు పూర్తి చేసినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. మిగిలి ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేయిస్తానని అక్కడే ఉన్న అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి కాలనీ అభివృద్దే తమ ధ్యేయం అన్నారు. ముఖ్యమంత్రి న్యాయకత్వంలో పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో ప్రతి కాలనీలో అభివృద్ధే తమ ధ్యేయం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి కాలనీలో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం కాలనీలో ఏర్పా టు చేసిన పలు వినాయక మండపాలను సందర్శించి, విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, బీఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు ఎం.శ్రీనివాస్ రెడ్డి, వీఎస్ఆర్‌కె ప్రసాద్, పోచయ్య, శ్రీనివాస్ గౌడ్ ,స్వప్న, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

వరద ముంపు సమస్యలకు త్వరలో పరిష్కారం

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-బాలానగర్



కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరధిలోని దీన్ దయాల్ నగర్, అమృత్ నగర్ తండాలలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, జోనల్ కమిషనర్ మమత, స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్‌తో కలిసి బుధవారం ఉదయం క్షేత్రస్థాయిలో పర్యటించారు. లోతట్టు ప్రాంతాల్లో ముంపు సమస్యలకు శాశ్వతంగా పరిష్కరించేలా ప్రణాళికను రూపొందిస్తున్నట్టు ఎమ్మెల్యే కృష్ణారావు తెలిపారు. ఈ పర్యటనలో జోనల్ కమీషనర్ మమత, డీసీలు ఇతర అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల్లో జల మయం కాకుండా పరిష్కారం కానుం దన్నారు. స్టాండింగ్ కమిటీ సమావేశాల్లోను కౌన్సిల్ సమావేశం లోనూ కమిషనర్, మేయర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను త్వరిత గతిన పరిష్కరించే విధంగా చొరవ చూపాలని గతంలో కోరామని తెలిపారు. పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాలతో నగరంలో ఇప్పటికే ముంపు నివారణ పనులు జరుగుతున్నాయని, మంత్రి కేటీఆర్ ప్రత్యేకంగా నిధులు కేటాయించడంతో సుదీర్ఘకాలంగా ఉన్న ముంపు సమ స్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని పేర్కొన్నారు. అంతేకాక దీన్ దయాల్ నగర్‌లో బ్రిడ్జి ఎత్తు పెంచడం విషయమై జీహెచ్ఎంసీ కమిషనర్‌తో ప్రస్తావించారు. వీలైనంత త్వరలో ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపినట్లు కార్పొరేటర్ తెలిపారు.

నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి నుండి రూ.250 కోట్లు

- బీసీ బంధుకు తరలించడం కార్మిక ద్రోహం
- సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు (బీ.ఓ.సీ.డబ్ల్యూ) నిధులు రూ.250 కోట్లను బీసీ బంధుకు తరలించడం దారుణమని సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ అన్నారు. బీసీబంధు అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులను తరలించడం అక్రమమని, కార్మిక ద్రోహమని మండిపడ్డారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కార్మిక సంక్షేమ బోర్డు నుంచి నిధులు తరలించడం పూర్తిగా చట్ట విరుద్ధమని, సుప్రీంకోర్టు ఆదేశాలకు పూర్తి వ్యతిరేకమన్నారు. నిర్మాణ కార్మికుల బోర్డు నిధులను నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం, ప్రత్యేకంగా నిర్దేశించిన స్కీముల కోసమే ఖర్చు చేయాలని సుప్రీంకోర్టు 2018లో స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని గుర్తు చేశారు. బోర్డు నిధులను ఎలాంటి పరిస్థితుల్లో ఇతర అవసరాలకు మళ్లించకూడదని చట్టంలో ఉందన్నారు. నిబంధనలన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. కరోనా సమయంలో రూ. 1000 కోట్లు పౌర సరఫరాల శాఖకు బదలాయించారని, ఇప్పుడు రూ. 250 కోట్లు బీసీ బంధుకు తరలించారన్నారు. బీసీ బంధుకు అమలుకు అవ సరమైన నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించకుండా కార్మిక నిధులను దొడ్డిదారిన మళ్లించడం కార్మికులకు ద్రోహం చేయడమే అవుతుందన్నారు. రాష్ట్రంలో నిర్మాణ కంపెనీల నుండి ఇతర భవన నిర్మాణాల నుండి లేబర్ సెస్ ద్వారా బోర్డుకి ఏటా వస్తున్న వందల కోట్ల ఆదాయాన్ని నిర్మాణ కార్మికులకు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లేబర్ సెస్ వసూళ్లలో కూడా నిర్మాణ కంపెనీలతో కుమ్మక్కైన అధికారులు వేల కోట్ల ఆదాయానికి గండి కొట్టారన్నారు. వచ్చిన ఆదాయం సైతం కార్మికులకు అందకుండా అవినీతిపాలవు తున్నాయని ధ్వజమెత్తారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం అడ్డగోలుగా ఇతర పథకాలకు వందల కోట్లు మళ్లిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అత్యంత దయనీయ స్థితిలోవున్న భవన నిర్మాణ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు అత్యంత దారుణమన్నారు. బోర్డు నుండి గతంలో దారి మళ్లించిన నిధులతోపాటు ఇటీవల తరలించిన రూ. 250 కోట్ల నిధులను తక్షణమే బోర్డుకి అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఫలించిన ఎమ్మెల్సీ కవిత



- బీఆర్ఎస్ కంటోన్మెంట్ అసెంబ్లీ, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కవిత కృషి ఫలించింది అని బీఆర్ఎస్ కంటోన్మెంట్ అసెంబ్లీ, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. పార్లమెంటులో మహిళా బిల్లు ప్రవేశపెట్టే విధంగా దేశవ్యాప్తంగా ఉద్యమించిన ఎమ్మెల్సీ కవిత కృషి మరువలేనిదన్నారు. కవిత పోరాట ఫలితమే నేడు పార్లమెంటులో 33శాతం మహిళా బిల్లు ప్రవేశపెడు తున్నారని తెలిపారు. తాను కూడా గతంలో ఢిల్లీ వేదికగా ఎమ్మెల్సీ కవిత మహిళా రిజర్వేషన్ సాధన కోసం చేసిన పోరాటానికి మద్దతు ఇచ్చి ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నట్టు తెలిపారు.

హనీహనీ కిడ్స్ 2వ స్టోర్ ప్రారంభం



- ప్రముఖ జంట ఆనం మీర్జా, మహమ్మద్ అసదుద్దీన్‌తో కలసి ప్రారంభం

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్‌లో హనీహనీ తన 2వ స్టోర్‌ను ప్రారంభించింది. కొండాపూర్ పార్క్ అవెన్యూ కాలనీలో దంపతులు ఆనం మీర్జా (సానియా మీర్జా సోదరి), మహమ్మద్ అసదుద్దీన్ (క్రికెటర్ అజారుద్దీన్ కుమారుడు) కలసి ఈ కిడ్స్ స్టోర్‌ను ప్రారంభించారు. మహమ్మద్ అసదుద్దీన్ మాట్లాడుతూ ఒక తండ్రిగా, తన బిడ్డకు ఉత్తమమైన వాటిని అందించడానికి ఎంతగానో ఇష్టపడుతానన్నారు. హనీహనీలాంటి సంస్థ నగరానికి రావడం పట్ల తనలాంటి తండ్రులందరికి ఎంతో ఉపయోగమన్నారు. మన పిల్లలకు కావాల్సిన అన్ని ఉత్పత్తులను ఇక్కడ కొనుగోలు చేసుకునే వన్‌స్టాప్ కేంద్రంగా ఇది నిలుస్తుందన్నారు. బేబీ క్రిబ్ కాట్, స్ట్రోలర్, ప్రామ్, రాకర్, బంక్ బెడ్స్, బేబీ అల్మిరా, బేబీ స్టడీ టేబుల్, మరెన్నో సహా వారి హాట్-సెల్లింగ్ ఐటెమ్‌లు ఎందరో ప్రముక తల్లిదండ్రుల నుంచి ప్రశంసలు అందుకున్నట్టు తెలిపారు. ఆనమ్ మీర్జా మాట్లాడుతూ మన ఆలోచనలకు, అభిలాషకు అనుగుణమైన ఉత్పత్తులను ఇక్కడ దక్కించుకోవచ్చన్నారు. గర్భిణులుగా ఉన్న వారు, ప్రసవించిన వారు, పిల్లలున్న ప్రతి తల్లిదండ్రులు ఈ స్టోర్‌లో తమకు అవసరమైన అన్ని ఉత్పత్తులను సొంతం చేసుకోవచ్చున్నారు. హనీహనీ సంస్థ నిర్వహకులు కిరణ్ కాసరనేని మాట్లాడుతూ హైదరాబాద్‌లో తమ మొదటి స్టోర్‌కి ఎంతో ఆదరణ వచ్చిందని, అందుకే ఇప్పుడు రెండో స్టోర్ ని కొండాపూర్‌లో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ అవకాశాన్ని అద్భుతమైన తల్లిదండ్రులు, కాబోయే తల్లిదండ్రులు స్టోర్‌ని సందర్శించాలని కోరారు. హనీహనీ స్టోర్‌లు త్వరలో నగరంలో మరిన్ని అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో స్టోర్ నిర్వహకులు, కిరణ్ కాసరనేని, హనీహనీ బిజినెస్ ఆపరేషన్స్ హెడ్, కంపెనీ ప్రతినిధి శ్రీకాంత్ కోమర్ల పాల్గొన్నారు.

ప్రగతి నగర్‌లో పోస్ట్ ఆఫీస్ పునరుద్ధరించాలి



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్‌లో గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగిన పోస్ట్ ఆఫీస్ ప్రగతి నగర్ నుంచి ఎత్తి వేసి, వేరొకచోటికి తరలించడం ఎంతవరకు సమంజసమని వెంటనే యదాతథంగా పునరుద్ధరించాలని ప్రగతి నగర్ ఇండిపెండెంట్ కార్పొరేటర్లు తెలిపారు. ఈ మేరకు బుధవారం ప్రగతి నగర్ పోస్ట్ ఆఫీస్‌ను పునరుద్ధరీక రించాలని కోరుతూ ఆర్.శ్రీరాములు నేతృత్వంలో చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ కె.ప్రకాష్, పోస్టు మాస్టర్ జనరల్ టీఎం.శ్రీలతని కలిసి విజ్ఞప్తి చేసి వినతి పత్రం అందజే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రగతి నగర్‌లో గ్రామపంచాయతీ హయాంలో ప్రజా ప్రయోజనాల కోసం ఎంతో కృషి చేయడంతో ప్రగతి నగర్‌లో ఏర్పాటు చేశారన్నారు. కాల క్రమేన మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పడి ఇక్కడి ప్రజలకు, వృద్ధులకు, వికలాంగులకు పెన్షనర్లకు, సామాన్య ప్రజలకు పోస్ట్ ఆఫీసు స్కీములకు అనేక సంవత్సరాల నుండి ఎంతో ఉపయోగకరంగా ఉండేదని పేర్కొన్నారు. అలాంటి పోస్ట్ ఆఫీస్‌ను కార్పొరేషన్ కార్యాలయం వద్ద నుంచి తొలగించి బాచుపల్లికి తరలిస్తున్నారని తెలుస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రతినిధులు, అధికారులు పునరాలోచించి ఇక్కడి పోస్ట్ ఆఫీస్ కార్యాలయం యదాస్థితిలో కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో 4 వ డివిజన్ కార్పొరేటర్ ఆర్.శ్రీరాములు , 25వ డివిజన్ కార్పొరేటర్ లక్ష్మి కుమారి, 6వ డివిజన్ కార్పొరేటర్ మార్త వాణి ప్రసాద్, 24 వ డివిజన్ కార్పొరేటర్ ఎం.సుజాత , 3 డివిజన్ కార్పొరేటర్ ఈ వెంకట్రామయ్య , 22వ డివిజన్ కార్పొరేటర్ పి మాధవి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

- జల్ల లక్ష్మీనాథ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



బాలింతలు, గర్భిణీలు ,చిన్నారులు, అంగన్వాడి కేంద్రాల నుండి అందజేస్తున్న సరైన పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉంటారని స్వామి వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు జల్లా లక్ష్మీనాథ్ తెలిపారు."ఇంటింటా పోషణ "సంబరాల్లో భాగంగా బుధవారం రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీ నగర్ అంగన్వాడీ కేంద్రంలో మహిళలకు పోషణ లోపాలను అధిగమించే విధంగా సరైన పోషణ ఆరోగ్య తెలంగాణ అనే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు ,చిన్నారులు ఫాస్ట్ ఫుడ్లకు దూరం ఉండడం చాలా మంచిదని అవి తీసుకోవడం ద్వారా అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉందని వివరించారు. పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాల పై సమగ్రంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు నాగలక్ష్మి,రాధ,చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

ముంపుకు గురవుతున్న కాలనీలను అభివృద్ధి పరచాలి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



భారీ వర్షాలకు వరద ముంపుకు గురవుతున్న కాలనీలలను అభివృద్ధి పరచాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్‌పల్లి నియోజ కవర్గంలోని ఫతేనగర్, అల్లాపూర్ డివిజన్‌లలో లోతట్టు ప్రాంతాలను ఆయన జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్, జోనల్ కమిషనర్ మమతతో కలిసి పర్యటించి పరిశీలించారు. అనంతరం నాలా అభివృద్ధి చేస్తూ ఇండ్లు కోల్పోయిన వారికి డబుల్ బెడ్ రూమ్‌లు అందజేయాలని ఎమ్మెల్యే వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ రోనాల్డ్ రాస్ మాట్లాడుతూ త్వరలోనే టెండర్ ప్రక్రియ ఏర్పాటు చేసి నాలా సమస్యలను పరిష్కరి స్తామన్నారు. లోతట్టు ప్రాంతాలలో మునిగిపోయిన ప్రాంతాల నాళాలను అభివృద్ధి చేస్తామన్నారు. భారి వర్షాలతో మునిగిపోతున్న ఇండ్లను ఖాళీ చేపించి నాలాలను వెడల్పు చేపిస్తామన్నారు. నాలా వెడల్పులో ఇండ్లు కోల్పోయిన వారికి డబుల్ బెడ్ రూమ్‌లు అందిజేసిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతి యుతంగా జరుపుకోవాలి



- కార్పొరేటర్ జితేంద్రనాథ్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతి యుత వాతావరణంలో ఘనంగా జరుపు కోవాలని మచ్చ బొ ల్లారం డివిజన్ కార్పొరేటర్ జితేంద్రనాథ్ అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వినాయ కఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడ మండపాలను కార్పొరేటర్ దర్శించుకున్నారు. ఈ సంద ర్భంగా ఆయన విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించా రు. అనంతరం ఆయా మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... గణపతి నవరాత్రి ఉత్సవా లను ప్రజలంతా శాంతి సౌభ్రాతృత్వాలు వెల్లివిరిసేలా, ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. ఆ వినాయ కుని దీవెనలతో ఆటంకాలను అధిగమిస్తూ ముందడుగు వేయాలన్నారు. ప్రజలు తలపెట్టిన మంచి కార్యాలు నిర్విఘ్నంగా కొనసాగేలా ఆ ఏకదం తుడు దీవెనలు అందిం చాలని కోరుకున్నట్లు కార్పొరేటర్ తెలిపారు.

58.59 జీఓ కింద డబ్బులు వసూళ్లు చేయడం దుర్మార్గమైన చర్య



- సురభి రవీందర్ రావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ సమ్మక్క సారలమ్మ దేవాలయం నుండి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు ,చెన్నమనేని స్రవంతిల ఆధ్వర్యంలో, మార్పు కోసం పాదయాత్ర డివిజన్ అధ్యక్షులు భూపాల్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభమై వివిధ బస్తీలలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాడుతూ ,కూకట్‌పల్లి డివిజన్‌లో ప్రజా సమస్యలు అనేకంగా కనపడుతున్నాయ ని అన్నారు. 58, 59 జీవో కింద క్రమబద్ధీకరణ చేస్తామని చెప్పి ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు ప్రజల నుండి దరఖాస్తులు తీసుకొని తీర సమయానికి అధిక మొత్తంలో డబ్బులు వసూల్లు చేయడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. బస్తీలలో రోడ్డు అస్తవ్యస్తంగా ఉన్నాయని ,డ్రయినేజీ వ్యవస్థ సరిగ్గా లేదని అధికారులు ఏం చేస్తున్నారంటు మండిపడ్డారు, ఇప్పటికైనా వెంటనే ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నరేందర్ రెడ్డి, బీజేపీవైఎం నేషనల్ ఆఫీస్ కోఆర్డినేటర్ కుమార్ యాదవ్ ,124 డివిజన్ అధ్యక్షులు కమలాకర్ రెడ్డి ,121 డివిజన్ అధ్యక్షులు భోపాల్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు శ్రీలత, వైస్ ప్రెసిడెంట్ ఇంద్ర రెడ్డి, శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ మాధురి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీతో కలిసి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న కార్పొరేటర్లు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్




ప్రభుత్వ వీప్, మేడ్చల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుతో కలిసి శ్రీ యాదగిరి గుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నా జీహెచ్ఎంసీ కార్పొరేటర్స్ మంత్రి సత్యనారాయణ , కోలుకుల జగన్ , రావుల శేషగిరి , మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి , బీఆర్ఎస్ నాయకులు టాక్ లక్ష్మణ్ , సునీల్ , తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజలు ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని బుధవారం శంభీపూర్ కార్యాలయంలో కలిశారు. సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్



మూసాపేట్‌లో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ఎదురుగా చింటూ గౌడ్ మిత్రమండలి ఆధ్వర్యంలో, ఏర్పాటు చేసిన వినాయక మండపంలో తూము శ్రావణ్ కుమార్, గణనాథున్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో స్వామి వారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. నవతెలంగాణ-కూకట్‌పల్లి



కాసాని జ్ఞానేశ్వర్‌కు పరామర్శ



నవతెలంగాణ-బేగంపేట

అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది కోలుకుని ఇంటికి వచ్చిన తెలంగాణ టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌ను బుధవారం గ్రేటర్ హైదరాబాద్ కాం గ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంట సుధీర్ కలిసి పరామర్శించారు. ఆయన పూర్తి ఆరో గ్యంతో కోలుకునిమళ్లీ ప్రజాజీవితంలోకి రావాలని కోరుకున్నారు. కాసాని జ్ఞానేశ్వర్‌తో తనకు 30ఏళ్ల అనుబంధం ఉందని ఆయన అన్నా రు. గతంలో అన్ని బీసీ వర్గాలను ఏకం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు..ఈ సందర్భంగా మహంకాళి దేవాలయ ప్రసాదాన్ని ఆయన అందించారు.

నందితకు కృతజ్ఞతలు తెలిపిన డబుల్ బెడ్ రూం లబ్ధిదారులు



నవతెలంగాణ-కంటోన్మెంట్

డబుల్ బెడ్ రూం ఇండ్లు అందుకోబోతున్న 21 మంది మైనార్టీ మహిళలు బుధవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందితను మర్యా దపూర్వకంగా కలిశారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న చొరవతోనే తమకు ఇండ్లు అందాయని, సంక్షేమ పథకాలతో ప్రజల ందరికీ అండగా నిలుస్తున్న కేసీఆర్ సర్కారుకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని వెల్లడించారు. అనంతరం బీఆర్ఎస్ నాయ కురాలు నివేదిత మైనార్టీ మహిళలకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత, సీనియర్ నాయకులు టీఎస్ శ్రీనివాస్, గౌస్, రవూఫ్, అహ్మద్, మునీర్, మురళి యాదవ్, వంగల మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

రోగి సంరక్షణకు కుటుంభ సభ్యుల మద్దతు అవసరం

ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి డాక్టర్.హర్షిణి



నవతెలంగాణ-బంజారాహిల్స్

వరల్డ్ పేషెంట్ సేఫ్టీ డే సందర్భంగా బుధవారం వివిధ రకాల చికిత్సలు పొందుతున్న రోగుల కుటుంబీ కులకు ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ప్రత్యేక అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి వరల్డ్ పేషెంట్ సేఫ్టీడేను థీమ్ పేరుతో అమీర్‌పేట సిబ్బంది రెండు రోజుల పాటూ రోగులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా క్వాలిటీ కంట్రోల్ నిపుణురాలు డా.హర్షిణి మాట్లాడుతూ రోగుల సురక్ష ప్రతి హాస్పిటల్‌కు ఎంతో ప్రాధాన్యతతో కూడిన అంశమని, రోగుల సరుక్షను సమర్థవంతంగా అందించాలంటే నిపుణులైన సిబ్బంది ఎంత అవసరమని, అలాగే రోగుల సహకారం, వారి కుటుంబ సభ్యుల సహకారం అవసరమని అప్పుడే రోగి సురక్షతతా నూటికి నూరు శాతం సాధ్యమవుతుందని తెలిపారు. అనంతరం క్లినికల్ ఫార్మసిస్టు,క్లినికల్ ఫార్మసీ విభాగం డా.గీతాంజలి మాట్లాడుతూ రోగికి మందులు అందించే సమయంలో కుటుంబీకులు వాటిని నిశితంగా పరీక్షించాలని ముఖ్యంగా మందుల ఎక్స్ పైరీడేట్‌ను ముఖ్యంగా చూసుకోవాలని సూచించారు. మందులను అందించటపుడు వైద్యుల సలహాలు కచ్చితంగా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో డా. హర్షిణి, ఫర్హానా, క్వాలిటీ కంట్రోల్ డిపార్టుమెంట్, ఆస్పత్రితో పాటూ డా.గీతాంజలి, క్లినికల్ ఫార్మసీ విభాగం, రేవతి, నర్సింగ్ విభాగం, ఇతర సిబ్బంది, రోగి కుటుంబీకులు తదితరులు పాల్గొన్నారు.

నిర్దేశించిన ప్రభుత్వ పథకాల లక్ష్యాలను పూర్తి చేయాలి

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రభుత్వ పథకాల లక్ష్యాలను పూర్తి చేసేందుకు అన్ని విధాలుగా చర్యలు చేపడుతున్నామని, ఈ విషయంలో అధికారుల సమన్వయంతో ముందుకెళ్తున్నామని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు, లక్ష్యాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో శాంతికుమారి పంట రుణమాఫీ, ఎరువుల పర్యవేక్షణ, ప్రభుత్వ ఉత్తర్వులు 58, 59 రెగ్యులరైజేషన్లు, గృహలక్ష్మి, ఆసరా పెన్షన్లు, సోషల్ వెల్ఫేర్ పరిధిలో ఇంటి పట్టాల పంపిణీ, హరిత హారంతో పాటు పలు అంశాలపై సమీక్షించి జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అమోయ్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పథకాలను, అందుకు సంబంధించిన లక్ష్యాలను చేరుకోవడానికి నిరంతరం కషి చేస్తున్నాని తెలిపారు. గృహలక్ష్మీ పథకం కింద జిల్లా వ్యాప్తంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి లబ్దిదారుల ఎంపిక వేగవంతం చేసినట్టు తెలిపారు. గృహలక్ష్మీ పథకం కింద జిల్లావ్యాప్తంగా ఇప్పటి వరకు 17వేల పైన దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా లబ్దిదారులకు ఉత్తర్వులను అందచేసినట్టు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అర్హులైన ప్రతి రైతు ఖాతాలో రుణమాఫీ డబ్బులు జమ అయ్యేలా చర్యలు చేపడుతున్నామని, అందుకుగాను 4,736 రైతు ఖాతాలకు రూ.21.30 కోట్లు జమ చేసినట్టు తెలిపారు. ఆసరా పెన్షన్లు, వద్ధాప్య పెన్షన్ దారులు చనిపోతే వారి స్థానంలో వారి భార్య, భర్త పేరిట పేరిట పెన్షన్ మంజూరుకు చర్యలు తీసుకుంటున్నామని, నూతన పెన్షన్ మంజూరు కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులు 59 కింద క్రమబద్ధీకరణ కోసం ఎంపికైన లబ్దిదారుల నుంచి రుసుం వసూలు త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లాలోని సోషల్ వెల్ఫేర్ పరిధిలో ఇంటి పట్టాల పంపిణీని త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. హరితహారంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేస్తామని, అందుకు హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటేందుకు ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, సమాజంలోని అన్ని వర్గాలను భాగస్వామ్యం చేస్తామని తెలిపారు. హరితహారం కింద జిల్లాకు 63 లక్షలు మొక్కలను కేటాయించగా 71 లక్షలా 37 వేల మొక్కలు ఇప్పటికే నాటామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

స్వావలంభి భారత్ అభియాన్ కార్యాలయం ప్రారంభం



బొల్లంపల్లి ఇంద్రసేన్‌రెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన స్వావలంభి భారత్ అభియాన్ కార్యక్రమం ద్వారా వ్యాపార రంగంపై ఆసక్తి ఉన్న వారిని ప్రోత్సహించే కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని స్వావలంభి భారత్ అభియాన్ హైదరాబాద్ హెడ్,బీజేపీ నేతబొల్లంపల్లి ఇంద్రసేన్‌రెడ్డి అన్నారు.బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 33 జిల్లాలకు ఇన్‌చార్జీలను నియమించినప్పటికీ హైదరాబాద్‌ను పైలెట్ ప్రాజెక్ట్‌గా తీసుకొని విజయవంతంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు ఆయన వెల్లడించారు. స్వావలంభి భారత్ అభియాన్ ద్వారా చిరు వ్యాపారులను, చిన్న, మధ్య తరగతి వ్యాపారస్తులకు వారి వ్యాపార విస్తరణతో పాటు కొత్త కొత్త వ్యాపారాలు చేసేందుకు కావాల్సిన అన్ని విషయాలను తాము వివరిస్తామని, ఈ కార్యక్రమాలు అన్నీ కూడా ఉచితంగా నిర్వహిస్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా అమలవుతున్నదని అన్నారు. రాజ్‌భవన్ రోడ్‌లో స్వావలంభి భారత్ అభియాన్ కార్యాలయాన్ని తాము ఏర్పాటు చేశామని, వ్యాపార సంబంధిత సలహాలను, సేవలను, పలు సమాచారాలను ఈ కేంద్రం ద్వారా ఉచితంగా తెలుసుకోవచ్చునని ఆయన సూచించారు. ఈ సమావేశం లో ప్రతినిధులు అశోక్,రవికాంత్, రాహుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ గొంతుక సాయిచందు

డాక్టర్ మంచాల లింగస్వామి



నవతెలంగాణ-ఓయూ

ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ (అంసా) ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుడు, గాయకుడు వేద సాయి చందు 40వ, జయంతి వేడుకలు బుధవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. అంసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ మంచాల లింగస్వామి, కో-ఆర్డినేటర్ డాక్టర్ గాజుల ప్రభాకర్, ప్రముఖ డప్పు కళాకారుడు డప్పు బాబు కేక్ కట్ చేసి అనంతరం సాయి చందు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అంసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ మంచాల లింగస్వామి మాట్లాడుతూ "తన ఆట-పాట-మాటలతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన ఉద్యమ గొంతుక సాయిచందు. పాలమూరు మట్టి పరిమళం నుండి ప్రపంచ స్థాయికి ఎదిగిన మహనీయుడు సాయిచందు ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంసా రాష్ట్ర నాయకులు రాహుల్ మధ్నూరి, ప్రముఖ డప్పు కళాకారుడు వెంకట్, సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు వేదాంత్ మౌర్య, రాము రావణ్, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన విద్యా విధానానికి ఒప్పందాలు అవసరం



-గిరిజాసంపత్..

నవతెలంగాణ-బంజారాహిల్స్

మెరుగైన విద్య అందుకోవడానికి ఒప్పందాలు ఎంతగానో సహకరిస్తాయని జిఎస్ ఓవర్సీస్ కెరియర్ సంస్థ అధ్యక్షురాలు నియమితులైన డైరెక్టర్ ప్రొఫెసర్ గిరిజ సంపత్ కుమార్ తెలిపారు. బుధవారం మేరీ గోల్డ్ హెూటల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో కింగ్స్ ఆర్గనైజేషన్ ఇనిస్ట్యూట్ చైర్మన్, సీఈఓ డోన్ హించు లైఫ్ ఆస్ట్రేలియా సంస్థ అధ్యక్షులతో కలిసి బ్రోచర్‌ను ఆవిష్క రించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విదేశీ విద్య ఎంతో ఖరీదైనదని ముఖ్యంగా కెనడా, యూఎస్,యూకే, దేశాల్లో విద్యా విధానం మనకన్నా మెరుగ్గా ఉందని, భారత దేశంలో కూడా విద్య ఆధునిక మార్పులను సంతరించుకుని పట్టణ పరిధిలో ముందుకెళ్తుందన్నారు. కాని అది పట్టణాలకే పరి మితమైందని, గ్రామీణ ప్రాం తాలకు చేరలేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఇప్పుడి ప్పుడే గ్రామాలలో ఈ అవకాశాలను కల్పించే ప్రయ త్నంలో ఉన్నట్లు తెలిపారు. ఉన్నత విద్య అభ్యసించడానికి ఓవర్సీస్ కెరియర్ కన్సల్టెన్సీలు పటిష్టమైన విధానాన్ని అవలంబించే వాటిని ప్రభుత్వ నియమ నిబంధనలు పాటిస్తున్న వాటిని గుర్తుంచుకొని విద్యార్థులు ముందుకు వెళ్లాలని ఆమె సూచించారు. అనంతరం కింగ్స్ యూనివర్సిటీ అధ్యక్షులు చైర్మన్ డోన్ మాట్లాడుతూ విదేశీ విద్య విధానం సులభతరం కావడానికి ద్వైపాక్షిక సంబంధాలు దోహదపడతాయని భారతదేశంతో పాటు శ్రీలంకతో కూడా తాము ఒప్పందం చేసుకున్నట్లు ఈ వేదికలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ నివేదిత స్కూల్ చైర్మన్ వైస్ ప్రెసిడెంట్ కంట్రీ ఓవేన్ హరిహర ప్రసాద్ రెడ్డి, ఏకాం బరం రెడ్డి పుల్లారెడ్డి స్వీట్స్, ఈశ్వర్ రెడ్డి, వరప్రసాద్ రెడ్డి చైర్మన్ శాంతన్ బయోటెక్స్ వారు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ నిర్వహించాలని ఓయూలో విద్యార్థుల నిరసన



నవతెలంగాణ-ఓయూ

సీఎం కేసీఆర్ అసెంబ్లీలో చెప్పినట్లుగా 13000 అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని ఓయూ విద్యార్థులు కోరారు. బుధవారం ఓయూలో మినీ డీఎస్సీ కాదు మేఘ డీఎస్సీ ఇవ్వాలని కోరారు. ఓయూ లైబ్రరీ నుండి ఆర్ట్స్ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరంఆర్ట్స్ కళాశాల వద్ద మోకాళ్లపై కూర్చుని విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు.13 వేల ఉద్యోగాలతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే పెద్ద ఎత్తున ఆందోళనకు శ్రీకారం తప్పదని హెచ్చరించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సీఎం కేసీఆర్ స్పందించి వెంటనే మేఘ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. కార్యక్ర మంలో విద్యార్థులు, నిరుద్యోగులు ఎఐఎస్ఎఫ్ నేత ఉప్పల ఉదయ్ కుమార్, విద్యార్థులు మహిపాల్, గణేశ్, సురేశ్, రాజు, కేశవ్, ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.



చిక్కడపల్లిలోని శ్రీసాయిదుర్గ సర్వీస్ సెంటర్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్‌చారి, శ్రీకాంత్, ప్రదీప్, శ్రీనివాస్,బన్నీ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హైదరాబాద్

కవితకు శుభాకాంక్షలు తెలిపిన శివప్రకాశ్



నవతెలంగాణ-ఓయూ

బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు శివప్రకాష్ బుధవారం ఎంఎల్ సి కవితని ఆమె నివాసంలో కలుసుకుని పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగ సాంస్కృతిక సంప్రదాయలను జాతీయ స్థాయిలో తీసుకు వెళ్లిన ఘనత కవితకే దక్కిందన్నారు.

వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-ఓయూ

మల్లాపూర్‌లోని ఆటో, టిప్పర్ అసోసియేషన్ సభ్యులు బుధవారం గ్రేటర్ హైదరాబాద్ నగరం డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డిను తార్నాకలో తమ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సోసియేషన్ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యల పైన వినతిపత్రం అందజేశారు. మల్లాపూర్‌లోని ఆటో , టిప్పర్ డ్రైవర్లకు ప్రభుత్వం తరఫున ఇన్సూరెన్స్ వచ్చే విధంగా చేయాలని విన్నవించారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ఈ సమస్యను ప్రభుత్వ దృష్టిని తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చూస్తానని తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం



నవతెలంగాణ-బేగంపేట

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం అని రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఇటీవల అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎస్ఆర్టీ కాలనీ చెందిన ఫరీన్ అనే వ్యక్తికి వైద్య ఖర్చులు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చొరవతో బుధవారం రూ.2 లక్షల ఎల్ఓసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు కొలనుబాల్‌రెడ్డి మాట్లా డారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలో ప్రజల మధ్యలో ఉండే మంచి నాయకుడని సంతోషం వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో రాజేష్ ముదిరాజ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లు

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న విద్యాసంస్థల్లో 5-9వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్ల కోసం షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్స్ సౌకర్యం కల్పిస్తున్నట్టు ప్రాంతీయ సమన్వయ అధికారి ఎన్.రజని, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కో-ఆర్డినేటర్ సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. యాదాద్రి రీజియన్‌లో గల మేడ్చల్-మల్కాజిరి జిల్లాలో నిర్వహిస్తున్న మేడ్చల్, జగద్గిరిగుట్ట (బాలికల), శామిర్‌పేట, ఉప్పల్ (బాలుర) పాఠశాలల్లో పై తరగతుల్లో ఖాళీలను నింపడానికి ఈ నెల 23వ తేదీన ఉదయం 10:30 వరకు టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్‌జేసీ భువనగిరి పాఠశాలకు బీఎల్‌వీసీఈటీ-2023-24, వీటీజీసీఈటీ-2023-24 ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులు సంబంధిత ధ్రువపత్రాలు, ఆధార్ కార్డులతో వచ్చి స్పాట్ అడ్మిషన్స్‌లో పాల్గొనాలని కోరారు. ఈ స్పాట్ అడ్మిషన్లు టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్‌జేసీ యాదాద్రి-భువనగిరిలో నిర్వహించనున్నట్టు తెలిపారు.

'భేటీ బచావో, బేటీ పడావో'పై అవగాహనా



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లా కేంద్రంలోని మేడ్చల్ ప్రాంతంలో రథశాల అంగన్ వాడీ కేంద్రంలో పోషణ మాస ఉత్సవాల్లో భాగంగా 'భేటీ బచా వో, బేటీ పడావో' కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళా సాధికర తక బందం మహిళలకు అవగా హన కల్పించినట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సంక్షేమ అధికారి ఎం.కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ మాట్లాడుతూ బాలికలను చదివిస్తే మహిళా సాధికరత సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలు, బాల కార్మికులు, గృహహింస చట్టం, పోక్సో యాక్ట్, చైల్డ్ లైన్, సఖీ సెంటర్, భరోసా సెంటర్, హెల్ప్ లైన్ నెంబర్ 181,100,1098 పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ ఉదయశ్రీ, వైస్ చైర్మెన్ సి.రమేష్, వార్డ్ కౌన్సిలర్ కె.మహేష్, సాయికుమార్, మల్లేష్, జెడ్పీటీసీ శైలజ, మహిళా సాధికారత బందం సభ్యులు ప్రియాంక,వాసవి, సవిత, పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ సౌకర్యాలు లేని పోలింగ్ బూతులు



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసుఫ్ గూడా జీహెచ్ఎంసీ సర్కిల్-19 కార్యా లయంలో బుధవారం అన్ని పార్టీల నాయకులతో డిప్యూటీ కమిషనర్ చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు మాటా ్లడుతూ నియోజక వర్గంలో 329 పోలింగ్ బూతులు ఉన్నాయని, వాటిలో అన్ని రకాల సౌక ర్యాలు కల్పించలేదని, అదేవిధంగా కొత్త గా ఓటర్‌గా నమోదు చేసుకున్న వారి ఓటర్ కార్డులను పోస్ట్ ఆఫీస్‌ల ద్వారా పంపిస్తున్నారని, పోస్టుమాన్ వచ్చిన కార్డులు అన్ని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలలో ఇచ్చి వెళ్తున్నారని, నాయకులు ఫోన్లు చేసి వారికి ఇష్టమైన వారికి కార్డులు ఇస్తున్నారన్నారని మిగిలిన కార్డులు పంపిణీ చేయకుండా వాళ్ల వద్ద ఉంచుకుంటు న్నారని, సీపీఐ(ఎం) నాయకుడు సాయి శేషగిరిరావు డిప్యూటీ కమి షనర్ ఫిర్యాదు బుధవారం ఫిర్యాదు చేశారు. అదే విధంగా అధికారులు అన్ని పోలింగ్ బూతులను పరిశీలించాలని, ఇంతవరకు 104 బూతులు మాత్రమే పరిశీలించారని, ఆల్ పార్టీ మీటింగ్‌కు పలువురు అధికారులు, నాయకులు హాజరు కాలేదని, డబల్‌బెడ్‌రూమ్ పం పిణీలలో బిజీగా ఉన్నామని చెప్తున్నారని నాయకులు ఆవేదన తెలిపారు. ప్రతి బుధవారం జరిగే ఆల్ పార్టీ మీటింగ్‌కు అధికారులు పూర్తిగా హాజరు కావడం లేదని, వచ్చే బుధవారం జరిగే మీటింగ్‌కు అధికారులు అందరూ హాజరు కావాలని కోరారు.

ఆధునిక విద్యకు అవకాశాలు ఎన్నో

-ప్రొఫెసర్ డాక్టర్ సి.రాజ్ కుమార్



నవతెలంగాణ-బంజారాహిల్స్

అత్యధిక విద్యకు అవకాశాలు కోకొల్లలుగా ఉన్నాయని వాటి కొరకు ద్వైపాక్షిక సంబంధాల అవసరం ఎంతైనా ఉందని ఓపి జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ సి రాజ్ కుమార్ అన్నారు. బుధవారం తాజ్ డెక్కన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కెనడా యార్క్ యూనివర్సిటీ డైరెక్టర్ చైర్మన్ రాండన్ టాల్యర్ పాల్గొని ఒప్పంద పత్రాలను స్వీకరించి ప్రసంగించారు. వారు మాట్లా డుతూ.. కెనడా,యుఎస్,యూకే వంటి దేశాల్లో విద్య వ్యవస్థ పటిష్టంగా ఉందని అనేక యూనివర్సిటీలో అందిస్తున్న వివిధ విప్లవమాత్మకమైన అత్యాధునికమైన హైబ్రిడ్ విద్యా విధానం యార్క్ యూనివర్సిటీలో ప్రత్యేకంగా అందించడం జరుగుతుందని తెలిపారు.

9 రోజులపాటు 'కితాబ్ లవర్స్' బుక్ ఫెయిర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

చౌక ధరల్లో పుస్తకాలను విక్రయించడంలో ప్రత్యేకత కలిగిన కితాబ్ లవర్స్ ఆధ్వర్యంలో నగరంలో 9 రోజుల పాటు బుక్ ఫెయిర్ ప్రారంభమైంది. బుక్ ఫెయిర్ ఈ నెల 16వ తేదీన ప్రారంభమై 24న నెక్స్ ప్రీమియా మాల్, ఇర్రం మంజిల్ మెట్రో స్టేషన్‌లో ముగుస్తుంది. 9 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో 20 జానర్స్ నుంచి 10 లక్షలకు పైగా కొత్త, ప్రీ-లవ్డ్ పుస్తకాలు ఉంటాయి. కితాబ్ లవర్స్ బుక్ ఫెయిర్ ప్రత్యేకత ఏమిటంటే, దాని వినూత్నమైన'లోడ్‌దిబాక్స్'కాన్సెప్ట్,దీనిలో ఫెయిర్ ను సందర్శించే వినియోగదారులు ఒక బాక్స్ కోసం వన్ టైమ్ పేమెంట్ చేయవచ్చు. బాక్స్ పట్టుకోగలిగినన్ని పుస్తకాలతో బాక్సును నింపవచ్చు. రూ.1200 నుంచి రూ.3000 వరకు మూడు సైజుల్లో ఈ బాక్సులు అందుబాటులో ఉన్నాయి. ఈ సందర్భంగా కితాబ్ లవర్స్ వ్యవస్థాపకుడు రాహుల్ పాండే మాట్లాడుతూ "హైదరాబాద్‌లో బుక్ ఫెయిర్‌ను నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది. నగరంలో ఇది మా ఏడో ఈవెంట్. తిరిగి వచ్చినందుకు చాలా సంతోషంగాఉంది.మాబుక్ ఫెయిర్ అత్యంత సర సమై న ఖర్చుల తో పుస్తకాలను అందిస్తుంది. ముఖ్యంగా, విస్తత శ్రేణి పుస్తక పాఠకులకు సేవలు అందిస్తుంది. పసిబిడ్డల నుంచి సీనియర్ సిటిజన్‌ల వరకు, కస్టమర్‌లు మిస్టరీ, స్వయం-సహాయం, శంగారం, కల్పన వంటి వాటిలో ఉన్నప్రతి ఒక్కరికీమావద్దపుస్తకాలుఉన్నాయి"అని తెలిపారు.

ఈ బలగం మనందరిదీ

-రెస్టారెంటు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మైనంపల్లి
-ముఖ్య అతిథులుగా మంచు మనోజ్, గబ్బర్‌సింగ్ గ్యాంగ్
-నేరేడ్‌మెట్ క్రాస్‌రోడ్స్‌లో సరికొత్త ఫ్యామిలీ రెస్టారెంట్

నవతెలంగాణ-సిటీబ్యూరో

బలగం సినిమాతో మనందరం కుటుంబ విలువల గురించి తెలుసుకున్నామని, అలాగే ఈ రెస్టారెంటుకు సకుటుంబ సపరివార సమేతంగా విచ్చేసి అన్నిరకాల రుచులనూ ఆస్వాదించవచ్చని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. నేరేడ్‌మెట్ క్రాస్ రోడ్స్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన బలగం ఫ్యామిలీ రెస్టారెంటును ఆయన బుధవారం ప్రారంభించారు. ఒకేసారి 64 మంది కూర్చుని తినగల ఈ రెస్టారెంటులో అన్నిరకాల బిర్యానీలు, సౌత్ ఇండియన్, నార్త్ ఇండియన్, చైనీస్, బ్రెడ్స్, గ్రిల్స్, తందూరీ.. ఇలా అన్ని రకాల ఆహార పదార్థాలు ఉంటాయి. నేరేడ్‌మెట్ వాసులు ఇంతకుముందు ఫైన్ డైన్ రెస్టారెంటుకు కుటుంబంతో వెళ్లాలంటే కనీసం రెండు నుంచి నాలుగు కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వచ్చేదని, ఆ లోటును తీరుస్తూ అందరికీ అందుబాటులో ఇంత మంచి రెస్టారెంటును ప్రారంభిస్తున్నందుకు దీని యజమానులను అభినందిస్తున్నానని ప్రముఖ టాలీవుడ్ నటుడు మంచు మనోజ్ అన్నారు. కుటుంబం మొత్తం వచ్చి కూర్చుని తినేందుకు అనువుగా ఉండే మంచి యాంబియెన్స్ ఇక్కడ ఉందని ఆయన ప్రశంసించారు. రెస్టారెంటు ప్రారంభోత్సవంలో గబ్బర్‌సింగ్ గ్యాంగ్ సభ్యులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి సందడి చేశారు. రెస్టారెంటు యజమాని బొల్లా హరిత మాట్లాడుతూ నేరేడ్‌మెట్ ప్రాంత వాసులు మంచి ఫ్యామిలీ ఫైన్ డైన్ రెస్టారెంటు కావాలంటే ఇటు సైనిక్‌పురి లేదా ఏఎస్ రావు నగర్ వరకు వెళ్లాలని, లేదా నాలుగు కిలోమీటర్లు వెళ్తే తిరుమలగిరి వరకు వెళ్లాల్సి వస్తుందని, అందువల్ల ఈ ప్రాంతవాసుల అవసరాలను తీర్చాలన్న ఉద్దేశంతో, వారికి మంచి ఆహారం అందిచాలన్న లక్ష్యంతో ఈ రెస్టారెంటును ప్రారంభించామన్నారు.

తానా సమ్మేళనానికి ప్రత్యేక అతిథిగా కొమ్ము వరలక్ష్మి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) నిర్వహించే అంత ర్జాతీయ కవయి త్రుల సమ్మేళనం ప్రత్యేక అతిథిగా డైరెక్టరేట్ జవహర్ బాలభవన్. హైదరాబాద్, లో గ్రంథ పాలకురాలుగా విధులు నిర్వహిస్తున్న కొమ్ము వరలక్ష్మి పాల్గొననున్నారు. తానా ఆధ్వ ర్యంలో ఈనెల 24వ తేదీన ఆన్లైన్ ద్వారా నిర్వహించే నారి సాహిత్య భేరి అంతర్జాతీయ శతాధిక కవయిత్రుల సమ్మేళనంలో ప్రత్యేక అతిథిగా పాల్గొనాలని ఆహ్వానం అందిందని వరలక్ష్మీ తెలిపారు. 14 గంటల పాటు నిర్విరామంగా జరిగే సా హిత్య సమ్మేళనంలో సుమారు 15 దేశా లకు చెందిన ప్రముఖ తెలుగు కవయి త్రులు పాల్గొంటారని పేర్కొన్నారు. వరలక్ష్మీ వచన కవితల కవయిత్రిగా, పద్య రచయిత్రిగా ప్రఖ్యాతి పొందారు. ఆమెకు తానా సమ్మేళనంలో అవకాశం దక్కడంపై తోటి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సిటీ కాలేజ్ యూనిట్ అధ్యక్షులు మృతి తీరని లోటు



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవో యూనియన్ హైదరాబాద్ జిల్లా సిటీ కాలేజ్ యూనిట్ అధ్యక్షులు కృష్ణ యాదవ్ బుధవారం అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) అన్నారు. టీఎన్జీవో జిల్లా సభ్యులు కుర్రాడి శ్రీనివాస్, బొల్లిగిద్ద శంకర్, వైదిక్ శస్త్రతో కలిసి కృష్ణయాదవ్ పార్థివదేహానికి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణలో కృష్ణయాదవ్ కీలక పాత్ర పోషించారని, ఆతర్వాత నాలుగు సార్లు సిటీ కాలేజ్ అధ్యక్షుడిగా తన సేవలు అందించారని గుర్తుచేశారు. అదని సేవలు ఎప్పటికీ హైదరాబాద్ జిల్లా మర్చిపోలేదని, గొప్ప నాయకుడిని కోల్పోయామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణ యాదవ్ కుటుంబ సభ్యులకు రూ.25 వేల నగదు ఇచ్చి ఆదుకున్నారు. కృష్ణయాదవ్ ఆత్మకు శాంతి కలిగించాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని దేవుని మనసారా కోరుకుంటున్నానని ముజీబ్ తెలిపారు.

పీఆర్టీయూ టీఎస్ ఆధ్వర్యంలో హెచ్ఎంలకు సన్మానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

సైదాబాద్ మండలానికి గెజిటెడ్ హెడ్‌మాస్టర్లుగా వచ్చిన వరప్రసాద్ రెడ్డి (శ్రీసాయి నగర్, కాచిగూడ), శారద (ఏపీఎస్ఆర్ గడ్డి అన్నారం), అస్రా ఫాతిమా (ప్రభుత్వ అంధుల ఉన్నత పాఠశాల మలక్‌పేట్), డి.సుకన్య (శంకేశ్వర బజార్) లక్ష్మి(మాదన్నపేట, ఎరుకల బస్తీ)లను పీఆర్టీయూ టీఎస్ సైదాబాద్ మండల శాఖ పక్షాన బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూఎస్ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.తిరుపతి రెడ్డి, సైదాబాద్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. వెంకట్ రెడ్డి, ఎస్.లక్ష్మినారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాస్ రెడ్డి, జి.రఘువీర్ రెడ్డి, దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.

'గృహలక్ష్మి' ఇండ్లు లేని పేదలకు వరం

- సీఎం కేసీఆర్‌కు పేదలకు మంచి చేయాలనే ఆలోచనతోనే ఈ పథకానికి రూపల్పన
- రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి
- మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో గృహలక్ష్మి లబ్ధిదారులకు ఉత్తర్వులు పంపిణీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలో ఇండ్లు లేని, ఖాళీ స్థలం ఉన్న అర్హులైన లబ్దిదారులందరికీ గృహలక్ష్మి పథకం కింద ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం సహకరిస్తుందని, ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందకూడదని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పనశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. బుధవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని ఇండ్లు లేని గృహలక్ష్మి లబ్దిదారులకు ఉత్తర్వులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేద ప్రజలకు ఎంతో మేలు చేయాలనే ఆలోచనతో అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి వారికి అందజేస్తున్నారని చెప్పారు. 56 ఏండ్లుగా జరగని అభివృద్ధి, సీఎం కేసీఆర్ హయాంలో జరుగుతుందన్నారు. పేదలకు మంచి చేయాలనే ఆలోచన గత పాలకులను రాలేదని, ప్రస్తుతం సీఎం కేసీఆర్‌కు వచ్చిందన్నారు. అందులో భాగంగానే కల్యాణలక్ష్మి, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, గృహలక్ష్మి వంటి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారని చెప్పారు. గృహలక్ష్మి పథకం కింద ఖాళీ స్థలం, ప్లాట్ ఉన్న వారికి రూ.3 లక్షల చొప్పున అందజేయనున్నట్టు తెలిపారు. ప్రస్తుతం మేడ్చల్ అసెంబ్లీ నియోజక వర్గానికి చెందిన లబ్దిదారులకు 3వేల ఇండ్లను మంజూరు చేయగా, అందులో మొదటి విడతగా ముందుగా నియోజకవర్గంలోని 800 మంది లబ్దిదారులకు ఉత్తర్వులు అందజేసినట్టు తెలిపారు. ఉత్తర్వులు రాని వారు ఎలాంటి నిరాశకు గురి కావద్దని, ఎవరూ బాధపడరాదని, సొంత ప్లాట్, ఖాళీ ప్రదేశం ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ పథకం కింద ఇంటి నిర్మాణానికి రూ.3 లక్షల చొప్పున ఇప్పించే బాధ్యత తనదే అని హామీనిచ్చారు. ప్రస్తుతం కొందరికీ మాత్రమే ఉత్తర్వులు పంపిణీ చేస్తున్నామని, రెండో విడత, మూడో విడతల్లో భాగంగా అర్హులైన వారికి సోమవారం, బుధవారం మరిన్ని త్తర్వులను అందజేస్తామని చెప్పారు. ఈ విషయంలో కొన్ని నిబంధనలు ఉన్నాయని, వాటిని సడలింపు చేసేలా సీఎం కేసీఆర్‌తో మాట్లాడినట్టు తెలిపారు. ప్రస్తుతం ఉత్తర్వులు అందుకున్న లబ్దిదారులు వెంటనే పనులు ప్రారంభిస్తే వారి బ్యాంకు ఖాతాల్లోకి డబ్బులు జమ చేస్తామని చెప్పారు. ఖాళీ స్థలం, ప్లాట్ ఉన్న వారికి దరఖాస్తులు చేసుకోవడానికి అవకాశం ఉందని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ విషయంలో ప్రజాప్రతినిధులు, సర్పంచులు, కౌన్సిలర్లు, మేయర్లు, ప్రజలకు సహకరించాలన్నారు. జిల్లా పరిషత్ చైర్మెన్ శరత్ చంద్రారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రజల సంక్షేమానికి చేపట్టే ప్రతి కార్యక్రమం అర్హులకు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గృహలక్ష్మి పథకం కింద జిల్లాకు నిధులు మంజూరు చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరి సొంతింటి కల సాకారమయ్యేలా సీఎం కేసీఆర్ ఈ పథకానికి శ్రీకారం చుట్టి విజయవంతం అయ్యేలా చూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందం రెడ్డి, రోడ్లు భవనాల శాఖ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసమూర్తి, తహశీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలను తొలగించాలి

- మూసాపేట్ సర్కిల్‌లో పర్యటించిన జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

నాలా వలన ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే నివారణ చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ అధికారులను ఆదేశించారు. కూకట్ పల్లి జోన్ మూసాపేట్ సర్కిల్‌లోని పలు కాలనీలలో బుధవారం కమిషనర్ పర్యటించారు. ఈ సందర్భంగా మూసాపేట్ సర్కిల్‌లోని దీన్ దయల్ కాలనీలో నాలా, సఫ్ దార్ కాలనీ నాలా, అమత తండా, ఫతే నగర్ నాలా, పరిశీలించారు. సున్నం చెరువు నాలాలో అక్రమ నిర్మాణాలను తొలగించాలని జోనల్ కమిషనర్‌ను ఆదేశించారు. అవసరమైన చోట రిటైనింగ్ వాల్ నిర్మాణాలు చేపట్టి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జే.ఎన్.ఎన్.యు.ఆర్.యు.ఎం కాలనీలో చేపట్టిన 2బీహెచ్‌కే డిగ్నిటీ కాలనీలను పరిశీలించారు. గహాలను లబ్దిదారులకు పంపిణీ చేశారా అని కమిషనర్ జోనల్ కమిషనర్ ను అడిగి తెలుసుకున్నారు. సున్నం చెరువు నుండి మైసమ్మ చెరువు వరకు రీటైనింగ్ వాల్ ను వైడేనింగ్ పనులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మమత, డిప్యూటీ కమిషనర్ రమేష్, జోనల్ ఎస్.ఈ చిన్నారెడ్డి పాల్గొన్నారు.

నేడు దుండిగల్‌లో 'డబుల్' ఇండ్ల పంపిణీ

- ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చూడాలి
- ఇండ్ల పంపిణీ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ అమోయ్ కుమార్



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలోని దుండిగల్‌లో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను లబ్దిదారులకు నేడు పంపిణీ చేయనున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ తెలిపారు. ఈ ఇండ్ల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ రానున్నట్టు తెలిపారు. పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, ఆర్డీవో శ్యామ్ ప్రకాశ్‌తో కలిసి దుండిగల్‌లోని డబుల్ బెడ్‌రూం ఇండ్ల వద్ద ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా రెండో విడత ఇండ్లను పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

నేడే డబుల్‌బెడ్‌రూం ఇండ్ల కేటాయింపు

- మంత్రి చేతులమీదుగా చర్లపల్లిలో వెయ్యి మంది లబ్ధిదారులకు ఇండ్ల పంపిణీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

లబ్దిదారులకు జీహెచ్ఎంసీ పరిధిలోని 9 వేర్వేరు ప్రాంతాల్లో మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా ఇండ్ల పంపిణీ చేసే విధంగా అధికారులు అన్ని ఏర్పాట్లను చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో భాగంగా 2వ విడతలో ఎంపికైన లబ్దిదారులకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని చర్లపల్లిలో వెయ్యి మంది లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారు. పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేర్చాలనే సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి దేశంలో ఎక్కడా లేని విధంగా ఉచితంగా అందజేస్తుంది. నగరంలో 10 వేల కోట్ల రూపాయల వ్యయంతో లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టింది. వీటిని అర్హులను ఎంపిక చేసి దశల వారిగా పంపిణీ చేస్తోంది. మొదటి విడతలో 24 నియోజకవర్గాలకు చెందిన 11,700 మందికి ఇండ్లను పంపిణీ చేయగా, 2వ విడతలో 13,200 మంది లబ్దిదారులకు గురువారం పంపిణీ చేయనున్నారు. ఈ నెల 15న హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఆన్ లైన్ డ్రాలో ఎంపిక చేసిన విషయం తెలిసిందే.

IN THE COURT OF THE HON'BLE VI ADDITIONAL DISTRICT JUDGE: RANGAREDDY DISTRICT AT: KUKATPALLY
G.W.O.P. No. 40 OF 2022

Between:
Smt.Amitha &Another ... Petitioners
AND
All Concerned and Another ... Respondents

NOTICE

Please take notice that the my clients Smt.Amitha and Baby Anisha Anadula filed G.W.OP No.40 of 2022 on the file of the Hon'ble VI Additional District Judge, Rangareddy District at Kukatpally, seeking to appoint Smt.Amitha as guardian of minor child Baby Anisha Anandula for the purpose of entrusting Plot No.311 admeasuring 300 Sq.Yds in Sy.No.77, situated at Kondapur village, Serilingamplally Mandal, Rangareddy district for development to M/s. Harsha Spaces. If anybody has got any claim / objection, they are required to appear before the Hon'ble VI Additional District Judge at Rangareddy at Kukatpally, at 10-30 O'Clock on 27-09-2023. Otherwise the matter will be decided basing on the material available on record.

(BY ORDER OF THE COURT)
T.SRIDHAR REDDY
Advocate,
Plot No.193, LIG, Beside Lakshmi Vihar Phase-1, Nallagandla, Hyderabad -19.

IN THE COURT OF THE HON'BLE 1st ADDL. CHIEF JUDGE CITY CIVIL COURT AT : SECUNDERABAD
O.S.NO.97 OF 2022

Between:
Dr.Vishwanath Pendkar & another .....Plaintiffs
AND
Sailesh kumar Gujjar .....Defendant

To,
Mr.Sailesh Kumar Gujjar, S/o.Late Nagender Rao Gujjar Aged 53, Business, at 4-1-42, 43, 45/A, Old Bhoiguda Secunderabad -500003, ...Defendant

Whereas the plaintiffs Dr. Vishwanath Pendkar & another has instituted a suit for recovery of money for Rs.54,05,200/- against you. You are hereby summoned to appear in the court of **1st ADDL.CHIEF JUDGE**, City Civil Court at Secunderabad in person or through an advocate duly instructed, on **06-10-2023** at 10:30 A.M. failing which the matter will be heard and decided Ex-Parte

(BY ORDER OF THE COURT)
G.V.GIRIDHAR
B.N.RADHAKRISHNA YADAV
B.NAVEEN KUMAR
ADVOCATES
Plot No.77, Syndicate Bank Colony, west Marredpally, Seunderabad-500026
Cell : 8341742340

IN THE COURT OF THE HON' BLE ADDITIONAL JUNIOR CIVIL JUDGE: IBRAHIMPATAN: RANGA REDDY DISTRICT: AT : IBRAHIMPATAN:
O.S.NO. 249 OF 2023

Between
Balam Narsimha ...Plaintiff
AND
B. Venkatadri & another ...Defendants

To:
The Defendants No. 1 and 2.
1. B. Venkatadri S/o. Venkaiah, aged 60 years, Occ: Business., R/o. Quarter No. B- 271, Nalconagar, Angul District, Orissa State.
2. Chepuri Aruna W/o. Ashok, aged 58 years, Occ: House-wife, Woe H.NO. 1-10-58, Station Road, Kamareddy, Nizamabad, Telengana State.

Please take notice that the Plaintiff has filed a suit for perpetual injunction against Defendants herein before the Hon'ble Additional Junior civil Judge Court, Ranga Reddy District, At. Ibrahimpatan in O.S. No. 249/2023 and the same is posted for your appearance on 29-9-2023 at 10:30 am and all of you have to attend before the above said Hon'ble court by personally or through an Advocate. If you fail to appear on the said date and time the matter will be heard and decided on merits.

// By order of the court//
m/s. TULUVA RAVIKIRAN,
Advocate, Ibrahimpatan, R.R.District

మహారాజశ్రీ నల్లగొండ స్పెషల్ మొబైల్ (1వ అదనపు జూనియర్ సివిల్) జడ్జి గారి కోర్టులో
O.S.NO. 30 OF 2020

బిట్వీన్ :
IDBI బ్యాంక్ బ్రాంచి నల్లగొండ తరఫున మేనేజర్ ....వాది బ్యాంక్

మరియు

M/s శ్రీ సాయి వర్షిణి పేపర్ ప్లేట్స్ ఇండస్ట్రీ తరఫున Pro గాలిబర్ ఉమాదేవి మరియు మరొకరు. ... ప్రతివాదులు

D1 శ్రీ సాయి వర్షిణి పేపర్‌ప్లేట్స్ ఇండస్ట్రీ తరఫున గాలిబర్ ఉమాదేవి భర్త మహేష్, వయస్సు 36 సంవత్సరాలు, వృత్తి : వ్యాపారం, నివాసం : ఇం.నెం. 6-3-464, శివాజీనగర్ ఎదురుగా, వనిత హెర్బల్ బ్యూటీపార్లర్, నల్లగొండ పట్టణం మరియు జిల్లా.
D2 అల్లు కృష్ణారెడ్డి తండ్రి హన్మిరెడ్డి నివాసం ఇం.నె. 18-A/12, కేజీఎస్ కాలనీ, బడంగ్‌పేట్, సరూర్‌నగర్, హైదరాబాద్.

పై వాది బ్యాంక్ తమ బాకీ రూ. 1,33,988 మరియు ఖర్చులు రాబట్టుకొనుటకు మీపై పై కోర్టులో దావా వేసినారు. సదరు కోర్టువారు ఎన్ని పర్యాయములు సమన్లు పంపినను అవి తామీలు కాకుండా వాపస్ అగుచున్నవి. కావున సదరు కోర్టువారు మీ హాజరు నిమిత్తం తేదీ : 26-9-2023నాటికి వాయిదా వేసినారు. సదరు తేదీనాడు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా లేదా న్యాయవాది ద్వారా గానీ కోర్టువారి ఎదుట హాజరై దావాపై ఏమైనా అభ్యంతరములు ఉన్నచో తెలుపగలరు. అట్లు కాని ఎడల సదరు కోర్టు వారు పై దావాపై ఎవరికీ అభ్యంతరములు లేవని భావించి సదరు కోర్టు వారు పై దావాను మీ పరోక్షములో తీర్మానించెదరు.

(కోర్టువారి అనుమతితో)

ఇట్లు
వాది తరఫు న్యాయవాది
సంతంగి ప్రదీప్‌బాబు
న్యాయవాది, నల్లగొండ పట్టణం, జిల్లా
సెల్ : 9440334883.

CHANG OF NAME

I, POGADA KRISHNA ARJUN S/o Late Pogada Muthaiah Aged: 47 Years. Occ: Govt. Servent as I.D.No. 1649938, District Judge, II Additional District & Sessions Court at Sangareddy Judicial Department of Telangana State. R/o: H.No.7-1-77/B, Flat No. 201, Annapurna Flats, Dharma Karma Road Ameerpet, Hyderabad-500016 have changed my name from **POGADA KRISHNA ARJUN** to **PULLABHATLA POGADA KRISHNA ARJUN** S/o Late Pogada Muthaiah.

PUBLIC NOTICE
IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.No. 4191 OF 2023

Between:-
K. Srinivas ...Plaintiff
And
1) K.Bharathi
2) M. Sri Devi
3) The Manager, Union Bank of India, Chikkadpally Branch
4) All concern ....Defendants

To
All Concern

The above Plaintiff had filed the above suit against defendants for Declaration. The Plaintiff is the only legal heir of Late Kattula Raghavulu by virtue of Will dated 27-05-2016, and consequently direct the 3rd defendant herein to pay the amount to the plaintiff on FDR No.469415 along with accrued interest. Any one is having grievance in the above subject matter directed to appear on 25-09-2023 at 10.30 AMbefore above mentioned court in person or through your advocate and file their objection, failing which matter will be decided in your absence.

By order of the Court.
I.V.RADHAKRISHNA MURTHY
(Advocate)
Flat No. 412, Jagadamba Apartments, Gandhinagar, Hyderabad
Mobile: 0948884190

IN THE COURT OF HON'BLE 1st ADDL DISTRICT AND SESSIONS JUDGE AT : BHONGIR
CMA. NO. 37 OF 2022

Between:-
Ginna Harinath Reddy .....*Petitioner/Appellant*
AND
Ravi Sulochana Reddy .....*Respondant*

NOTICE

TO,
Ravi Sulochana Reddy W/o: Purandhar Reddy Aged: about 69 years Occ: House wife R/o: 604 H.No. 1-9-312/5/1 Street No.6 Vidyanagar, Hyderabad.

Please take notice that the above named petitioner/Appellant Filed the above Case against Respondent and the said case posted on 04-10-2023 for appeare of Respondant No 1 inspite of this notice if you the above named Respondant not fails to appeare before the above mentioned Hon'ble court on 04-10-2023 10:30 A.M either in personal (or) through an Advocate Ortherwise you will be set exparty and the Hon'ble court Will Passed appropriate Orders on Merites

//BY ORDER OF THE COURT//
CH.Narendra Prasad
P.Sreedhar
I.Kistaiah
N.Mahendra
K.RamBabu
Advocates, Bhongir
Cell: 9247121003

IN THE COURT OF HON'BLE 1st ADDL DISTRICT AND SESSIONS JUDGE AT : BHONGIR
A S NO. 24 OF 2019

Between:-
Ghousia Sultana .....*Petitioner/Appellant*
AND
Mohad Abudul Razzak .....*Respondant*

NOTICE

TO,
Mohad Abudul Razzak S/o Mohd Abdul Jabbar Aged about 34 years Occ: Business R/o H.No. 1-4-639 Bholakpur, Musheerabad, Hyd.

Please take notice that the above named petitioner/Appellant Filed the above Case against the Respondent and the said case posted on 03-10-2023 for appeare of Respondant No 1 inspite of this notice if you the above named Respondant not fails to appeare before the above mentioned Hon'ble court on 03-10-2023 10:30 A.M either in personal (or) through an Advocate Ortherwise you will be set exparty and the Hon'ble court Will Passed appropriate Orders on Merites

//BY ORDER OF THE COURT//
CH.Narendra Prasad
P.Sreedhar
I.Kistaiah
N.Mahendra
K.RamBabu
Advocates, Bhongir
Cell: 9247121003

IN THE COURT OF THE M.A.C.T CUM PRL DIST JUDGE AT MAHABUBNAGAR
O.P.No.446 OF 2021

Between;
Desi Balamma & others ...Petitioners
And
Gujjula Bala Krishna and others ... Respondents

To,
Gujjula Bala Krishna,S/o.G.Sulthanaiah,aged about 33 years,occ; Driver-cum-Owner of Mahindra Xylo vehicle bearing No.TS-07-UE-4618,R/o.H.No.2-2-206,Old Nagole, Sainagar colony,Saroor Nagar, Ranga Reddy,Telangana State **... Respondents No.1**

NOTICE

Take notice of the fact that in the above O.P filed for compensation U/s. 166 M.V.Act,1988 against you and another and it is posed on 03-10-2023 for your appearance,in person or through an Advocate,in case you failed to appear before this Hon'ble court on the said date of 03-10-2023 at 10.30 AM,th case will be decided as expate against you.

//By order of the court//
K.SAILU,
ADVOCATE,
H.No.1-2-41/B,
Christian Colony,
MAHABUBNAGAR
Cell No.9989490102

IN THE COURT OF HON'BLE I ADDL. DISTRICT JUDGE ::: AT KARIMNAGAR
I.A.No. 818 OF 2022
IN
O.S. No. 28 OF 2019

BETWEEN:
Nune Venkanna (died) through LRS 2 to 4.
Nune Venkata Vinay Kumar and others ..Petitioners/Plaintiffs
AND
Dr. Nune Anjaneyulu (died) per LRS. 2 to 6.
Smt. Nune Kalavathi and others, ...Respondents/defendants

To,
R-6. Kanna Bargavi, D/o Late Anjaneyulu, W/o Hari Krishna, aged 41 years, Occ: House hold, R/o H.No. 1-54/12, Abayanjaneya Street, Maithri Nagar, Hafeezpeta, Hyderabad.

Whereas the above named Petitioners/Plaintiffs have filed I.A. 818 of 2022, U/O-22, R-4 of CPC against you. In the above I.A. notices were sent to you several times but you have avoided to receive the same. The above I.A. is posted to **29-09-2023**. You are hereby directed to appear in person or through a pleader before this Court on **29-09-2023 at 10:30 AM.** In default the matter will be heard and determined in your absence.

// By Order of the Court//
Sd/-
M. RAMAKRISHNA CHARY
Advocate for Petitioner/Plaintiff
KARIMNAGAR

IN THE COURT OF THE HON'BLE 1 ST ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, YADADRI-BHUVANAGIRI: AT: BHONGIR
A.S.NO.82 OF 2022

BETWEEN:
S. Srinivas .... Appellant
AND
Uppena Uma Shankar and others ... Respondents

NOTICE

To
5. M. Nageshwara Rao, S/o. M. Subba Rao, Age 62 years, Occ: Managing Director of M/s. Opulence Sandal Wood Plantations P Ltd., R/o. Plot No.1, Krishna Tulsinagar, Moosarambagh, Hyderabad.

That the above case is posted on 04-10-2023 for your appearance and in case, if you the above addressee herein fail to attend before the above said court in the above said case on 04-10-2023 at 10.30AM, the matter will be decided exparte.

BY THE ORDER OF THE HON'BLE COURT
G. SREENIVAS REDDY
ADVOCATE: BHONGIR

IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT :: MALKAJGIRI
O.S.No.592 OF 2023

BETWEEN:
G. RAVINDRA KUMAR ....Plaintiff
AND
THE MRO and Others .... Defendants

To,
All concerned
Sir/Madam,

Please take notice that the above named plaintiff had filed suit for declaration to declare the plaintiffs as only surviving legal heirs of the deceased Late Manju Gurwara. When the matter came up for consideration the Hon'ble Court was pleased to direct the Plaintiff to issue service of notice through Paper Publication to you and posted the matter for appearance on 26-09-2023 at 10.30 A.M. before the above Court either in person or through your Counsel. If none of the parties appear on the above date on the above court the matter will be heard as per law.

//BY ORDER OF THE COURT//
D. MADHAVA RAO
Advocate
DMR LAW CHAMBERS
#41, ISHAQ COLONY,
WELLINGTON ROAD,
SECUNDERABAD -500015
+91 9705494531

IN THE COURT OF HON'BLE 1st ADDL DISTRICT AND SESSIONS JUDGE AT : BHONGIR
A S NO. 14 OF 2019

Between:-
Pendem Muralidhar (Since died) his LRS 2 to 5) .....*Plaintiff/Appellant*
AND
Chiluveru Sharadhamba .....*Respondants*

NOTICE

TO,
1) Chivuveru Sharadhamba D/o Late CH.Ramaswamy Aged 65 years OCC: House Hold R/o: H.No. 2-20-9/13 New Ram Nagar Colony Hema Nagar, Nacharam Hyd.
2) Bitla Jagadamba W/o Bixapathi D/o Late Pendem Ramaswamy Occ: House hold R/o: H.No.1-121/94/A V.S.T Colony Nacharam, Hyd.
3. Adepu Bramaramba W/o A.Yadagiri D/o Late Pendam Ramaswamy Aged about 50 years OCC: House hold R/o: H.No. 1-1/18 Chinnaravulapally (V) Bibinagar (M) Yadadri-Bhongir
4. Devulapally Aruna @ Vanaja W/o D.Venkat Rao D/o P. Ramaswamy Aged about 48 years OCC: House hold R/o: Plot No. 36, H.No. 18-5/1/H Reddy's Colony Hema Nagar Uppal, Hyd

Please take notice that the above named Petitioner/Appellant Filed the above case against Respondants and the said Case Posted on 03-10-2023 for appearnce of Respondants No 1 to 4 inspite of this notice if you the above named Respondants not fails to appeare before the above mentined Hon'ble court on 03-10-2023 at 10:30 A.M either in personal (or) throuth an Advocate Otherwise you will be set exparty and the Hon'ble court will passed appropriate Orders on merites

//BY ORDER OF THE COURT//
CH.Narendra Prasad
P.Sreedhar
I.Kistaiah
N.Mahendra
K.RamBabu
Advocates, Bhongir
Cell: 9247121003

IN THE COURT OF THE HON'BLE I ADDL.JUNIOR CIVIL JUDGE, CUM XII ADDL. METROPOLITAN MAGISTRATE.
O.S.NO. 214 OF 2023

BETWEEN:
Kudliya Sarojini Devi & 4 Others .... Plaintiff
AND
The Tahsildar Rajendranagar Mandal & All concern .... Defendants

PUBLIC NOTICE

The general public here with informed that, my client Smt. Kudliya Sarojini Devi & 4 Others has filed a suit vide O.S.No. 214 of 2023 before the in the court of the Hon'ble I Addl. Junior Civil Judge, cum XII Addl. Metropolitan Magistrate, At Rajendranagar, seeking them to be declared as legal heirs of deceased person namely Kundliya Yogender, S/o. Patti Ram Sewak Kundliya of his person and property i.e., in respect of open land in Sy.No.74/Part, Admeasuring 75 SQ.Yards or 627 SQ. Meters out of Ac. 010 Guntas, istutated at Kismatpura Village, Rajendranagar Mandal Ranga Reddy District, against the Tahsildar, Rajendranagar mandal and all other concerned as such if any interested parities shall appear before the hon'ble I Addl. Junior Civil judge, Cum XII Addl. Metropolitan Magistrate, At Rajendranagar on 13-10-2023 at 10- 30 a.m. personally or through their counsel and file any objection with they have got before the court on the said date. Otherwise the matter will be heard exparte and thereafter no persons claim shall be entertain.

|| **By court** ||
M/S. D.KULASHEKHAR & ASSOCIATES. Advocates
O/o. SRT-733, Hyderabad

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT :: MALKAJGIRI
O.S. No. 541 OF 2023

BETWEEN:
S.D RAVINDRANATH ....Plaintiff
AND
SMT. RUKMINI DEVI and Others .... Defendants

To,
All concerned
Sir/Madam,

Please take notice that the above named plaintiff had filed suit for declaration to declare the plaintiff as only surviving legal heirs of the deceased Late S.D Ranamani. When the matter came up for consideration the Hon'ble Court was pleased to direct the Plaintiff to issue service of notice through Paper Publication to you and posted the matter for appearance on 03-10-2023 at 10.30 A.M. before the above Court either in person or through your Counsel. If none of the parties appear on the above date on the above court the matter will be heard as per law.

//BY ORDER OF THE COURT//
D. MADHAVA RAO
Advocate
DMR LAW CHAMBERS
#41, ISHAQ COLONY,
WELLINGTON ROAD,
SECUNDERABAD -500015
+91 9705494531

IN THE COURT OF THE HON'BLE 1st ADDL. CHIEF JUDGE CITY CIVIL COURT AT : SECUNDERABAD
O.S.NO.96 OF 2022

Between:
Sudhakar Mahendrakar & another ....Plaintiffs
AND
Sailesh kumar Gujjar ...Defendant

To,
Mr.Sailesh Kumar Gujjar, S/o.Late Nagender Rao Gujjar Aged 53, Business, at 4-1-42, 43, 45/A, Old Bhoiguda Secunderabad -500003, ...Defendant

Whereas the plaintiffs Sudhakar Mahendrakar & another has instituted a suit for recovery of money for Rs.97,45,933/- against you. You are hereby summoned to appear in the court of **1st ADDL.CHIEF JUDGE**, City Civil Court at Secunderabad in person or through an advocate duly instructed,on **06-10-2023** at 10:30 A.M. failing which the matter will be herard and decided ex-Parte.

(BY ORDER OF THE COURT)
G.V.GIRIDHAR
B.N.RADHAKRISHNA YADAV
B.NAVEEN KUMAR
ADVOCATES
Plot No.77, Syndicate Bank Colony, West Marredpally, Seunderabad-5000026
Cell: 8341742340

IN THE COURT HON'BLE MVACT- Cum-HON'BLE XXVII ADDL. CHIEF JUDGE : CITY CIVIL COURT: AT : SECUNDERABAD.
O.P.No. 888 OF 2022

Between :-
V. Shoba Rani & Another ....Petitioners
And
D.Sudhakar Reddy & others ....Respondents

To.
1. D.Sudhakar Reddy S/o Venkat Reddy, Aged about : Major, occ: Driver of Lorry Br.No.TS-15-UA-8181. R/o.Plot.No.134, Madhava Nagar, Saroor Nagar, Ranga Reddy dist -500035

NOTICE

Please take notice that in the above matter the Petitioner had filed case against you (Respondent No.1) for compensation, and the same is posted for your appearance on 29-09-2023.

You are advised to appear on **29-09-2023 at 10.30 a.m.** before the said court either in person or through an Advocate failing which, the case will be decided ex party.

(BY THE ORDER OF THE COURT)
E.BALA KRISHNA,
V. SHANTHI
M.PRASHANTH
Advocates
H. No.5-12-186-/8, Mangapuram, H.B. Colony, Moula Ali, Hyderabad – 40
Counsel for Petitioner

IN THE COURT OF THE HON'BLE X ADDL. DISTRICT JUDGE, R.R.DIST AT : L.B.NAGAR
O.S.NO. 418 OF 2023

Between:
Smt.Lavanya Murali .....Plaintiff
AND
All Concerned
MRO Gandipet,
MRO Kukatpally. .....Defendants

The General public here by informed that my clients Smt.Lavanya Murali filed a suit for Declaration to Declare that they are the legal heir of Sri.Mannepally Kalyan Chakravorthy to succeed the A-Schedule property residential Flat bearing No.502, in Fifth Floor of ANJALI ARCADE having plinth area of 1400 Sq.Ft including common area and car parking with undivided share of land admesuring 40 Sq.yards, out of 400 Sq.yards, on the H.No.3-68, on Plot No.174/8 Situated at puppalguda Gandipet Mandal Ranga Reddy District And schedule B property Plot No.8, Sy.No.57/A, House No.1 ward No.2 Block No.1, Shamshiguda village,Balanagar mandal, R.R.District Presently Medchal Malkajgiri District.that if any body is having any objection they can appear before the Hon'ble x District Judge Ranga Reddy District at L.B.Nagar, either in person or through an Advocate duly instructed by you, on the 4.10.2023 to 10:30 A.M. to file your objection if any, Otherwise the matter will be decided on merits

//BY ORDER OF THE COURT//
K.THITUPATAIAH
ADVOCATE
3-14-2/201, Nirmal Residency Srinivasapuram Colony, Ramanthapur, Hyd

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

గురువారం | సెప్టెంబర్ 21, 2023 | www.navatelangana.com

విద్యను మించిన సంపాద లేదు



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

విద్యను మించిన సంపద లేదని, విద్య ఉంటే అన్ని సంపాదించుకోవచ్చని హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాణిక్ రావు అన్నారు.చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి పుట్టిన రోజు పురస్కరించుకొని బుధవారం శిశు మందీర్ హై స్కూల్ లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, స్టేషనరీ సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి చదువుకునే విద్యార్థులకు అండగా నిలవడం చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డికి ఎంతో ఇష్టమని, ఆయన స్ఫూర్తితో వారి పుట్టిన రోజు సందర్భంగా స్కూల్ విద్యార్థులకు నోట్ బుక్స్, స్టేషనరీ సామగ్రి పంచినట్టు తెలిపారు. భవిష్యత్ లో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

'మహిళల సుదీర్ఘ పోరాట ఫలితమే మహిళా బిల్లు

పుల్లూరి వెంకట రాజేశ్వరరావు



నవతెలంగాణ-హిమాయత్ నగర్

దేశంలోని మహిళల సుదీర్ఘ పోరాట ఫలితంగా నేడు పార్లమెం టులో మహిళా బిల్లు ప్రవేశపెట్టడం మహిళలు సాధించిన విజయమని భారత లోక్ దళ్ పార్టీ తెలం గాణ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. 2014 ఎన్నికల తర్వాత తెలంగాణ శాసన సభ మహిళా బిల్లును ఆమోదిం చిందని గుర్తు చేశారు.దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న మహిళా బిల్లుకు మోక్షం రావడం గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా లోక్ దళ్ పార్టీ మహిళా విభాగం నాయకులు పార్టీ కార్యాలయంలో బాణాసంచాలు పేల్చి, స్వీట్లు పంచుకొని సంబురాలు చేసుకున్నారు.

జిల్లా ప్రాజెక్టు మేనేజర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- ఈ-పంచాయతీ టెక్నికల్ విభాగం అసోసియేషన్ డిమాండ్
- ఉపాధి కల్పన శాఖ కమిషనర్‌కు ముందస్తు సమ్మె నోటీసులు అందజేత



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

పంచాయతీరాజ్ శాఖలోని టెక్నికల్ వ్యవస్థలో గత 13 ఏండ్లుగా పని చేస్తున్న 33 మంది జిల్లా ప్రాజెక్టు మేనేజర్లకు పే-స్కేల్ అమలు చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ ఈ-పంచాయతీ టెక్నికల్ విభాగం అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం హిమాయత్ నగర్ లోని పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట 33 జిల్లాల నుంచి వచ్చిన ఉద్యోగులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా డీపీఎం రమేష్ బాబు (గద్వాల్), ఈపీసీఓ వి.రామశేషు (సూర్యాపేట), సంధ్య (కరీంనగర్), ఎస్.ప్రవీణ్ (వరంగల్) తదితరులు కలిసి మాట్లాడుతూ జిల్లా ప్రాజెక్టు మేనేజర్లతో పాటుగా గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న 1619 మంది ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ హోదా కల్పించాలని, కనీస వేతనం ట్రెజరీ నుం చి అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.మహిళ ఉద్యోగులందరికీ వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించాలని, ఉద్యోగులందరికీ ఆరోగ్య బీమా, ఆరోగ్య భద్రతను కల్పించాలని, ఉద్యోగులలో ఎవరైనా మరణిస్తే వారి కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం కింద ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.ఉద్యోగులు డిప్యూటీ కమిషనర్, డిప్యూటీ కమిషన్ రామారావు, దీప్తి, కమిషనర్ జాన్ వెస్లీలకు ముందస్తు సమ్మె నోటీసులు అందజేసినట్లు వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోఅసోసియేషన్‌నాయకులు, ఈపీసీఓ శేషాద్రి (రాజన్న సిరిసిల్ల), ఎం.రాజ్ కుమార్ (కరీంనగర్), స్వప్న (మహబూబాబాద్), నాగరాజు (జోగులాంబ గద్వాల్), హరీష్ (మహబూబ్ నగర్), ప్రసాద్ (నిజామాబాద్), చిన్నారావు (ఖమ్మం), కొండారెడ్డి (భద్రాద్రి), సాయి (మెదక్), కె.ప్రేమ్ రాజ్ (ఆదిలాబాద్) పాల్గొన్నారు.

అంగన్‌వాడీ'లపై పోలీసుల జులం అరికట్టాలి

- ప్రజాస్వామ్యవాదులు ఈ అరెస్టును ఖండించాలి
- సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి
- జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎ.అశోక్, జె.చంద్రశేఖర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

అంగన్‌వాడీ ఉద్యో గులపై పోలీసుల జులంను అరికట్టాలని, ఈ అరెస్టును ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎ.అ శోక్, జె.చంద్రశేఖర్ అన్నా రు. తెలంగాణ అంగన్ వా డీ, టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ), ఏఐటీయూసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ల ముట్టడికి పిలుపు నిచ్చారు. ఇందులో భాగంగా బుధవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌కు వెళ్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, సీఐటీయూ నాయకులను పోలీసులు కలెక్టరేట్‌కు సమీపంలోని దొంగల మైసమ్మ సర్కిల్ మెయిన్ రోడ్డుపై అడ్డుకుని అరెస్టు చేశారు. కొంత మందిని శామీర్‌పేట, మరికొంత మందిని అల్వాల్ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ అరెస్టు చేయడం సరికాదన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులు 10 రోజుల నుంచి సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. సమస్య పరిష్కారానికి చొరవ చూపడం లేదన్నారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం చర్చలకు పిలిచి పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమం ఉధతం చేస్తామని హెచ్చరించారు. ఈ అరెస్టును శామీంపేట, అల్వాల్ పోలీస్ స్టేషన్ల వద్ద నినాదాలు చేశారు. సమ స్యను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యు లు జి.శ్రీనివాసులు హెచ్చరించారు.సీఐటీయూ జిల్లా ఉపాధ్య క్షు లు లింగస్వామి, గణేష్, కిష్టప్ప, ఉన్ని కష్ణ, అంగన్‌వాడీ యూని యన్ నాయకులు జి.సునీత, బి.శోభారాణి, భాగ్యరేఖ, మీనాక్షి, అంజమ్మ, శ్రీదేవి, అరుణ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

తానా అంతర్జాతీయ సమ్మేళనానికి "ప్రత్యేక అతిథి" గా డా.కె.మమత



నవతెలంగాణ-అంబర్‌పేట

ఉత్తర అమెరికా తెలుగు సంఘం, తానా ప్రపంచ సాహిత్య వేదిక సెప్టెంబర్ 24 వ తేదిన ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న నారీ సాహిత్య భేరీ", అంతర్జాతీయ శతాధిక కవయిత్రుల సమ్మేళనం కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ రచయిత్రి డా.కె.మమతను ప్రత్యేక అతిథిగా తానాసంస్థ ఆహ్వానించింది. తానా నిర్వహిస్తున్న ఇంతటి ప్రతిష్టాత్మకమైన కార్యక్రమంలో కవిత్వం వినిపించటానికి తనకు విశిష్టమైన స్థానాన్ని కల్పించినందుకు తానా అధ్యక్షులు నిరంజన్ శృంగవరపు, తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డాక్టర్ ప్రసాద్ తోటకూర, సమన్వయకర్త చిగురుమళ్ళ శ్రీనివాస్‌కు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా బుధవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ 14 గంటల పాటు నిర్విరామంగా జరిగే సాహిత్య సమ్మేళనం ఇదేనని, తో పాటు విశ్వ వ్యాప్తంగా సుమారు 15 దేశాలకు చెందిన ప్రముఖ తెలుగు కవయిత్రులు, రచయిత్రులు పాల్గొంటారని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొనడానికి తనను ఎంపిక చేసినందుకు మమత హర్షం వ్యక్తం చేశారు.సామాజిక సేవలో ప్రధాన భూమిక పోషిస్తూ అనేకమంది కవులను ప్రోత్సహిస్తున్నారు. మమతకి తానా ద్వారా అంతర్జాతీయ గుర్తింపు రావడం పట్ల బద్రుక కళాశాల అధ్యాపకులు, కుటుంబ సభ్యులు, బంధువులు, పెద్దలు, కవిలు పండితులు మమతను అభినందించారు.

గణేశ్ మండలపాల వద్ద అన్నదానం



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ డివిజన్ కళాధర్‌నగర్‌లోని శ్రీరేణుక మాత అసోసియేషన్ అధ్యక్షుడు జి.సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద బుధవారం అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ యువ జన నాయకుడు ముఠా జైసింహా, ముషీరాబాద్ పోలీసు స్టేషన్ సీఐ జహంగీర్ యాద వ్, మాజీ కార్పొరేటర్ ఆర్.కల్పనా యాదవ్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు వేణుగోపాల్, విజయ్ కుమార్, లోకేష్, నితిన్, మహేష్ లతో పాటు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అజయ్ ముదిరాజ్, దీన్ దయాల్ రెడ్డి, లతీఫ్ తదితరులున్నారు.

'రాష్ట్రంలో అధికారంలోకి వస్తే సమ సామాజిక న్యాయం

జైమహా భారత్ పార్టీ జాతీయ అధ్యక్షులు భగవాన్ శ్రీ అనంతవిష్ణు (ప్రభు)



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తే సమ సామాజిక న్యా యం కల్పిస్తామని జై మహా భారత్ పార్టీ జాతీయ అధ్యక్షులు భగవాన్ శ్రీ అనంత విష్ణు (ప్రభు) తెలిపారు.పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సైఫాబాద్ లోని పార్టీ రాష్ట్ర కార్యా లయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో 119 స్థానాల్లో మహిళా ఎమ్మెల్యే అభ్యర్థులతో తెలంగాణలో పోటీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం తమ పార్టీలో దాదాపు 40 లక్షల మంది కేవలం మహిళలు ఉన్నారన్నారు.ఎన్నికల ముందు వరకు 1 కోటి 20 లక్షల మంది మహిళా ఓటర్లు తమ పార్టీలో చేరే అవకాశాలు ఉన్నాయన్నారు.రాష్ట్రంలో అధికారంలోకి వస్తే సమ భాగస్వామ్యం, సుభిక్షమైన సుపరిపాలన, సంపూర్ణ మద్యపాన నిషేధం, జర్నలిస్టులకు జీవన భృతి, పూర్తి నిరుద్యోగ నిర్మూలన, సంపూర్ణ ఉచిత విద్య, ఉచిత వైద్యం, మందుల పంపిణీ, ఆడవాళ్ళ పరిరక్షణ, అర్హులైన ప్రతి ఆడవారికి భూలక్ష్మి పథకం ద్వారా 200 చదరపు గజాల ఓపెన్ ప్లాట్, ధనలక్ష్మి పథకం ద్వారా 0.25 పైసల వడ్డీ చొప్పున లక్ష రూపాయలు సత్వరమే లోన్ మంజూరు, రైతులు, రైతు కూలీలు, శ్రామికులను బలపరచడం, వ్యవసాయ రంగాన్ని నదుల అనుసంధానంతో నీటి వసతి కల్పించి పటిష్ట పరుస్తామని ఆయన హామీలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

ఆధునిక డ్రయినేజీ వ్యవస్థీకరణకు కృషి : ఎమ్మెల్యే వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట

ఆధునిక డ్రయినేజీ వ్యవస్థీకరణకు కృషి చేస్తున్నానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బుధవారం అంబర్ పేట డివిజన్ ఆకాష్‌నగర్‌లో సుమారుగా 20 లక్షలతో డ్రయినేజ్ పైప్‌లైన్ పనులు, పటేల్‌నగర్ చౌరస్తాలో 18 లక్షల అంచనా వ్య యంతో నూతనంగా వేయనున్న సీసీ రోడ్డు పనులను అంబర్ పేట నియోజకవర్గ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, అంబర్ పేట కార్పొరేటర్ ఇ.విజయ్‌కుమార్‌గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. వారు మాట్లాడుతూ డివిజన్‌లో ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని ప్రజల అవసరాల మేరకు ఇంకా అవసరమైన చోటా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని, ఆకాష్ నగర్ లో కలుషిత మంచినీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం నూతన డ్రయినేజ్ పైపులైన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఆకాష్‌నగర్‌లో సుమారుగా 20 లక్షలతో డ్రయినేజీ పైపులైన్ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. అంబర్‌పేట డివిజన్‌లో ప్రతిబస్తీలో అవసరమైన ప్రతి చోట ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని, తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎతా యాదగిరి రెడ్డి,ఎతావిశ్వజిత్, వర్క్ఇన్స్పెక్టర్ రమేష్,బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జాఫర్, సీనియర్ నాయకులు, ,బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును కేసు నుంచి విముక్తి కల్పించాలని వినాయకుడికి వినతి

టీడీపీ ముషీరాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జి తలారి శ్రీకాంత్ ముదిరాజ్



నవతెలంగాణ-ముషీరాబాద్

అక్రమ కేసుల నుంచి చంద్రబాబుకు విముక్తి కల్పించాలని టీడీపీ ముషీరాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జి తలారి శ్రీకాంత్ ముదిరాజ్ కోరారు. ఈ మేరకు బుధవారం ముషీరాబాద్ డివిజన్ బాపూజీనగర్‌లోని ఏగణేష్ మండపంలో నెలకొల్పిన వినాయ కుడికి వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ ఏపి సీఎం జగన్ కక్షపూ జగన్ ప్రభుత్వం కావాలనే కుట్రలు పన్ని చంద్రబాబు పై అక్రమ కేసులు బనాయిం చారని విమర్శించారు. తప్పకుండా చంద్రబాబు కడిగిన ముత్యంలా విడుదలవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు అశోక్, పార్టీ సీనియర్ నాయకులు పట్నం నరేష్ ముదిరాజ్, ప్రకాష్, వాసు, రాజు, శ్రీను, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెస్ సుబ్బలక్ష్మి 107వ జయంతి వేడుకలు

-కళాశాల ప్రిన్సిపల్ పాండురంగ మొతాలిక్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఘనంగా భారతరత్న డాక్టర్ ఎంఎస్ సుబ్బలక్ష్మి 107వ జయంతి బుధవారం సాయంత్రం రామ్ కోఠి లోని శ్రీ త్యాగరాజ ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ పాండురంగ మొతాలిక్ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కళార్చన పేరిట కర్ణాటక ఓకల్ లెక్చరర్ లావణ్య లత శిష్య బృందం, హిందుస్థాని ఓకల్ లెక్చరర్ శ్వేత శిష్య బృందం, హిందుస్తానీ గాత్ర కచేరి, భరతనాట్యం లెక్చరర్ ఇందిరా శిష్య బృందం చే నృత్య కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా కళార్చన పేరిట నిర్వహించిన వివిధ సంగీత నృత్య కార్యక్రమాలు ఆహుతులను ఎంతో ఆకట్టుకున్నాయని తెలిపారు. అనంతరం తబల లెక్చరర్ ఇటీవలే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న తబలా లెక్చరర్ రవికాంత్ ను ఈ సంద ర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

'రాజ్యాంగం నుండి సామ్యవాద పదాలను తొలగించడం ప్రమాదం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటి.నరసింహ



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

సమానత్వానికి సామ్యవాదం, సమగ్రతకు లౌకికవాదం అనివార్యమని సూచిస్తున్న భారత రాజ్యాంగ ప్రవేశిక నుండి పదాలను తొలిగించడం దేశానికి ప్రమాదకరమని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటి.నరసింహ బుధవారం ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. మతం నుండి రాజ్యాన్ని దూరంగా ఉంచాలని, భారత రాజ్యాంగం నిర్దేశించినప్పటి, కాషాయ కుట్రలలో భాగంగా బీజేపీ రాజ్యాంగ స్వభావాన్ని తమ ఇష్టానుసారంగా మార్చడం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని ఆయన మండిపడ్డారు.భారత రాజ్యాంగ ప్రవేశిక నుండి లౌకిక, సామ్యవాద పదాలను తొలగించి నూతన పార్లమెంట్ లో రాజ్యాంగ ప్రతులను పంపిణి చేయడం దుర్మార్గమన్నారు .భారత రాజ్యాంగంలోని సూత్రాల పట్ల బీజేపీకి అసౌకర్యంగా ఉంటే, పాలన నుండి నిష్క్రమించాలని డిమాండ్ చేశారు. సమానత్వం లేకుండా చేసి భారత దేశంలోని మతపరమైన సంఘాల సహజీవనాన్ని బీజేపీ దెబ్బతీస్తూ, కుహనా జాతీయవాదం పేరుతో రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేస్తే ఉరుకునేది లేదని ప్రజాస్వామ్య, లౌకికవాదులందరు తగిన గుణపాఠం చెపుతారని ఆయన హెచ్చరించారు.రాజ్యాంగం ప్రవేశిక నుండి తొలిగించిన లౌకిక, సామ్యవాద పదాలను వెంటనే చేర్చాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

- టీఎస్ సీపీఎస్ ఈయు హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎన్ నరేందర్ రావు



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

గార్డెన్ ఉద్యోగుల సంఘము అధ్యక్షులు ముస్తాక్ అహ్మద్ కార్యదర్శి హరీష్ కుమార్‌ల ఆధ్వర్యంలో పబ్లిక్ గార్డెన్స్‌లో బుధవారం గార్డెన్ ఉద్యోగుల సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టీఎస్ సీపీఎస్ ఈయు హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు ఎన్ నరేందర్ రావు హాజరై మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు చేస్తూ పాత పెన్షన్‌ని పునరుద్ధరణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సామాజిక బాధ్యత విస్మరించిన ప్రభుత్వాలు పెట్టుబడిదారి పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్నాయని, సీపీఎస్‌ని అమలు చేయడం అంటే ఉద్యోగుల భవిష్యత్‌ని మార్కెట్ దళా రుల వద్ద తాకట్టు పెట్టడమే అని మండిపడ్డారు. ఒకే స్థాయిలో పనిచేస్తున్న ఉద్యోగు లకు రెండు రకాల పెన్షన్‌లు అమలు చేయడం అంటే అది ఆర్టికల్ 14కు విరుద్ధమ న్నారు. పీఎఫ్ఆర్‌డీఏ చట్టంను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్‌ఈయూ హైదరాబాద్ జిల్లా నాయకులు అంజిరెడ్డి, భాస్కర్, వెంకట్ ప్రసాద్ ప్రభాకర్ లు తదితరులు పాల్గొన్నారు.

బీసీల ద్రోహిగా చరిత్రలో మోడీ



బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

మహిళా బిల్లు అంశంలో బీసీలపై అగ్రవర్ణాలు పన్నిన కుట్రలో ప్రధాని నరేంద్ర మోడీ పావుగా మారి బీసీల ద్రోహిగా చరిత్రలో మిగిలిపోయారని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ ఆరోపించారు.ఈ మేరకు బుధవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతి సందర్భంగా జలదృశ్యం వద్ద గల బాపూజీ విగ్రహం వద్దకు చేరుకుని, బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ నివాళులు అర్పించారు.అనంతరం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 21న గురువారం ఉదయం 9 గంటల నుండి జలదృశ్యం వేదికగా కొండా లక్ష్మణ్ బాపూజీకి ప్రముఖుల సమక్షంలో ఘన నివాళులు అర్పించనున్నట్లు పేర్కొన్నారు.పార్లమెంటులో మహిళా బిల్లు బీసీలపై అగ్రవర్ణాలు పన్నిన కుట్ర అని , మహిళా బిల్లుతో మోడీ బీసీల ద్రోహిలా చరిత్రలో మిగిలి పోనున్నాడన్నారు. ఎస్సీ, ఎస్టీలతో పాటు బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు లేకుండా మహిళా రిజర్వేషన్లను ప్రధాని మోడీ ఎలా అమలు పరుస్తారన్నారు. చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించకుండా మహిళా రిజర్వేషన్లు ప్రవేశపెడితే బీసీలకు తీవ్ర అన్యాయం జరగనుందని తెలిపారు. ప్రధాన పార్టీలు బీసీ బిల్లుకు మద్దతు తెలుపకపోతే ఆయా పార్టీలను బీసీ ద్రోహులుగా ప్రకటిస్తామన్నారు.జాతీయ రహదారులపై బైఠాయించి దేశాన్ని స్తంభింపజేస్తామ న్నారు.ఈ కార్యక్రమంలో సమితి నాయకులు బండారి పద్మావతి, పైరసాని దుర్గేష్, రాధాకృష్ణ, కొత్తపల్లి బాయమ్మ, బి.వైద్యనాథ్, గీసబోయిన ఆకాశ్, ఎం.అశోక్ కుమార్, న్యాయవాదులు నాగుల శ్రీనివాస్ యాదవ్, సుధా నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

'సీఎం కేసీఆర్ ఉద్యమకారులను విస్మరించడం బాధాకరం

- ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి
- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ఉద్యమ నాయకుడిగా ఎదిగి ముఖ్యమంత్రిగా మారిన సీఎం కేసీఆర్ ఉద్యమ కారులను విస్మరించడం బాధాకరమని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టీయూఎఫ్) చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు.బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలలో భాగంగా తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, అమరవీరుల కుటుం బాలకు రూ.25 వేల పెన్షన్ ప్రకటించడం తాము స్వాగతిస్తున్నామన్నారు. నూతన రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రకటించిన సీఎం కేసీఆర్ ఉద్యమకారులను విస్మరి ంచడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్ స్పందించి రూ.10 వేల కోట్లతో ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో ఉద్యమకారుల సంక్షేమం అంశాన్ని చేర్చాలని డిమాండ్ చేశారు.సంక్షేమ పథకాలు 20 శాతం వాటాను ఉద్యమకారులకు కల్పించాలని కోరారు.ఉచిత బస్ సౌకర్యంతో పాటు హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. ఉద్యమకారులకు అసెంబ్లీ స్థానాలు కేటాయించి ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఫోరం రాష్ట్ర నాయకులు గంగా సురేష్, పి.సుదర్శన్ రెడ్డి, పి.శ్రీనివాస్ గౌడ్, ఐలయ్య యాదవ్, చారీ, నరేందర్ గౌడ్, విష్ణువర్ధన్, మహేశ్వర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- తెలంగాణ మహిళా యూనివర్సిటీ సెల్ఫ్ కాంట్రాక్టు టీచర్స్ యూనియన్ అధ్యక్షుడు నరసింహారావు



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయలలో పని చేస్తున్న కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ లను రెగులర్ చేయాలని బుధవారం కోఠి తెలంగాణ మహిళా యూనివర్సిటీ లో ధర్నా నిర్వహించారు. బుధవారం కోఠి తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం నుండి రోడ్డుపైకి నిరసనకు వస్తున్న లెక్చరర్‌లను సుల్తాన్ బజార్ పోలీసులు వారిని అడ్డుకొని యూనివర్సిటీ ప్రధాన గేటును మూసి వేశారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.ఈ సందర్భంగా తెలంగాణ మహిళ యూనివర్సిటీ సెల్ఫ్ కాంట్రాక్ట్ టీచర్స్ యూనియన్ అధ్యక్షుడు నర సింహారావు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 12విశ్వవిద్యాలయాలలో ఉన్న 1435మంది కట్రాక్టు లెక్టచరర్లను రెగ్యులర్ చేయాలని డిమాండ్ గతంలోకేసీఆర్ లెక్చరర్లను రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన హామీ పి నిలబెట్టుకోవా లన్నారు. తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చకుంటే విశ్వవిద్యాల యలలో విద్యను స్తంభింపజేసి రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున్న నిరసనలు వ్యక్తం చేస్తామని అధ్యాపకులు హెచ్చరించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేఖర్ రెడ్డి, డాక్టర్ ఉపేంద్ర, డాక్టర్ దీపిక ,డాక్టర్ అక్షేష, డాక్టర్ ధర్మ తేజ, డాక్టర్ విజేందర్ రెడ్డి, డాక్టర్ స్రవంతి, డాక్టర్ సనత్, సిహెచ్ వెంకటేశ్వర్లు, డాక్టర్ కుమార్, యాదయ్య, దూలపల్లి వెంకటేశం పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల అమలులో దళారీల ప్రమేయం లేదు



పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపు : డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

నవతెలంగాణ-ఓయూ

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో పారదర్శక విధానాలు పాటిస్తున్నామని డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి రెండో విడతలో లాటరీ ద్వారా డబుల్ బెడ్ రూమ్ లకు ఎంపికైన 500 మంది లబ్దిదరులతో డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ బుధవారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన 500 మందికి తొలి విడతలో అహ్మద్ గూడలో ఇళ్ళు కేటాయించమని, రెండో విడతలో తాజాగా మరో 500 మందికి జవహర నగర్‌లో గురువారం ఇళ్ళను కేటాయిస్తున్నామని తెలిపారు. డబుల్ బెడ్‌రూమ్‌ల కేటాయింపులో పారదర్శకత పాటిస్తున్నామని దళారీలను ఆశ్రయించ రాదని తెలిపారు. ప్రస్తుత విడతలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లభించని వారికీ మున్ముందు అవకాశం లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

అంగన్ వాడీల అక్రమ అరెస్టును ఖండించిన ఏఐటీయుసీ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్రవ్యాప్తంగా ఐసిడిఎస్ లో పని చేస్తున్న అంగన్ వాడీ టీచర్లు, ఆయాలు గత 10 రోజులుగా న్యాయమైన డిమాండ్లపై చేపట్టిన సమ్మె సందర్భంగా వివిధ రూపాల్లో కలెక్టరేట్ల వద్ద ధర్నాలు, ఆందోళనలు, పోరాటాలు చేస్తున్న అంగన్ వాడీలను అక్రమంగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించడాన్ని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్, ఉపాధ్యక్షురాలు పి.ప్రేమ్ పావని, కార్యదర్శి బి.వెంకటేశం బుధవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన విధులను నిర్వహిస్తున్న అంగన్ వాడీల చేత వెట్టి చాకిరి చేయిస్తూ అతి తక్కువ వేతనాలు ఇస్తూ శ్రమ దోపిడికి గురి చేస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్ వాడీల సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న ఏఐటీయూసీ, సీఐటీయూ అనుబంధ సంఘాలైన అంగన్ వాడీ సంఘాలను చర్చలకు ఆహ్వానించి సమ్మె విరమణకు మార్గం సుగమం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రోజూ కూరలు తినీ తినీ బోరు కొట్టేసిందా... నోరు చప్పబడి పోయిందా... నాలుక కొత్త రుచిని కోరుకుంటుందా... అయితే కాస్త పచ్చడి రుచి చూడండి. వేడి వేడి అన్నంలో పచ్చడి వేసుకొని తింటే రుచి అదిరిపోతుంది. అందుకే ఆరోగ్యానికి మేలు చేసే నువ్వులు, మునగాకు, కాప్సికమ్, కాలీఫ్లవర్ పచ్చడి ఎలా తయారు చేయాలో ఈ రోజు తెలుసుకుందాం...



చవులూరించే చట్నీస్...

నువ్వుల పచ్చడి

కావలసిన పదార్థాలు : నువ్వులు – వంద గ్రాములు, ఎండుమిర్చి – మూడు, చింతపండు – నిమ్మకాయంత, వెల్లుల్లి రెబ్బలు – నాలుగైదు, అల్లం – ఒక రెబ్బ, కొబ్బరి తురుము – రెండు చెంచాలు, కరివేపాకు – తగినంత, ఉప్పు – తగినంత.

తయారు చేసే విధానం : ముందుగా స్టౌ మీద కడాయి పెట్టి వేడయ్యాక అందులో నువ్వులను దోరగా వేపుకోవాలి. రెండు లేదా మూడు నిమిషాల తర్వాత దాన్ని ప్లేటులోకి తీసుకోవాలి. తర్వాత ఎండుమిర్చి, చింతపండు, వెల్లుల్లి, కొబ్బరి తురుము, ఉప్పును చేర్చి మిక్సీ పట్టుకోవాలి. తర్వాత ఇందులో నువ్వులను కూడా చేర్చి రుబ్బుకుంటే నువ్వుల పచ్చడి రెడీ అయినట్లే. ఈ పచ్చడికి పోపు పెట్టుకుని వేడి వేడి అన్నంలోకి లేదా పప్పు, మజ్జిగతో అన్నం తీసుకునేటప్పుడు నంజుకుంటే టేస్టు అదిరిపోద్ది.



నువ్వుల్లో ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్స్, ప్రొటీన్లు, ఆరోగ్యకరమైన పిండి పదార్థాలు, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉన్నాయి. స్త్రీలలో హార్మోన్ల సమస్యకు నువ్వులు చక్కని పరిష్కారం. నల్ల నువ్వుల్లో కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్స్, గుడ్ ఫ్యాట్స్ వున్నాయి. వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయి.

కాప్సికమ్ పచ్చడి

కావలసిన పదార్థాలు : క్యాప్సికమ్ – పావు కిలో, కారం – రెండు చెంచాలు, ఉప్పు – తగినంత, చింతపండు – సరిపడా, అల్లం, వెల్లుల్లి ముద్ద – చెంచా, నూనె – తగినంత, జీలకర్ర – అర చెంచా, పసుపు – కొద్దిగా, జీలకర్ర పొడి – చెంచా, మెంతిపొడి – చెంచా.

తయారు చేసే విధానం : ముందుగా క్యాప్సికమ్ కడిగి, తుడిచి, అంగుళం ముక్కలుగా కట్ చేసి గింజలు తీసేసు కోవాలి. ఇప్పుడు చింతపండు పులుసు చిక్కగా తీసుకుని పక్కన పెట్టుకోవాలి. తర్వాత స్టవ్ వెలిగించి ప్యాన్ పెట్టి నూనె వేసి వేడిచేసి జీలకర్ర వేసి వేగాక క్యాప్సికమ్ ముక్కలు, పసుపు వేసి కలిపి మూతపెట్టి మగ్గనివ్వాలి. ముక్కలు మెత్తబడ్డాక కారం, అల్లం, వెల్లుల్లి ముద్ద, తగినంత ఉప్పు వేసి కలిపి కొద్దిసేపు వేయించాలి. తర్వాత జీలకర్ర పొడి, మెంతిపొడి, చింతపండు పులుసు వేసి బాగా కలిపి మూతపెట్టి ఉడికించాలి. ముక్కలు మసాలా ఉడికి నూనె తేలగానే స్టవ్ ఆఫ్ చేసి పొడి సీసాలో భద్రపరచుకోవాలి.

కాలీఫ్లవర్ పచ్చడి

కావలసిన పదార్థాలు : కాలీఫ్లవర్ – ఒకటి, కారం – నాలుగు చెంచాలు, ఉప్పు – మూడు చెంచాలు, ఆవపిండి – నాలుగు చెంచాలు, మెంతిపిండి – చెంచా, వెల్లుల్లి రెబ్బలు – 10, నూనె – తగినంత.

తయారు చేసే విధానం : స్టవ్ వెలిగించి కడాయి పెట్టి నూనె వేసి అందులో తరిగి పెట్టుకున్న కాలీఫ్లవర్ ముక్కలని వెయ్యాలి. మూత పెట్టకుండా కాస్త ఎరుపు రంగు వచ్చేదాకా వేయించి ఒక బౌల్‌లోకి తీసి పెట్టుకోవాలి. ఆ ముక్కలలో కారం, ఉప్పు, మెంతి పిండి, ఆవపిండి, పసుపు వేసి కలుపుకోవాలి. కాస్త పులుపు కావాలనుకుంటే రెండు చెంచాల నిమ్మరసం కలుపుకోవచ్చు. ఇలా తయారయిన మిశ్రమంలో వెల్లుల్లితో పోపు పెట్టుకుంటే చాలు. ఘుమఘుమలాడే కాలీఫ్లవర్ పచ్చడి రెడీ అయినట్టే.



మునగాకు పచ్చడి

కావలసిన పదార్థాలు : లేత మునగాకు – రెండు కప్పులు, చింతపండు, ఉప్పు – రుచికి సరిపడా, వెల్లుల్లి – పది రెబ్బలు, కరివేపాకు – నాలుగు రెబ్బలు, ఆవాలు – చెంచా, నూనె – చెంచా, ఎండుమిర్చి – పది, పచ్చిమిర్చి – ఎనిమిది

తయారు చేసే విధానం : ముందుగా ఒక నూనెలో ఎండుమిర్చి, పోపు దినుసులు వేయించి కరివేపాకు, వెల్లుల్లి, పచ్చిమిర్చి ముక్కలు వేయాలి. అన్నీ వేగిన తర్వాత పక్కన పెట్టుకోవాలి. మరో పెద్ద కడాయిలో మునగాకు వేయించి ఉప్పు, చింతపండు గుజ్జు, పసుపు వేసి మూత పెట్టాలి. ఆకులు మగ్గిన తర్వాత దించేసి చల్లారనివ్వాలి. దీనిని పచ్చడిలా రుబ్బుకుని పోపు పెట్టుకోవాలి.



మునగాకులో యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్లు, మినరల్స్ వున్నాయి. వీటిని సుదీర్ఘకాలం పాటు ఆహారంలో కలిపి తీసుకున్నట్టయితే మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, ఎనీమియా, ఆర్థరైటిస్, లివర్ వ్యాధులు, చర్మ సంబంధ సమస్యలు, జీర్ణక్రియ సమస్యలు దరిచేరవు. అలాంటి మునగాకుతో పచ్చడి చేసుకుంటే వ్యాధినిరోధక శక్తిని పెంచుతుంది.

కొవ్వును నియంత్రించేందుకు...

పొట్ట చుట్టూ కొవ్వు పెరిగితే చూడటానికి లావుగా కనిపిస్తాము. ఇది కాస్త ఇబ్బందిగా కనబడే సంగతి పక్కనపెడితే అనేక అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంది. ఒక్కసారి పొట్ట పెరిగిందంటే దాన్ని వదిలించుకోవడం అంత తేలిక కాదు. ఉదరంలోని అధిక కొవ్వు గుండె జబ్బులు, స్ట్రోక్‌తో సహా అనేక ప్రమాదకరమైన అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంది. కొన్ని సార్లు ఈ కొవ్వును కరిగించేందుకు వ్యాయామాలు సరిపోకపోవచ్చు. వ్యాయామంతో పాటు ఆరోగ్యకర జీవనశైలి, సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల కొవ్వును నియంత్రించవచ్చు. అదెలాగో చూద్దాం...



పాలు, పాల పదార్థాలు : క్రమం తప్పకుండా పాలు తీసుకునే వారిలో కూడా కొవ్వు కాస్త ఎక్కువగానే పెరుగుతుంది. అందుకే పొట్టకొవ్వు అధికంగా వున్నవారు పాలు తక్కువగా తీసుకోవాలి. లేదంటే దానికి బదులుగా స్కిమ్, బాదం లేదా సోయా పాలు తాగవచ్చు.

ఆలూ చిప్స్ : ఆలూ చిప్స్‌ను హైడ్రోజనేటెడ్ నూనెలు లేదా ట్రాన్స్ ఫ్యాట్‌లో తయారు చేస్తారు. ట్రాన్స్ ఫ్యాట్ కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. గుండె జబ్బులకు దోహదం చేస్తుంది. బరువు పెరుగుతుంది. కాబట్టి వీటిని తగ్గించుకోవడం చాలా మంచిది.

పిండి, బియ్యం : తెల్ల పిండి పదార్థాలు ప్రాసెస్ చేయబడిన ఆహారాల వల్ల కొవ్వు ఎక్కువగా పేరుకుపోతుంది. కనుక వాటికి ప్రత్యామ్నాయంగా ఇతర ధాన్యం తీసుకోవాలి. ఇది పొట్ట మరీ ఎక్కువగా వున్నవారి విషయంలో మాత్రమే.

చక్కెర వుండే పానీయాలు : సోడాలో చక్కెరల రూపంలో కేలరీలు ఉంటాయి. సోడా, ఇతర కార్బోనేటేడ్ చక్కెర పానీయాలు జీవక్రియను నెమ్మదించేలా చేస్తాయి. ఈ పానీయాలు శరీరంలో కొవ్వును నిల్వ చేస్తాయి. కాబట్టి చక్కెర శాతం ఎక్కువగా వుండే పానీయాలకు వీలైనంత దూరంగా వుండాలి.

ఫాస్ట్ ఫుడ్, వేపుళ్ళు : ఫాస్ట్ ఫుడ్, వేయించిన ఆహారాలలో విటమిన్లు, ఖనిజాలు లేదా ఫైబర్ చాలా తక్కువగా వుంటాయి. అవి సోడియం, ట్రాన్స్ కొవ్వులతో నిండి వుంటాయి. ఈ పదార్థాలు తీసుకోవడం వల్ల కొవ్వు పేరుకుపోతుంది. వీటిని వెంటనే మానుకోవాలి.

సోడియం అధికంగా ఉండే ఆహారాలు : 90 శాతం మంది ప్రజలు ప్రతిరోజూ 2,300 మిల్లీగ్రాముల సోడియం కంటే దాదాపు ఎక్కువగా తీసుకుంటారు. సోడియం అధికంగా ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వల్ల శరీరం ఎక్కువ నీటిని నిలుపుకుంటుంది. ఫలితంగా లావవుతున్నట్టు కనిపిస్తారు. కనుక వ్యాయామంతో పాటు పైన చెప్పిన పదార్థాలను కాస్త దూరం పెడితే పొట్ట చుట్టూ పెరిగే కొవ్వును నియంత్రించవచ్చు.

పిల్లలకు బంగారుబాట



చిన్ని పెట్టెలోనే ఉంది బిడ్డల భవిష్యత్తు. అదేంటి అనుకోకండి.. కిడ్డీ బ్యాంక్.. బాల్యం నుంచే పిల్లలకు పొదుపు అలవరిస్తే, భవిష్యత్‌లో వారు బంగారు బాటలో నడిచే వీలుంటుంది. అదెలాగో తెలుసుకుందాం...

- పిల్లలు సులువుగా ఓపెన్ చెయ్యలేని కిడ్డీ బ్యాంక్‌ను కొనివ్వండి.
- మీరు ఇస్తున్న పాకెట్ మనీలో కొంత మొత్తాన్ని మిగిల్చి అందులో వేస్తే, మీరు దానికి మరికొంత మొత్తాన్ని జమ చేసి ప్రోత్సహించాలి.
- పిల్లలకు ఖర్చు చేయడంలో ఉన్న ఎంజాయ్‌మెంట్‌ను దాచుకోవడంలో కూడా చూపించండి.
- కొన్ని బ్యాంకులు ప్రత్యేకించి పిల్లల కోసమే సేవింగ్ ఖాతాలను అందుబాటులో ఉంచాయి. పిల్లలను తీసుకొని బ్యాంకుకు వెళ్లి, వాళ్ల పేరుతోనే ఇలాంటి అకౌంట్ ఓపెన్ చెయ్యండి.
- బ్యాంకు ఖాతాలో జమ చేయడం, సొమ్మును డ్రా చేయడం.. ఎలాగో మీరే దగ్గరుండి మీ పిల్లలకు నేర్పించండి.
- పిల్లలు దాచుకున్న సొమ్మును కొంతకాలమయ్యాక వారిపేరుతోనే పోస్టాఫీసులో డిపాజిట్ చేయండి. గడువు తీరాక వచ్చే అసలుకు వచ్చే వడ్డీని తిరిగి పిల్లలకే ఇచ్చేయండి.
- మ్యూచువల్ ఫండ్స్‌లో బోలెడు చిల్డ్రన్ ప్లాన్స్ ఉన్నాయి. వాటిలో మీ పిల్లల పేరుతో పెట్టుబడి పెట్టండి. అది వారికి అర్థమయ్యేలా వారి చదువు కోసం మీరెంత కష్టపడుతున్నారో చూపించండి.
- డబ్బు విలువను చిన్నప్పటి నుంచే పిల్లలకు తెలియజేస్తే.. పెరిగి పెద్దయ్యాక దుబారా ఖర్చులు చేయరని పలు సర్వేలు సూచిస్తున్నాయి.

నేడు చంద్రబాబు కస్టడీపై తీర్పు

విజయవాడ: టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబును కస్టడీకి కోరుతూ సీఐడీ వేసిన పిటిషన్‌పై విజయవాడ ఏసీబీ కోర్టులో బుధవారం విచారణ ముగిసింది. వాదనలు విన్న న్యాయమూర్తి గురువారం ఉదయం 11.30 గంటలకు తీర్పు వెలువరిస్తామని ప్రకటించారు. చంద్రబాబును ఐదు రోజుల పాటు కస్టడీకి కోరుతూ సీఐడీ తరపున ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వినిపించారు. చంద్రబాబును అన్ని ఆధారాలతోనే అరెస్టు చేశారన్నారు. 'ఈ కేసుతో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరినీ మరింత విచారించాలి. ఈ కేసులో రికవరీ కంటే కుట్ర కోణాన్ని వెలికితీయడం ముఖ్యం. చంద్రబాబును పూర్తిస్థాయిలో విచారిస్తేనే మరిన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయి. స్కిల్ కేసులో నిధులు ఎక్కడెక్కడికి వెళ్లాయో సమాచారం ఉంది. కేసుకు సంబంధించి పూర్తి వివరాలు రాబట్టాల్సి ఉంది" అని సుధాకర్ రెడ్డి వాదించారు.

పాత అంశాలతో కస్టడీనా..?

చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ్ లూథ్రా, సిద్ధార్థ్ అగర్వాల్‌లు వాదనలు వినిపించారు. చంద్రబాబును కోర్టులో హాజరుపరిచిన సెప్టెంబరు 10న సీఐడీ కస్టడీ కోరలేదని, మరుసటి రోజు సెప్టెంబరు 11న కస్టడీకి కోరుతూ మెమో ఎలా దాఖలు చేస్తారని కోర్టు దృష్టికి తెచ్చారు. 24 గంటల్లో దర్యాప్తు అధికారి నిర్ణయం మార్చుకున్నారని తెలిపారు. పాత అంశాలతో కస్టడీకి ఎలా కోరతారని ప్రశ్నించారు. అరెస్టు ప్రక్రియ నిబంధనలకు విరుద్ధంగా జరిగిందన్నారు. చంద్రబాబు అవినీతి చేసినట్టు ఎక్కడా ఆధారాల్లేవని.. నాలుగేండ్లుగా ఎవరిని అరెస్టు చేసినా నిధుల దుర్వినియోగం పేరు చెబుతున్నారని పేర్కొన్నారు. "చంద్రబాబును అరెస్టు చేసి విచారణ పేరుతో సీఐడీ ఆఫీసులో ఉంచారు. కొన్ని గంటలపాటు చంద్రబాబును విచారించారు. ఆయన్నుంచి అన్ని విషయాలు రాబట్టామని చెప్పి, మళ్లీ కస్టడీకి ఎందుకు అడుగుతున్నారు. దర్యాప్తు విషయాలపై సీఐడీ మీడియా సమావేశాలు ఎలా పెడుతుంది" అని వాదనలు వినిపించారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయమూర్తి తమ నిర్ణయాన్ని గురువారానికి వాయిదా వేశారు.

నవంబర్ 20 నుంచి ఆన్‌లైన్‌లో డీఎస్సీ రాతపరీక్షలు

(మొదటిపేజీ తరువాయి)

తేదీన విడుదల చేసిన విషయం తెలిసిందే. డీఎస్సీ రాతపరీక్షల నిర్వహణ తేదీలను పాఠశాల విద్యాశాఖ ఖరారు చేసి బుధవారం విడుదల చేసింది. నవంబర్ 20,21 తేదీల్లో స్కూల్ అసిస్టెంట్ అన్ని సబ్జెక్టుల రాతపరీక్షలు జరుగుతాయి. ఉదయం తొమ్మిది నుంచి 11.30 వరకు, మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు రోజూ రెండు విడతల్లో పరీక్షలను నిర్వహిస్తారు. అదేనెల 22న స్కూల్ అసిస్టెంట్ అన్ని లాంగ్వేజ్ సబ్జెక్టుల పరీక్షలుంటాయి. 23న ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (పీఈటీ) అభ్యర్థులకు ఒకే విడతలో ఉదయం తొమ్మిది నుంచి 11.30 గంటల వరకు నిర్వహిస్తారు. 24న లాంగ్వేజ్ పండితులకు రెండు విడతల్లో ఉంటుంది. 25 నుంచి 30 వరకు ఆరు రోజులపాటు సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) అభ్యర్థులకు రాతపరీక్షలను రోజూ రెండు విడతల్లో నిర్వహిస్తారు. అయితే 160 ప్రశ్నలకు 80 మార్కుల చొప్పున 2.30 గంటలపాటు డీఎస్సీ రాతపరీక్షలుంటాయి. టెట్‌లో వచ్చిన మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుంది. ఆ రెండింటినీ కలిపి డీఎస్సీ మెరిట్ జాబితాను రూపొందిస్తారు. అయితే పీఈటీ అభ్యర్థులకు మాత్రం 200 ప్రశ్నలకు వంద మార్కుల చొప్పున డీఎస్సీ రాతపరీక్షలతోనే మెరిట్ జాబితాను తయారు చేస్తారు. ఇతర వివరాలకు www.schooledu.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలి. 1,739 స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ), 611 లాంగ్వేజ్ పండితులు (ఎల్పీ), 164 వ్యాయామ ఉపాధ్యాయులు (పీఈటీ), 2,575 సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) కలిపి మొత్తం 5,089 పోస్టులున్నాయి. ఉపాధ్యాయ పోస్టుల కోసం దరఖాస్తు స్వీకరణ ప్రక్రియ ఆన్‌లైన్‌లో బుధవారం నుంచి ప్రారంభమైంది. వాటి సమర్పణకు వచ్చేనెల 21 వరకు తుదిగడువు ఉన్నది.

డీఎస్సీ రాతపరీక్షల వివరాలు

కేటగిరీ		తేదీలు
స్కూల్ అసిస్టెంట్ అన్ని సబ్జెక్టులు	నవంబర్	20,21
స్కూల్ అసిస్టెంట్ లాంగ్వేజ్ సబ్జెక్టులు	"	22
పీఈటీ	"	23
లాంగ్వేజ్ పండితులు	"	24
ఎస్జీటీ	"	25 నుంచి 30 వరకు

రేపు హైదరాబాద్‌లో చేనేత కార్మికుల జాతీయ కన్వెన్షన్

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అఖిల భారత చేనేత కార్మికుల జాతీయ కన్వెన్షన్ ను ఈ నెల 22న నిర్వహించనున్నట్టు తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు ప్రకటించారు. ఆయా రాష్ట్రాల నుంచి 200కిపైగా ప్రతినిధులు హాజరుకానున్నారని చెప్పారు. ఈ కన్వెన్షన్‌లో చేనేత కార్మికుల స్థితిగతులు, చేయాల్సిన పోరాటాలపై చర్చిస్తామనీ, చేనేత రంగాన్ని బతికించుకునేందుకు దేశవ్యాప్తంగా పోరాడేందుకు జాతీయ స్థాయిలో ఒక స్టీరింగ్ కమిటీ వేస్తామని చెప్పారు. మగ్గం ఉన్నప్రతి చేనేత కార్మికునికి రూ.10 లక్షల చేనేత బంధు పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత రంగంపైనా, ముడి సరుకులు(రసాయనాలు, నూలు, జరీ, తదితరాలు)పై జీఎస్టీని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. జాతీయ కన్వెన్షన్‌ను పురస్కరించుకుని బుధవారం హైదరాబాద్‌లోని ఎస్వీకేలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీతారాములు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం వహించడం వల్లనే దేశవ్యాప్తంగా చేనేత రంగం సంక్షోభంలోకి కూరుకుపోయిందన్నారు. కేంద్రంలో మోడీ సర్కారు వచ్చాక కార్పొరేట్ కంపెనీలకు మేలు చేస్తూ పోవడం వల్ల చేనేత రంగం మరింత దివాళా తీసిందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జాతీయ చేనేత సంక్షేమ బోర్డును రద్దు చేసిందనీ, మహాత్మాగాంధీ బునకర్ బీమాయోజన, ఐసీఐసీఐ లాంబాడ్ హెల్త్ స్కీం, హౌస్ కం వర్క్ షెడ్ లాంటి కేంద్ర పథకాలను తొలగించిందని విమర్శించారు. 11 రకాల చేనేత రిజర్వేషన్ చట్టాల్ని తొక్కి పెట్టిందనీ, అందులో ఇప్పుడు ఐదారు అంశాలనే అమలు చేస్తున్నదని తెలిపారు. దేశంలో చేనేత రంగానికి పునర్జీవనం తీసుకురావాలంటే జాతీయ చేనేత సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలనీ, బడ్జెట్‌లో చేనేత, టెక్స్‌టైల్ రంగాలకు వేర్వేరుగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పవర్‌లూమ్, మిల్లులను తట్టుకుని చేనేత బతికేందుకు జీఎస్టీ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. దేశవ్యాప్తంగా చేనేత కార్మికులకు సమగ్రమైన పాలసీ తీసుకురావాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలను అందజేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత సహకార సంఘాలకు తొమ్మిదేండ్ల నుంచి ఎన్నికలు నిర్వహించకుండా వాటిని నిర్వీర్యం చేసిందని విమర్శించారు. వాటికి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వీ.రమ మాట్లాడుతూ..ఈ కన్వెన్షన్‌లో సీఐటీయూ అఖిల భారత అధ్యక్షులు కె.హేమలత, కోశాధికారి ఎం.సాయిబాబు, కార్యదర్శి ఆర్. కరిమలయన్, తదితర జాతీయ నాయకులు పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రంలో ఆశా, అంగన్‌వాడీ, మిడ్ డే మీల్స్ కార్మికులు, తదితర ప్రభుత్వ పథకాల సిబ్బందికి చేనేత బట్టలు అందజేసి ఆ రంగంలోని కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరారు. చేనేత రంగాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదేనన్నారు. సమావేశంలో చేనేత కార్మిక సంఘం గౌరవ సలహాదారులు కూరపాటి రమేశ్, ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ పాల్గొన్నారు.

షర్మిల దారెటు!

(మొదటిపేజీ తరువాయి)

నెరవేర్చగలదనే నమ్మకంతో ఉన్నట్టు కూడా షర్మిల ప్రకటించారు. సీడబ్ల్యూసీ సమావేశాల సందర్భంగా మళ్లీ డీకేతో సమావేశమయ్యారు. ఇలా అగ్రనేతలతో షర్మిల సమావేశమైన తర్వాత రాష్ట్ర కాంగ్రెస్‌లో కొత్త అనుమానం మొదలైంది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన షర్మిల రాష్ట్ర కాంగ్రెస్‌లో చేరి, ఇక్కడ ఏదో ఒక నియోజకవర్గంలో పోటీ చేయడం ద్వారా పార్టీకి ఇబ్బందులొస్తాయనే ఆందోళన వ్యక్తమవుతున్నది. పార్టీ పెట్టే సమయంలో వైఎస్ షర్మిల ఖమ్మం కోడలిగానూ, హైదరాబాద్‌లో పుట్టిన పెరిగిన విషయాలను ప్రస్తావించారు. సొంత పార్టీ పెట్టి తెలంగాణ రాష్ట్రంలో పాదయాత్ర కూడా చేశారు. షర్మిలకు వ్యక్తిగతంగా ఛరిష్మా ఉన్నప్పటికీ పార్టీ పరంగా ప్రజల్లో పెద్దగా ఆదరణ లభించలేదు. దీంతో వైఎస్ఆర్‌టీపీని కాంగ్రెస్‌లో విలీనం చేయాలనే వైపు ఆమె అడుగులేశారు. దీన్ని పసిగట్టిన కాంగ్రెస్ నేతలు అధిష్టానానికి ఇక్కడి రాజకీయ పరిణామాలను వివరించారు. దీంతో ఆమె చేరిక తాత్కాలికంగా వాయిదా పడింది. ఎన్నికల సమయంలో వైఎస్ షర్మిల కాంగ్రెస్‌లో చేరితే, అది బీఆర్ఎస్‌కు, సీఎం కేసీఆర్‌కు తెలంగాణ సెంటిమెంటు రెచ్చగొట్టడానికి అస్త్రంగా మారుతుందని టీపీసీసీ నేతలు అంచనా వేస్తున్నారు. రాష్ట్రంలో పెత్తనం చేసేందుకు ఆంధ్రానేతలు వస్తున్నారంటూ కేసీఆర్ రెచ్చగొట్టే ప్రమాదం ఉందని పార్టీ నేతలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అసలే అధికార పార్టీ తెలంగాణ సెంటిమెంట్ రెచ్చగొట్టేందుకు అవకాశం కోసం కాచుకుని కూర్చుంది. ఇప్పటికే మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు, వైఎస్ షర్మిల, మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి తెలంగాణ గడ్డపై జమవుతున్నారంటూ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో షర్మిల, కేవీపీ పార్టీలో చేరితే అది బీఆర్ఎస్‌కు ఓ ప్రచార అస్త్రంగా మారుతుందని చెబుతున్నారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పంపుహౌస్ ప్రారంభోత్సవంలోనూ సీఎం కేసీఆర్ పోతిరెడ్డిపాడు ఎత్తిపోతల పథకంతో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు. రాయలసీమ ప్రాంతానికి చెందిన నేతల గురించి ప్రస్తావన చేయడం ద్వారా భవిష్యత్తులో వారి పెత్తనాన్ని సహించేది లేదంటూ పరోక్షంగా వ్యాఖ్యానించారు.

అంగన్‌వాడీల అరెస్టుకు సీపీఐ ఖండన

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలో ఉండి నిరసనలు వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులను పలుచోట్ల అరెస్టు చేయడాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తీవ్రంగా ఖండించారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ పది రోజులకుపైగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకుండా ఏకపక్షంగా వ్యవహరించడం సరైంది కాదని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికార పార్టీ ప్రాయోజిత సంఘంతో తూతూమంత్రంగా చర్చలు జరిపి క్షేత్రస్థాయిలో సమ్మె చేస్తున్న అంగన్‌వాడీల పట్ల నిర్లక్ష్యం చేయడం ప్రభుత్వ దుర్నీతికి నిదర్శనమని విమర్శించారు.

సోషలిస్టు, సెక్యులర్ పదాల తొలగింపు

నవతెలంగాణ–న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంట్ కొత్త భవనంలోకి ఎంపీలు అడుగుపెట్టిన సమయంలో వారికి భారత రాజ్యాంగ ప్రతులను అందించారు. అయితే అందులోని పీఠికలో సోషలిస్టు, సెక్యులర్ పదాలు లేకపోవడం వివాదస్పదమయ్యింది. దీనిపై ప్రతిపక్ష పార్టీల నేతలు తీవ్రంగా మండిపడ్డారు. వాటిని తొలగించడం రాజ్యాంగంపై దాడేనని ధ్వజమెత్తారు. ఎంపీలకు (మంగళవారం) ఇచ్చిన రాజ్యాంగ కొత్త కాపీల్లోని పీఠికలో సోషలిస్టు, సెక్యులర్ పదాలు లేవని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చీఫ్ సోనియా గాంధీ పేర్కొన్నారు. లోక్‌సభ సమావేశాలకు హాజరయ్యే ముందు ఆమె పార్లమెంట్ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడారు. ఇదే విషయంపై కాంగ్రెస్ సీనియర్ నేత అధీర్ రంజన్ చౌదరి మాట్లాడుతూ 1978లో చేసిన సవరణతో సోషలిస్టు, సెక్యులర్ రాజ్యాంగ పీఠికలో పొందుపరిచారని, ఆ విషయం అందరికీ తెలుసని అన్నారు. అయితే తాజాగా ఇచ్చి ప్రతుల్లో ఆ పదాలు లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు.

చాలా తెలివిగా ఈ పని చేసినట్టు అనిపిస్తోందని, ఇది ఆందోళన కలిగించే అంశమని అన్నారు. సీపీఐ నేత బినయ్ విశ్వం మాట్లాడుతూ ఆ పదాలను తొలగించడం నేరమన్నారు. ఒకసారి సవరణ నోటిఫై చేసిన తరువాత పాత రాజ్యాంగాన్ని ప్రచురించకూడదన్నారు.

'డిమాండ్లు పరిష్కరించకుంటే వైద్యగర్జన'

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్


డిమాండ్లు పరిష్కరించకుంటే వైద్యగర్జన తప్పదని తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం నాయకులు హెచ్చరించారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో నిర్వహించిన మహాధర్నాలో ఆ సంఘం నాయకులు డాక్టర్ పల్లం ప్రవీణ్, డాక్టర్ బొంగు రమేశ్, డాక్టర్ లాలుప్రసాద్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూజీసీ పీఆర్సీ ఎరియర్స్, ఈఎల్ ఎన్‌హాన్స్ మెంట్, టీఏ, ప్రొఫెసర్ల సీఏఎస్ తదితర డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.

ప్రజాస్వామ్యమా.. మోడీస్వామ్యమా..!

(మొదటిపేజీ తరువాయి)

పేదరికం, తీవ్ర అసమానత ఉందని, స్వేచ్ఛ ఇప్పుడు ఉపా, రాజద్రోహంలోనే ఎక్కువగా కనిపిస్తుందని విమర్శించారు. ఈ ప్రభుత్వానికి సమానత్వంపై నమ్మకం లేదని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్యం అంటే మెజారిటీ పాలన కాదని, మైనార్టీల రక్షణ అన్న అంబేద్కర్ వ్యాఖ్యలను గుర్తు చేశారు. ప్రభుత్వం, చట్టసభలు, న్యాయవ్యవస్థ, మీడియా, ప్రభుత్వ సేవ, ఇతర సామాజిక, ఆర్థిక రంగాలలో 20 కోట్ల మంది ముస్లింల ప్రాతినిధ్యం ఎంత? అని ప్రశ్నించారు. ఇప్పుడు ఇండియన్స్ కంటే మొగల్స్ గురించే ఎక్కువగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఔరంగజేబు మంత్రివర్గంలో 50 శాతం హిందువులే ఉన్నారని గుర్తు చేశారు. అయితే స్వతంత్ర భారతదేశం మొదటి మంత్రివర్గంలో అన్ని మత వర్గాలకు ప్రాతినిధ్యం ఉందని, ముస్లింలైన మౌలానా ఆజాద్, రఫీ అహ్మద్ కిద్వాయ్, పార్సీ జాన్ మథాయ్, సిక్కు అమృతకౌర్‌లను తొలి మంత్రివర్గంలో చేర్చుకున్నారని గుర్తు చేశారు. మతోన్మాదం, ద్వేషపూరిత ఈ రాజకీయాలు ప్రాతినిధ్య సమానత్వాన్ని నాశనం చేశాయని అన్నారు. మొదటి విద్యా శాఖ మంత్రి మౌలానా ఆజాద్‌ని ఇప్పుడు గుర్తుచేసుకోవడం ఈ ప్రభుత్వానికి ఇష్టం లేదని, ఆయన పేరు మీద ఉన్న స్కాలర్‌షిప్ కూడా రద్దు చేశారని విమర్శించారు.

సోదరభావాన్ని ఇప్పుడు కొత్తగా ఉపయోగిస్తున్నారని, సోదరభావం గురించి మాట్లాడేతే పాకిస్తాన్‌కు వెళ్లండి అంటూ వ్యాఖ్యలు పెరుగుతున్నాయని విమర్శించారు. ఈ దేశ పౌరులమని, బీజేపీ వాళ్ల కంటే మేమే అసలైన దేశభక్తులమని అన్నారు. బీజేపీ ఎంపీలు ఒక్కరు కూడా మహాత్మాగాంధీని స్మరించుకోలేదని, ఎందుకంటే ఆయనను హత్య చేసినోళ్లు ఎవరో వాళ్లకి తెలుసని విమర్శించారు. మహాత్మాగాంధీ స్థానంలో సావర్కర్ ను తీసుకురావాలని ప్రయత్నిస్తున్నారని, అందులో భాగంగానే సావర్కర్ జయంతి రోజు పార్లమెంట్ నూతన భవనాన్ని ప్రారంభించారని ఎద్దేవా చేశారు. మహాత్మా గాంధీ హత్య తరువాత, ఆర్ఎస్ఎస్ ను సర్దార్ పటేల్ నిషేధించారని గుర్తు చేశారు. ముందుగా మణిపూర్, నుహ్, ముజఫర్‌నగర్‌ల గురించి మాట్లాడాలని అన్నారు. జీ20లో పేర్కొన్న వసుదైక కుటుంబం దేశంలోనే ప్రస్తావనకు వస్తుందా? అని ప్రశ్నించారు. జీ20 దేశాల్లో తలసరి ఆదాయం, మానవాభివృద్ధి సూచీ, ఆకలి సూచీ వంటి అన్ని



సామాజిక సూచికల్లో భారత్ వెనుకబడి ఉందని అన్నారు.

గ్లోబల్ సౌత్ అనేవారు సౌత్ ఇండియాను అసహ్యించుకుంటున్నారని, మీరు వచ్చి దక్షిణాదిని పాలించి ఉంటే 30–40 శాతం తీవ్ర పేదరికం ఉండేదని అన్నారు. అన్ని దక్షిణాది రాష్ట్రాల్లో 10 శాతం కంటే తక్కువ పేదరికం ఉందని, సోమాలియాగా ప్రధాని మోడీ అభివర్ణించిన కేరళలో పేదరికం శూన్యమని పేర్కొన్నారు. కానీ కేరళను ఆర్థికంగా కేంద్రం కుంగదీస్తుందని బ్రిట్టాస్ విమర్శించారు. కేరళ ఒక రూపాయి కేంద్రానికి ఇస్తే, కేవలం 25 పైసలు మాత్రమే కేరళకు తిరిగి వస్తుందని అన్నారు.



29 నుంచి రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలు

జాతీయ చాంపియన్‌షిప్స్‌కు రాష్ట్ర జట్ల ఎంపిక ట్రయల్స్

హైదరాబాద్ : జాతీయ జూనియర్ ఫెన్సింగ్ చాంపియన్‌షిప్స్ 2023లో పోటీపడే తెలంగాణ రాష్ట్ర జట్లను ఎంపిక చేసేందుకు ఈ నెల 29 నుంచి రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ చాంపియన్‌షిప్స్, సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించనున్నారు. వరంగల్ మున్సిపల్ ఇండోర్ స్టేడియం వేదికగా మూడు రోజుల పాటు అండర్-14, కాడెట్ (అండర్-17) బాలురు, బాలికల రాష్ట్ర స్థాయి 4వ సబ్ జూనియర్ చాంపియన్‌షిప్స్ జరుగుతాయని తెలంగాణ రాష్ట్ర ఫెన్సింగ్ సంఘం అధ్యక్షుడు మర్రి రాజశేఖర్ రెడ్డి, కోశాధికారి సందీప్ కుమార్ జాదవ్‌లు తెలిపారు. బుధవారం జరిగిన ఓ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి 4వ సబ్ జూనియర్ పోటీల పోస్టర్‌ను ఫెన్సింగ్ సంఘం ఆఫీస్ బేరర్లు ఆవిష్కరించారు. అండర్-14 విభాగంలో పోటీపడాలనుకునే ఫెన్సర్లకు జనవరి 1, 2010 తర్వాత, అండర్-17 విభాగంలో జనవరి 1, 2007 తర్వాత పుట్టిన వారైన ఉండాలని నిబంధనలు నిర్దేశించారు. క్రీడాకారులు ఆధార్ కార్డ్, నాలుగు పాస్‌పోర్ట్ ఫోటోలు సహా వ్యక్తిగత ఫెన్సింగ్ కిట్‌ను తీసుకుని సెప్టెంబర్ 29న ఉదయం వరంగల్ మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో హాజరు కావాలని సూచించారు.

సత్తా చాటిన సిరాజ్..

ఐసిసి వన్డే ర్యాకింగ్స్‌లో అగ్రస్థానం



దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్‌మండలి(ఐసిసి) ప్రకటించిన తాజా వన్డే బౌలర్ల జాబితాలో హైదరాబాదీ బౌలర్ మహ్మద్ సిరాజ్ సత్తా చాటాడు. ఐసిసి విడుదల చేసిన వన్డే ర్యాకింగ్స్‌లో సిరాజ్ ఏకంగా ఎనిమిది స్థానాలను మెరుగుపరుచుకొని అగ్రస్థానానికి చేరుకున్నాడు. 694 రేటింగ్ పాయింట్లతో టాప్ వన్ బౌలర్‌గా నిలిచాడు. ఆసియా కప్ ఫైనల్లో శ్రీలంకపై 21 పరుగులిచ్చి ఆరు వికెట్లు పడగొట్టి కెరీర్ బెస్ట్ బౌలింగ్‌ను నమోదు చేయడంతో అతని ర్యాంక్ మెరుగైంది. ఈ క్రమంలో ఆస్ట్రేలియా బౌలర్ హేజిల్‌వుడ్‌ను వెనక్కి నెట్టాడు. తాజా వన్డే బౌలర్ల జాబితాలో హేజిల్‌వుడ్ 678 పాయింట్లతో రెండో స్థానంలో నిలువగా.. ట్రెంట్ బౌల్ట్(న్యూజిలాండ్) 677 పాయింట్లతో మూడోస్థానంలో కొనసాగుతున్నాడు. ఇక వన్డే బ్యాటర్స్ జాబితాలో పాక్ కెప్టెన్ బాబర్ ఆజామ్ అగ్రస్థానంలో ఉండగా.. భారత ఓపెనర్ శుభ్‌మన్ గిల్ రెండోస్థానంలో, విరాట్ కోహ్లీ ఎనిమిదో స్థానంలో, రోహిత్ శర్మ పదో స్థానంలో నిలిచి టాప్-10లో కొనసాగుతున్నారు.


వన్డే ప్రపంచకప్ టీమిండియాకు కొత్త జెర్సీ ఇదే!



ముంబయి: అక్టోబర్ 5నుంచి భారత్ వేదికగా జరిగే ఐసిసి వన్డే ప్రపంచకప్‌లో భారత ఆటగాళ్లు ధరించే కొత్త జెర్సీని విడుదల చేసింది. టీమిండియా అధికారిక కిట్ స్పాన్సర్ అడిడాస్ ప్రత్యేక గీతంతో కూడిన వీడియోను బుధవారం రిలీజ్ చేసింది. దాదాపు రెండు నిమిషాల నిడివి ఉన్న ఈ వీడియోలో కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ, వైస్ కెప్టెన్ హార్దిక్ ప్యాండ్యా, మహ్మద్ సిరాజ్‌తో పాటు పలువురు ఆటగాళ్లు కొత్త జెర్సీలో మెరిశారు. ఈ వీడియోను బిసిసిఐ ట్విటర్‌లో పోస్ట్ చేసింది. వాస్తవానికి టీమిండియా కొత్త జెర్సీ స్పాన్సర్‌గా అడిడాస్ వచ్చాక మూడు ఫార్మాట్లలో జెర్సీలను మార్చింది. టి20ల్లో కాలర్ లేకుండా డార్క్ బ్లూ కలర్ జెర్సీ, వన్డేల్లో కాలర్‌తో లైట్ బ్లూ కలర్ జెర్సీ, టెస్టుల్లో వైట్ కలర్ జెర్సీలను అడిడాస్ రూపొందించింది. అయితే, జెర్సీలపై కుడివైపు అడిడాస్ లోగోను, ఎడమవైపు బిసిసిఐ టీమ్ లోగోతో పాటు మూడు నక్షత్రాలు, మధ్యలో లీడ్ స్పాన్సర్ డ్రీమ్ 11 పేరు, ఇండియా అని ఉంటుంది. అక్టోబర్ 5న ఇంగ్లండ్-న్యూజిలాండ్ జట్ల మధ్య జరిగే తొలి పోరుతో 2023 ఐసిసి వన్డే ప్రపంచకప్ ప్రారంభం కానుంది. 14న అహ్మదాబాద్‌లో పాక్‌తో భారత జట్టు తలపడనుంది. ప్రపంచకప్‌కు ముందు భారత జట్టు ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్ ఆడనున్న విషయం తెలిసిందే.

హర్మన్‌ప్రీత్, లవ్లీనాకు అరుదైన గౌరవం

ఆసియా క్రీడల ప్రారంభోత్సవాల్లో భారత బృందం ఫ్లాగ్ బేరర్లుగా అవకాశం



హాంగ్జు(చైనా): భారత పురుషుల హాకీజట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్, టోక్యో ఒలింపిక్స్ క్రీడల్లో కాంస్య పతకం సాధించిన మహిళా బాక్సర్ లవ్లీనా బోర్గోహైన్‌లకు అరుదైన గౌరవం దక్కింది. 23నుంచి చైనా వేదికగా జరిగే ఆసియా క్రీడల ప్రారంభోత్సవాల్లో భారత బృందానికి ముందు వీరు త్రివర్ణ పతకాన్ని చేబూని నడవనున్నారు. ఈమేరకు భారత ఒలింపిక్ అసోసియేషన్(ఐఓఏ) బుధవారం ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. ఇక భారత బృందానికి చెఫ్-డి-మిషన్ భూపేందర్ సింగ్ బజ్వా కంటింజెంట్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. ప్రస్తుతం బజ్వా భారత రెజ్లింగ్ అసోసియేషన్ తాత్కాలిక ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. ఆయనతోపాటు మరో నలుగురు సభ్యులు ఆయనకు సహాయకులుగా ఐఓఏ నియమించింది. లవ్లీనా టోక్యో ఒలింపిక్స్ మహిళల బాక్సింగ్ 69కిలోల విభాగంలో కాంస్య పతకంతోపాటు న్యూఢిల్లీ వేదికగా జరిగిన ప్రపంచ మహిళల బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ 75కిలోల విభాగంలో స్వర్ణ పతకంతో సత్తా చాటింది. ఇక హర్మన్‌ప్రీత్ సింగ్ సారథ్యంలోని భారత పురుషుల హాకీ జట్టు టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య పతకం గెలిచి 40ఏళ్ల తర్వాత హాకీ క్రీడాంశంలో ఓ పతకాన్ని ఖాయం చేశాడు. భారత హాకీ జట్టు ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకం సాధిస్తే 2024 పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించనుంది. జకార్తా వేదికగా జరిగిన 2018 ఆసియా క్రీడల ప్రారంభోత్సవంలో భారత బృందానికి స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా సారథ్యం వహించారు. ఈసారి ఆసియా క్రీడల్లో భారత్ తరఫునుంచి మొత్తం 655మంది అథ్లెట్లు ప్రాతినిధ్యం వహించనున్నారు. గత ఆసియా క్రీడలతో పోల్చిచూస్తే.. భారత్ తరఫున ఇంతమంది ఈ పోటీల్లో పాల్గొనడం ఇదే ప్రథమం.

వాలీబాల్‌లో దక్షిణ కొరియాకు ఝలక్..

పురుషుల వాలీబాల్ జట్టు గ్రూప్-సిలో సంచలనం నమోదు చేసింది. ఆసియా క్రీడల్లో మూడుసార్లు స్వర్ణ పతకం సాధించిన దక్షిణ కొరియాపై 3-2తో సంచలన విజయం సాధించింది. తొలిరోజు కంబోడియాపై 3-0తో నెగ్గిన భారత్.. రెండో లీగ్ మ్యాచ్‌లో పటిష్ట దక్షిణ కొరియాకు ఝలక్ ఇచ్చి నాకౌట్‌కు చేరింది. బుధవారం జరిగిన హోరాహోరీ పోరులో భారత్ 25-27, 29-27, 25-22, 20-25, 17-15తో విజయం సాధించింది.

హర్మన్‌ప్రీత్ సేన తొలి పోరు నేడే..

ఆసియా క్రీడల్లో తొలిసారి చోటు దక్కించుకున్న మహిళల క్రికెట్‌లో భారత జట్టు తొలి పరీక్షను ఎదుర్కోనుంది. టి20 ఫార్మాట్‌లో జరిగే ఈ పోటీల్లో భారత మహిళల జట్టు గురువారం మలేషియాతో తలపడనుంది. ఈసారి ఆసియా క్రీడల్లో భారతజట్టు 100పతకాలు లక్ష్యంగా బరిలోకి దిగుతోంది.

ఏఎన్నార్.. ఒక నట విశ్వ విద్యాలయం



నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో నిర్వహించిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో అక్కినేని నాగేశ్వరరావు విగ్రహాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. ఈ వేడుకకు సినీ, రాజకీయ, పారిశ్రామిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు, అభిమానులు, అక్కినేని కుటుంబ సభ్యులు హాజరయ్యారు.
మహేశ్‌బాబు, నమ్రతా శిరోద్కర్, రామ్‌చరణ్, మోహన్ బాబు, ఎస్ఎస్ రాజమౌళి, ఎం.ఎం. కీరవాణీ , నాని, మంచు విష్ణు, జగపతిబాబు, రాజేంద్రప్రసాద్, శ్రీకాంత్, జయసుధ, బ్రహ్మానందం, అల్లు అరవింద్, అశ్వినీదత్, దిల్ రాజు, మురళీమోహన్, సుబ్బరామిరెడ్డి, సికళ్యాణ్, చినబాబు, నాగవంశీ, ఎస్‌గోపాల్ రెడ్డి, వైవిఎస్ చౌదరి, జెమిని కిరణ్, గుణ్ణం గంగరాజు, అనుపమ్ ఖేర్, నాజర్ తదితర సినీ ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొని ఏఎన్నార్‌కి ఘనంగా నివాళులు అర్పించారు.
అక్కినేని నాగేశ్వరరావు మహా నటుడు. మహా మనిషి. ఆయన జీవితమంతా నటిస్తూనే ఉన్నారు. సినిమా రంగంలో విలువలు పాటించిన మహావ్యక్తి. ఆయన భాష, వేషం, వ్యక్తిత్వం వీటిలో కొంతైనా మనం అందిపుచ్చుకుంటే అదే ఆయనకి మనం ఇచ్చే నిజమైన నివాళి. విలువలకు సజీవ దర్పణం ఏఎన్నార్. ఆయన తెలుగు ప్రజల హృదయాల్లో జీవించే ఉంటారు. అక్కినేని వారసత్వాన్ని ఆయన వారసులు నిలబెట్టడం చాలా సంతోషంగా ఉంది

- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



అద్భుతమైన జీవితాన్ని గడిపారు

నాన్న అద్భుతమైన జీవితాన్ని గడిపారు. మీ అందరికీ నాన్న అద్భుతమైన నటుడు, తరతరాలు గుర్తుపెట్టుకునే పాత్రలు చేసిన నటుడు, కోట్లమంది తెలుగు ప్రజలు ప్రేమించిన వ్యక్తి. మాకు మాత్రం నాన్న. మా గుండెలను ఆయన ప్రేమతో నింపారు. ఆయనతో కూర్చుంటే అన్ని బాధలు తీరిపోయేవి. అన్నపూర్ణ స్టూడియోస్ అంటే ఆయనకు చాలా ఇష్టం. నచ్చిన స్థలంలో విగ్రహం పెడితే ప్రాణప్రతిష్ట చేసినట్లు అంటారు. ఆయన ప్రాణంతో మా మధ్యలోనే నడుస్తున్నారని అనుకుంటున్నాం.

- అక్కినేని నాగార్జున



రామ్‌చరణ్, నమత్ర, మహేష్‌బాబు

అక్కినేని నాగేశ్వరరావుతో ఎక్కువ చిత్రాలు చేయడం నా అదృష్టం. ఆయన నడిచే విశ్వవిద్యాలయం. ఆయన దగ్గర క్రమశిక్షణతో పాటు ఎన్నో విషయాలు నేర్చుకున్నాను

- జయసుధ

మహా మనిషి ఎఎన్నార్ 'మరపురాని మనుషులు' చిత్రానికి నేను అసోసియేట్‌గా పని చేశాను. తర్వాత అన్నపూర్ణ సంస్థలో ఎన్నో సినిమాలు చేశాను. ఏఎన్నార్ ఒక గ్రంథం.

- మోహన్ బాబు

దేవదాస్‌తో పెద్ద స్టార్ హీరో అయినప్పటికీ 'మిస్సమ్మ'లో కామెడీ వేషం ఎందుకు చేశారని అడిగితే, 'దేవదాస్ తర్వాత అన్నీ అవే తరహా పాత్రలు వస్తున్నాయని, ఇమేజ్ మార్చుకోకపోతే ఇబ్బంది అవుతుందని చెప్పారు. ఆయనపై ఆయనకి ఉన్న నమ్మకానికి చేతులు జోడించి నమస్కారం చేయాలనిపించింది. ఎన్నో విషయాలలో ఆయన మా అందరికీ స్ఫూర్తి.

- ఎస్ఎస్ రాజమౌళి

ప్రతి తెలుగువాడికి, నటులకు అక్కినేని నాగేశ్వరరావు జీవితం గొప్ప పాఠం. అక్కినేని స్వయంశిల్పి. ఆయన ఒక మహా నట వృక్షం.

- బ్రహ్మానందం

నాలో దీపంలా వెలుగుతూ ఉంటారు

ఏఎన్ఆర్ అంటే తెలుగు చిత్ర పరిశ్రమ పెద్ద, ఓ గొప్ప నటుడు, క్లాసిక్ ఐకాన్‌గా పరిచయం. ఆయన చిత్రాలు, ఆయన చేసిన ప్రయోగాలు ఈ రోజుకి కూడా ప్రేరణ కలిగించే కేస్ స్టడీగా చాలా మంది ఫిల్మ్ స్కూల్స్‌లో చదువుతుంటారు. అందులో నేనూ ఒకడిని. 'మనం'లో తాతయ్యతో కలసి చేయడం నా అదృష్టం. అన్నపూర్ణ స్టూడియోకి వచ్చిన ప్రతిసారి కలలు కనడంలో భయపడకూడదనిపిస్తుంది. ఆయన ఎప్పుడూ నాలో ఒక దీపంలా వెలుగుతూ ఉంటారు.

- నాగచైతన్య

నవచిత్రం

మరోసారి జంటగా..



సాయి పల్లవి, నాగచైతన్య

నాగ చైతన్య, దర్శకుడు చందూ మొండేటి కాంబినేషన్‌లో తెరకెక్కనున్న పాన్ ఇండియా చిత్రం (ఎన్‌సి 23) ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే సినిమా షూటింగ్‌ని ప్రారంభించేందుకు ప్లాన్ చేస్తోంది. గీతా ఆర్ట్స్ బ్యానర్ పై నిర్మాత అల్లు అరవింద్ సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని బన్నీవాసు నిర్మిస్తున్నారు.
ప్రీ-ప్రొడక్షన్ వర్క్స్‌లో భాగంగా మంగళవారం హీరోయిన్ కూడా టీమ్‌తో జాయిన్ అయ్యారు. అయితే బుధవారం మేకర్స్ ఆమె ఎవరో అధికారికంగా వెల్లడించారు. వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కనున్న ఈ సినిమాలో హీరోయిన్‌గా సాయిపల్లవి నటించనున్నారు. నాగచైతన్య, సాయి పల్లవి గతంలో సూపర్ హిట్ 'లవ్ స్టోరీ' చిత్రంలో కలిసి పనిచేశారు. కొత్త సినిమాలోనూ తమ అద్భుతమైన కెమిస్ట్రీతో ప్రేక్షకుల్ని ఉర్రూతలూగించబోతున్నారు. అలాగే ఇది నాగ చైతన్య, చందూ మొండేటి ఇద్దరికీ అత్యంత భారీ బడ్జెట్ చిత్రం. హై ప్రొడక్షన్, టెక్నికల్ స్టాండర్డ్స్‌తో గ్రాండ్‌గా ఈ సినిమా రూపొందనుంది. కేవలం ప్రీ ప్రొడక్షన్ పనులకే నిర్మాతలు మంచి బడ్జెట్‌ను వెచ్చిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను మేకర్స్ త్వరలో అనౌన్స్ చేస్తారు' అని చిత్ర యూనిట్ తెలిపింది.

మంచి గుర్తింపు వచ్చింది

సిరియా యుద్ధంలో శత్రువులకు బందీగా చిక్కిన ఓ యువతి తన మరణ ప్రపంచాన్ని ఎలా తప్పించుకుంది? అనే కాన్సెప్ట్‌తో డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ రిలీజ్



జాన్ కొక్కెన్

చేసిన అతిపెద్ద ఎక్స్ ట్రాక్షన్ సిరీస్ 'ది ఫ్రీలాన్సర్'. శిరీష్ థోరట్ రాసిన 'ఎ టికెట్ టు సిరియా' పుస్తకం ఆధారంగా భావ్ ధూలియా దర్శకత్వం వహించారు. ఫ్రైడే స్టోరీటెల్లర్స్ నిర్మించిన ఈ సిరీస్‌కి నీరజ్ పాండే సృష్టికర్త, షోరన్నర్ కూడా. ఇందులో ఇంటెలిజెన్స్ ఆఫీసర్‌గా తన పాత్రకి వచ్చిన గుర్తింపు గురించి జాన్‌కొక్కెన్ మాట్లాడుతూ, 'బాడీ లాంగ్వేజ్, మృదువుగా మాట్లాడటం ఇలా.. చాలా విష యాలను అండర్ ప్లే చేయాల్సి వచ్చింది. ఇది పూర్తిగా నాకు కొత్త పాత్ర. ఈ విషయంలో నటుడు కే కే మీనన్ నాకు స్ఫూర్తి. ఆయన మాట్లాడే, నవ్వే విధానాన్ని అనుకరించాను. ఒక పర్‌ఫెక్ట్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్‌గా ఎంతో సహజంగా నటించగలిగా. నా పాత్రకు మంచి గుర్తింపు వస్తున్నందుకు చాలా హ్యాపీగా ఉంది' అని చెప్పారు.

ఆ డబ్బులను రైతులకు ఇస్తా..



విశాల్

హీరో విశాల్, ఎస్ జే సూర్య, రీతూ వర్మ కాంబోలో వచ్చిన 'మార్క్ ఆంథోని' బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. అధిక్ రవిచంద్రన్ తెరకెక్కించిన ఈ మూవీని ఎస్ వినోద్ కుమార్ నిర్మించారు.
ఈనెల 15న రిలీజ్ అయిన ఈ చిత్రం సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతూ, మంచి వసూళ్లని రాబడుతోంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సక్సెస్‌మీట్‌లో విశాల్ మాట్లాడుతూ,'మా చిత్రాన్ని ఆదరిస్తున్న ప్రేక్షకులకు థ్యాంక్స్. రివ్యూలు బాగుండి, కలెక్షన్లు కూడా బాగా వచ్చే సినిమాలు చాలా అరుదుగా ఉంటాయి. వాటిలో మా సినిమా ఉండటం ఆనందంగా ఉంది. ప్రేక్షకులు పెట్టిన టికెట్ డబ్బులకు సరిపడా వినోదం ఇచ్చినందుకు నాకు ఆనందంగా ఉంది. ప్రతీ టికెట్ నుంచి ఒక రూపాయి రైతులకు ఇస్తాను' అని తెలిపారు. 'ఈ సినిమా ఇండియాలో దుమ్ములేపేస్తోంది. అదిరింది. నా డబ్బింగ్ చాలా బాగుందని అందరూ అంటుంటే సంతోషంగా ఉంది' అని ఎస్ జే సూర్య అన్నారు.
సునీల్ మాట్లాడుతూ, 'నా జీవితాంతం గుర్తుపెట్టుకునే సినిమా ఇది. ఈ సినిమాకు ఎన్ని సీక్వెల్స్ అయినా తీసే సత్తా ఉంది' అని చెప్పారు. 'మార్క్ ఆంథోని అనేది నాకు రచయితగా, దర్శకుడిగా పునర్జన్మను ఇచ్చింది. విశాల్ లాంటి హీరో నన్ను నమ్మడం అనేది ఆశామాషీ వ్యవహారం కాదు. నన్ను నమ్మిన విశాల్‌కి, అడిగిందల్లా ఇచ్చిన నిర్మాత వినోద్‌కి థ్యాంక్స్' అని అధిక్ రవిచంద్రన్ అన్నారు.



భిన్న కాన్సెప్ట్‌తో..

సీనియర్ నటి జయలలిత సమర్పకులుగా వ్యవహరిస్తూ ఓ కీలక పాత్రలో నటిస్తున్న చిత్రం 'రుద్రంకోట'. ఏఆర్ కె విజువల్స్ పతాకంపై రాము కోన దర్శకత్వంలో అనిల్ ఆర్కా కండవల్లి ఈ చిత్రాన్ని నిర్మించారు. అనీల్, విభీష, అలేఖ్య హీరో,హీరోయిన్లుగా నటించారు. ఇటీవల సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఈనెల 22న స్క్రీన్ మాక్స్ సంస్థ ద్వారా గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ, 'జయలలితతో 'పంచదార చిలక' చిత్రంలో నటించాం. ఆమె చాలా మంచి వ్యక్తి. ఇందులో పాటలు బాగున్నాయి. ట్రైలర్ బాగుంది. అనిల్ బాగా చేశాడు. హీరోయిన్లు బాగా చేశారు. రాము ఎన్నో సీరియల్స్ చేశారు' అని అన్నారు. 'ఇల్లీగల్ రిలేషన్ వల్ల పిల్లలకు ఎదురయ్యే సమస్యల మీద, లవ్ అండ్ లస్ట్ మీద చిత్రాన్ని తీశాను' అని డైరెక్టర్ రాము చెప్పారు. జయలలిత మాట్లాడుతూ, 'ఈనెల 22న ఈ చిత్రం రాబోతోంది. ప్రేక్షక దేవుళ్లు మా సినిమాని చూసి విజయవంతం చేయాలని కోరుకుంటున్నాను' అని చెప్పారు.

దేఖో ముంబై.. దోస్తీ మజా



నేహాశెట్టి, కిరణ్ అబ్బవరం

నిర్మాత ఏ.ఎం.రత్నం సమర్పణలో స్టార్ లైట్ ఎంటర్టైన్మెంట్ పతాకంపై దివ్యాంగ్ లవానియా, మురళి కృష్ణ వేమూరి నిర్మిస్తున్న చిత్రం 'రూల్స్ రంజన్'. కిరణ్ అబ్బవరం, నేహా శెట్టి జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి రత్నం కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. రింకు కుక్రెజ సహ నిర్మాత. తాజాగా ఈ చిత్రం నుంచి 'దేఖో ముంబై' అంటూ సాగే నాలుగో పాట లిరికల్ వీడియోను హీరో రవితేజ రిలీజ్ చేసి, పాట బాగుందని చిత్ర బృందాన్ని ప్రశంసించారు.
'ముంబై నగరాన్ని పరిచయం చేస్తూ సాగిన ఈ పాట బాగా ఎనర్జిటిక్‌గా ఉంది. అమ్రిష్ గణేష్ అందించిన సంగీతం ఎవరితోనైనా కాలు కదిపించేలా ఉంది. ఈ గీతానికి కాసర్ల శ్యామ్, మేఘ్-ఉ-వాట్ సాహిత్యం అందించారు. "దేఖో ముంబై దోస్తీ మజా.. పీకే కర్ లో మస్తీ మజా.." అంటూ తెలుగు, హిందీ పదాలతో పాటను అల్లిన తీరు అమితంగా ఆకట్టుకుంది. ఇక ఉత్సాహవంతమైన సంగీతానికి తగ్గట్టుగా అద్నాన్ సమీ, పాయల్ దేవ్ పాటను మరింత ఉత్సాహంగా ఆలపించారు. అలాగే శిరీష్ నృత్య రీతులు ఈ గీతానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముంబై బీచ్‌తో పాటు నగర వీధుల్లో చక్కర్లు కొడుతూ నాయకానాయికలు వేసిన స్టెప్పులు అలరించాయి. పూర్తి స్థాయి వినోద భరితంగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని అక్టోబర్ 6న విడుదల చేయనున్నారు' అని చిత్ర బృందం తెలిపింది.



శివాని రాజశేఖర్, రాహుల్ విజయ్


హిట్ మాస్ సాంగ్

జీఏ2 పిక్చర్స్ పతాకంపై రూపొందుతున్న చిత్రం 'కోటబొమ్మాళి పిఎస్'. బన్నీ వాస్, విద్యా కొప్పినీడి నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీకాంత్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా, వరలక్ష్మి శరత్‌కుమార్ ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారు. రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.
తేజ మార్ని దర్శకుడు. ఇప్పటికే విడుదలైన శ్రీకాకుళం మాస్ సెన్సేషనల్ సాంగ్ "లింగి లింగి లింగిడి" సోషల్ మీడియా మాధ్యమాల్లో ఎవరు ఊహించని రీతిలో దూసుకుపోతుంది. పి.రఘు సాహిత్యం అందించడంతోపాటు స్వయంగా పాడిన తీరు అందర్నీ అలరిస్తోంది.ఈ పాటతో సినిమాపై అంచనాలు తారస్థాయికి చేరాయి. ఈ పాట సక్సెస్ సెలబ్రేషన్స్ సందర్భంగా నిర్మాత బన్నీ వాసు మాట్లాడుతూ,'ఒక పాట హిట్ అయితే సక్సెస్ మీట్ చేయడం మాకు తెలిసింది ఫస్ట్ టైం అనుకుంటా. ఈ సాంగ్ ఎలా ఉందంటే సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. ఇది తెలుగోడి జానపదం దమ్ము' అని తెలిపారు.
డైరెక్టర్ తేజ మార్ని మాట్లాడుతూ, 'నా సినిమాలో జానపద పాట పెట్టాలి అనేది నా డ్రీమ్. సినిమాలో ఈ పాట కాదు ప్రతి సీన్ అదిరిపోతుంది' అని అన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

మోడీ కండ్లల్లో ఆనందం కోసమేనా...!?

'నర్మద' నీటి విడుదలలో జాప్యం చేసిన అధికారులు



- ప్రవాహం పెరిగి ఆకస్మికంగా వచ్చిపడిన వరదలు
- పంట పొలాలను ముంచెత్తిన నీరు...భారీ నష్టం
- మండిపడిన ప్రతిపక్షం

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను దేశవ్యాప్తంగా ఈ నెల 17న అట్టహాసంగా నిర్వహించారు. అయితే అదే రోజు ఆయన కళ్లలో ఆనందం చూడడానికి గుజరాత్‌లో నర్మద నదిపై నిర్మించిన సర్దార్ సరోవర్ డ్యాం నుండి నీటి విడుదలను బీజేపీ ప్రభుత్వం ఆలస్యం చేసింది. ఆ తర్వాత నాలిక కరుచుకొని ఆకస్మికంగా నీటిని విడుదల చేయడంతో డ్యాం దిగువనున్న భరూచ్ జిల్లాలో వరదలు సంభవించి పెద్ద ఎత్తున పంట నష్టం జరిగింది. ఇది మానవ తప్పిదమేనని ప్రతిపక్షాలు, పర్యావరణవేత్తలు మండిపడుతున్నారు. ప్రభుత్వం మాత్రం నోరు విప్పడం లేదు.

'మధ్యప్రదేశ్‌లో భారీ వర్షాలు పడ్డాయి. దిగువన ఉన్న నర్మద నదిలో నీటి ప్రవాహం పైన, నీటి మట్టం పైన గంటగంటకూ పరిశీలన జరపాల్సిన అవసరం ఉంది. నదిలో అధికంగా చేరుతున్న నీటిని దిగువకు వదలాల్సి ఉంది. కానీ అధికారులు ఈ విషయాన్ని పట్టించుకోలేదు. ఈ నెల 15, 16 తేదీలలో నీటిని దిగువకు వదలలేదు. డ్యాం నిండి, పొంగిపోయే వరకూ ఎదురు చూశారు. బహుశా ఎవరినో సంతోషపరచేందుకే ఇలా చేసి ఉంటారు. డ్యాం నిండడంతో వెంటనే నీటిని పెద్ద ఎత్తున కిందికి వదిలారు. దీంతో పంట పొలాలు నీట మునిగి రైతులు ఆర్థికంగా నష్టపోయారు' అని కాంగ్రెస్ ప్రతినిధి మనీష్ దోషీ తెలిపారు. జన్మదినోత్సవం సందర్భంగా మోడీని సంతోషపెట్టడానికే ఇలా చేసి ఉండవచ్చునని ఆయన ఎద్దేవా చేశారు. నీటిని సకాలంలో విడుదల చేసి ఉంటే గుజరాత్‌లోని ఐదు జిల్లాలలో వరదలు రాకుండా నివారించి ఉండేవారని చెప్పారు. ఇది కచ్చితంగా మానవ తప్పిదమేనని స్పష్టం చేశారు.

డ్యాం నుండి 18 లక్షల క్యూసెక్కుల నీటిని ఒక్కసారిగా వదిలారని మనీష్ తెలిపారు. నీటి విడుదలలో నిర్లక్ష్యం ప్రదర్శించిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, వారి ఆస్తులు జప్తు చేసి వచ్చిన డబ్బుతో బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కాగా సర్దార్ సరోవర్ నర్మదా కార్పొరేషన్ ప్రణాళికాబద్ధంగా నీటిని విడుదల చేసి ఉంటే లక్షలాది ఎకరాలకు సాగు నీరు అంది ఉండేదని గుజరాత్ పీసీసీ రైతు విభాగం అధ్యక్షుడు పాల్ అంబాలియా అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ చర్యతో కొందరి ప్రయోజనాలు నెరవేరి ఉండవచ్చేమో కానీ వేలాది మంది రైతులు పెద్ద ఎత్తున పంటను నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. సౌరాష్ట్ర, కచ్, ఉత్తర గుజరాత్ ప్రాంతాల రైతులు గత నెల రోజులుగా నీటి విడుదల కోసం ఎదురు చూస్తున్నారని, కానీ అధికారులు నీటిని విడుదల చేయలేదని, 17వ తేదీ వరకూ (మోడీ జన్మదినం) ఎదురు చూశారని మండిపడ్డారు. మోడీ జన్మదినం నాడు సర్దార్ సరోవర్ డ్యాం పొంగిపోయేలా చూడడానికి మధ్యప్రదేశ్ ప్రభుత్వం కూడా ఇందిరాసాగర్ డ్యాం నుండి 9.45 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేసిందని విమర్శించారు.

వరదలకు ప్రకృతి వైపరీత్యం కారణమా లేక మానవ తప్పిదం కారణమా అనేది తెలియక ప్రజలు ఆశ్చర్యపడుతున్నారని ఆమ్‌ఆద్మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇసుదన్ ఘద్వీ వ్యాఖ్యానించారు. ఎవరి నుండో ప్రశంసలు పొందేందుకు ప్రజలకు ఇబ్బంది కలిగించే ఇలాంటి చర్యలకు పాల్పడడం అవసరమా అనే విషయాన్ని పరిశీలించాల్సి ఉందని అన్నారు. ఈ విషయాన్ని బీజేపీ నేతలు దృష్టిలో పెట్టుకోవాలని హితవు పలికారు.

మానవ తప్పిదమేనన్న పరిశోధనా కేంద్రం

గుజరాత్‌లో సంభవించిన వరదలకు మానవ తప్పిదమే కారణమని బ్రాకిష్ జల పరిశోధనా కేంద్రం తేల్చి చెప్పింది. భరూచ్‌లో వరదలకు రాష్ట్ర ప్రభుత్వమే కారణమని తెలిపింది. ఈ మేరకు గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌కు ఈ-మెయిల్ పంపింది. 'సర్దార్ సరోవర్ డ్యాంకు సంబంధించిన అత్యంత ముఖ్యమైన అంచనాలను, గణాంక సమాచారాన్ని కేంద్ర జల సంఘం సర్దార్ సరోవర్ నర్మదా కార్పొరేషన్ అధికారులకు పంపింది. డ్యాం నుండి 11 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయాల్సి ఉంటుందని అంచనా వేసింది. దానికి రెట్టింపు స్థాయిలో డ్యాం లోకి 22.58 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరవచ్చునని తెలిపింది. దీనివల్ల డ్యాం నిర్వహణ కష్టమవుతుందని చెప్పింది. కేంద్ర జలసంఘం అంచనాలను గుజరాత్ ప్రభుత్వం కేంద్రం దృష్టికి తెచ్చి ఉండాల్సింది' అని అధ్యయన కేంద్రం అభిప్రాయపడింది. ఈ నెల 14 నుండే నీటి నిర్వహణపై తగిన శ్రద్ధ పెట్టి ఉంటే పరిస్థితి ఇలా ఉండేది కాదని, ఇది కచ్చితంగా మానవ తప్పిదమేనని స్పష్టం చేసింది.అందుబాటులో ఉన్న గణాంకాల ప్రకారం అధికారులు భారత వాతావరణ శాఖ అందించిన సూచనలు, వర్షపాతం వివరాలు, కేంద్ర జలసంఘం అంచనాలు, ఎగువ ప్రాంతం నుండి వచ్చే నీటి ప్రవాహం వంటి అంశాలను నిరంతరం పరిశీలించలేదని, అత్యవసర ముందుజాగ్రత్త చర్యలు చేపట్టలేదని అధ్యయన కేంద్రం ఎత్తి చూపింది. '14వ తేదీన నర్మదా బర్గీ డ్యాం గేట్లను ఎత్తేశారు. 15వ తేదీ సాయంత్రానికి ఇందిరాసాగర్, ఓంకారేశ్వర్ డ్యాంలలో నీటి మట్టం పెరగడం మొదలైంది. ఈ రెండు డ్యాంలలో నీటి మట్టం ఆ రాత్రికే పూర్తి రిజర్వాయర్ స్థాయికి చేరింది. బర్గీ డ్యాంలో కూడా ఇదే పరిస్థితి. అధికారులు దీనిని గుర్తించే సరికే పరిస్థితి చేయి దాటి పోయింది' అని అధ్యయన కేంద్రం అధ్యక్షుడు, పర్యావరణవేత్త ఎంఎస్‌హెచ్ సైఖ్ చెప్పారు. డ్యాం నిండిపోయిందని ముఖ్యమంత్రికి చూపించడానికే అధికారులు సకాలంలో నీటిని విడుదల చేయలేదని, పదోన్నతుల కోసమే వారు డ్యాం నిండే దాకా వేచి చూశారని అధ్యయన కేంద్రం తెలిపింది. చివరికి నీటి ప్రవాహం డ్యాంను పూర్తిగా నింపేయడంతో అధికారులు విధిలేక నీటిని వదిలారని, దీంతో వరదలు సంభవించాయని వివరించింది.

ఎన్‌ఓసీ బాగోతంపై వచ్చే నెల 3న విచారిస్తాం : హైకోర్టు

నవతెలంగాణ-హైదరాబాద్

హైదరాబాద్‌లోని ఒక ప్రయివేటు జాగాకు సంబంధించి గతంలోని రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఎన్‌ఓసీ కమిటీ చైర్మెన్ ఆధ్వర్యంలోని నవీన్ మిట్టల్ కమిటీ ఇచ్చిన ఎన్‌ఓసీ ఉత్తర్వుల వ్యవహారంపై వచ్చే నెల 3న విచారణ చేస్తామని హైకోర్టు స్పష్టం చేసింది. ముగ్గురు ప్రయివేటు వ్యక్తులకు జారీ చేసిన ఎన్‌ఓసీ అంశంలో దర్యాప్తును సిట్ లేదా సీబీఐల్లో ఒకరికి అప్పగించాలన్న మధ్యంతర పిటిషన్‌పై విచారణ చేస్తామని చీఫ్ జస్టిస్ అలోక్ అరధే ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ ప్రకటించింది. గుడిమల్కాపూర్‌లోని 5,262 గజాల స్థలానికి ఎన్వోసీ జారీ చేయడంపై దర్యాప్తును సిట్‌కు లేదా సీబీఐకి అప్పగించాలని కోరుతూ శాంతి అగర్వాల్ మధ్యంతర పిటిషన్ వేశారు. ఎన్‌ఓసీ నిర్ణయాన్ని సింగిల్ జడ్జి రద్దు చేశారనీ, అందుకు కారణమైన నాటి కలెక్టర్ నవీన్ మిట్టల్, జాయింట్ కలెక్టర్ వి.వి.దుర్గాదాస్, తహశీల్దార్లు మధుసూధన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డిలపై శాఖాపర చర్యలు తీసుకోవాలనీ, ఎన్‌ఓసీ పొందిన ప్రయివేటు వ్యక్తులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని సింగిల్ జడ్జి ఆదేశాలు అమలు కావడం లేదని ఆమె తరపు న్యాయవాది చెప్పారు. సిట్ లేదా సీబీఐకి దర్యాప్తు బదిలీ చేయాలని కోరగా, దీనిపై అక్టోబర్ 3న విచారిస్తామని ధర్మాసనం వెల్లడించింది.

నవదీప్‌కు 41ఏ నోటీసు ఇచ్చి విచారణ చేయవచ్చు

నవతెలంగాణ-హైదరాబాద్

డ్రగ్స్ కేసులో సినీ నటుడు నవదీప్‌ను విచారణ చేయాలని భావిస్తే పోలీసులు ముందుగా అతనికి సీఆర్‌పీసీ సెక్షన్ 41ఏ నోటీసులు జారీ చేయాలని హైకోర్టు ఆదేశించింది. నవదీప్‌ను పోలీసులు విచారించవచ్చునీ, అయితే, అరెస్టు వంటి కఠిన చర్యలు తీసుకోరాదని చెప్పింది. గుడిమల్కాపూర్ పోలీసు స్టేషన్ పరిధి డ్రగ్స్ కేసులో పోలీసులు 13 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు నమోదు చేసిన కేసులో నవదీప్ వినియోగదారుడిగా పేర్కొన్నారు. అతడిని త్వరలోనే అరెస్ట్ చేస్తామని చెప్పారు. దీంతో నవదీప్ ముందస్తు బెయిల్ కోరుతూ హైకోర్టును ఆశ్రయించగా న్యాయమూర్తి జస్టిస్ సురేందర్ బుధవారం విచారించారు. డ్రగ్స్ వినియోగదారుడిగా రిమాండ్ రిపోర్టులో ఉందనీ, సరఫరాదారుడిగా పేర్కొనలేదని ఆయన న్యాయవాది చెప్పారు. దీనిపై పూర్తి దర్యాప్తు జరిగాకే నవదీప్ పాత్ర తేలుతుందని పోలీసులు చెప్పారు.

తీర్పునకు లోబడే ఓఆర్‌ఆర్ టోల్ వ్యవహారం నిధుల మళ్లింపు

నవతెలంగాణ -హైదరాబాద్

నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డు(ఓఆర్‌ఆర్) నిర్వహణ, టోల్ కలెక్షన్‌ల వ్యవహారంపై ఐఆర్‌బీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ లిమిలిడ్ కంపెనీకి అప్పగిస్తూ హెచ్‌ఎండీఏ చేసుకున్న ఒప్పదాన్ని సవాల్ చేసిన కేసులో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. 30 ఏండ్ల పాటు ఔటర్ రింగ్ రోడ్డు(ఓఆర్‌ఆర్) నిర్వహణ, టోలు వసూలు బాధ్యతల టెండర్‌ను రూ.7,380 కోట్లకు ఓ కంపెనీకి అప్పగించడం, రూ6500 కోట్లను ప్రభుత్వానికి హెచ్‌ఎండీఏ బదిలీ చేయడం వంటి అంశాలన్నీ తాము వెలువరించే తుది తీర్పునకు లోబడి ఉంటాయని చెప్పింది. ఒప్పందం పారదర్శకత లేదనే పిల్‌ను చీఫ్ జస్టిస్ అలోక్ అరధే బెంచ్ బుధవారం విచారించింది. ఇరు పక్షాల వాదనల తర్వాత హైకోర్టు తదుపరి విచారణను అక్టోబర్ 10వ తేదీకి వాయిదా వేసింది.

ఈడీ కేసు కొట్టివేత

నవతెలంగాణ -హైదరాబాద్

ఎంపీ స్టేట్‌లోని ఈ టెండర్లలో అక్రమాల అభియోగాలతో రిటైర్డు ఐఏఎస్ ఎం.గోపాల్‌రెడ్డిపై ఈడీ పెట్టిన కేసును తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. ఈ వ్యవహారంపై ప్రధాన కేసును, ప్రధాన నిందితుడు శ్రీనివాస రా జులపై గతంలోనే హైకోర్టు కొట్టేసింది. ఈ నేపథ్యంతో తనపై ఈడీ పెట్టిన కేసును కొట్టేయాలని గోపాల్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌లో జస్టిస్ సురేం దర్ తుది ఉత్తర్వులు జారీ చేశారు. ఈడీ కేసును కొట్టేస్తూ తీర్పు చెప్పారు.

సామాజిక పింఛన్ల ఖాళీల్లో భార్యలకు మంజూరు చేయాలి

- అధికారులను ఆదేశించిన సీఎస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో ఏర్పడే సామాజిక పింఛన్ల ఖాళీల్లో వారి భార్యలకు వెంటనే మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుంచి పంట రుణాల మాఫీ, ఎరువుల పంపిణీ, జీఓ 58, 59 అమలు, గృహలక్ష్మి ఆసరా పింఛన్లు, సాంఘిక సంక్షేమ ఇండ్ల స్థలాల పంపిణీ, తెలంగాణకు హరితహారం, గ్రామ పంచాయతీ భవనాలు, ఆయిల్ పామ్ తోటల తదితర అంశాల్లో సాధించిన ప్రగతిని జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పంచాయత్ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, ఎస్సీ అభివృద్ధి కార్యదర్శి రాహుల్ బొజ్జా, రవాణా, రోడ్లు భవనాలు శాఖ ప్రత్యేక కార్యదర్శి విజయేంద్ర, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ హనుమ ం తరావు, సెర్ప్ సీఈవో గౌతమ్ పోట్రు, పీసీసీఎఫ్ (హెచ్‌హెచ్) సువర్ణ, కలెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రుణ మాఫీ ముమ్మరంగా కొనసాగుతోందన్నారు. రుణ మాఫీ పొందిన రైతులను వెంటనే కొత్తగా పంట రుణాలను అందించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఆధారాల్లేవ్

- మా విచారణలో ఏమీ లభించలేదు
- నూహ్ హింసలో కాంగ్రెస్ ఎమ్మెల్యే హస్తంపై కోర్టుకు హర్యానా పోలీసుల వెల్లడి

న్యూఢిల్లీ : నూహ్‌లో చెలరేగిన మత హింసకు సంబంధించి ఈనెల 15న అరెస్టయిన కాంగ్రెస్ ఎమ్మెల్యే మమ్మన్ ఖాన్‌కు ఉపశమనం లభించింది. ఆయను విచారించగా ఎలాంటి ఆధారాలూ లభించలేదని హర్యానా పోలీసులు కోర్టుకు తెలిపారు. జులై 31న నూహ్‌లో హింసాత్మక అల్లర్లు చెలరేగిన విషయం విదితమే. రెండ్రోజుల పోలీసు రిమాండ్ ముగిశాక ఖాన్‌ను పోలీసులు కోర్టులో హాజరుపర్చారు. ఫిరోజ్‌పూర్ జిర్కా సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన మమ్మన్ ఖాన్‌ను 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి కోర్టు ఆదేశించింది. నగీనాలో అల్లర్లు, దేశద్రోహానికి సంబంధించిన నాలుగు ఎఫ్ఐఆర్‌లలో ఖాన్ పేరు పెట్టడంతో పాటు, దర్యాప్తులో సహకరించనందుకు పోలీసులు అతనిపై కేసు నమోదు చేసిన విషయం విదితమే. ఖాన్ నిర్దోషి అని అతని న్యాయవాది తాహిర్ హుస్సేన్ కోర్టులో వాదించారు. హింసతో అతనికి సంబంధం ఉన్నదనటానికి ఎటువంటి ఆధారాలూ లభించలేదని పోలీసులు కూడా అంగీకరిస్తున్నారని చెప్పారు. ఖాన్ విచారణకు సహకరించేందుకు నిరాకరించారనే ఆరోపణలను ఆయన తరపు న్యాయవాదులు కొట్టిపారేశారు.

జులై 31న విశ్వహిందూ పరిషత్(వీహెచ్‌పీ) యాత్ర సందర్భంగా చెలరేగిన హింసాకాండకు రాష్ట్ర ప్రభుత్వమే కారణమని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. హర్యానా కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ డిప్యూటీ లీడర్, నుహ్ ఎమ్మెల్యే అఫ్తాబ్ అహ్మద్ మాట్లాడుతూ.. ఖాన్‌ను కుట్రలో ఇరికిస్తున్నారని అన్నారు.

మధ్యప్రదేశ్‌లో బీజేపీకి షాక్

- పార్టీని వీడిన సింధియా విధేయుడు
- అసెంబ్లీ ఎన్నికలకు ముందు అధికార పార్టీకి ఎదురుదెబ్బ

భోపాల్ : మధ్యప్రదేశ్‌లో రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు అధికార బీజేపీకి మళ్లీ ఎదురుదెబ్బ తగిలింది. సీనియర్ నాయకుడు, కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాకు సన్నిహితుడైన నాయకుడు ప్రమోద్ టాండన్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. టాండన్ సింధియా వీర విధేయుడిగా ఉన్నాడు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా సింధియా తిరుగుబాటు చేసిన తర్వాత 2020 ఫిబ్రవరిలో బీజేపీలో చేరాడు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు వీడీ శర్మకు రాసిన అధికారిక లేఖలో ప్రమోద్ టాండన్ తన ప్రాథమిక సభ్యత్వం, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా రెండింటికీ రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. "నేను మాధవరావు సింధియాకు సన్నిహితుడిని. నేను జ్యోతిరాదిత్య సింధియాతో కలిసి బీజేపీలో చేరినప్పుడు మా మధ్య బంధం బలంగానే ఉండేది. గత ఆరు నెలలుగా సింధియాతో నాకు ఎలాంటి కమ్యూనికేషన్ లేదు. బీజేపీ అహంకారం, నియంతృత్వ పోకడల కారణంగా నేను రాజీనామా చేస్తున్నాను" అని కాంగ్రెస్ నగర అధ్యక్షుడు సుర్జిత్ సింగ్ చద్దా, తాత్కాలిక అధ్యక్షుడు గోలు అగ్నిహోత్రితో జరిగిన సమావేశంలో టాండన్ చెప్పినట్టు కథనాలు వచ్చాయి.

టాండన్‌తో పాటు మరో బీజేపీ నేత దినేష్ మల్హర్ కూడా అధికార పార్టీని వీడారు. ఇద్దరు నేతలను కాంగ్రెస్ అధినేత కమల్‌నాథ్ అధికారిక కార్యక్రమంలో పార్టీలో చేర్చుకునే అవకాశం ఉన్నది. కాగా, ఇప్పటి వరకు ఈ ఇద్దరు నాయకులు ఇండోర్‌లో బీజేపీకి బలాన్ని తీసుకొచ్చారు. ఇప్పుడు వీరిద్దరు పార్టీని వీడటం బీజేపీకి పెద్ద షాక్ అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

జ్యోతిరాదిత్య సింధియాకు మరో కీలక మద్దతుదారుడైన సమందర్‌సింగ్ పటేల్ బీజేపీ నుంచి వైదొలగిన నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకోవటం గమనార్హం. ప్రమోద్ టాండన్, దినేష్ మల్హర్ ఇద్దరూ ఈనెల 23న కాంగ్రెస్ పార్టీ గూటికి చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి.మధ్యప్రదేశ్‌లో షెడ్యూల్ ప్రకారం మొత్తం 230 అసెంబ్లీ స్థానాలకు గానూ ఈ ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. గత 2018 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టింది. ఆ పార్టీ సీనియర్ నాయకుడు కమల్ నాథ్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. అయితే, 2020లో రాజకీయ గందరగోళం కారణంగా జ్యోతిరాదిత్య సింధియా, ఆయన 22 మంది విధేయులు బీజేపీకి ఫిరాయించారు. దీంతో, కాంగ్రెస్ తన మెజారిటీని కోల్పోయింది. బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. శివరాజ్ సింగ్ చౌహాన్ తిరిగి ముఖ్యమంత్రి అయ్యారు.

18 నెలలుగా జీతం లేదు

- చంద్రయాన్-3లో భాగమైన హెచ్‌ఈసీ సిబ్బంది దుస్థితి
- నేడు ఢిల్లీలో నిరసనలకు యత్నం
- పాల్గొననున్న వంద మందికి పైగా ఉద్యోగులు
- ఇప్పటికే దేశ రాజధానికి పయనం

న్యూఢిల్లీ : ప్రతిష్టాత్మక చంద్రయాన్-3 విజయం కోట్లాది భారతీయుల్ని గర్వించేలా చేసింది. ప్రపంచంలో భారత ప్రతిష్టను ఇనుమడింపజేసింది. చంద్రుడిపై మరిన్ని పరిశోధనలకు బీజం వేసింది. కానీ, ఈ ప్రాజెక్టులో భాగమైన జార్ఖండ్‌లోని ప్రభుత్వ రంగ సంస్థ హెవీ ఇంజినీరింగ్ కార్పొరేషన్ (హెచ్‌ఈసీ)కి చెందిన ఉద్యోగులు, సిబ్బంది మాత్రం జీతాలకు నోచుకోలేకపోతున్నారు. 18 నెలలకు పైగా వారికి వేతనాలు అందటంలేదు. దీంతో వారు ఆందోళన బాటపడుతున్నారు. నేడు దేశ రాజధాని ఢిల్లీలో నిరసనకు సిద్ధమయ్యారు. హెచ్‌ఈసీకి చెందిన ఇంజినీర్‌లతో సహా 100 మందికి పైగా ఉద్యోగులు ఇందులో పాల్గొననున్నారు.

చంద్రయాన్-3 కటౌట్లతో రాజధానికి

నిరసనలో ప్రదర్శించేందుకు వారు చంద్రయాన్-3 కటౌట్ ప్రతిరూపాలతో ఢిల్లీకి బయలుదేరారు. "మేము వేర్వేరు రైళ్లలో ఢిల్లీకి బయలుదేరాము. నేడు(సెప్టెంబర్ 21న) ఢిల్లీలోని జంతర్ మంతర్ రోడ్డులో ప్రదర్శన నిర్వహిస్తాం. మేము ప్రజలకు చూపించడానికి చంద్రయాన్-3 కటౌట్ ప్రతిరూపాలను కూడా తీసుకువెళ తున్నాము. ఇస్రో ఇటీవల చంద్రుని అన్వేషణ మిషన్‌కు మా సహకారం గురించి కేంద్రానికి గుర్తు చేస్తున్నా ము. మాకు 18 నెలలుగా జీతాలు చెల్లించ లేదు" అని మంగళవారం రాంచీ నుంచి రైలు ఎక్కిన హెచ్‌ఈసీ మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు భవన్ సింగ్ అన్నారు. చంద్రయాన్-3 కోసం ఉపయోగి ంచిన ఇస్రో రెండో లాంచింగ్ ప్యాడ్‌లోని అనేక భాగాల ను తాము నిర్మించామని హెచ్‌ఈసీ కార్మికు లు,ఇంజనీర్లు వివరించారు. వివిధ పార్టీలకు చెందిన పలువురు ఎంపీలు తమ ఆందోళనకు సంఘీ భా వం తెలిపారనీ, జంతర్ మంతర్ రోడ్డుపై జరిగే ధర్నాకు హాజరవుతారని భవన్ సింగ్ తెలిపారు.

ప్రధాని మోడీకి లేఖ

జీతాలు చెల్లించకపోవడంతో ఆకలితో అలమటిస్తున్న 2,800 మంది ఉద్యోగుల దుస్థితిని ఎత్తిచూపుతూ సీపీఐ(ఎం) ఎంపీ ఈ నెల ప్రారంభంలో కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్ర నాథ్ పాండేకు లేఖ రాశారనీ, వారు ధర్నాకు హాజరవుతారని సింగ్ తెలిపారు. జార్ఖండ్‌లోని ఇండియా కూటమి నాయకులు గత వారం రాంచీలోని రాజ్‌భవన్‌లో ఆందోళన నిర్వహించారు. హెచ్‌ఈసీని ఆధునీకరించడం, పునరుద్ధరించడం, దాని ఉద్యోగులు, అధికారుల పెండింగ్ జీతాలను క్లియర్ చేయాలని అభ్యర్థిస్తూ గవర్నర్ ద్వారా ప్రధాని మోడీకి లేఖను సమర్పించారు.

లోక్‌సభ, అసెంబ్లీ స్థానాల్లో ఎస్‌సి, ఎస్‌టి రిజర్వేషన్లు పొడిగింపుపై పరిశీలన

నవంబర్ 21 నుంచి విచారించనున్న రాజ్యాంగ ధర్మాసనం



న్యూఢిల్లీ : లోక్‌సభ, అసెంబ్లీల్లో ఎస్‌సిలకు, ఎస్‌టిలకు సీట్లు రిజర్వేషన్‌కు మంజూరు చేసిన క్లాక్ వర్క్ (సమయానుకూలంగా) పొడిగింపులు రాజ్యాంగబద్ధంగా చెల్లుబాటు అవుతాయా లేదా అనే అంశాన్ని పరిశీలించాలని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం బుధవారం నిర్ణయించింది. జస్టిస్ ఎఎస్ బోపన్న, జస్టిస్ ఎంఎం సుంద్రేశ్, జస్టిస్ జెపి పర్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలు కూడా ఉన్న ధర్మాసనం నవంబర్ 21 నుంచి దీనిపై విచారణ చేయనుంది. 1950లో భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పటి నుండి పదేళ్ళ పాటు మాత్రమే ఎస్‌సి, ఎస్‌టిలకు రిజర్వేషన్ వుండాలని అంబేద్కర్ నేతృత్వంలోని రాజ్యాంగ నిర్ణయాక అసెంబ్లీ ఉద్దేశించింది.

అయితే, అప్పటి నుండి దశాబ్దాల కాలం పాటూ రాజ్యాంగంలోని 334వ అధికరణను పలుసార్లు సవరిస్తూ వచ్చారు. సవరించిన ప్రతీసారి పదేళ్ల అంతకన్నా ఎక్కువ కాలం పొడిగిస్తూ వచ్చారు. 1969లో రాజ్యాంగం (8వ సవరణ)తో మొదలు పెడితే, 2019లో రాజ్యాంగం (104వ సవరణ) వరకు పదే పదే గడువు పొడిగించబడుతూ వచ్చింది. 2030 కల్లా ఎస్‌సి, ఎస్‌టి కమ్యూనిటీలు 80ఏళ్ల నుండి రిజర్వేషన్ సదుపాయాన్ని అనుభవించి వుంటాయి.

కేవలం చట్టసభల్లో ఎస్‌సి, ఎస్‌టి కమ్యూనిటీలకు రిజర్వేషన్ కొనసాగించడం కోసమే 334వ అధికరణను పదే పదే సవరించడానికి రాజ్యాంగ అధికారాన్ని పార్లమెంట్ ఉపయోగించుకోవచ్చా లేదా అని పరిశీలించాలని రాజ్యాంగ ధర్మాసనం నిర్ణయించింది. 2019 సవరణ చట్టంలోని 104వ సవరణను ఎస్‌సి, ఎస్‌టి కమ్యూనిటీలకు వర్తింప చేయడం వరకు మాత్రమే దాని చెల్లుబాటును తాము పరిశీలిస్తామని కోర్టు వివరణ ఇచ్చింది. అంతేగానీ 70ఏళ్ళు ఆ ప్రయోజనాన్ని అనుభవించిన మీదట ఆంగ్లో-ఇండియన్ కమ్యూనిటీ కోటాను రద్దు చేయడాన్ని పరిశీలించబోమని తెలిపింది.

బిజినెస్

ఆకాశ ఎయిర్‌పై పైలట్ల తిరుగుబాటు

- అనుహ్యంగా 43 మంది రాజీనామా
- వేతన ఒప్పంద ఉల్లంఘనలపై ఆగ్రహం
- సంక్షోభంలో విమాన సంస్థ..!
- 700 విమానాల రద్దు

న్యూఢిల్లీ : బడ్జెట్ ధరల విమానయాన సంస్థ ఆకాశ ఎయిర్ సంక్షోభంలో పడింది. ఆ సంస్థ తీరును నిరసిస్తూ 43 మంది పైలట్లు వైదొలిగారు. తమ వేతనాల ఒప్పంద విధానాన్ని సంస్థ ఉల్లంఘించడంతో అనుహ్యంగా పైలట్లు రాజీనామా చేశారు. దీంతో వందలాది విమానాలను రద్దు చేసుకుంది. జులై నుంచే అంతరంగంగా పైలట్ల తిరుగుబాటు ప్రారంభమైనట్లు తెలుస్తోంది. ఈ పరిణామం ఆ సంస్థతో పాటు పౌర విమానయాన రంగం పరిశ్రమను తీవ్ర ఆందోళనకు గురి చేసింది. ఆకాశ ఎయిర్ ఏ విధమైన వేతన ఒప్పంద ఉల్లంఘనలకు పాల్పడిందనే విషయం పూర్తిగా బయటికి రావాల్సి ఉంది.

దివంగత రాకేష్ ఝున్‌ఝున్‌వాలా ప్రధాన వాటాదారుగా గతేడాది ఆగస్టులో దేశీయంగా విమాన సేవలను ప్రారంభించిన ఆకాశ ఎయిర్.. ఇటీవలే అంతర్జాతీయ విమానయాన సేవలకు అనుమతి పొందింది. ఇందుకోసం బోయింగ్ 737 మ్యాక్స్ విమానాన్ని అందుకుంది. తన 20వ ఎయిర్‌క్రాఫ్టును జోడించుకోవడంతో పాటుగా అంతర్జాతీయ సేవలకు అనుమతులు పొందడంతో వేడుకలు జరుపుకుంది. ఇంతలోనే సంస్థ తమ వేతన ఒప్పందం అంశంలో పైలట్లు తిరుగుబాటు చేయడంతో సంస్థ సంక్షోభంలోకి జారుకున్నట్లయ్యింది. కాగా.. ఎలాంటి నోటీసు ఇవ్వకుండా అనుహ్యంగా వైదొలిగిన పైలట్లపై చర్యలు తీసుకునేలా డిజిసిఎకు ఆదేశాలు ఇవ్వాలని ఢిల్లీ హైకోర్టును ఆకాశ ఎయిర్ ఆశ్రయించింది. పైలట్ల రాజీనామా వల్ల ఆగస్టులో 600 విమానాలను రద్దు చేసినట్లు ఆకాశ ఎయిర్ ఢిల్లీ హైకోర్టుకు తెలిపింది. సెప్టెంబర్‌లో దాదాపు 700 విమానాలు రద్దు చేసుకున్నామని పేర్కొంది.

పైలట్ల రాజీనామా పరిణామంతో తాత్కాలికంగా పలు విమానాలను కుదించుకుంటున్నామని ఆకాశ ఎయిర్ సిఇఒ వినయ్ దుబే పేర్కొన్నారు. సంస్థను మూసివేయమని ఆయన ఉద్యోగులకు పంపిన ఇ-మెయిల్‌లో హామీ ఇచ్చారు. కొద్ది మంది పైలట్లు ఉన్నట్టుండి రాజీనామా చేయడంతో పలు విమాన సర్వీసులను రద్దు చేసుకున్నామన్నారు. నోటీసు ఇవ్వకుండానే చట్టవిరుద్ధంగా వెళ్లిపోయారన్నారు. సంబంధిత పైలట్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సంస్థ దీర్ఘకాల కార్యకలాపాల కొనసాగింపునపై తమకు విశ్వాసం ఉందని ఇమెయిల్‌లో దుబే పేర్కొన్నారు. 43 మంది పైలట్ల నిష్క్రమణతో స్వల్ప కాలం సేవలకు మాత్రమే అంతరాయం ఏర్పాడిందన్నారు. కొంతమంది పైలట్ల నిర్ణయం కారణంగా జులై, సెప్టెంబర్ మధ్య విమానాలకు అంతరాయం జరిగిందన్నారు. పలు విమానాలను చివరి నిమిషంలో రద్దు చేయవలసి వచ్చిందని పేర్కొన్నారు. దీర్ఘకాలం సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) గణాంకాల ప్రకారం.. ఆకాశ ఎయిర్ మార్కెట్ వాటా జులైలో 5.2 శాతంగా ఉండగా.. ఆగస్టులో 4.2 శాతానికి పడిపోయింది.

ఎఐఎన్‌యులో ఏషియన్ హెల్త్‌కేర్‌కు మెజారిటీ వాటా

హైదరాబాద్ : సింగిల్ స్పెషాలిటీ ఆస్పత్రి అయిన ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఎఐఎన్‌యు)లో మెజారిటీ వాటాలను స్పెషాలిటీ హెల్త్‌కేర్ డెలివరీ ప్లాట్‌ఫాం అయిన ఏషియా హెల్త్‌కేర్ హోల్డింగ్స్ (ఎహెచ్‌హెచ్) దక్కించుకుంది. ఎఐఎన్‌యుకు దేశంలోని నాలుగు ప్రధాన నగరాల్లో ఆస్పత్రులు ఉండటంతో పాటు రోబోటిక్ యూరాలజీ సర్జరీలలో ముందంజలో ఉంది. ప్రైమరీ, సెకండరీ ఇన్‌ఫ్యూజన్ల ద్వారా ఎహెచ్‌హెచ్ ఈ సంస్థలో రూ.600 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు పేర్కొంది. ఈ పెట్టుబడి ద్వారా ఎహెచ్‌హెచ్ ఇప్పుడు యూరాలజీ, నెఫ్రాలజీ విభాగంలోకి అడుగుపెట్టడంతో నాలుగో స్పెషాలిటీలోకి కూడా వచ్చినట్లయిందని ఏషియా హెల్త్‌కేర్ హోల్డింగ్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ విశాల్ బాలి తెలిపారు.

రూ.2.25 లక్షల కోట్ల సంపద ఆవిరి

- సెన్సెక్స్ 796 పాయింట్ల పతనం

ముంబయి : గత రెండు వారాలుగా వరుస లాభాలతో జోరు మీదున్న దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ నష్టాలను చవి చూశాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్ తదితర బ్లూచిప్ కంపెనీల సూచీల్లో అమ్మకాల పరంపర చోటు చేసుకుంది. దీంతో వరుసగా రెండోరోజూ నష్టాలు నమోదయ్యాయి. ప్రపంచ మార్కెట్లలో నెలకొన్న ప్రతికూల వాతావరణానికి తోడు ఇప్పటికే భారీగా పెరిగిన సూచీల నేపథ్యంలో మదుపర్లు లాభాల స్వీకరణకు పాల్పడ్డారు. బిఎస్‌ఇ సెన్సెక్స్ 796 పాయింట్లు కోల్పోయి 66,801కి పరిమితమయ్యింది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 232 పాయింట్లు పతనమై రూ.19,980.75 వద్ద ముగిసింది. బిఎస్‌ఇలో మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు 0.5 శాతం చొప్పున తగ్గాయి. ఒక్క పూటలో మదుపర్లు దాదాపు రూ.2.25 లక్షల కోట్లు నష్టపోయారు. రెండు సెషన్లలో రూ.2.89 లక్షల కోట్ల సంపద ఆవిరయ్యింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ అత్యధికంగా 4 శాతం, రిలయన్స్ ఇండస్ట్రీస్ 2 శాతం, జెఎస్‌డబ్ల్యు స్టీల్ 2 శాతం చొప్పున నష్టపోయాయి. ఈ పరిణామాలతో సెన్సెక్స్ 67,000, నిఫ్టీ 20,000 కీలక మైలురాళ్ల నుంచి కిందకి జారుకున్నాయి.

ఐడిబిఐ బ్యాంక్ 'అమృత్ మహోత్సవ్' ప్లాన్ పొడిగింపు

హైదరాబాద్ : ఐడిబిఐ బ్యాంక్ తన అమృత్ మహోత్సవ్ ఎఫ్‌డి పథకాన్ని పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. ప్రస్తుత పండుగ ఆఫర్లను విస్తరిస్తున్నట్లు పేర్కొంది. ఈ పరిమిత కాల ప్రమోషన్‌లో 444 రోజుల కాలపరిమితి ఎఫ్‌డి ఎంపికతో ఏడాదికి 7.75 గరిష్ట వడ్డీ రేటును, 375 రోజుల ఎంపికతో ఏడాదికి 7.60 శాతం వడ్డీ రేటు అందిస్తున్నట్లు పేర్కొంది. ఈ ఆఫర్‌ను అక్టోబర్ 31 వరకు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపింది.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌తో మూడు వినూత్న చెల్లింపులు

ముంబయి : కొత్తగా యుపిఐలో మూడు వినూత్న డిజిటల్ చెల్లింపుల ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చామని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ వెల్లడించింది. ఇందులో యుపిఐ 123పే ఐవిఆర్ ద్వారా చెల్లింపు, వ్యాపారి లావాదేవీల కోసం యుపిఐ ప్లగ్-ఇన్ సేవ, క్యుఆర్‌లో స్వీయ చెల్లింపులు ఉన్నాయని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ డిజిటల్ బ్యాంకింగ్ కంట్రీ హెడ్ పరాగ్ రావ్ పేర్కొన్నారు.

గ్రీన్ ఎనర్జీ ఓపెన్ యాక్సెస్ కోసం ఒత్తిడి చేయొద్దు

- పారిశ్రామికవేత్తలతో

ముఖాముఖిలో విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

గ్రీన్ ఎనర్జీ ఓపెన్ యాక్సెస్ కోసం ఒత్తిడి చేయొద్దని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జీ జగదీశ్‌రెడ్డి పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి అన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన విధానంతోనే ఉన్నదని చెప్పారు. పరిశ్రమలకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్‌ను ప్రభుత్వం సరఫరా చేస్తున్నదనీ, దీనివల్ల రాష్ట్రం పారిశ్రామికంగా పురోగతి సాధిస్తున్నదని చెప్పారు. ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్‌టీసీసీఐ) ఆధ్వర్యంలో బుధవారంనాడిక్కడి ఫెడరేషన్ హౌస్‌లో పారిశ్రామికవేత్తలతో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రంలో రూ.50 వేల కోట్లతో విద్యుద్దీకరణ పనులు జరిగాయనీ, ఫలితంగా విద్యుత్ పంపిణీ, సరఫరా వ్యవస్థలు మెరుగయ్యాయని వివరించారు. 2014కు ముందు పారిశ్రామిక వేత్తలు ఎంత ధర అయినా చెల్లించి విద్యుత్‌ను కొనుగోలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు అందుకు పూర్తి భిన్నంగా, మెరుగైన ఫలితాలు ఉన్నాయనీ, దీనికి సీఎం కేసీఆర్ దార్శనికతే కారణమని చెప్పారు.